C
SYRACUSE 168

47

SymR01A168

శ్రీరస్తు.

లక్ష్మణరావి కస్తూరి రంగయ్యవిరచిత

ఆనందరంగరాట్ఛందము.



చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్‌సన్స్‌వారిచే

ప్రకటితము.

1922.


All Rights Reserved.

Printed by
V. RAMASWAMY SASTRULU & SONS
at the "VAVILLA" PRESS,
MADRAS.—1922.

శ్రీ రస్తు.

ఆనందరంగరాట్ఛందము.

పీఠిక.



వహ్నిష్ణ్వలి మాద్యుగుల్కుచును ధాత్రీదేవినిలాసతుల్
తీవిం గ్రేసల నొప్ప నిర్జరవధూటీకోటి సద్భక్తిచే
సేవ లేయుఁగ హర్షరీతిఁ గొలువై చెల్వందు లోకేశ్వరుం
డానిష్టుం డొగిఁ బ్రోచుఁగాత దయతో నానందరంగాధిపున్. 1

ఉ. తెల్లనికొండ యిల్లుగను దెల్లనిగిబ్బయె వారువంబుగాఁ
దెల్లనియేఱుఁ దాల్చికొని తెల్లనిమిక్కిలివానిఁ బువ్వుఁగాఁ
దెల్లనిత్రాఁవ సొమ్ముఁగను దెల్లమిగాఁ గయికొన్నయట్టి యా
తెల్లనిసామి రంగనృపధీమణి కీవుతఁ గీర్తిసంపదల్. 2

చ. మొదిరనున్నవారిలోనఁ గడుముఖ్యుఁడు ముందటిజాతికోఁడు ప్రాఁ
జదువులకాణయూచి పజపామి తనంతనె కల్లుమేటి నె
న్నుదుటను వ్రాయుసంప్రతికను ల్దుగచోకము గల్గువేల్పు స
మ్మదమున రంగభూపతికిఁ బూర్ణతరాయుఁ'వొసంగుఁ గావుతన్. 3

సీ. ఘనమవాపద్వైఖరి నంఘ్రిలు వహింపఁ గచ్ఛపమహిమ మీఁగాళ్లు గాంచ
ముకరసంపదను వేమఱు జంఘ లింపొంద శంఖరీతి గళంబు, సరవిఁ జెందఁ
బద్మరాగప్రాఢిఁ బాణిద్వయము గేరఁ గుందవిన్యాస్తిఁ బల్కుదుర మీఱి
నిందీవరోన్నతి నిక్షణంబు లదల్ప నిలవైభవముఁ జెన్నుఱులు దాల్ప
తే. సామకుందవక్షస్థలి నమరులక్ష్మి, ప్రకటసుతియోవజారతరాయువిజయ
రంగదానందరంగధరావిభునకుఁ, జెలఁగునవనిధు లిచ్చి రక్షించుఁ గాత! 4

సీ. బలుకావి సుధదీవనలె తీవి గలమోవి పై దంతకాంతులు పరిఢవిల్ల
మనుగప్పుమసిచొప్పునను మెప్పు గలకొప్పు నవలకుఁ బుట్టిల్లుగను జెలంగ
నిరథామఁ డగుసోముగతి గోమ గలమోమ వను నవ్వువెన్నెల లెసఁగి కాయ
మరుతూపులను బాపు నెఱవైపు గలచూపులందు దయాదృష్టి చిందుచుండ

తే. విపరాశక్తికన్న వే ఱవయ మిన్న, గన్న వేలు పని విపన్నగణము లెన్న
హారునిసామేనుఁ గైకొన్న యయ్యపర్ణ,పూని యానందరంగేంద్రుఁ బ్రోచుఁగాత!

సీ. కాలుకపై నటనము సేయుగజయాన పుస్తకరూప మై పొసఁగుచాన
భజన చేసినవారిపాలికల్పకవల్లి యన్ని భాసలు తాన యైనతల్లి
మూఁడుసైనను జగత్పూజ్యుఁ డేయుపధూటి యఖిలవర్ణాత్మక యైనబోటి
నిస్తులశోణమాణిక్యపీఠాపాణి ముత్తవెన ప్రియముంజువాణి

తే. వాణి శ్రీవందగోపాలవంశజలధి, రాజతిరువేంగళేంద్రగర్భప్రశస్త
నవ్యవాక్తిక మైనయానందరంగ, నృపమనోంబుజమున నెప్డు నిలుచుఁ గాత! 6

తే. అనయమును దాను గజముఖుఁ డవయ్యుఁ దండ్రి,యైనపంచాస్యుచేఁ బూజ లందినట్టి
గణపతి సమగ్రభోగభాగ్యంబు లాసఁగుఁ, గాత యానందరంగభూకాంతునకును.

వ. అని ప్రార్థించి 8

సీ. అదిమసుకవి భీమనకు దండమువెట్టి యన్నయభట్టుకు నర్థి మ్రొక్కి
యమరఁ దిక్కనసోమయాజికిఁ గేల్మోడ్చి కవిరాక్షసునకుఁ జోకఁ బ్రణమిల్లి
అలసాని పెద్దన కంజలి గావించి శ్రీనాథునకు రెండుచేతు లెత్తి
రంగనాథునకు సాష్టాంగంబు గావించి యులభాస్కరునికిఁ బోహారు చేసి

తే. బాణ భవభూతి భారవి భాస కాళిదాస వండి మయూర ద్యుదారసుకవి
రాజిరాజత్పదాబ్జపరాగ మెలమి, మస్తకస్థలి ధరియింతు మహితభక్తి. 9

ఆ. వాణి వేణిరీతి వన్నెగా మిన్నగాఁ, గలిగుఁ గూర్చు కవిత కవిత గాక
కసువ...నట్లు రస లేనికవితయుఁ, బలుకఁ గవిత యగునె పవిడి గాక. 10

ఉ. ఒప్పను దప్పలేనికృతి యుగ్గలి.....తియొప్పనుక్
దప్పను రెండు గల్గుకృతి దక్కఁగహీనపునాతిజాత యే
తప్పను లేక యొప్పుగను దారొకానుసత్కృతి రూపరేఖలక్
జొప్పడుప్రోడ యా యెయును సుందరిరీతిగదా తలంపఁగన్. 11

వ. అని యిష్టదేవతానమస్కారంబును సుకవిపురస్కారంబును సుకవితిరస్కారం
బును గావించి యొద్దికేనియు నొక్కదివ్యప్రబంధంబు నిబంధింపక మది నెంచు
నవసరంబున. 12

సీ. తనయుక్తి తనభక్తి తామరపాసను నతనితనూభవు నపహసింపఁ
దనకీర్తి తనమూర్తి దైత్యకులాంతకు నతనితనూభవు నటమరి(టి)ంపఁ
దనకళ్త్ర తనబల్త్ర దాక్షాయణీభర్త నతనితనూభవునను వుఁ గాంచఁ
దనవైభఁ దనయేపు ధారాధరతురంగు నతనితనూభవుఁ బ్రతిభ మించ

తే. ధరణి ప్రాంసుమహారాజదత్తమత్త, కరటిఘటఘోటకిభటాదఘనవిభూతి
ప్రబల శ్రీమద్వజారతరాయవిజయ, లాంఛనానందరంగధరాపరుండు. 13

సీ. అమితవిక్రము లైనహాదురావు లొకచోట నొకచోట మత్తరాహుత్తతతి
సరిలేక మిటిమీఱుసరదారు లొకచోట నొకచోట రాయబారికసమూజ
మమరఁ గుంపినవర్తకావళి యొకచోట నొకచోటఁ దక్కు--నుద్యోగిజనము
ఘనధకాముండలాఖండలు లొకచోట నొకచోట రాయనిమోగినయము

తే. లొకట కార్బికతార్కికసుకవిరాజ, ఎందిమాగధగాయకవైణికభట
నటనిటులుగొల్వఁగాసమున్నతవిభూతి, రమణఁగొల్వుండెనానందరంగవిభుఁడు. 14

వ. వెండియు సముద్దండభుజాదండముండలా గ్రఖండితారిభూమండలాఖండలచుండా
అకాండనరూధిమండలుండును, మండలీకృతకోదండ చూక్తచండకాండదండి
తాధియాతిసమూహ ఢిల్లీశ్వరప్రముఖరాజన్యమూర్ధన్యశస్త్ర నిస్తుల కోటిరకోటి
రచితశోణమణి శ్రేణీవిరాజిత పదరాజిత ప్రాంసుమహారాజేంద్ర హృదయాను
గతచర తుఁగుంపినిప్రభుపర్య సర్వకార్యనిర్వహణచణ మహిపావిశేషుండును,
శేషశయానచరణారవిందమకరంద తుందిలేందిందిరాయమాన మానసకథాభి
(కిడాంబి) శ్రీనివాసాచార్యవర్యపదభక్తివైభవుండును, భవనాంతరప్రవర్ధమాన
సామ్రాజ్యలక్ష్మీవిలాసభానురుండును, సురధేను మందాకిని మందార కుందార
విందారి బృందారకాహారహారడిండీర తుషారక్షీరపారావారవారణాహిత సితఘు
ణాఘన ఘనసారనారదపారదహారదాళరధరదరపురస్ర కారగిరిశిలీశమరాళ హరి
దంతకరిదంతనితాంత కాంతయశస్సమాక్రాంత భూనభోంతరుండును, తరతమ
ప్రజ్ఞావిచక్షణుండును, క్షణక్షణ ప్రవర్ధతోత్సాహబాహుళ్యుండును నగుచు నిగ
నిగమను మగతాలనిగరాలజిగి చాలఁజాలుకొను బాళువారుటంపు బోదియలప్రోది
యల మించుపగడాలజగడాలకంబంబులు డంబుమీఱి విడంబించుసిరాజచందువుల
నందంబై చెలువొంది నిండుసరిగెబహతిపనివార్యజాలరులక్ జాలుకొని క్రొత్త
మూర్తియపుగుంపుల నింపఁజాలుతివాసులరతినంపు జతినంబుల మించు జలతారు
బారిమెఱుఁగుదిండ్లు బటువుబిల్లలు నుల్లసిల్లుకొల్వుకూటంబున సుఖాసీనుండై
సకలరాజాధిరాజపరివృతుండ పగుపట్టాభిరామమూర్తి తెఱఁగున నిఖిలయాధవసము
న్వితుండైనకృష్ణదేవుని తీవిని సమస్తబృందారకసంసేవితుండైనదేవేంద్రునిచందం
బున నపారతారకాగణమధ్యభాసమానుండగుపూర్ణచంద్రునియోజం దేజరిల్లుచు.

నొకయెడ జితామిత్రులగుమిత్రులును, నొకచెంతఁ బురోహితులగుపురోహితు
లును, నొకచాయ గాత్రకులగుగాయకులలును నొకదండ శులగుపండితులును,
నొకయోర వర్ష్ణులగు నర్ఘులును వెలయ నొకక్రేవ శేషిత గద్యపద్యా

త్తమదివ్యప్రబంధంబుల వందిబృందంబు కైవారంబుసేయ నొకచో భావభవశాస్త్ర ప్రవీణ లగుగణికామణికాగణంబులు స్వాభావరీతి సభారమ్యంబుగ నృత్యగీతవా ద్యాభినయంబు లభినయంబుగా మెరయింప నొకచక్కి రాయసము లగురాయస ములును, నొకవంకఁ బ్రవర్తకు లగుప్రవర్తకులును, నొకచోట, నిష్కపటవంతు లగునిష్కపటవంతులును, నొకపొంత మహాదాశుచిత్ర విస్తారశ్లేషావిశేషాధికసా హిత్యంబులు కవిరాజులు ప్రకటింప నొకయిక్కఁ బరమపావనరామాయణభారత భాగవతాష్టాదశపురాణేతిహాసప్రసంగ నిగూఢార్థ తత్పరతావాదప్రతివాదంబులు సేయుశాస్త్రజ్ఞు లెసంగ నొకదాపున బహువిధసమర నిపుణతాసహాయ శూరవీర సందోహంబును, నొకచేరువ నప్పాజి భట్టి యుగంధరాదిమంత్రి మూర్ధన్యప్రతి మాన మహిమావిభవాప్రతిమాన మానభాసమాను లగునమాత్యశేఖరులును, నొక్క దిక్కున నటవిటభట పరిహాసిక వైణిక వైతాళిక ప్రముఖపరివారంబును యథాస్థానం బులం బరివేష్టించి కొలువ భూలోకదేవేంద్రునిచందంబున వైభవోన్నతుఁడై పేరో లగంబునఁ గొలువుండి. 15

మ. నను శ్రీసాంబపదాబ్జసేవకు నపూర్ణాపూర్ణకారుణ్యభా
జనసంశీలుఁ జతుర్విధాంధ్రకవితాసల్లక్షణగ్రంథశో
ధనధీసంయుతు భావగర్భపదపద్యాళిప్రబంధానుబం
ధను నిన్ గస్తురిరంగసత్కవిని జెంతన్ బిల్చి నెయ్యంబునన్. 16

మ. కవితాధోరణి నెన్న నీవలె సమగ్రఖ్యాతి గైకొన్నవా
రవనిం బ్రౌఢు లనేకు లొప్పెదరు వారల్లోన యున్నన్ భవ
త్కవితల్ భద్రకరంబు లయ్యె నదిగాకన్ మాకుఁ బట్టంపుస
త్కవి వీవైతివి గావునన్ బుధమణీ కస్తూరిరంగాగ్రణీ! 17

క. అబ్బురముగ నిచే నొక, కబ్బము గావించి దానిఁ గైకొని కీర్తుల్
బొబ్బిల నందఱితో నను, గబ్బిగఁ బాలన మొనర్తుఁ గడు ముద మొదవన్. 18

తే. సప్తసంతానములను శాశ్వతయశంబు, దనరఁ జేయును సత్ప్రబంధంబు గాన
గరిమతో నొకలక్షణగ్రంథము ను, మ్మదంకితమ్ముగ రచియింపు మనుచుఁ బలికె. 19

వ. సగౌరవంబుగా సన్మానించి పనిచిన నమందానందంబు డెందంబున సందడింప మం దిరంబునఁ జేరి మదంతరంగంబున. 20

క. భువనోపకారముగ నను,నవముగ నాపేర లక్షణగ్రంథమునున్ (మనన్)
వివరింపు మనుచుఁ బ[illegible]కుట, సవరణ నేఁ జేయుసుకృతసారము గాదే! 21

వ. కావున వాదిమ[illegible]ప్రభృతులు గావించినదశవిధచ్ఛందంబులు, లక్షణకావ్యం బులం గ్రో[illegible]నఁ గలసారం బంతయు లక్షణంబుగాఁ గైకొని కాళి

దాసాదిగీర్వాణకవులు నన్నయభట్టప్రముఖాంధ్రకవులు గావించిన మహాకావ్యం
బులందు లక్ష్యంబులు వివరించి సకలవిషయస్ఫుటంబుగా నానందరంగచ్ఛందం బను
లక్షణగ్రంథంబు విస్తరించెద 22

తే. వనలతోఁ గూడి వానించునారీతి, శంఖమునఁ గూడి తీర్థమూజలము భాతిఁ
బూర్వసుకవీంద్ర సాహిత్యములను గలసి, నేను రచియించుసాహితి నెగడకున్నె? 23

వ. అని యిం తిం తనరానిసంతసంబున వజారతరాయనిజమానందరంగరాయచక్రవర్తి
శేఖరసంకితంబుగ ఛందంబుఁ బొందింప నుద్యుక్తుండ నగుటంజేసి తత్కృతిపతి
వంశావతారం బభివర్ణించెద. 24

సీ. ఏదేవదేవునిపాదపరాగంబు శిరసావహించు నిర్జరసమూహ
మేమహానుభావుడివ్యనామకీర్తనములు భజనగావింతురు పరమమౌను
లేస్వామిశుభమూర్తి నిక్షీంప మదిఁ గోరి కమలజప్రముఖులు నెమకుచుందు
రేదయానిధియపాంగేక్షణం బాశించి వ్యాసాదిసద్భక్తు లాశ్రయింతు

తే. రట్టిపురుషోత్తమునిఁ బరమాత్ము డైన,కృష్ణదేవుని సుతునిఁగాఁ బేర్మిఁ బడసి
బలిమిఁగలిమిని మించివేర్పల్లెనుండు, నందుఁడొకనాఁడు సంతానందుఁడగుచు. 25

సీ. శ్రీకృష్ణమూర్తినిక్షీంచి మించినభక్తిఁ "బరమాత్మ జగదీశ భక్తవరద
నీవిట్లు ఎనుదేవదేవతీదేవులకడుపునఁ బుట్టి వాకొడుక వనఁగ
నమరి సమస్తలోకములను సత్కీర్తి యొనరఁ జేసితివి యింకొక్కమనవి
యున్నది నీవు సమున్నతప్రేమ మద్వంశంబున జనింపవలయుఁ" ననుచు

తే. నెలమిఁ బ్రార్థింప నట్టులే కలియుగమున, నవతరించెద నని చాల నాదరించి
పలుక వానందుఁ డుల్లంబు పల్లవిల్ల, నల్ల వేర్పల్లె శ్రీ లుల్లసిల్ల వెలసె. 26

క. అతనిమనుమలు భువన,ఖ్యాతభుజాబలవినిర్జితారాతిధరి
త్రీతలనాథులు కొండఱు, నూతనరాజ్యపరిపాలనోత్సుకు లగుచున్. 27

తే. ప్రబలి తమకు విభాగసంప్రాప్త మగుచు, నెగడుమంజీరవాణీమణీతటాక
మంచితనిజోత్తమాంగంబు లనుపురశ్రీ,యమును నేలుచు నుండిరి హర్షమునను. 28

క. అం దగ్రవంశజుఁడు గో,విందనృపతి యయనపురము వెస నేలుచు శ్రీ
అంది యంశంబొంది విజయ,నందనుఁ డనుపేర వెలయునందనుఁ బడసెన్. 29

వ. ఇట్లు వడసిన యాకుమారశ్రీముఖుఁడు దినదిన ప్రవర్ధమానుండై, చతుష్షష్టివిద్యా
విశారదుండై సకలశుభలక్షణలక్షీతుండయి తేజరిల్లుచు నొక్కనాఁడు మృగయా
వినోదంబుగా వనాంతరంబునకుం జని యచ్చట విహరించుసమయంబున. 30

సీ. ఘనుఁడు విద్యారణ్యకఁ డనుపుణ్యపురుషుఁడు, బహుళితరైశ్వర్యపదవిఁ గోరి
పరదేవతోపాస్తి బహుకాల మొనరింప, నయ్యంబ ప్రత్యక్షమగుచు నిదుం
గోర్కె లీడేర్ప నింకొకజన్మమున కంచుఁ, బలికిన వ్యాకులపాటుఁ జెంది
సన్న్యసించినను దత్ప్రణమున నాదేవి, సాన్నిధ్యమై మహైశ్వర్యసమితి
తే. బలిమి నొసఁగినఁ జింతించి తెలివిఁగాంచి, విజయనగరాజ్యపురమునఁగావించి మించి
దీనిఁ బాలించుటకు యోగ్యుఁడైనవేటి, రావ్వఁడో యనియార్తిలోఁ జెంచుచుండ.
తే. అమహారణ్యసీమ వేటాడువిజయ, నందమునిఁ జూచి యతని నానగరమునకు
ధీకరంబుగఁ బట్టాభిషిక్తుఁ జేసి, విజయనందనరాయ లఁప్పే రొసంగె. 81
చ. అతఁడు సమస్తభూమిపలయం బనవద్య విశేషనీతిప
ద్ధతిఁ దగ నేలుచుం గుటిలదర్పవిరోధివరూధినీసిమ
ప్రతతిసవాస్రభానుఁ డనఁ బ్రస్తుతికెక్కి మనోజ్ఞభాషి యై
శ్రితజనపోషియై ప్రజలఁ జేకొని ప్రోచెను ఐన్నివాసిగన్. 82
సీ. అమహామహనకు రామచంద్రాఖ్యరాయలు పుట్టె నతనికి నెంచ (యంబ) దేవ
రాయ లావిభునకు రాజశేఖరరాయ లానరేంద్రునకు గోళనరసింహ
రాయ లతనికి శ్రీరామచంద్రేశుఁ డాఘనునకు లాంగూలగజపతీంద్రుఁ
డతనికి గరుడసుహాదేవరాయ లాధీరున కచ్యుతదేవరాయ
తే. లాయనకు వీరనరసింహరాయనృపతి, చంద్రు లుదయించి రందఱు ఛత్రపతులు
చక్రవర్తులు నై ధరాచక్ర మేలి, మేలుఁగాంచిరి ప్రజలు మేల్తే అనంగ. 84
సీ. అవీరనరసింహభూవరుపట్టంపురాణి లక్ష్మమయందు రామదేవ
రాయలు తిరుమలరాయలు శ్రీరంగరాయ వేంకటపతిరాయఘనులు
హేమంతరాయ లీయేపురు పుట్టిరి యిడపక త్తెనదీపాలి యందుఁ
గృష్ణరాయలు పుట్టి కీర్తిగానప్పాజి యనుమంత్రిఁ గూడి రాజ్యంబుఁ జేసె
తే. యళమ కెట్టింప బంధువు అనుమఁడింప, దొలుతఁ జెప్పినయేవురయొరలు కొంత
సీమ కధిపతు లై రందు రామదేవ, నృపతిమణి చంద్రగిరిదుర్గ మేలుచుండె. 85
క. అరామదేవరాయఖ, ర్వారిమణునకుఁ దివాకరసమద్యుతి యై
మీతి కళాధరుఁ డనఁగను, మారుఁడు జనియించె వఁళిమండనుఁ డగుచున్. 86
చ. అలితగుణాభిరాముఁ డగు అంకయశోవిభవుండు సింహస
ద్బలుఁడు కళాధరుండు తనుతాతలనాఁటివిరాశి యై సమ
జ్జ్వలబలరాశియో యనఁగ బట్టణరాజ్యముఁ జేరి యిచ్చటం
జెలువుగ రాజ్యపాలనము నేయుచునుండె ననేకవర్షముల్. 87

క. నెరయోధ దదీయుకళా,ధరునకుఁ గౌముదికి గర్భదారకుఁ డనఁగా
వరపుత్త్రిఁ డొకఁడు పుట్టెను, గరికలభమురీతి బలవికాస ప్రౌఢిన్. 38

వ. అతఁడు దినదినప్రవర్ధమానుం డై నిఖిలవిద్యానిధానుండై వదాన్యగుణవిభాస మానుండై యయయనగరము పాలించుచుండఁ దదీయుకీర్తి నిఖిలదేశంబుల నిండి మెండుకొనినం జూచి కుముదుండు మొదలుగాఁ గలకవిదిగ్గజంబు లెనమండ్రు గోలకొండనుండి వెలువడి యాగర్భదారకన్యపాలుని రాజధాని యైన యయన పురంబుఁ జేరి నగరివాకిట వచ్చునెడ వంపు వడ్లకణజంబు మూందలఁ బిందియున్న ధాన్యం బేర్పఱించునేర్పరియై గర్భదారకుం డని యచ్చటివారలచే నెఱింగి యిట్టి వాఁడు మన కేమి త్యాగమొఱుఁగఁబోయెడి నెందుకు వచ్చితిమని మంతనంబునం గొంతచింతించి యంతలో నిసుమంత దిటవు దెచ్చుకొని యతనిచెంతం జేరి యూహీర్ష దించిన రాజన్యమూర్ధన్యుండు వారియంతరంగం బెఱింగి చిఱునవ్వునవ్వుచు యవ్విద్వన్నికరంబును, దనయంతఁబురంబునకుం దోడ్కొని పోయి రంగవరాయ బాగారుపల్లెంబులఁ జిరత్నంబు లగునవరత్నంబు లుంచి పేరుపేరఁ వడ్డించి భుజి యింపుఁ డని యుపచరించిన నయ్యర్థి అతనిసమర్థతకు మెచ్చుగా మెచ్చినంజూచి యనంతరంబ చద్రస్తోవేతంబుగా భోజనంబుఁ జేయించి వలయాధనకనకవసు వాహనభూషణాంబరంబులు బహుమతు లొసంగి యొసంగినప్రేమను మీఱ్గొలి పిన వార లుప్పొంగి. 39

సీ. శిబిన్యపాలుఁడు ఘనశ్రీమంతుఁడైయుండి తూఁచియిచ్చినయట్టిశోఁచఁదనమూ
వైరోచనుఁడు చక్రవర్తియై యుండియుఁ గొలిచి యిచ్చినయట్టిపలుచఁదనమూ
పుడమిలోధారాధరుఁడుఘనుఁడైయుండి మొలఁకలు నెట్టటుయిచ్చునూలుచఁదనమూ
నెరదాత యనుపేరఁ బరఁగి రాధేయుండు బదులుకు బదులిచ్చుపరుసుఁదనము
తే. సారె నిందించి నికీర్తి సన్నుతించు, వారికిని వారి...యవ్వారిగాను
ధన మొసంగెడుదాతలదాత వీవె, ప్రకటగుణశీల గర్భదారకన్యపాల ! 40

చ. ఇఁక నినునంటిదాత గలఁడే త్రిజగంబులలోన నెన్నఁగా
సకలగుణాభిరామ యని సారెకు సన్నుతిఁజేసి గోలకొం
డకుఁ జని గర్భదారకగుణాతిశయంబుల నెల్ల మేలు త
ప్పక మకరాంకభూపతికిఁ బల్కిన నాతఁడు సంతసింపుచున్. 41

తే. గర్భదారకుఁ బిలిపించి గారవించి, ఛత్రపతి యనుపేరును పేర్చి పురము
కోటిరాజ్యంబు రథరథ్యకుంజరములు, సన్నుతు లొసంగి పనుప నుత్సాహశీల. 42

ఉ. పేర్చి పురంబుఁ జేరి కడుపేర్మిక మీఱఁగ దానధర్మముల్
పాత్ర మెఱింగి సేయుమ నపారయశంబును గాంచి యొంతయుం

బుత్రులలేమి డెందమునఁ బొక్కుచు నుండెడుగర్భదారక
చ్ఛత్రపతిక్ష్మాపతికి సారసనేత్రుదయాసమగ్రతన్. 43

క. శ్రీలక్ష్మాంబయు(దల్లి)దును, శ్రీలయనరనాథశౌరి సూనృతభాషా
శీలుండు ఎడమలధరణీ, పాలుండుం దిరుమలవిభుండుం బ్రభవించి రొగిన్. 44

వ. అందు. 45

సీ. సకలజనామోదచర్య వాక్యప్రౌఢి నేదాశ యాథాశ నెగ్గులాడుఁ
గమనీయరూపరేఖావిలాసస్ఫూర్తి నేధర్త శ్రీభర్త నెదురుమాడ
నసమానతరసముద్రైశ్వర్యవిఖ్యాతి నేరాజు రారాజునే పణంచుఁ
బ్రవిమలతేజోవిభాసమానోన్నతి నేయినుం డాయినుచాయఁ దెగడు
తే. నట్టి శ్రీనందగోపవంశాబ్ధిచంద్ర, గర్భదారకవరపాలగర్భశుక్తి
మౌక్తికం బైనశౌలయమహీశశేంద్రు, సుగుణముల నెవ్వరికైనఁ బొగడవశమె.

తే. అట్టినెరయోధ యగుశౌలయాధిపతికి, శ్రీమదలమేలుమంగావధూమణికిని
బొమ్మయప్రభుఁడుదయించిభోగభాగ్య, గరిమసరిమన్నెదొరలెన్న ఖ్యాతిఁగాంచె.

చ. వెలవెలఁబోక యప్పుగొని వృద్ధిని జెందక మూలవస్తువుల్
అలిభువిఁ బాఁతుకోకను ఫలావధి నొందక ని(ల్చి)చ్చి యిచ్చి యా
కులపడకుండ నేని యొకకొంత సమం బగుఁ గల్పకం బిలన్
వెలయఁగ బొమ్మయప్రభుని విస్ఫుటదానకలావిభూతికిన్. 48

వ. అని జనులు వొగడ ఖ్యాతినిం గాంచి. 49

క. నయనమ్మయందుఁ గనియె, న్నయనోత్సవ మొంద సుతుల నయముగఁ బెదబొ
మ్మయవరనాథుని చినబొ, మ్మయధీయుని గదనశూరు నమితోదారున్. 50

సీ. ఆచిన్నబొమ్మనృపాగ్రణిగర్భాబ్ధిచంద్రుఁ డై బొమ్మయక్ష్మాధవుండు
నయనప్రభుండు కృష్ణమునుండు వర్ధమానావనిపతి రామధీవరుండు
లక్ష్మీనృపాలలలామం బనఁగ నిట్టిపుత్త్రి లాఅంగురును బుత్త్రి రైన
మంగళావతి పుట్టి మహిఁజాలవర్ధిల్ల నందగ్రజుండు బొమ్మయాధిపతికి
తే. జాయ యైతగురామానుజమ్మయందు, వెంగడవిభుండు శ్రీతిరువేంగడేంద్రు
డనఁగ నిద్దఱుసుతులు మంగమ్మ యనెడు, తనయజనియించి కాంచిరిభువయశంబు.

క. శీవిని నావెంగడధా, త్రీవిభునకు నందనులుగఁ దిరుమలభూపుఁడున్
గోవిందనృపతి వెంగడ, భూవరు లుదయించి రమితభుజబలు లగుచున్. 52

తే. చతురుఁ డౌతమ్మ లధరాధిపతికి వేంక, టాచలనృపాలశేఖరుం డవతరించె
ముత్తిరుల గోవిందవరనాథమణికి రంగ, పాలిజనియించెముగుశాభిశాముఁడనఁగ. 53

వ. ఇంతకు మూను వివరించియున్న బొమ్మన్నపాలక రామానుజాంబికాగర్భశుక్తి ముక్తాయమానభవ్యగాత్రంబును, సకలజనమిత్రంబును, బుణ్యచారిత్రంబును, సైనతిరువేంగడధరణీరమణుండు శుక్లపక్షసుధాకరునిచందంబున దినదినప్రవర్ధమానుండై రాజాధిరాజపూజనీయుండై తేజరిల్లుచు. 54

సీ. నీలకంధరుఁరీతి నీలకంధరుభాతిఁ దనదానవిభనంబు ఘనతఁ గాంచ
రాజరాజును మీఱి రాజరాజును గేరి తనమైశ్వర్యంబు ఘనతఁ గాంచఁ
జిత్రభానుని గెల్చి చిత్రభాను నదల్చి తనవిక్రమోన్నతి ఘనతఁ గాంచ
హరినందనునిమించి హరినందనుహసించి తనమోహనాకృతిఘనతఁగాంచ
తే. నందగోపాలవంశరత్నాకరైక,పూర్ణచంద్రాయితాంగవిస్ఫూర్తి బొమ్మ
యావనిపాలరామానుజాంబికాత,నూజుఁ డగుతిరువేంగ డేంద్రుండు వెలయు. 55

సీ. అసురగురుఁ డైన నాతనిదెస కేగి యనుసారిగా మాటలాడఁ గలఁడె
చతురాననుండైన నతనిచమత్కృతికింతైన నుత్తరం బీయఁగలఁడె
యలబృహస్పతియైన నతని యోజనరీతి దీర్ఘదర్శితఁ గని తెలుపఁగలఁడె
యాదిశేషుండైన నతనివాగ్గాటికిఁ బ్రతిపోటిగా నిల్చి పల్కఁగలఁడె
తే. యెంతమతియెంతచతురతయెంతయుక్తి, యెంతవాక్ప్రౌఢియని జనులెల్లఁబొగడ
నెగడెఁదిరువేంగళేంద్రుండుజగతిలోన, భూపమాత్రుఁడెయవతారమూర్తిగాక.

సీ. తీరనివ్యాజ్యములిరుగుపూనుచు యుక్తి తీరనితగువులు దీర్చుశక్తి
యెటువంటివారైన నెంతలేదనుపద్మ ప్రాంసుభాషను కథల్పల్కుముద్దు
సమయోచితముగ నిసభలఁ బలెక్కడు నేర్పు హితుల నేరములు సహించునోర్పు
తనకుఁ బ్రియోక్త లందఱుఁబల్కుదగువీఁక పురుషసింహ మనంగఁబొసఁగుడాక
తే. గాంచి యిలఁజా(ల)తి దొరల మెప్పించి మించి,కవులఁదనియించి చుట్టాల గారవించి
యహితుల నణంచి దిక్కుల యశము నించి,ప్రబలు శ్రీతిరువేంగడప్రభుకిరీటి. 57

వ. ఇవ్విధంబున మహాయోగశాలి యై ప్రాంసుహింగ్లీజుదినమార్గయొలందాయం పరు దొసపురతకేశు మొదలయినజాతిభాషావిశేషంబులఁ బ్రవీణతఁ గాంచి యాయా జాతిపాదరులకుం దెలియునిగూఢార్థంబులఁ దెలియఁజేసి వారిచే మేలు మేలని పొగడికలు గాంచి యితరమతంబుల మర్మకర్మంబులన్ని యుఁ బరిశీలించి జ్ఞాననిధులయినసకలకళావల్లభసన్నిభులగు తోటరమల్లు ప్రముఖులకు విశదపడనిభావార్థంబుల మాటమాత్రంబున నాటలవలెఁ దేటపడిచి బుద్ధి మూర్తీభవించినట్లు ధైర్యంబు సాక్షాత్కరించినట్లు, చాతుర్యంబు రూపంబు గైకొన్నట్లు నీతి యాకృతిం దాల్చినట్లు డేజరిల్లి పరేంగితజ్ఞానంబును, దారతమ్య విమర్శనంబును ఘటనా ఘటన సాతుర్థ్యంబును నుచితానుచిత కార్యవివేచనంబును గలిగి యవ్యాజపరోపకార

మూర్తియై దిగంతపరివ్యాపితవిశాలకీర్తియై ప్రవర్తిల్లునమ్మహాపురుషుని ప్రభఁజూచి
సైరింపఁజాలక ప్రాంసుకుంపిని కార్యధురంధరుం డైన [1]జంత్రాలు పట్టంబునుం
బూని దొరతనంబు సేయు ముశియనె జన్రాలు కొన్నికుచోద్యంబులు సేసి నా
నాఁట హెచ్చుగా మచ్చరించిన నాజాడ దెలిసి యేవిధంబున నైన నితని మట్టు
వెట్టెదనని యెంతయుం బంతగించి సీమకు నూత్రంబులుపన్ని లక్షాంతరంబులు
కర్చుచేసి విస్తారంబుగా దస్తరంబులు వ్రాయించి ప్రాంసురాజన్యున కాజంత్రాలు
దుర్వ్యాపారంబు లెఱింగించి తత్క్షణంబునం బదులుదొరను రప్పించి యాతని
చేత వాము శేయించి చెరను వానిఁ బట్టి కట్టించి కొట్టించి గిడ్డంగిన వేయించి తనమనం
బునం గలచలం బంతయుఁ దీర్చికొని పద్దుచెల్లించితి వని యెల్లవారలుం గొనియాడఁ
గుంపిని(ణి)కి ముఖ్యమంత్రియై యవతారపురుషుం డనఁదగిన ము శేను నంతటిదొర చేత
మెప్పులొందుచుఁ బెంపొందినంజూచి నవాబులు, సంస్థానపతులు, సాఁటివారలు
వర్తకులు నాశ్చర్యంబునం బొదలి యిట్లనిరి. 58

సీ. [2]జాతికొంసేలు మేజాపల్కఁ బైఁ గొట్టి లీల నేఘనుఁడు చెల్లించుకొనియె
సీమమట్టు ఫిరాదు చేసి దస్త్రాల్ వ్రాసి యేతంత్రి [3]కపితాను నెత్తఁ గొట్టెఁ
దగఁబ్రాంసుచొరలతోఁ దగవులకేర్పడియేదిటవరి నిర్వహించి మించెఁ
గరితోరపట్నాలు గలుగుమంత్రులలోనఁ జెలఁగి యే మేటి ప్రసిద్ధిఁ గాంచె
తే. సకలభాషలు మాటాడఁజమువ్రాయ, నిపుణతవహించియెవ్వాఁడునెగడెజగతి
నట్టితిరువేంగళేం ద్రుగుణాతిశయము, లెలమిఁ బన్నగపతి కైన నెన్న వశమె? 59

సీ. ఏతంత్రియుజ్జ్వలశ్వేతాతపత్రంబు పరితాపమును జేయుఁ బగతురకును
నేజనపాలునితేజంబు చీఁకట్లు గ్రమ్మించు రిపుకోటికన్నుఁగవల
కేనెరయోధసు దానఘనుం డధికము నేయు వైరిశోకానలంబు
నేమంత్రిసత్కీర్తిసోముఁ డించిం(కిం)చు నిర్ణిద్రారిసేనాసముద్రములను
తే. జగతి నేమేటి నెరడాక సాటియైన, సుంత్రులకు గుండె గాలంబుమాడ్కిఁదనరు
నట్టితిరువేంగడేం ద్రుదీ పైనయోధ, కలుగనేర్చునె మూఁడులోకములయందు. 60

క. అతనికులపాలికామణి, పతిభక్తివిశాల బంధుపరిపాల యరుం
ధతిసదృశశీల బుధస, మ్మతసద్గుణజాల లక్ష్మమాంబిక వెలయున్. 61

చ. సతిపతు లిద్ద ఱెంతయును సం(తతి)పద గాంచు తలంపునఁ మహా
వ్రతములుఁ దీర్థయాత్రలుఁ దపంబులు బ్రాహ్మణపూజయుఁ శివా
యతనిలయంబులుఁ వనచయంబులు సత్రము లగ్రహారముల్
వితతతటాకపాళి చలివెందర లచ్చపుభక్తి సేయఁగన్. 62

---

1 General. 2 Council. 3 Captain.

వ. ఇవ్విధంబున నప్పధూవరులు సుపుత్త్రులఁ బడయుటకై కావించుపూజల శ్రీ కృష్ణమూర్తి సంతసిల్లి తొల్లి నందునికులంబున నవతరించెదనని యతనికి వరం బొసంగినవిధంబు దలంచి యీతిరువేంగడనాథునకు లక్ష్మమాంబికకుఁగూర్మి నందనుఁడనై యుద్భవింతుంగాక యని నిశ్చయించి. 63

మ. క్షితిలోఁ గోసలరాజవర్యసుతకుఁ శ్రీరామాఁ డాపార్వతీ
సతికిఁ శక్తిధరుండు గల్గుగతి గృష్ణస్వామి విఖ్యాతిగా
నతులప్రౌఢిని లక్ష్మమాంబసుతుఁ డై యానందరంగక్షమా
పతిచంద్రుండన నుద్భవించెను గలాభాగప్రపూర్ణాకృతిన్. 64

క. అతనికి సహోదరుం డై,మతిధృతివితరణకళాచమత్కారమహో
న్నతుఁడు తిరువేంగడమహీ,పతి యుద్భవ మై చెలంగె బాలార్కక్రియన్.65

సీ. ధైర్యంబు సంతతౌదార్యంబు శౌర్యంబు గాంభీర్యచాతుర్యకళలములు
మతి శక్తి ఘనయుక్తి మధురోక్తి పితృభక్తి యుచితజ్ఞతయునీవియోర్పునేర్పు
దాక్షిణ్యమును జల్లఁదనము చక్కదనంబు రసికత యాశ్రితరక్షకతియుఁ
దారతమ్యప్రౌఢి తంత్రంబు శీలంబు సత్యవాక్యోన్నతి చలము బలము
తే. నుగ్గుతోఁ బాలతోఁ దల్లి యొనరఁగూర్చి,ప్రేమ నల్లారుముద్దుగాఁ బెంచినట్లు
లఖిలసుగుణాభిరాముఁ డై యనుదినంబుఁ,బ్రబలె నానందరంగభూపతికిరీటి. 66

చ. తెలివికిఁ బుట్టినిల్లు జగదీశుల కెల్లను మేలుబంతి వి
ద్యల కొరగల్లు తాలిమికిఁ దావు వదాన్యతకుఁ నిధాన మా
ప్తులకును మెట్టపంట కవిభూసురవాటికి గల్పవాటి రా
కలియుగకృష్ణమూర్తి యనఁ గాంచెను రంగవిభుండు కీర్తులన్. 67

సీ. శ్రీ విష్ణునంశచే నావిర్భవము చెందుకతమున శ్రీరంగపతి యనంగ
సర్వజనానందసంధాయి యగుటచే నెలమి నానందరంగేంద్రుఁ డనఁగ
లఖిలదిక్కుల విజయముఁ గాంచఁగా విజయానందరంగభూజాని యనఁగ
మెచ్చి పాచ్చా కితా బిచ్చటచే వజారతవిజయానందరంగరాయ
తే. లనఁగ బొరుప నామధేయముల వెలసి,శుక్లపక్షసుధాకరనూత్నగాను
దినదినంబున కమితవర్ధిష్ణుఁ డగుచుఁదేజరిల్లును దులలేనిరాజసమున. 68

సీ. బంగారుకొండ దా ముంగిట నమరెనో సురభూజరాజంబు పెరటిచెట్టో
శ్రీ రామమాడసంచితముగానున్నదో కామధేనువు దొడ్డిఁ గట్టినాఁడో
రసవాదశక్తి కరస్థలామలకమో తఱుచునిక్షేపంబు దొరకినదియొ
తగధనాంజనవిద్యఁ దా నేర్చుకొన్నాఁడో స్పర్శవేధియు బొక్కసమునఁ గలదో

తే. కాకయుండిన నిటుల లక్షలకొలంది, నిచ్చి యర్థులఁ దనియింప నెనరిళక్ష్మ
మని జనంబులు దనకీర్తి వినుతిసేయఁ, బ్రబలు జితవైరి యానందరంగశౌరి. 69

శా. అంతం జెంగలిపట్టునం దనరుశేషాద్రీంద్రసత్పుత్రి యా
కాంతారత్నము రూపవిభ్రమకళాకారుణ్యదాక్షిణ్యవి
శ్రాంతిక్ష్మలక్ష్మిని మించుసద్గుణసమాజక్ష్మంగతాయాసతిక్ష
సంతోషంబునఁ బెండ్లియాడె విభవైశ్వర్యంబు లుప్పొంగఁగన్. 70

సీ. సదమలపతిభక్తి సాధ్వీదరుంధతి యసమానగుణముల నాదిలక్ష్మి
దీనులపాలిటిదేవతారత్నంబు నన్నదానప్రౌఢి నన్నపూర్ణ
యాశ్రయించినవారి కపరునిక్షేపంబు పొలుపొందునోర్పున భూమిదేవి
కొనియాడువారికిఁ గొంగుబంగారంబు బంధుజనములకుఁ బారిజాత.

తే. మనుచు జనులెల్ల వేనోళ్ల నభినుతింప
సత్యమును ధర్మమును బద్ధుఁ జ్ఞాదనము
దయయు దాక్షిణ్యమును బూని ధరను బ్రబలు
మాననికురుంబ యలమేలుమంగమాంబ. 71

సీ. కన్నులా చిన్నారిపొన్నారికి బిడారు చూపులా కరుణకుఁ బ్రాపు దాపు
పలుకులా సత్యసంపదలకుఁ బుట్టిల్లు గుణములా యమృతానకు నిలయంబు
వితరణమా సదావిశ్వవిఖ్యాతంబు శీలమా లోకప్రసిద్ధికరము
చిత్తమా బహుధర్మచింతనాయత్తంబు పుణ్యమా సౌజన్యమునకుఁ దావు

తే. నగుచు నేసతీమణికిఁ జెన్నలరు నట్టి, శ్రీమదలమేలుమంగమ్మ చెయ్యివట్టి
నదిమొదలు ప్రాజ్యసామ్రాజ్యపదవిరంగ, భూపతికినాఁడునాఁటికుప్పొంగకున్నె.

సీ. పెండ్లియాడినమొదల్ పెనిమిటి ఐశ్వర్య మధిక మై వెలసినయతిశయంబు
చేపట్టినదిమొదల్ చెలువునకును గీర్తి విస్తరిల్లుచువచ్చువిస్మయంబు
బొట్టుగట్టినమొదల్ పురుషునకునుమండ లాధిపత్యము వచ్చునద్భుతంబు
చేకొన్నయదిమొద ల్చెలఁగి భర్తకు దొరా దొరలెల్ల స్వవశులై పరఁగువింతి

తే. యింతయంతని కొనియాడ నెవరినేర్మి, మహితలక్షణవతి యైనమంగతాయి
యాదిలక్ష్మియె నిజము కాదనిన నెట్లు, రంగశౌరికిఁబట్టంపురాణియగును. 73

క. అని జనములు దనుఁ బొగడఁగ, ఘనతరగోభూహిరణ్యకన్యాదానా
ద్యనుపమదానంబులు భ, క్తినిభూసురకోటి కొసఁగి కీర్తిఁ జెలంగున్. 74

75

వ. అంత.

గీ. సీమలోనుండి ఘార్జిన్సరాజ్ఖేఖరుండు, పనిఁడిబెత్తంబుభూషణాంబరము లనిచి
కుంపినిదచాసితసమీయఁసాంపుమీఱి, రహిచెలఁగమీటియానందరంగశౌరి. 7

సీ. విసువక యేవేళ విషదవృత్తి భరించు కులపర్వతంబులకొలఁది యెత్తఁగి
చెదరి మూలకుమూలఁ జేరినహరిదంత దంతావళంబులఁదారిఁ జూచి
యెన్నాళ్లికును బల లెత్తనేరకయుండు పన్నగవల్లభు బలిమిగాంచి
సతతంబు తా నధోగలఁ బడియున్నట్టికచ్ఛపప్రభునియోగ్యత గణించి
తే. లీల సర్వంసహారమణీలలామ, శ్రీవజారతరాయఁ డై చెలఁగువిజయ
రాజితానందరఁగవీరాగ్రగణ్య, పటుభుజాస్తంభమున నిల్చి ప్రమద మొందె. 77

వ. తదనంతరంబ. 78

సీ. సదమలాచారంబు సత్యవాక్యప్రౌఢి యమర చెల్వొందు లక్ష్మొంబ యనఁగ
దయయు దాక్షిణ్యంబు ధారాళగుణము చే వాఁణిల్లుకతన స్వర్ణాంబయనఁగ
అమరిక బుద్ధి శీలము నోర్పు నేర్పుచేఁ జెలివొందుజానకీదేవి యనఁగ
వారిభక్తి గురుభక్తి యా శ్రితావనశక్తిఁ బరఁగి శ్రీత్రిపురసుందరి యనంగ
తే. నలుగురు సుపుత్త్రికలు తదానందరంగ, రాయశేఖరునకు మంగతాయిసతికి
నుదయ మొందిరి సంతతాభ్యుదయ మొదవఁ, దల్లిదండ్రులయుల్లము ల్లలరింప. 79

క. అవిజయరాయరంగసు, ధీవరసవాజన్మ హైనతిరువేంగడగో
శ్రీవిభుఁడు నాఁడునాఁటికిఁ, బూవులచేరె త్తినటులఁ బోసఁగి చెలంగెన్. 80

గీ. ప్రాన్నపుడతకీసువార్వపార్సి తెనుఁగు, నరవమును మొదలయినభాషాంతరముల
మాటలాడఁజదువ వ్రాయమేటియగుచు, సాంద్ర తరకీర్తిరువేంగడేంద్రుఁడమరె.

క. నెరయోధ యై తగినయా, తిరువేంగడభూపవరణికిఁ దిరువేంగడధీ
వరవాళి రాజరాజే, శ్వరి యనుసత్పుత్త్రికయును జనియించి రొగిన్. 82

సీ. చక్కఁదనంబునఁ జక్కెరవిలుకాఁడు చల్లఁదనఁబునఁ జందమామ
మిక్కుటమైనట్టిలెక్కకు శేషాహి విక్రమక్రమమున విక్రమార్కుఁ
డమరు నశ్వారోహణమున రేవంతుఁడు సురుచిరవాక్పాళి సురగురుండ
ఘనదానవైఖరిఁ గలియుగకర్ణుండు సత్యవాక్యమున నజాతశత్రు
తే. యనఁగఁ జెలువొంది తిరువేంగడావనీంద్రు
గర్భకలశాంబునిధికి రాకామృగాంకుఁ
డగుచు నానందరంగేంద్రుఁ డనుదినంబు
మనుపఁ దిరువేంగడేంద్రుండు మహినిఁ బ్రబలె. 83

వ. తదనంతరంబ. 84

సీ. ప్రభవవత్సరధనుర్వాసశుద్ధాష్టమిభానువాసరము రేవతియుఁ దనర
లగ్నఁబు కటక మారాశిని గేతువు శాలుగింటను సూర్యనందనుండు

నాటిగట రవిబుధు లలసప్తమమున బృహస్పతికవిరాహు లష్టమమున
మహితనూజుఁడు నవమమునఁ జంద్రుఁడుగతి ఘనసార్వభౌమయోగం బెసంగ

తే. రాయసింహాసనాసీన రంగపతికి
శ్రీమదలమేలుమంగాసతీమణికిని
రమణ ముద్దువిజయానందరంగరాయ
చంద్రుఁడుదయించెసత్కళాసాంద్రుఁడగుచు. 85

సీ. ఈధన్యుఁడేకదా యెలమి సాక్షాద్విష్ణు నంశచే నుదయించినట్టిదేవుఁ
డీఘనుఁడేకదా యిల ఢిల్లిపాచ్ఛాయిచేతఁ బూజలు గాంచుశ్రీనిధానుఁ
డీరాజరాజేగదా రాజసింహాసనోద్దామసామ్రాజ్యయోగశాలి
యీమహామహుఁడేగదా మేటిమండలాధీశుల మొక్కు లందెడికిరీటి

తే. యనుచు సకలమహీపాలు రభినుతింప,శుక్లపక్షస్ఫురత్సుధాంశువలెదినది
నప్రవృద్ధి ముద్దువిజయానందరంగ, రాయమణి పట్టభద్రుఁడై రహిఁ జెలంగు. 86

క. ఈలీల నిరుపమానమ,హాలక్షణశాలి యగుచు నతఁడొదవినయా
వేశం దనరునవగ్రహ,లీలావసరములు నేర్పరించెద వేడ్కన్. 87

వ. తద్విధంబు. 88

సీ. రతనంబులను జాల జతనమౌ మొలనూలు బలుకిరీటంబు సొమ్ములు చెలంగఁ
దెలిచల్వఁ గట్టి ముత్తియపుఁ బేరులు దాల్చి మురు వైనచేంగోలు పూనిరత్న
సింహాసనస్థుఁడై చెనటివైరులఁ గొట్టి యఖిలధరామండలాధిపత్య
గర్వసంజనిత మోహనసంభ్రమమునందుఁ జిత్తంబు లీనతఁ జేసి మించి

తే. తగ నజాతారి యగుచు నుత్తరముఖముగఁ
బొడవుగాంచుచుఁ గుడిక్రేవ యొడరఁగాను?
అలుక తోఁచుట యవసరంబయ్యె కటక
లగ్నయుతకేతునపసరోల్లాస మరయ. 89

గీ. మతిచతుర్థాధిపతి శని సరిగె కంబి, నిలివలువకిరీటభూషాదిఁ దాల్చి
తూర్పు గని కుడికాలు ముందుంచి నిల్చి,యమరకేతుపట్టము గట్టి నవసరంబు. 90

సీ. మతియు నయ్యాటింట మెలయుచున్నబుధుండు లలిమీఱఁ బసపుచల్లడముఁబూని
బలుతోలుకుళ్లాయిపై నిన్పగొల్సును జుట్టిజందెంబువేసుకొని విల్లు
వమ్ము చేఁ బూని యాయనిలునిదెస కేగి బలిమి సమస్తభూముల జయించి
యాగ్నేయదిక్కున కందుండి చనుదెంచి గగనమండలమున కెగసి నిలిచి

తే. దక్షిణాభిముఖంబుగాఁ దనరి యూర్ధ్వదృష్టి గైకొని శరము సంధించిమించి,
పంతమున ముజ్జగముల దహింతుననుచు,నాగ్రహావేశమున నుండునవసరంబు. 91

గీ. అటీటను దగునినుఁడుపీతాంబరంబు,వరకిరీటము ముత్యాలసరులు దాల్చి
పరఁగుగజ్జెలహాయ మిక్కి పశ్చిమమున, హాసుగా స్వారివెలువడునవసరంబు.92

గీ. సప్తమాధిపతిగురుండు స్వర్ణకాంతి,వెలయఁగేతుసామ్రాజ్యాభివృద్ధి యొసఁగి
తగ శిరోవేష్టనముఁ బూని దక్షిణముగ, నమరి నైబుతిదిశఁజూచునవసరంబు. 93

సీ. అసప్తమాస్థాన మగుమకరంబున దీపించుశుక్రుఁడు తెల్లపాగ
తెల్లకోకలు గట్టి దివ్య మౌపచ్చనిగంధంబుఁ బూసుకొక్కాంతతోడఁ
దూగ్పుఁ బడమటివాస్తువును దక్షిణముగ నెసఁగువాఁకిలి గలయింటిలోనఁ
బట్టెమంచముమూదిపఅప్పుపై నమరి యష్టైశ్వర్యసంపన్నుఁ డగుచు నెడను

తే. జెయ్యి తలక్రింద నిడి దిండిచేరిమూఁదిరాజ్యమునఁ గల్గుమదవదరాతివితతి
నగ్రమంబున ఖండింప నాత్మలోన్యనమరి యోజన గావించునవసరంబు. 94

సీ. మటీయును నాసప్తమస్థితరాహువు యమునిముఖముఁ బోలునట్టిముఖము
రక్తనేత్రముల ఘోరముగాను జూపట్టి యలశుభాయుర్యోగములను బూని
భక్షించునంతఁ గోపంబుతో వాయవ్యదిశఁ దల యాగ్నేయదిశను దోఁక
యుంచి కేతువును నత్యగ్రతఁ జూచుచుననిశంబు సకలగ్రహములు తనకు

తే. వెఱచునట్లు నహంకారవివశుఁ డగును,నుండువేళ శరీరంబు రెండుగాను
విఱిచి గాయాలచేఁబ్రజ్ఞమఱిచిసోలియవనిమోఁదనుబడియుండు నవసరంబు. 95

గీ. అష్టమాధిపతి కుజుండు నరుసుమూర్తి,యములఁ దగుకిరీటమును దూణాంబరంబు
చెలఁగుసింహాసనమును దనచేత నెత్తి,యచటికేతువు కొసఁగెడునవసరంబు. 96

సీ. నవమాధిపతి శశి పవడాలకంబముల్ రతనాలకొణిగలు వితతములుగ
వన్నెకోకలు చందునలు గలమంటపం బొకటినిర్మించి యం దున్న తాస
నమున హాసుగ నర్తనసుగీతవాద్యము ల్గను గొంచు లేఖలువినుచు రాజ్య
శాసనుఁడై ధాన్యరాశి కట్టెదుటను రెండుప్రక్కలఁ బైఁడివెండికుప్ప

తే. లూనర రత్నపరీక్ష చేయుచును గేతు,జాతకులకును రెండవయాతఁ డగుచు
దిండుచేరుకొపడమటిదిక్కుఁ జూచి, యధికసంతోషమున నుండునవసరంబు. 97

క. ఈవహి నవగ్రహములు ని,జానసరప్రౌఢిఁ దనరి జాతకునకు సు
శ్రీయోగబలా(శ్రీవితతా)యుర్యోగమ,హావిభవములొసఁగనతఁడుహావణిల్లునెడన్.

సీ. ప్రభవమొందిననాఁడెప్రాంసురాజేంద్రుండు బహుమానములుచాలఁబనిచినదియుఁ
బలుకనేర్చిననాఁడెపాచ్చాయిమొదలైన ప్రభున్నులుభవ్యులై పరఁగినదియు
నడువనేర్చిననాఁడె కడిమిసీమను సుబా దొరతనంబువహించి మెఱసినదియు
నాడనేర్చిననాఁడె యఖలభూపతులచేఁ గానుకకప్పము ల్గాంచినదియుఁ

తే. జనుపనేర్చిననాఁడెసిస్తారమండ,లాధిపత్యంబుఁ బూని చెలంగినదియు
నందకులజముద్దువిజయానందరంగ, నృపతికే కాక కలుగునే యితరులకును. 99

సీ. చందమామను మించునంద మా నెమ్మోము కమలంబులహసించుకనులగోము
కదియుఁబట్టినఁ బాలుగారుచెక్కలదీవి చిగురుటాకును మీఱుచిన్ని మోవి
వాసించుసంపెఁగవంటిచక్కనిముక్కు వజ్రాలఁ గేరుపల్వారుసెక్కు
నన్నెదేరువిశాలవక్షస్థలము వీఁక యొనరునాజాను బాహువులజోఁక

తే. కలిగి మహి మహాపురుషలక్షణత నమరు,నితఁడు రాయసింహాసనాధీశుఁడగుట
కేమియాశ్చర్య మని జనులెల్లఁ బొగడఁ, బ్రబలు ముద్దువిజయానందరంగశౌరి. 100

వ. అంత. 101

సీ. మహిఁ బ్రమోదూతసంవత్సరాశ్వయుజశు క్లాష్టమిదినమున నమరునుత్త
రాషాఢయందుఁ దివ్యం బైనలగ్నంబు మేషరాశిని మెఱయు గురుఁడు
మిథునానఁగేతువు మెలఁతయందుఁగుజుండు తుల నర్కశుక్రబుధులును వృశ్చి
కమునమందుఁడు కార్ముకమునరాహువు మకరమ్మునఁజం ద్రుండురహిఁజెలంగి

తే. కలితసామ్రాజ్యవిభవయోగం బెసంగ,రంగనృపతికి నలమేలుమంగమకును
దనర రెండవపు త్రుఁడై తగి కుమార,విజయతిరువేంగడేం ద్రుఁడావిర్భవించె. 102

క. ఇల రామలక్ష్మణులవ లె,బలకృష్ణులరీతి జంటఁబాయక వా రు
జ్జ్వలయోగశాలులై తగి,తలిదం ద్రులు సంతసింపఁ దనరుదు రెలమిన్. 103

వ. ఇట్లాపుత్రరత్నంబులు దినదినప్రవర్ధమానప్రతిభఁ బ్రబలిన నం దగ్రజుండగు
ముద్దువిజయానందరంగరాయనృపాలుఁడు బాలగోపాలమూర్తివలె ముద్దుగుల్కు
చు నేతుశితాచలాంతరధరాపలయం బంతయు నేకచ్ఛత్రాధిపత్యంబుగా నేలుచు
రాయసింహాసనారూఢుం డగుటంజేసి యతని ప్రబలజాతకఫలశుభసూచకంబు
నానాఁటి ప్రస్తరిల్లి వెలయుకతంబునఁ దదీయయోగాతిశయంబునకు దృష్టాంతం
బెట్టిదనిన. 104

క. ఇమ్మహిఁ బ్రబలినఢిల్లీ య,హమ్మదుపా పాసుపా ధరాధీశ్వగుహ
క్కుమ్మున నాసరజంగమ,నమ్మునఁ జేకొనక మెలఁగినఁ దా విని కినుకన్. 105

గీ. వడిగ నాసరజంగుసత్యం బడంచి,తోరి దక్షిణసుబ కట్టుకొమ్మటంచు
ఘనహి రాయత మొహాదీనుఖానుఁబూని, పాసుపాపంపనతఁడు వోర్చలము చెలఁగ.

వ. తద్విధంబునఁ బరిపంథికంధరసందోహగంధవహదుస్సహగంధాంధసింధుర బంధుర
సైంధవవరూధినీసంగతుం డై తరంగిణీభుజోత్తుంగతరంగమాలికలపోలి యై దళఁబు
వెంటనంటిరా వెడలి యుంద ముగలదుస్థుల మట్టువెట్టి యిష్టులం జేపట్టి మట్టు

మాతీనచలంబునం బలం బగ్గలంబై కనుపట్టి బహుదూరంబు గడచివచ్చునెడఁ దన కుం బ్రాంసురాజు సహాయంబు సేయవలె నని మంతనంబునం జింతించి యా పుదు చ్చేరికుంపినికిం గార్యస్వతంత్రియుఁ దండ్రియు మంత్రియు నైనవిజయానంద రంగన్నపాలపుంగవునకుఁ గాగిదంబు వ్రాసి తనకు సహాయంబు సేయవలె నని ప్రార్థించిన నత్తెఱంగంతయు దొరయైన [1]డూప్లెక్సు మహారాజున కెటింగించి పరమప్రయత్నంబున నతని సమ్మతిలంజేసి నిజతంత్రశక్తివలన నాతారకుం దగిన సూత్రంబులం బన్నియు, నచ్చటం జేరంబడియున్న ఛందాసాహేబు న్విడిపించి యాహిరాయిత మొహ(దీను) దిఖాను వెంటనంటిరా దిట్టపఱిచి పుదుచ్చేరి నున్న రజాసాహేబునకు నవాబుతనం బిప్పించి, యతనివెనువెంట విక్రమవిక్రమూర్జి తులగుఫ్గాన్సుసోల్దారులను నసహాయశూరులగుబారుసిపాయీలను గూర్చి తగినజగ డంపుసామానుల దిట్టపఱిచిన నమితోత్సాహంబున వెలువడి యారజాసాహేబు, ఛందాసాహేబు, హిరాయిత మొహ(దీను) దిఖానుండు మొదలయినశూరు లేక స్థలై ప్రాంసుపౌజునుమున్నడుకొని అనవర్ణిఖానుని నతనిపౌజును నిముసమాత్రం బున ముంచి యార్కాడాక్రమించి మించినకీర్తిచేఁ బ్రకాశించినయానిజాముసబా బుల పుదుచ్చేరికిఁ బిలిపించి సకలవైభవంబులతోన దొరచెంతం దోడ్కొనిపోయి నవరత్నభూషణాంబరంబులు నపారంబుగా బహుమతినిగావించి మధుర, తంజా పురి, మైసూరు, యిక్కేరి మొదలైనసంస్థానంబుల నిట్టట్టుగావించి తమపై దండెత్తి వచ్చి నాసరజంగు లక్షగుఱ్ఱంబులతోఁ బుదువాపురినావరించుకొనిన వాని నాసెట్టిన నిలువనీయక తఱుమఁగొట్టి గులాంనహుషుమహమ్మదుఖానుని బలాయమానునిం జేసి తురకతమాషుఖానుని నిర్నామంబుగావించి నబుసిందుఖానుని దండంతయుఁ జూఱలాడించి మహమ్మదుఅబరాల్ పాళయం బంతయు నెత్తఁగొట్టించి మహామ దల్లిఖానునిపోఁ జంతయుఁ బటాపంచలై పాఱందటేమి మటియయినుం గలుగువీరా ధిపీరుల నెచ్చ టుఱకా లూఁదనిక చెల్లాచెదరుగావించి పరాక్రమించినయట్టి యొడ నాహిరాయిత మొహదీనుఖానుఁడు నాసరజంగుదళంబునం జొచ్చి పీనుం గుపెంటలు గావించి పేర్చి యార్చి పోరాడి యవగడంబుగా వారిచేఁ బట్టువడిన యాసుద్ది విని కట్టల్కా కట్టింప సామాద్యుపాయభేదంబులం దంత్రంబులం బన్ని యన్నాసరజంగుం బ్రుంగడంచి వారిదండంతయుఁ జూఱలాడించి యెప్ప టియట్లు హిరాయత మొహదీనుఖానుని నిజాముపట్టనంబునఁ బ్రతిష్ఠించి యతనివలన వజారతరాయఁడనుబిరుదుపేరునుం జెంగలిపట్టుకిల్లా జాగీరునుం గుమారశేఖరుం డైనముద్దువిజయానంద రంగరాయాగ్రణిపేర మూఁడువేలగుఱ్ఱంబునకు మనసుబా దొరతనంబును నవపత్తుమాయిమురాతంబు మొదలయిన మహారాజలాంఛనంబులుం

1 Dupleix,

గైకొని దొరయైనదూప్లెక్సురాజేంద్రునిచేత నానబాబునిజాములచేత ననేక స్తోత్రంబులం బడసి యపారం బైన కీర్తింగాంచిన సకలదేశాధీశు లానందకందళిత హృదయారవిందు లై. 107

సీ. సాతారలో నున్న చందసాహేబును జెఱఁబాపి పిల్పించు జెఱితనంబు
ధృతి హిదాయితమొహదీఖాను జెఱఁజేసి యనవర్ధిఖానుఁ గొట్టినచలంబు
హెచ్చుగా దండెత్తి వచ్చినవాసరజంగును దునిమినసాహసంబు
సార్కాడు మొదలైనయట్టికర్ణాటక సుబకునబాబుగాఁ బ్రబలుశక్తి
తే. డాకఁగాఁ గృష్ణ మద్దుకన్యాకుమారి,దాఁకఁ గలిగినదేశమంతయును గట్టి
నట్టిసామర్థ్యము విజయానందరంగ, ఘనునకేగాక యొరులకుఁ గలదె ధరను? 108

ఉ. వింతకు నందగోపకులవీరవరేణ్యుఁడు రంగధారణీ
కాంతునిచేతిహేతికినుకన్ వెస మార్కాని పోరఁ జూచుదు
ర్దాంతునిజాముసైన్యనికరంబులు కొద్దినిబోవనీయదా
వంతకు నంతకుం బఱచునంతకు నంతకుఁ జేరునంతకున్. 109

సీ. పురినుండి వెడలి గోపురి గొని వాకిళ్లు చోరప నేర్చినరీతి చోద్య మయ్యె
రణమండలిని జొచ్చి రవిమండలముఁ జొచ్చి చనునది మిగుల నాశ్చర్య మయ్యె
నెత్తురుకోట మానింగి మిన్నేట లేచినచంద మెన్న విచిత్ర మయ్యెఁ
గరికుంభములనుండి సురవధూకుచకుంభములకు లంఘించు టద్భుతము నయ్యె
తే. రాయవినుతవజారతరాయవిజయ, విక్రమానందరంగభూవిభునిహేతి
జగడమున నింద్రజాలవిద్య గనుపింప,నళయుఁగాదేని రిపు లిట్లు మెలఁగఁగలరె ?

క. అని యిట్లు సకలజనములుఁ, గొనియాడ ననర్ఘరత్నఘోటకమదవా
రణభూషణాంబరంబులు, ఘనమోదము మీఱ నజరుఁ గైకొని వేగన్. 111

సీ. ముష్కరి యామైనులుమ్కరిఖానుఁడు గరిమ యబ్బలిమీరుఖానుధీరుఁ
డబ్బల్లబీఖానుఁ డబ్బల్లజీతుఖాన్ ఘనులు దిలావరుఖాను మేటి
ప్రబలుఁ డాహిమ్మదుఖాదరుఖానుఁడు సైదుషరీబుఖాను సానవాసు
ఖానులు మహమదుఖాను నవాసులఖానుఁ డల్లనముషిఖాను మేటి
తే. యాదిగాఁ బేరుపెంపుచే నమరుపౌఁజు, దార్లు హుదురావులును కిలాదారులు సర
దారులు వజీరులును సుబాదార్లు దొరలు, వచ్చి రానందరంగభూవరునిసభకు. 112

వ. మఱియును. 113

సీ. సరసరాజారామచంద్రరాయాగ్రణి జాకోటినింబాళుజనవరుండు
ధైర్యవంతుఁడు సులుతాన్ జనింబాళును మాధవరావు దామర్లవారు

మట్లివారును హనుమంతరావు బరికి వేంకటరావుకపీలజంగు
నలరామరాజేంద్రు డేచభూపాలుండు మగరాలవారును మూకరాజు

తే. వారు తక్కినపాళయప్పట్లదొరలు, ప్రబలుమోకోజిపంతులు రామదాస
పండితార్యులు మొదలైన ప్రభువు లెల్ల, వేడ్క వచ్చిరి శ్రీరంగవిభునిసభకు.

వ. ఇట్లతివైభవంబున సకలరాజాధిరాజులు నదురుగొని భేటికి వచ్చునెడ నతనినగరి
వాకిలి నివు మందు నేను మం దని చొరవ సేయుంబోయి యచ్చటి నకీబులు
మహాలుదార్లచే నిలువరింపఁబడి వెలవెలఁబోయి యొండొరుల మొగంబులఁ జూచు
కొనుచు. 115

సీ. ఈవ్యవహారముచెంత నెంతయు భేటికై చేరి నిల్వనిదునేదారు లెవ్వ
రీబంకునందు నకీబులచేత...దొబ్బులు వడసినవాబు లెవ్వ
రీవాకిటను జాలువావెండిబెత్తాలచేఁ బెట్లువడనివజీరు లెవ్వ
రీదరుబారున నెపుడుదొవారికులఁ గనివేఁడనిహుగురావు లెవ్వ

తే. రైన నేమాయె నివి యవమానము లన, రాదు మహి నెంతవారికి రంగవిభుని
సన్నిధిని హెచ్చుతక్కువ లెన్నఁదగునె, యనుచుఁ జేరిరి వారంద ఱతనిసభకు. 116

తే. ఇటులు సభఁజేరి వైభవం బెసఁగ మత్త, వారణతురంగకాంచనవస్త్రరత్న
భూషణంబులబహుమానములు నొసంగ, నదురుఁ గొనియతులితానందమొగను.

తే. వారివారికిఁ దగునుపచారములును
బలికి మర్యాద లొనరించి బాగుగాను
కరితురగరత్నభూషణాంబరము లొసఁగి
పనుప వీడ్కొని రుత్సాహభరితు లగుచు. 118

సీ. తనరాక విన్నమాత్రమున బల్లిదుఁ డైన ఢిల్లిపాచ్చాగుండె తల్లడిల్లఁ
దనఢాక విన్నయంతనె జయసింగును భయపడి కొన్కకప్పము లొసంగఁ
దనపేరు విన్నంత దద్దరిల్లి మరాటిపాఁ చీకాకుగాఁ బరువులెత్తఁ
దనయాజ్ఞ బలుసుబాదారులు నితరదేశాధినాథులు శిరసావహింప

తే. జగతిఁ బెంపొంద నాసరుజంగువంటి, వాని నవలీలఁ బెగటార్చి వన్నెవాసి
చెందిన వజారతవిజయానందరంగ, ఘనునిదృష్టికి నెపరైనఁ గాని యెదురె! 119

చ. నిలుకడ లేక మందటికి నిల్వక నూటికి మించ కేరికిం
దెలియక యుండుబ్రహ్మలిపి ధీరవజారతరంగశౌరి వ్రా
యులలితభాసనాక్షరము లుర్విఁ దిరంబుగ నాస్తి యై యసం
ఖ్యలు నయి తేట యాఘనతఁ గాంచవె పూజ్యులు సేయుకార్యముల్. 120

సీ. ఏఘనుజయభేరికాఘనధ్వని విన్నఁ బరరాజహంసలు పఱవులెత్తఁ
నేనరేంద్రు నిధాటి నిక్షింపినంతనె భోగికులంబులు పుట్టలెక్కఁ
నేరాజుతేజంబు నిసుమంత విన్నంత శత్రుచక్రంబులు సంచలించు
నేనృపకేసరిహెచ్చుఢాకను విన్న వైరికుంజరపాళి వ్రూరిగఱచు
తే. నట్టియానందరంగధరాధినాథు, బలపరాక్రమశాలిఖరిఁ బ్రస్తుతింప
వశమె మహీలోన మనవంటివారి కనుచుఁ, బొగడుచును దమతమదేశములకుఁజనిరి.

వ. ఇవ్విధంబున నబాబులు మొదలగునఖండమండలాధీశ్వరులచేఁ బొగడికలు గాంచి యసమానవైభవంబు, ననుపమానకీర్తి, ననూనప్రభావంబు, నహీనదాత్మత్వంబు, నఖండసామ్రాజ్యంబు, నపారధైశ్వర్యంబు, నమితోత్సాహంబు, ననవరతలక్ష్మీకటాక్షంబు గలిగి చెలంగుచు నొక్కనాఁడు నిజపుత్రికాపుత్రికలకు వివాహమహోత్సవంబులు గావింప నిశ్చయించి చతుస్సముద్రముద్రితం బైనభూమండలంబునం గలుగుప్రముఖులకు నాకల్యాణమహోత్సవంబు గనుంగొన వచ్చుటకై శుభపత్రికలును వస్త్రతాంబూలంబులుం దగువారిచేఁ బనిచి సకలలక్షణవతి యగుజానకీదేవిని నక్షీణలక్ష్మీకటాక్షవీక్షణాలంకృతుం డైనస్కందనృపాలపురందరునకు నిత్యకళ్యాణసౌభాగ్యవతి యైనత్రిపురసుందరీదేవిని, నహార్యవర్యధైర్యస్థైర్యశౌర్యగాంభీర్యాదార్యచాతుర్యైశ్వర్యధుర్యుం డగుచిదంబరనాథనరనాథునకు నగణ్యతారుణ్యలావణ్యసౌద్గుణ్యనైపుణ్యమహాపుణ్యవతి యగురాజరాజేశ్వరినిశేషభాషామణివిశేషశేషీకృతశేషహిభాషాయోషస్వామి యగునారాయణభూపాలునకుం గన్యాప్రదానంబులుసేయసమకట్టి యసమానసమానలసమానరూపానునయ దానవినిదానసుగుణనిదానసకలకలావిరాజమాన యానారోహణసమాశ్రయుఁడునై సహజనందనుం డగుతిరువేంగడమహీపాలపుంగవునకు శ్రితజనకల్పకవల్లియుం బల్లవాధరీమతల్లియు నైనకనకవల్లీదేవినిం బరిణయంబుగాఁ గైకొన నిర్ణయించి కుబేరునిపుష్పకంబును గేరి యింద్రుని యాస్థానమండపంబును మాత్సమయనిసభలోడఁ సరిపోరి, లక్ష్మీరంగస్థలంబుదారి విలసిల్లు పెండ్లిచవిక లొనరవేయించి రెండులక్షలు నిష్కంబులుం బెండ్లిసెలవులు నేమకంబులుం జేసికొని దొడ్డకొంచెంబుల సెంచక నలువదిదినంబులు నొకనాఁటిచందంబునం బెండ్లివేడుకల నొనరింప నిశ్చయించి భూదానకన్యాదానోపనయనదానాన్నదాన భూరిదానంబులును బదియాఱువిధంబుల మహాదానంబు లొనరించి యథాశాస్త్రప్రకారంబున వివాహమహోత్సవం బొనరించునవసరంబున. 122

ఉ. శంబరవైరినిం గెలుచుచక్రిదనంబును వారివంటిభో
గంబును గల్గుకందవిభు కందనృపుం గబరీనిరస్తరో

అంబకదంబ మంజులకలానికురుంబ గుణావలంబ నై
య్యంబున జానకమ్మ వరియించె హరిన్ వరియించు శ్రీవరున్. 123

సీ. కలితాబ్ధికన్యకాకలితసుభాగారు నభినవమదనమోహనశరీరు
నిఖిలలోకైకవర్ణితకీర్తివిస్తారు భానుసూనుసమానదానశూరు
విశ్వవిశ్రుతసర్వవిద్వజ్జనాధారు జాంబూనదాచలసదృశధీరు
ఘనసదాశివమహీకాంతప్రియకుమారు శ్రీచిదంబరనాగనృపవరీరు
తే. మానవిభవసమానసుశ్రీనిధాన, యైనశ్రీపురసుందరి పెండ్లియాడఁ గోరి
జనకసుకుమారి శ్రీరామచంద్రుఁ జేరి, పెండ్లియాడిన దారిన ప్రేమ మీఱి. 124

మ. రవితేజాఢ్య ఘనపుణ్యమూర్తిని యశోలంకారునిన్ వీరరా
ఘవనారాయణభూమిపాలకమణిం గారుణ్యసంశీలన
ర్వచోజాలగుణాలవాల యగుశ్రీమద్రాజరాజేశ్వరీ
యువతీముఖ్య వరించె గౌరి వృషవాహుం బెండ్లి యైనట్టులన్. 125

సీ. సంతతసత్యభాషాహరిశ్చంద్రుని వరనందగోపాలవంశచంద్రుఁ
డనఘుఁ డాతిరువేంగడాధీశుపౌత్రుఁడు తిరువేంగడక్షమాధిపతిపుత్త్రిఁ
డానందరంగభూజానిప్రియకుమారుఁ డలపెరంబూరిసత్కులవిహారుఁ
డలమేలుమంగాంబ యరిమె పెంచినబాలుఁ డలకుమారతిరువేంగళన్నపాలుఁ
తే. డతులలక్షణవతి రూపవతి శుభవతి, పుణ్యవతిని యరుంధతిఁ బోలుకనక
వల్లిసతి నుల్లమలర వివాహమయ్యెఁ, గృష్ణమూర్తి రుక్మిణిని వరించినటులు. 126

క. ఈరీతి వేడ్క మీఱఁ గుమారీమణులకును సత్కుమారునకు మహో
దారతఁ గల్యాణమ్ములు, శ్రీ రంజిలఁ జేసి ముదమ చేకొని వెలయన్. 127

సీ. రాజాధిరాజులు రాయమన్నీలు సుబాదారులు వజీరు పోఁజుదారు
సంస్థానపతులు నిజాముల్ నవాబులు వర్తకు ల్పాళయప్పట్లదొరలు
మొదలైనవారు సొంపుగఁ బెండ్లివేడుక గనుఁగొని యాశ్చర్యకలితు లగుచు
నవరత్నభూషణాంబరగజాశ్వంబులు నదరులు ఘటియించి బదులుగాంచి
తే. వీడ్కొనిన యంతనత్యంతవిభవ మొదవ,నల్లురకు మువ్వురకుఁజాలు నరణమిచ్చి
కూఁతురులు మదిఁ గోరినకోర్కె లొసఁగి, యెసఁగి సొభరిసంతతి పొసఁగివెలయు.

సీ. ఇటులు సమస్తధాత్రీంద్రులు వజీరు బలురాయమన్నీర్లు పోఁజుదార్లు
మొదలైనదొరలచేఁ బొగడికల్ గైకొని పుత్రులు పుత్త్రికా పౌత్త్రి లాప్త
భృత్యులు మంత్రులు హితులు బంధువులతోఁ దామరతంపరదారి నలరి
యాసేతుశీతాచలాంతరావనియందు నాచంద్రతారార్కయశము నించి

తే. మెఱయుదాతలదాతర్యి మేటి యగుచు, శ్రీపెరంబూరివంశకీటి యగుచు
రాజసమున వజారరిరాయవిజయ, విక్రమానందరంగభూవిభుఁడు వెలయుఁ. 129

షష్ఠ్యంతములు.

క. ఇత్యాదిసకలగుణసాం,గత్యునకు నసాధ్యకార్యఘటనాధ్యునకుఁ
నిత్యమహాసత్యమహా,కృత్యమహారాజమణికిఁ గృతధోరణికిన్. 130

క. కలహాశనబలశాసన, జలజాసనభక్తివిభవచాతుర్యునకుఁ
ఖలభీషణబలశోషణ, బలభూషణునకు నపారపటుధిషణునకున్. 131

క. భటనాయకనటనాయక, విటగేయకసద్విశేషవితరణగుణికిఁ
గుటిలాహితపటవాతత,చటులోద్ధతశౌర్యనికరసజలాబ్దునకున్. 132

క. కమలాహితకమలాహిత, కమలాహితసదృశశౌర్యకరుణాకృతికిఁ
సుమనోగమసుమనోవిమ, లమనోజ్ఞమణీసముజ్జ్వలవిభూషునకున్. 133


క. నందకులామందకలా,నందవిలాసప్రభావునకు సారసభూ
నందనహరిచందనహరి, చందనహరినిభయశోవిశాలద్యుతికిన్. 134

క. యావనజనపావనఘన,పావనగుణశాలికి సముపార్జితభాస్వ
ద్భావిజయశ్రీవిజయ,శ్రీవిజయానందరంగనృపచంద్రునకున్. 135

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన లక్షణచూడామణి యైన
యానందరంగచ్ఛందం బనుపేరం జెలువొందులక్షణగ్రంథంబునకుం గవితాలక్షణ
ప్రకరణంబునకుం గలిగినమార్గంబు లన్నియు విశదంబుగా వివరించెద. 136

ప్రథమాశ్వాసము.

గ్రంథప్రారంభము.



శ్రీరామారమణపదాం
భోరుహపూజావిశేష బుధసత్కవిమం
దారా! విపక్షశైల
శారా! యానందరంగధరణీశమణీ ! 1

గీ. అవధరింపుము నిశేర సంక్షిప్తముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి! 2

క. సుకవీంద్రులు తల లూఁచఁగ, గుకవు లొగిఁ దలలు వంచుకొనఁ జేసెద నే
నొకలక్షణకావ్యంబును, రకముగ నానందరంగరాట్ఛంద మనఁగ. 3

గీ. లక్షణమొకాని యొయ్యారగరు లక్ష్యపటిమ,లక్ష్యమే కాక యొయ్యారగరు లక్షణంబు
కొంద తీనంద మానందమొంద లక్ష్య,లక్షణము లేర్పరించెద రంగనృపతి! 4

వ. తద్విధం బెట్టిదనిన. 5

క. చను నుత్తమగండాధ, ర్వణహానుమదనంత(న)కవి రాక్షసజయదే
వనుతశ్రీధరగోక,ర్ణనీలకంఠాదిభీమనచ్ఛందంబుల్. 6

వ. ఉత్తమగండచ్ఛందము, హానుమచ్ఛందము, అధర్వణచ్ఛందము, అనంతచ్ఛందము, కవిరాక్షసచ్ఛందము, జయదేవచ్ఛందము, శ్రీధరచ్ఛందము, గోకర్ణచ్ఛందము, నీలకంఠచ్ఛందము, ఆదిమకవిభీమనచ్ఛందము యీపదవిధచ్ఛందంబులు గాక లక్షణగ్రంథములగు [1]నన్నయభట్టులక్షణసారంబును, విన్నకోటవెద్దిరాజు నలంకారశాస్త్రంబును, రఘునాథీయులక్షణదీపికయును, భైరవునికవిగజాంకుశమును, నప్పనయాంధ్రీప్రయోగరత్నాకరంబును, నెట్టాప్రెగడ కవిసర్వగారుడమును, దాతంభట్టుకావ్యచింతామణీయును, మల్లన[2]పాదాంగచూడామణీయు ననుపిమొదలగు లక్షణకావ్యంబులందుఁ గలుగు కవితాలక్షణప్రకరణంబు లన్నియుఁ

---

1 అన్నయ. 2 వాదాంగ; పాదాంగద.

గ్రోడీకరించి సారవంతంబుగా సకలకవిజనసమ్మతంబుగా లక్షణలక్ష్యంబు లేర్పఱిచి భవదీయ విపులకృపావిభవసంపాదిత మనిషాచాతుర్యంబున వివరించెద నాకర్ణింపుము. 7

గణాష్టకసంభవనిర్ణయము.

క. హారునిత్రినేత్రములం దిగ, గురువు లొదవి మగణ మయ్యె గురుతుగ వరుసగ్
యరసతజభనగణంబులు, స్థిరముగ దానికి జనించె శ్రీరంగనృపా ! 8

గీ. ఆదు లచ్చులు కాదులు వ్యంజనములు, హల్లు లనఁ జెల్లు నందులో యరలవళ ష
సహాలు నంతస్థ లూష్మ లక్షసంజ్ఞఁ దనరు, సుందరీమోహనాంగ యానందరంగ! 9

స్త్రీపున్నపుంసకాక్షరనిర్ణయము.

గీ. సక్షలును రెండు నొత్తనియక్షరములుఁ,బదియు మగలచ్ఛషలు నొత్తఁబడినపదియు
రమణు లౌ ఋణనమయరవహాలళలు, రహిని బేడులౌ నానందరంగశౌరి. 10

వ. సకారక్షకారములు రెండు నొత్తనియక్షరము లగుకగచజటడతదపబయనుపదియును గూడఁ బండ్రెండక్షరములు పురుషజాతివి. అకారాదిస్వరములు పదునైదు, నొత్తుగలయక్షరములు పదియును, శషలు రెండును మొత్త మిరువదేడక్షరములు స్త్రీజాతివి. ఋణనమయరలవహాళయను నిపదునొకండక్షరములు నపుంసకజాతివి అని తెలియునది. మఱియు నిశ్వరునిమూఁడుకన్నులనుండి మూఁడుగురువులు పుట్టి మగణ మాయెను. దానివలన హరుసగా యగణరగణసగణతగణజగణభగణనగణంబులు పుట్టెను. 11

గణంబు లుద్భవించిన యామములు.

గీ. సరవిని జయవిజయశంఖమహాశంఖ,ము లను జాల మయరసలు జనించె
రాత్రిజాము లైనరామవిరాముసు,ప్తప్రసుప్తలఁ దజభనలు పుట్టె. 12

క. ఏజామునఁ గృతిఁ బూన్చిన, నాజాములగణంబె మొదట నమరింపక వే
ఱొజెప్పఁదగదు సద్గుణ,రాజిత యానందరంగ! రమణీయాంగా! 13

వ. ఆయెనిమిదిగణములు నెనిమిదిజాములయందుఁ బుట్టినవి గనుక నందుఁ బగటిజాములయిన జయవిజయశంఖమహాశంఖముల మగణయగణరగణసగణంబు లుద్భవించె. రాత్రిజాము లయినరామవిరాముసుప్తప్రసుప్తలయందుఁ దగణజగణభగణనగణంబులు జనియించినవి. కాన సుకవీంద్రుఁ డేవేళఁ గృతిసేయ నుపక్రమించె నావేళఁ బుట్టినగణమును పద్యాదిని ప్రయోగించినఁ గృతీశ్వరునకుఁ దనకు మేలుగలుగును. భేదముగాఁ జెప్పినఁ గీడొదవును. 14

ఇందుకు లక్ష్యము, కవిసర్వగాసుడమున:—

సీ. జయవిజయంబులు శంఖమహాశంఖ, ము లనంగ బగటిజాములు చెలంగ
రాత్రిజాల్ రాఘవిరామసు ప్తప్రసు, ప్తలు ననఁగా భువిఁ బరగుచుండు
నియోనిమిషిజాలఁ బాయక మగణాది, గా జనించె గణాష్టకంబు వరుస
నేజామునను గావ్యఁ డెలమిఁ గబ్బంబును, విరచింపఁ బూనె నవ్వేళయందు
తే. నుబ్బవం బైనగణముఁ బ్రయోగమునకు, శుద్ధి గాఁ గూర్పలేక విజ్ఞోడుపడఁగ
గణము లూహించి కూర్చుబికారికుకవి, పద్య మొల్లఁడు బ్రదుకాసపడెడువాఁడు.

బీజాక్షరనిర్ణయము - వానిశుభాశుభఫలములు.

క. ఆదిక్షాంతాక్షరముల, నైదువరుస లునుప వరుస కవి పది యగుచున్
బ్రోదిఁ బవనాగ్నిభూజల, ఖోదితబీజాక్షరమ్ము లొగి రంగన్పా! 16
గీ. అనిలబీజాళి శోకదం బగ్నిబీజ, సమితి మడియించు భూమిబీజములు శ్రీద
మంబుబీజము ల్ముదమిచ్చు నభ్రబీజ, రాజి లేమి లొసంగు శ్రీరంగభూప! 17

అ	ఊ	ఏ	క	చ	ట	త	ప	య	ష	౧౦
ఆ	ఋ	ఐ	ఖ	ఛ	ఠ	థ	ఫ	ర	స	౧౦
ఇ	ౠ	ఓ	గ	జ	డ	ద	బ	ల	హ	౧౦
ఈ	ఌ	ఔ	ఘ	ఝ	ఢ	ధ	భ	వ	ళ	౧౦
ఉ	ౡ	అం	ఙ	ఞ	ణ	న	మ	శ	క్ష	౧౦

వ. ఆకారము మొదలు క్షకారమువఱకుఁ గలయేఁబదియక్షరముల నైదువరుసలుగ వ్రా
సిన నవి వరుసకుఁ బదియక్షరము లగును. అందు మొదటివరుసయందలి "అ ఊ
ఏ క చ ట త ప య ష"లనునిపదియు వాయుబీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన నశు
భము. రెండవవరుసయందలి "ఆ ఋ ఐ ఖ ఛ ఠ థ ఫ ర స" లను నిపదియు నగ్ని
బీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన నశుభము. మూఁడవవరుసయందలి "ఇ
ౠ ఓ గ జ డ ద బ ల హ" లనునిపదియు భూబీజాక్షరములు. వీనిఁబద్యాది నునుప
శుభము. నాలవవరుసయందలి "ఈ ఌ ఔ ఘ ఝ ఢ ధ భ వ ళ" లను పదియ
క్షరములు జలబీజాక్షరములు. వీనిఁ బద్యాదినుంచిన శుభము. ఐదవ వరుసయందలి

"ఉ ఌా ఆం ఐ ఇ ణ న మ శ క్ష"లను నిపదియు నాకాశబీజములు. వీనిఁ బద్యాది నునుప నశుభము. కాన సుకవీశ్వరు లగువారిది విచారించి పద్యములు రచియించునది. 18

ఇందుకు లక్ష్యము, కవిసర్వగారుడమున:—

§సీ. అఇఉబుఌను మటి యాదీర్ఘవర్ణంబు, లైము నెకారాము లైదు నవని
వరుసఁ గవర్గాదివర్గపంచకమును, యామ లైదును సామ లైదుఁ గూడ
నొండొంటితోఁ గూర్చి యొనరదొంతిగఁ బేర్చి, మానుగాఁ జూచిన వానిలోనఁ
బ్రథమాక్షరంబులు పవనబీజంబులు, నవలివి దహనబీజాక్షరములు
తే. నవనిబీజంబు లాతృతీయాక్షరములు, వారిబీజంబు లాతఱువాతి లిపులు
గగనబీజంబు లేనవకడలవెల్ల, వానికీడును మేలును నలయుఁ దెలియు. 19
§మ. క్షితిబీజంబులు సంపద ల్పాదలఁ బోషించుఁ బయోబీజముల్
సతతంబుఁ బ్రమదం బొనర్చు శిఖిబీజంబు ల్మృతిం జేయు మా
రుతబీజంబులు శోకవారిధిఁ బడం ద్రోయుఁ నభోబీజముల్
పతి నత్యంతదరిద్రుఁ జేయుఁ గృతులఁ బద్యాది నొందించినఁ. 20

అనంతచ్ఛందము:—

గీ. పరగుఁ గవితగద్యపద్యంబులన పాద,కల్పనంబు వలసు గద్యమునకుఁ
బాదనియతి నొప్పుఁ బద్యంబు లవియు వృ,త్తములు జాతులనఁగ[1]ఁ దనరుఁగృష్ణ. (1. 6.)

యతిప్రాసంబు లుంచు తెఱఁగు.

క. ఎన్నిట యతి రాఁదగునని, రన్నిట సంస్కృతమునంను నగు విచ్ఛేదం
బెన్నిట యతి రాఁదగు నని, రన్నిటఁ దెనుఁగునకు మొదటియక్షర మమరున్. 22

సాహిత్యరత్నాకరమున:—

"ఛందోజ్ఞాన మిదం పురా త్రిణయనా ల్లేభే శుభం నందిరాట్
తస్మా త్పాపి సనత్కుమారక తతో2గస్త్య స్తతో వాక్పతిః,
తస్మా ద్దేవపతి స్తతః ఫణిపతి స్తస్యానుజః పింగళ
స్తచ్ఛిష్యై ర్మునిభి ర్మహాత్మభి రిదం భూమా ప్రతిష్ఠాపితమ్."

---

§ఈరెండుపద్యములు కవిసర్వగారుడములోనివనిఇక్కడ స్పష్టముగా ఉన్నది; గాని, వీటినే (కొద్దిగా పాఠభేదములతో) కవిజనాశ్రయములోపైతము చూచినాము (చూ. సంజ్ఞ. 58, 59) నిజముగా ఇవి ఎవరిపద్యములో తెలియదు.

1 నమరు.

అధర్వణచ్ఛందమున:—

గీ. ఇందుమౌళివలన నందిగాంచినఛంద, మెలమిఁ జదివి రాకరిపలన శౌకరు
లలి సనత్కుమార కలశజ జీవ వృత్రారి శేష పింగళాఖ్యు లోలి. 23

గురులఘుసంజ్ఞలు.

క. సున్నలు గలవర్ణములు స్వమున్నతదీర్ఘాక్షరములు నూఁదినలిపులుఁ
జెన్నుగ గురువులు దక్కినవన్నియుఁ బరికింప లఘువు లగు రంగనృపా! 24

వ. సున్నలు గలయక్షరములు, దీర్ఘములగునక్షరములు, సంయుక్తాక్షరములకు ముం
దున్నయక్షరములు ఇవియన్నియు గురువులు. తక్కినవి లఘువులు. 25

గీ. చంద్రవంకవిధము వ్రాయుసంజ్ఞ గురువు, మరునిబాణమువలె వ్రాయుగురుతు లఘువు
నట్టిగురులఘుత్రయముచే నగుగణములు, రసికమందార యానందరంగధీర! 26

వ. గురువు ∪, లఘువు ।, ఇట్లు తెలియునది. 27

క. మొదలక్షరంబు వడి యగుఁ, బదపడి రెండవది వెలయుఁ బ్రాసం బగుచుఁ
బదపద్యవృత్తజాతుల, నిదియే యానందరంగ! నృపసారంగా! 28

క. చరణాదిని లఘువుండిన, గురువుండిన నట్ల నాలుగుచరణములకుఁ
సరిపడ రచియింపవలెఁ, గ్షితివరవిజయానందరంగ వసుధాధిపతీ! 29

గణములు.

వృత్తరత్నాకరమున:—

"ఆదిమధ్యావసానేషు యరతా యాంతి లాఘవమ్,
భజసా గౌరవం యాంతి మనౌతు గురులాఘవే."

గీ. మొదల నడుమను దుద గురు లొదవెనేని
భజస లగు నట్ల లఘువులు పరగెనేని
యరత లగు నాది మూఁడేనిగురువు లున్నఁ
దగ లఘువు లున్న మగణంబు నగణ మగును. 30

క. రంగేంద్రా యన మగణము, రంగన యన భగణమయ్యె రంగేంద్ర యనన్
సంగతిగఁ దగణ మయ్యె శ్రీరంగా యన యగణమయ్యె రంగనృపాలా! 31

క. సరస యనఁగ నగణం బగు, సరసా యన సగణ మంశజా యన రగణం
బిరవొంద జితారి యనన్, మరి జగణం బయ్యె రంగమహీపతిచంద్రా! 32

క. సగణంబు లఘువు సలమగు, నగణంబును లఘువు నలము నగణము గురువుల్
నగము గురుయుగము నగవగ, భగణము గురులఘువు సగణ మగు లఘుగురువుల్.

వ. సగణముతో లఘువుకూడిన కలము. నగణముతో లఘువు కూడిన సలము. నగణముతో గురువుగూడిన నగము. రెండుగురువులుండిన గగము. ఒకగురువు నొకలఘువు గూడిన వగణము. ఒకలఘువు నొకగురువు గూడిన వగణ మనితెలియునది. 34

క. భగణము రగణము తగణము, నగము నలము సలము దేవనాయకగణముల్
తగు నవాము లినగణంబులు, మిగిలిన విందుగణములు సుమీ రంగన్నపా ! 35

వ. భగణము, రగణము, తగణము, నగము, నలము, సలము ఇవి యాఱు నింద్రగణములు. నగణము వాగణము ఈరెండును సూర్యగణములు. తక్కినవి చంద్రగణములు. 36

కందపద్యలక్షణము.

క. గగనలభజసలలోఁ ద్రిశ,రగణంబులు గూర్చి మునివిరతి తుదగురువుక్
జగణము సరింట నలజలు,మొగినాటెట నిలుపఁ గంద మొగి రంగన్నపా ! 37

వ. గగము, నలము, భగణము, జగణము, సగణము యీరైదుగణములలోనే మొదటి చరణమునకు మూఁడుగణములు రెండవచరణమున కైదగణములు నుండఁజెప్పిన సగమూపద్య మగును. తక్కినసగము నిట్లే రొయ్యంగునది. దీనికి యతి మొదటిచరణము మూఁడుగణములు, రెండవచరణమున మొదటిమూఁడుగణములు మొత్తమాఱుగణములు పోఁగా నేడవగణముయొక్క మొదటియక్షరమునకుఁ దగులవలెను. పద్యమంతయు నలములుగాఁ జెప్పినను రెండుచరణముకడపటను వాలవ చరణముకడపటను గురువులుండవలెను. జేసిగణము జగణముగా నుండరాదు. అటవగణము జగణముగ నైనను, సలముగ నైన నుండితీరవలెను. ఇన్నిరీతుల నమరి వాల్గుప్రాసములతోఁ గూడినది కందపద్యము. 38

సీసపద్యలక్షణము.

క. సురరాజు లాఱుగురు భ్రాస్కరు లిద్దఱుఁ గూడ నొక్కచరణ మటువలెఁ
చరణములు వాల్గు గీతియఁ, బరువొందిన సీసపద్య మగు రంగన్నపా ! 39

వ. ఆ యింద్రగణములు వానివెనుక రెండుసూర్యగణములు గూడిన నొకచరణము. అట్టి చరణములు వాల్గును, నొకగీతియుఁ గూడిన నది సీసపద్యము. 40

గీతపద్యలక్షణము.

గీ. అబ్జహితులు మువ్వురమరేంద్రు లిద్దఱు, నైదగుర్వదినేసు లాటవెలఁది
ఇనుఁ డొకండు నింద్రు లిద్దఱు సిద్ధుఱు, రవ్వలఁ దేటగీతి రంగన్నపతి ! 41

వ. అటవెలఁది యనపద్యమునకు మొదలిచరణమునఁ గ్రమముగ సూర్యగణములు మూఁడు, నింద్రగణముల రెండును, రెండవచరణమున నైదసూర్యగణములను

నుండఁజెప్పిన నిది సగముపద్యమగును. తక్కినసగము నిట్లేయని యెఱుఁగునది. తేటగీతియనుపద్యమునకు మొదటిచరణమున సూర్యగణమొకటియుఁ నింద్రగణములు రెండును మరల సూర్యగణములు రెండును నీయొకగణము లుండవలెను. తక్కిన మూఁడుచరణములు నిట్లే యని యెఱుంగునది. ఈ రెండుజాతులగీతములకుఁ జరణ చరణమున మూఁడవగణమువెనుక యతియైనను బ్రాసయతియైన నుండవలెను. 42

వృత్తలక్షణము.

ఉత్పలమాలికాలక్షణము.

ఉ. పన్ని పదాయతిఁ భరనభారవసంజ్ఞగణాళిఁ గూడి య
త్యున్నతవృత్తితోఁ దనరు నుత్పలమాలిక రంగధీమణీ ! 43

వ. భగణరగణనగణభగణభగణరగణనగణనగణములును, పదియవయక్షరము యతియుఁ గలదొకచరణము. ఇట్టి నాల్గుచరణములు చెప్పిన నుత్పలమాలిక యగును. 44

చంపకమాలికాలక్షణము.

చ. సలలితరీతితో నజభజాజరసంజ్ఞగణాళిఁ జంపకం
బలవడు రుద్రవిశ్రమసమంచితమై తగి రంగభూపతీ ! 45

వ. నగణము, జగణము, భగణము, మూఁడుజగణములు, రగణములును, యతి పదు నొకండవ యక్షరముగను జెప్పిన నొకచరణము. అట్టిచరణములు నాలు గొకచంపక మాలావృత్త మగును. 46

శార్దూలవిక్రీడితలక్షణము.

శా. సారంబౌ మసజల్ సతాగురువులుఁ శార్దూలవిక్రీడితం
బారూఢిం బదుమూఁటఁ గల్గుయతిచే నానందరంగాధిపా ! 47

వ. పదుమూఁడవయక్షరము యతియు, వరుసగా మగణము, సగణము, జగణము, సగ ణము, తగణము, తగణము యీయాఱుగణములు, నొకగురువును గలయిది యొక చరణము. ఇట్టివి నాల్గైన నొకశార్దూలవిక్రీడితవృత్తము. 48

మత్తేభవిక్రీడితలక్షణము.

మ. నలువొందఁ సభరల్ నమల్ యవలతోనంగూడి మత్తేభ మిం
పలరారుఁ బదునాలుగౌవిరతిచే నానందరంగాధిపా ! 49

వ. పదునాల్గవయక్షరము యతియు వరుసగా సగణము, భగణము, రగణము, నగణము, మగణము, యగణము, వగణము నీయేడుగణములు గలిగిన నొకచరణము. ఇవి నాలు గైన మత్తేభవిక్రీడితం బగును. 50

ద్విపదలక్షణము.

క. సురపతిగణములు నాలుగు, తరణిగణద్వయముఁ గూర్పఁ దనరు ద్విపద యీ
తెఱఁగున నలుచరణమ్ములు, సరసుఁడొనఁగ ద్విపద యనఁజను రంగన్నపా! 51

ఎ. నాలు గింద్రగణములు రెండు సూర్యగణములు నొకచరణమగును. ఇట్టిచరణములు రెండు ద్విపద యనఁబడును. ఇట్లు నాలుగైనఁ ద్విపద యనఁబడును. వీనినే మహానపమిపద్య మందురు. 52

ప్రస్తారక్రమము.

గీ. వరుస సర్వగురువు లుంచి గురువుక్రింద, లఘువు నవతలఁ బైబంతిలాగు వ్రాసి
దాపట గురువు లుంచఁ బ్రస్తారమయ్యెఁ, ననఘ యానందరంగరాయాగ్రగణ్య!

వ. ఎన్నవచందము ప్రస్తరింపవలసిన నేన్ని గురువులు వ్రాసి తొలిగురువుక్రింద లఘువు వ్రాసి యావలఁ బైబంతిలాగుననే వ్రాసి దాపల నంతట గురువులే యుంచవలెను. ఇట్టున్నియుఁ లఘువు లగుదనుకఁ బ్రస్తరించవలెను. ఇదియే ప్రస్తారక్రమము. 54

సులక్షణసారమున:—

క. చాలుగను సర్వగురులిడి, లాలితముగ గురువుక్రింద లఘువు వెలుపలఁ
ఓలిసమంబును దాఁపలి, వ్రాలునకుఁ గురువులిడినఁ బ్రస్తార మజా! 55

ఇనేంద్రచంద్రగణప్రస్తారము.

గీ. గురువు లొగి రెండు మూఁడు నాల్గుంచి ప్రస్త
రింపఁ బ్రభవించు గణముల రెండు ద్రోసి
లఘుగణాదుల నొక్కొక్కలఘువుఁ బెట్టి
రవిబలారీందుగణము లౌ రంగధీర! 56

వ. రెండుగురువు లుంచి ప్రస్తరించిన నాల్గుగణములు పుట్టును. అందు రెండుగణములు మొదటఁ ద్రోసి తక్కినరెంటిలో లఘువు మొదలనుండుగణము మొదల మటియొక లఘువుఁ గూర్చుకొనినచో నగణనగణము లగును. ఇవి సూర్యగణములు. మూఁడు గురువు లుంచి ప్రస్తరించిన నెనిమిదిగణములు పుట్టును. అందు మొదలిరెండుగణములు గాక తక్కినయష్టగణములలో మొదట లఘువుగలగణమునకు మరియొక లఘువుఁ జేర్చినయెడ నవి రగణము, నగణము, తగణము, సలము, భగణము, నలము అగును. ఈయష్టగణములు నింద్రగణములు. నాలుగుగురువులుంచి ప్రస్తరింపఁ బదునాఱుగణములు పుట్టును. అందు మొదట రెండుగణములుగాక తక్కినపదు నాల్గుగణములలో మొదట లఘువుగలగణము మొదల నొకలఘువుఁజేర్చిన రగురువు, నగగము, తగురువు, సవము, భగురువు, నవము, మలఘువు, సవాము, రలము,

నహాము, తలము, సలలము, భలము, నలలము ననునీగణములు అగును. ఇవియే చంద్రగణములు. 57

అనంతచ్ఛందము:—

క. ద్వ్యత్రిచతుర్గురుభవములు, ధాత్రీధవ రెండు మడఁపఁ దక్కినగణముల్
మిత్రేంద్రచంద్రు లనఁదగు, మాత్రాగణంబు మొదల మాత్రలు నిలుపన్. 58
(1. 18.)

మఱియుఁ బదునాలుగుచంద్రగణములకు నుదాహరణములు:—

సీ. కదనశూరా నగగంబు కమలనేత్ర నహా మరిమర్దన నాఁగ సలల
మిందురుచి భలంబు నందకులా యన్న భగురు రంగాధీశ మగణలఘువు
సువజారతా యన్న సవ మనఘుస్వాంత సహాము రంగాధిపసంజ్ఞ తలము
రంగశౌరి రలంబు రసికమణీ యన్న నవ మమితగుణ నా నలల మయ్యె

తే. రగణగురువు రంగరాజా యనంగ విద్వన్నుతా యనంగఁ దగణగురువు
విజయుఁడా యనంగ విజయుఁడ విజయాంక, నాఁగ నొప్పు నగము నలము సలము.

వ. ఇవ్విధంబున గణాష్టకసంభవనిర్ణయంబును, స్త్రీపున్నపుంసకాక్షరనిర్ణయంబును, గణంబు లుద్భవించినయామంబులును, బీజాక్షరనిర్ణయంబును, వానిశుభాశుభఫలంబులును, యతిప్రాసంబు లుంచుతెఱంగును, గురులఘుసంజ్ఞలును, గందసీసగీతవృత్తద్విపదలక్షణంబులును, నిసేంద్రచంద్రగణప్రస్తారంబును వివరించినాఁడ. నింక మగణాదష్టగణంబులకు నధిదేవతాగ్రహాదినిర్ధారణంబును, ననోన్యగణ సాంగత్యంబును, వానిశుభాశుభఫలంబులును, బంచాశద్వర్ణసముద్భవనిర్ణయంబును, దజ్జాతిగ్రహాధిదేవతాఫలబీజనాయకనిర్ణయంబును, దదుపహారవస్త్రభూషణవర్ణవిమర్శనంబును, దదూర్ధ్వముఖాధోముఖపార్శ్వముఖసమముఖవివేచనంబును, నమృతాక్షరవిషాక్షరప్రకటనంబును, సంయుక్తనర్ణఫలాఫలంబులును, సురనరతిర్యగ్గౌరవాక్షరభేదంబులును, నల్పప్రాణమహాప్రాణాక్షరసూచనంబును, జీవపక్షమృతపక్షసంగతులును, దగ్ధజ్వలితధూమితనక్షత్రవిమర్శనంబును, రాశివిరోధంబులును, సత్త్వరజస్తమోవేళాపరిశీలనంబును, రాశ్యధిపతిప్రకారంబును, నుచ్చనీచస్థానవిధంబును, గ్రహమిత్రామిత్రసమత్వభావంబులును, గ్రహవర్ణనిష్పత్తియు, భూసురాదివర్ణంబులకు గ్రహమైత్రిముఖ్యపొంతనములు పరికించుతెఱంగును, పోడశచక్రక్రమంబును, మాతృకాధ్యానపూజావిధానంబును నివి మొదలుగాఁ గలకవితాలక్షణప్రపంచంబు వివరించెద నవధరింపుము. 60

మ. పరరాజన్యచమూభిదుగ్రబలదీప్రస్థాన ప్రస్థాన[1]భా
గురుభేరీరవసంచలీకృతదిశాకుంభీన కుంభీనసే

---

1 భాం, కురు.

శ్వరసికాశవచఃప్రమోదితసుధీసంతాన సంతానకే
చరకాసినసమానదానకలనాసన్మాన సన్మానదా ! 61


పంచచామరము:—

దరాతికంపితాజిభూసదాపరాజయాంతభా
గరాతిరాజసుందరీకరాబ్జభూయమానచా
మరప్రకాండసంభవోగ్రమాయతప్రవృద్ధమా
నకౌద్రదుస్సహప్రతాపనవ్యహవ్యవాహనా ! 62

క. సితధారావిస్ఫురదసి, లతికాసంచలితముష్కరవిపక్షధరా
పతిజీవమారుత వజ్రా, రతవిజయానందరంగరాయ శుభాంగా ! 63

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వరకరుణాకటాక్ష లబ్ధసాహితీవిభవధుర్వహ వెచ్చకుల జలధికుముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్ర విద్వజ్జనమిత్ర కుకవిజనతాలతాలవిత్ర యార్వేలకమ్మనియోగికులీన లక్షణకవికస్తూరిరంగయనామధేయప్రణీతం బైనయానందరంగచ్ఛందం బనులక్షణచూడామణియందుఁ బ్రథమాశ్వాసము.

ద్వితీయాశ్వాసము.



వనితాతాండవలసి
తావాసవిలాస మందహాసవదనరా
జీన తిరువేంగళేం ద్రుని
శ్రీవిజయానందరంగ! నృపసారంగా ! 1

గీ. అవధరింపుమా నిపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి. 2

వ. తద్విధం బెట్టిదనిన. 3

అష్టగణాధిదేవతాగ్రహాదినిర్ణయము.

క. మగణాద్యష్టగణములకుఁ, దగ దేవత గ్రహము రాశి తారరసము యో
ని గణస్త్రీ జాతి ఫలితము, జిగి రూప మొఱుంగవలయు శ్రీరంగనృపా! 4

వ. మగణము మొదలయినయష్టగణములకు నధిదేవతలు, గ్రహములు, రాసులు, నక్ష
త్రములు, రసములు, యోనులు, గణములు, జాతులు, ఫలములు, కాంతులు,
రూపములు, ఇవి పదునొకండువిధము లని తెలియునది. 5

మగణమునకు:—

క. ధర పేల్పు జ్యేష్ఠతారక, పురుషుఁడసురగణము శూద్ర బుధుఁడు గ్రహము రా
ద్రరసము వసురుచి శుభఫల, మురువృశ్చికరాశి హరిణయోనిర్మగణమహా. 6

వ. మగణమున కధిదేవత భూమి, నక్షత్రము జ్యేష్ఠ, రూపము పురుషుఁడు, రాక్షస
గణము, శూద్రజాతి, గ్రహము బుధుఁడు, రౌద్రరసము, పచ్చనికాంతి, శుభ
ఫలము, వృశ్చికరాశి, హరిణయోని యని తెలియునది. 7

ఇందుకు లక్షణము, పాదాంగచూడామణియందు:—

చ. పరగ ధరాధిదైవతము పచ్చనికాంతియు శూద్రజాతియా
నరయ బుధుండు తద్గ్రహము హాటకవర్ణ మతండు తత్ఫలం

బురుశుభ మెన్నఁగా హరిణయోనియు వృశ్చికరాశి నిర్జరే
శ్వరవరతార దైత్యగణసంగత(ముక్త)మా మగణంబు శంకరా! 8

కవిసర్వగారుడమున:—

మ. ధరదైవంబు గ్రహంబుసౌమ్యుఁడు హరిద్వర్ణంబుదత్కాంతి యా
సురమూహింపగణంబు జాతి దలఁపించుక్షౌద్రి(శూద్ర)యాయోనిదా
హరిణం బుజ్జ్వలతారజ్యేష్ఠ రసమధ్య క్షౌద్ర మారాశితే
లురుభద్రంబు ఫలంబు నా మగణ మింపొందుక్త బుధస్తుత్యమై. 9

చమత్కారచంద్రికయందు:—

"క్షేమం సర్వగురు ర్ధత్తే మగణో భూమిదైవతః" 10

సాహిత్యచంద్రోదయమున:—

"సౌమ్యోఽపి మగణః క్రూరః క్రూరం గణ ముపాశ్రితః,
క్రూరగ్రహసమాయుక్త శ్చతుర్దేశే బుధో యథా,
బుధః పాపయుతః పాపీ క్షీణచంద్రోఽన్యథామతిః." 11

శ్రీధరచ్ఛందంబున:—

క. మగణం బెప్పుడు శుభకర, మగు నైనక్రూరగణము నది డాసినచోఁ
దెగి చంపు బుధుఁడు క్రూరుం,డగు గ్రహమును గదిసి క్రూరుఁడై చనుమాడ్కిక్. 13

అలంకారచూడామణియందు:—

"కర్తుఃకారయితు శ్చైవ మగణో బుధకర్తృకః,
సగణేన సమాయుక్త స్సర్వకామఫలప్రదః." 18

కవిగజాంకుశమున:—

క. మగణంబు పద్యముఖమున, సగణముతోఁ గూర్చి చెప్పఁ జనుఁ గృతి యొండెక్
దగఁ బద్య మిడిన భర్తకు, నగణితముగ నర్థసిద్ధు లగు సత్యముగన్. 14

మతీయును, గావ్యచింతామణియందు:—

క. జగతి గణంబుల కెల్లను, మగణము కారణముగాన మగణముఁ గదియక్
నిగిడించు గణము లెల్లను, దగ శుభ మొనరించుఁ గీడు తగులదు దానన్. 15

వ. ఇట్లు మగణసగణముల కన్యోన్యమైత్రిగనుకఁ బద్యాదిని ప్రయోగార్హమని పూర్వ
కవులు నిశ్చయించుటచేతను మగణ మత్యుత్తమ మయ్యెను. 16

ఇందుకులత్యమును, రఘువంశమును మొదటఁ గాళిదాసు:—

"వాగర్థావివసంపృక్తౌ" అనియెను. 17

ఆదిపర్వము మొదట శబ్దశాసనుఁడు:—

"శ్రీవాణీగిరిజా" అనియెను. 18

వ. మఱియు నాంధ్రిగీర్వాణములయం దనేకులు ప్రయోగించినారు. 19

యగణమునకు:—

గీ. జలము వేల్పు కాంతి తెలుపు పూర్వాషాఢ,చుక్క రసము కరుణ రొక్కమీవి
నరగణమ్ము బ్రాహ్మణది రాశి విల్లు గ్ర,హము కవి కపియోని యగణమునకు. 20

వ. అధిదేవతజలము, కాంతి తెలుపు, పూర్వాషాఢానక్షత్రము, కరుణరసము, ధనప్రదము, మనుష్యగణము, బ్రాహ్మణజాతి, ఆఁడుది, ధనూరాశి, శుక్రుఁడు గ్రహము, వానరయోని. 21

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. జల మధిదైవముఁ రజితసన్నిభకాంతి కులంబు విప్రుఁడుఁ
ఫలము ధనంబు తద్గ్రహము భార్గవుఁ డాతనివర్ణ మెన్నఁగాఁ
దెలుపు జలంబు [1]తారకము తెల్లమిగా ధనురాశి యోసియుఁ
బలిముఖ మాగణంబున్యగణంబును నౌ యగణాన కీశ్వరా. 22

కవిసర్పగారుడమున:—

మ. అలరఁ దైవము వారి బ్రాహ్మ్యము కులం బావస్థి తే ల్పార్థమా
ఫల మాయోని ప్లవంగ మాగణము చెప్పఁ మానవం బాగ్రహం
బలశు క్రుండు రసంబు దాఁగరుణ పూర్వాషాఢనక్షత్ర మి
మ్ములఁ గోదండమ రాశి నా యగణ మొప్పఁ గోవిదస్తుత్య మై. 23

చమత్కారచంద్రికయందు:—

"కరో త్యర్థా నాదిలఘు ర్యగణో వారిదైవతఃఁ" 24

సాహిత్యరత్నాకరమున:—

"ప్రకృత్యా యగణో నిత్యం శీకరఃకథ్యతే బుధైఃఁ,
సవీవ వికృతిం యాతి సగణోనుగతో యది." 25

గోకర్ణచ్ఛందంబున:—

క. సయలం జెప్పిన శుభ మగు, జయలం జెప్పినను బలికి జయకీర్తి లగుఁ
రయలం జెప్పిన సెంతయుఁ, బ్రియ మగు మటి మయలఁ జెప్పఁ బెంపొనరించుఁ.

---

1 తారయును జెల్లమిగా ధనురాశి రాశియుఁ, బలిముఖయోనియుఁ నరగణం బగు నయ్యగణంబు శంకరా.

వ. అని యున్నదిగనుక యగణము శుభప్రదమేయైనను సద్గణసాంగత్యముచేత విశే
షముగ శుభఫలము నిచ్చును. 27

రగణమునకు:—

గీ. గ్రహముభౌముఁ డగ్నికర్త శృంగారంబు, రస మసురగణంబు రాచవెలఁది
భయముఫలము కృత్తికయు తార కెంపుడాల్, రాశి యోని యజము రగణమునకు.

వ. గ్రహమంగారకుఁడు, అగ్నిదేవత, శృంగారరసము, అసురగణము, క్షత్త్రియజాతి,
యాఁడుది, ఫలము భయము, నక్షత్రము కృత్తిక, కాంతి యెఱుపు, రాశి యోని
యు మేషము. 29

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. జ్వలనుఁ డధీశుఁడుగ గులము క్షత్త్రియముగ బవడంపుఁ గాంతి పెం
పలరు గ్రహంబు భూతనయుఁ డాతఁడు రక్తపువస్త్ర పాపకా
శ్య లలితతార దైత్యగణ మయ్యజయోనియు మేషరాశియుఁగ
ఫలము భయప్రదంబు రగణంబునకుఁ ద్రిదశేంద్రవందితా. 30

కవిసర్వగారుడమున:—

మ. అనలుం డీశుఁడు రాశిమేషము గ్రహంబాభౌముఁ డత్తార సం
ప్రణతిఁ గృత్తిక దైత్య మాగణము వైరాజ్యంబు వంశంబు మే
కనెఱిఁ యోని ఫలంబు భీ రసము శృంగారంబు సత్కాంతి కో
కనదాచ్ఛచ్ఛవి మింమ నారగణ మేకాలరబు ధాత్రీస్థలిఁ. 31

చమత్కారచంద్రికయందు:—

"భీతిదాయీ మధ్యలఘూ రగణో వహ్నిదైవతః" 32

సాహిత్యచంద్రోదయమున:—

"రగణ శ్శ్రీకరః పుంసాం యగణానుగతో భవేత్.
గద్యపద్యప్రబంధాదా. త త్రోదాహరణం కృతిః." 33

అథర్వణచ్ఛందంబున:—

క. భూగడొందఁ బద్యముఖమున, రగణము యగణంబుఁ గూడి రాజిల్లిన ని
జగమంతయు నేలెడి వాఁడగుఁ గృతిపతి విభవయుక్తుఁ డగుఁ గవివరుఁడుఁగ. 34

వ. రగణము కానిదైనను సద్గణసాంగత్యముచేత శుభఫలము నిచ్చును. ఈరగణ మగ్ని
గణముగనుక వాయుగణ మైనసగణముతోఁ గూడినఁ జిచ్చు గాలికూడినట్టులు
కావున నటువలె నుంచరాదు. 35

సాహిత్యచంద్రోదయమున:—

"అనలానిలసంయోగం కరోతి విభుమందిరే,
మహానలభయం తత్ర భీమజ్వాలాసమాకులం." 36

కవికంఠపాశమున:—

"వాయుతపూర్వే వహ్నౌ వహ్నిభయం శుభయుతోఽన్యేషామ్." 37

అథర్వణచ్ఛందంబున:—

క. అనలానిలసంయోగం, బనుపమకీలాకరాళ మగువహ్నిభయం
బొనరించుఁ గర్తృగృహమున, ననుమానము లేదు దీన నండ్రు కవీంద్రుల్. 38

వ. అనియున్నది గనుక రగణసగణములు కూరావు. 39

సగణమునకు:—

గీ. అనిలుఁ డీశుఁడు వేడి గ్రహంబు మండుఁ, డంత్యజాతి తులారాశి యసురగణము
స్వాతి తార మహిషయోని క్షయఫలదము, శ్యామరుచి భయరసమున సగణమొప్పు.

వ. వాయువుదేవత, నపుంసకుఁడు, శనిగ్రహము, చండాలజాతి, తులారాశి, రాక్షస గణము, స్వాతినక్షత్రము, మహిషయోని, క్షయఫలము నిచ్చునది, నలుపువన్నె, భయరసము. 41

ఇందుకు లక్ష్యములు, పాదాంగచూడామణియందు:—

చ. అనిలుఁ డధీశుఁడుగ గువలయంబులకాంతి కులంబు హీనముగ
జనుగ్రహ మాళినైశ్చరుఁడు చాలఁగ నల్పగువన్నె తౌలయాఁ
దనరఁగ రాశి స్వాతియగుఁ దార ఫలంబు క్షయంబు దానవ
బొనరగణంబు నా మహిషయోని యగుఁ సగణాన కీశ్వరా. 42

కవిసర్వగారుడమున:—

మ. అనిలుం డీశుఁడు స్వాతితార రుచిశ్వేతాభావమొన్నఁ గ్రహం
బినజుండౌ దుల రాశి హైన్యముకులం బేపార క్షీణంబుదా
మునులబ్ధంబు భయంబు తద్రసము కాగ్నేతెమ్మెయిఁ యోని యౌం
దును దైత్యుండు గణంబు నాసగణ మొందఁ గీర్తివిన్యూర్తిగన్. 43

సాహిత్యచంద్రోదయమున:—

"సగణ స్సర్వసౌభాగ్యదాయక స్సర్వదా భవేత్,
కర్తు ర్మగణసాన్నిధ్యా ద్రగణో నపురో యది." 44

అల్లే కవిరాట్కసమున:—

"అనంతపదవిన్యాస శ్చాతుర్యసరసం కవేః,
బుధో యది సమీపస్థో న దుర్జనపురో యది." 45

కవిసర్వగారుడమున:—

గీ. సగణమగణములు పొసంగిన విభవంబు, రసగణంబు లెనయఁ బ్రబలుఁ గీడు
రగణయగణయుతము రాజ్యప్రదం బగు, భియము లిరువురకును భయము లిడును.

సాహిత్యచంద్రోదయమున:—

"సౌమ్యగ్రహాధిష్ఠితత్వా త్సగణ శ్శుభదాయకఃి,
మిత్రామిత్రగణై స్సార్ధం సౌరిశ్శుభఫలప్రదఃి,
శుభగ్రహాసితేంద్రేజ్యా పాపామందారభాస్కరాఃి." 47

వ. సగణము కొనిష్టనేమి గురశుక్రగ్రహాధిష్ఠితగణములసమీపమున నున్నను, వెనుక
కుజగ్రహాధిష్ఠితగణము లేకున్నను మంచిది. 48

మతియును, సాహిత్యచంద్రోదయమున:—

"సగణ శ్శుభదో జ్ఞేయా: రగణస్య పురస్థితఃి." 49

అథర్వణచ్ఛందంబున:—

క. మునుకొని పద్యముఖంబున, ననిలగణం బిడిన నాయురారోగ్యంబుల్
కొనసాగు దానిముందట, ననలగణం బిడినఁ బటికి నలజడి సేయున్. 50

ఇందుకుఁ జెల్లుబడి, శాలినీసమాకారమున-సార్వభౌమకవి:—

"అవలంబస్య హేరంబం" అనియు. 51

వృత్తరత్నాకరమున-కేదారకవి:—

"ముఖసంతానసిద్ధ్యర్థం" అనియు సగణరగణములు చేరియున్నవి. 52

తగణము.

క. దివి వేల్పు తార పుష్యమి, దివిజగణము కర్కి గ్రహము ధిషణుఁడు నీల
చ్ఛవి విప్రుఁడు శాంతరసము, భువి శ్రీదము యౌని మేషము తగణమునకున్. 53

వ. ఆకాశము దేవత, నక్షత్రము పుష్యమి, దేవగణము, కటకరాశి, గ్రహము
బృహస్పతి, నల్లనికాంతి, బ్రాహ్మణజాతి, పురుషుఁడు, శాంతరసము, ఐశ్వర్య
ప్రదము, మేషయోని. 54

ఇందుకులక్ష్యము-పాదాంగచూడామణీయందు:—

చ. నెలయ నభంబు దైవతము నీలపుఁగాంతియు విప్రజాతి గీ
ర్వ్యాయఁడు గ్రహంబుఁ గాంచనపువర్ణ మతండు ఫలంబు చెప్ప నై
శ్వర్యము వార పుష్యమియు వాలినకర్కటరాశి మేషమూ
నిరవగుయోని దేవగణ మీతగణంబున కిందుశేఖరా! 55

కవిసర్పగారుడమున.—

మ. అమరఁ బిన్నధిదైవ మక్కులము బ్రాహ్మ్యం బాగణం బెన్నఁదై
వము జీవుండు గ్రహంబు నల్పరుచి యైశ్వర్యంబు లబ్ధంబు మే
షము చాయోని రసంబు శాంత ఫలనక్షత్రంబు పుష్యంబు రా
శి మహిఁ గర్కటకంబు నాఁదగణ మత్యేకం బగుఁ జెల్వమై. 56

ప్రయోగసరణి-సాహిత్యరత్నాకరే:—

"నిత్యం భగణసాన్నిధ్యా త్సర్వాభీష్టఫలప్రదః,
కర్తుఃకారయితా శ్చైన తగణో వ్యోమదైవతః." 57

ఉత్తమగండచ్ఛందంబున:—

క. తగణంబు తొలుతఁ బిమ్మట, భగణముఁ గదియించి నిలిపి పద్యము హృద్యం
బుగ రచియించినఁ గర్తకు, నగణితముగ నొదవు నాయురైశ్వర్యంబుల్. 58

చమత్కారచంద్రికయందు:—

"ఈశత్వ మంత్యలఘు చ తగణో వ్యోమదైవతః" 59

సాహిత్యచంద్రోదయే:—

"తగణ స్సర్వసౌభాగ్యదాయక స్సర్వదా భవేత్" 60

కావ్యచింతామణియందు:—

క. తగణంబున కధదేవత, గగనం బని శూన్య మనుచుఁ గాదని పలుకన్
దగ దది మిక్కిలి మంచిది, గగనం బది నిత్యవిభవగావునఁ దలఁపన్. 61

అమరకావ్యమున:—

"జ్యాకృష్ట బద్ధ కటకౌముఖపాణి"రితి. 62

కుమారసంభవమున:—

"అస్త్యుత్తరస్యాందిశి" 63

తర్కభాషయందు.—

"బాలోఽపి యో న్యాయనయే ప్రవేశం" 64

కృష్ణవిజయమునందు:—

"పాయా దపాయా త్పురమస్య పుంస" ఇతి. 65

కుసుమాయుధవ్యాకరణమున:—

"యే నాక్షరసమామ్నాయం" ఇతి. 66

మంత్రమహార్ణవమున:—

"ఓంకారపంజరశుకీమ్" ఇతి. 67

మంత్రదర్పణమున:—

"ఆధారపద్మనఖేలనరాజహంసీ" అనియు నిందలియమవాకవులు తగణము నాదిని బ్రయోగించిరికాన మంచిదని తెలియునది. 68

జగణమునకు:—

క. అరుణుఁడు పతియు గ్రహము వీ,ధరసము పురుషుండు సింహరాశి నృగణ ము
త్తరతార రోగదము రా,జరుణమ్యతి ధేనుయోని జగణంబునకున్. 69

వ. అధిదేవత గ్రహము సూర్యుఁడు, వీరరసము, పురుషుఁడు, సింహరాశి, మనుష్య గణము, ఉత్తరానక్షత్రము, రోగకరము, క్షత్త్రియజాతి, రక్తవర్ణము, పశు యోని. 70

పాదాంగచూడామణియందు:—

చ. రవి యధిదైవముఁ బరఁగ రాట్కులముఁ గురువిందకాంతియుఁ
రవి గ్రహ మెన్నఁగా నతఁడు రక్తపువర్ణము సింహరాశియు
దభ్భవ మగు రోగ మాఫలము తారక యుత్తర ధేనుయోని మం
నవగణముఁ దలంప జగణంబునకుఁ ద్రిదశేంద్ర వందితా ! 71

కవిసర్పగారుడమున:—

మ. అరుణుం డేలిక చాయ రక్తిమ రసం బవ్వీర మాయన్వయం
బురువై రాజ్యము రాశిసింహము గ్రహం బుష్ణాంశుఁ డత్తార యు
త్తర రోగంబు ఫలంబు యోని యిరవొందం ధేను వమ్మానవం
బరుదారంగ గణంబు నా జగణ మింపారుం జగత్సిద్ధమై. 72

ప్రయోగసరణి, చమత్కారచంద్రికయందు:—

"రుజాకరో మధ్యగుర ర్జగణో భానుదైవత:" అనియు. 73

సాహిత్యరత్నాకరమున:—

"మధ్యేగురు ర్జో రుజ" మనియు. 74

కవికంఠపాశమున.—

"భానుర్దుఃఖ" మనియుఁ. 75

కుమారసంభవమున.—

"చతుర్ముఖముఖా ఇత్యాదౌ వర్ణాజగణేఽపిచ,
బ్రహ్మనామాంకితత్వేన కావ్యాదావతిశోభనః" యనియు. 76

మరలఁ జనుత్కారచంద్రికయందు.—

"వర్ణోఽపి జగణశ్చైవ బ్రహ్మనామాక్షరో (రే)ఫవఁ" అనియు. 77

మరల, సాహిత్యకరత్నాకరమున.—

"జగణ సూర్యదైవత్యో రుజం హంతి న దోషకృత్,
గణానా ముత్తమో జ్ఞేయో గ్రహాణాం భాస్కరో యథా." 78

కావ్యచింతామణియందు.—

క. అవివేకులు జగణంబును, భువి రోగము సేయు ననుచుఁ బోనాడుదు రో
కవివర్యులు శబ్దార్థము, వివరింపరు రోగహరము విదితముగాఁగన్. 79

వ. అనియు ననేకవిధములఁ జగణమును బేర్కొనియున్నారు. ఇందుకుఁ బూర్వకవి
ప్రయోగములు. 80

మాఘకావ్యమున.—

"శ్రియఃపతి శ్శ్రీమతి" యనియుఁ. 81

భారవికావ్యమున.—

"శ్రియఃకురుణా" మనియుఁ. 82

ఉత్తరరామచరితమున.—

"అలం కవిభ్యఃపూర్వేభ్య" యనియుఁ. 83

కాలనిధానమున.—

"శ్రియఃకరారోపిత రత్నముద్రికా" యనియు. 84

మణిదర్పణమున.—

"దివాకరం నమస్కృత్య" అనియు. 85

భప్పున్నమున.—

"ప్రణమ్య లోకకర్తార" మనియు. 86

గణితశాస్త్రమున.—

"త్రిలోకరాజేంద్ర కిరీటకోటి" యనియు. 87

లక్షణదీపికయందు, వీరాచార్యులు.—

"ప్రణమ్య విద్వజ్జనపారిజాత" మనియు. 88

వ. ఇట్లు మహాకవిప్రయోగము లనేకము లున్నవిగనుక జగణము శుభగణసంయుక్తముగాఁ బ్రయోగింపనగును. 89

భగణమునకు.—

క. శశి పతియు గ్రహము హాస్యము, రసము సుఖద మురగయోని రాశి వృషము పే
డి సురగణము మృగశిర యుడు, పస తెల్లన వైశ్యకులము భగణంబునకుఁ. 90

వ. అధిదేవత, గ్రహము, చంద్రుఁడు, హాస్యరసము, సుఖమునిచ్చునది, సర్పయోని, వృషభరాశి, నపుంసకము, దేవగణము, మృగశిరోనక్షత్రము, తెల్లనికాంతి వైశ్యజాతి. 91

పాదాంగచూడామణియందు.—

ఉ. చంద్రుఁడధీశ్వరుం డమృతసారము కాంతియు విట్కులంబు త
చ్చంద్రముఁడే గ్రహం బతనిచాయయుఁ దెల్పు వృషంబు రాశి భో
గీంద్రసుయోని దేవగణ మిష్టసౌఖ్యము తత్ఫలం బిలఁ
జంద్రవితార యొన్నఁగను జంద్రధరా భగణాన కెన్నఁగఁ. 92

కవిసర్వగారుడమున.—

మ. పతి చంద్రుం డహియోని రాశి వృష మావంశంబు వైశ్యంబు దై
వత మెన్నం గణ మాఫలంబు సుఖ మానర్ణంబు శ్వేతంబు సం
యుతనక్షత్ర ము చెప్పఁగా మృగశిరంబుఁ దద్గ్రీవం బానిశా
పతి హాస్యంబు రసంబు నాభగణ మేర్పాటయ్యె సర్వంసహాఁ. 93

సాహిత్యరత్నాకరమున.—

"దినకరముఖ్యగ్రహే ష్వపి యది హ శశీ వర్తతే భజతి సుగుణాఁ." 94

కవిసర్వగారుడంబున.—

గీ. చంద్రుఁడే గ్రహంబు సరస నిచ్చిన దాని, వర్ణ మై శుభాశుభంబు లిచ్చు
భగణ మేగణంబుఁ దగిలించెఁ దత్ఫలం,బిచ్చుఁ దనకుఁ జంద్రుఁ డీశుఁ డగుట.95

నగణమునకు.—

క. పరమాత్ముఁడు పతి తారక, భరణి మొదటిజాతి వన్నె పసుపు జయశ్రీ
కర మిష్టదంబు పురుషుఁడు, నరగణమును మేషరాశి నగణంబునకుఁ. 96

వ. పరమాత్ముఁడు అధిదేవత, నక్షత్రము భరణి, బ్రాహ్మణజాతి, కాంతి పసుపు, భయు
రారోగ్యైశ్వర్యముల నిచ్చునది పురుషుఁడు, మమష్యగణము, మేషరాశి. 97

పాదాంగచూడామణియందు.—

చ. గుణములకెల్ల నాకరము కోరికతీండ్రు నిడాసియున్నదు
ర్గుణగణదోషముల్ చెఱచుఁ గోరినవస్తువినూత్నరత్నభూ
షణముల నిచ్చుఁ గావున లసత్కవిశేఖరు లెంచుసర్వల
క్షణములు గల్గి యొప్పు బుధసన్నుతమై నగణంబు శంకరా. 98

కవిసర్వగారుడమున.—

మ. పరమాత్ముం డధినాయకుండు జయసౌభాగ్యైకసామ్రాజ్యల
క్ష్మీరమాసంతులీగి లబ్ధము నిజోపాంతసదుష్టాక్షరో
ద్ధారదోషాధ్యగణౌఘధూర్తగుణముల్ ఖండించుటల్ లీలమె
వ్వరికిఁ గాదనరాదు నా నగణ మవ్యాజస్థితిఁ బొల్పుగ. 99

వ. నగణము సర్వోత్తమము గనుక దానికి గ్రహతారాయోనిగణరసజాతులు చూడ
నక్కరలేదు. 100

చమత్కారచంద్రికయందు.—

"ధనాకర స్సర్వలఘు ర్నగణో బ్రాహ్మ్యదైవతః". 101

సాహిత్యచందోదయమున.—

"నగణస్య సమీపస్థో దుర్గణ శ్శుభదో భవేత్,
అయఃకాంచనతా మేతి వివర్ణ స్పర్ణవేదినః." 102

కవికంఠపాశమున.—

"పర్వతానాం యథా మేరు స్సురాణాం శంకరో యథా,
మృగాణాం చ యథా సింహో గణానాం నగణ స్తథా." 103

భీమనచ్ఛందంబున.—

క. ఏగణముఁ గటియు నగణం, బాగణము సమస్తమంగళావ్యాప్తం బై
రాగిల్లు నినుము పరుసపు, యోగం బునఁ బసిఁడివన్నె నూనినమాడ్కిఁ. 104

ఉత్పలమాలచ్ఛందంబున.—

క. చందనతరుసంగతిఁ బిచ్చు,మందంబును బరిమళించు మాడ్కిఁ నమందా
నందకర మైననగణము, పొందున దుష్టగణవర్ణములు శుభమొసఁగుఁ. 105

అథర్వణచ్ఛందంబున.—

గీ. పర్వతములందు మేరువుభాతి యగుచు, సర్వసురలందు శంకరుచంద మగుచు
నరయ మృగములయందు సింహంబుకరణి,గణములం దెల్ల నగణంబుగరిమఁగాంచు.

వ. అని నగణ మన్నిగణములకు శ్రేష్ఠముగాఁ జెప్పఁబడినది. 107

గణముల శుభాశుభఫలములు.

క. మయరసతజభనగణముల, సుయళా మొదలింట నిలుప శుభకనకభయ
ధ్వయభూతిరోగసుఖధన్యచయ మొసఁగుం బతికి రంగజనాథమణీ! 108

వ. ఈయొనిదిగణములు వరుసగా సెనిమిదిఫలముల నిచ్చును. 109

ఆదిమకవి భీమన (కవిజనాశ్రయము. సంజ్ఞ. 24).—

క. శుభసుఖరుక్ధ్వయధనకన, కభద్యైశ్వర్యములఁ జేయుఁ గ్రమమునఁ గావ్య
ప్రభులకు సుకవులు మొదలిడ,మభజసనయరతగణాళి మల్లయరేచా ! 110

మఱియును.

గణములజాతులు.

క. మగణంబు శూద్రకులజము, భగణము సద్వైశ్యజాతి బ్రాహ్మణజాతుల్
నగణయగణతగణంబులు, జగతీశులు జరలు నంత్యజాతి సగణమహా. 111

ఉత్తమగండచ్ఛందమున.—

క. మగణము వాలవకులజము, భగణము మూఁడవకులంబు బాపఱి నయతల్
రగణము జగణము రాజులు, సగణము దానంత్యజాతి సర్వజ్ఞనిధీ ! 112

అధర్వణచ్ఛందంబున.—

క. నాయకుఁ డేకులమైనన్, బాయక తత్కులము గణము పద్యము మొదలన్
ధీయుక్తి నిలుప మేలగు, నేరొడ సంకరము గాన నెగ్గుఁ బతికిన్. 113

వ. అనియున్నది గనుకఁ దెలసి ప్రయోగింపఁదగినది. 114

గణసాంగత్యము.

సీ. మగణాంతనమయసల్ మహితభాగ్యములిచ్చు,యగణాంతమగుమసల్ యళ మొసంగు
రగణాంతభనతయల్ జగతి నేలించును,సగణాంతనభమయల్ సౌఖ్య మొసఁగుఁ
దగణాంతనభరజల్ ధనధాన్యముల నిచ్చు,జగణాంతయరతభల్ జయముఁగూర్చు
భగణాంతతనరసల్ భాగ్యవంతుని జేయు, యగణాంతరతజభల్ దిగులొసంగు

తే. రాంతసమలును భ్రాంతమయగణములఁను,దాంతనుయలును మాంతమాతజభరములు
సాంతెజరలు జసల్ కీడు చాల నొసఁగు, నగణ మెనయ శ్రీలొసఁగువానందరంగ.

వ. మగణముదాపున నగణమగణయగణసగణము లుండిన నుత్తమము. యగణము వెనుక మగణనగణము లుండవచ్చును. రగణము వెనుక భగణము నగణము తగణము యగణము నుండవచ్చును. సగణముదాపున నగణము భగణము మగణము యగణము నుండవచ్చును. తగణము వెనుక నగణ భగణ రగణజగణము లుండవచ్చును. జగణము వెనుక యగణ రగణ తగణ భగణము లుండవచ్చును. భగ

ణము వెనుక తగణనగణ రగణసగణము లుండనగును. ఇవన్నియు ను త్తమములు. యగణము వెనుక రగణతగణజగణభగణము లుండరాదు. రగణము వెనుక సగణమ గణము లుండరాదు. భగణము వెనుక మగణయగణము లుండరాదు. తగణము వెనుక మగణయగణము లుండరాదు. మగణము వెనుక దగణజగణభగణరగణము లుండ రాదు. సగణము వెనుక జగణరగణము లుండరాదు. జగణము వెనుక సగణము కానేకారాదు. నగణములో నేగణములు గూడినను నిరోషము లగును. 116

అక్షరసంఖ్యాప్రకరణము.

కవిసర్పగారుడమున:—

క. శివుసద్యోజాతాది,ప్ర విమలముఖపంచకమున గ్రమమునను సము
ద్భవమై అ ఇ ఉ ఏ ఓ, లావిష్కృతి నవియు నేబదై వర్తిల్లున్. 117

వ. ఈయేబదక్షరములలో నాదులు గఱు. కాదులు ఎగ. యాదులు ఴ. మొత్తమేబదియక్షరములని యందురు. కొందఱు "అం. అః."లకు అధిదేవత రుద్రుడే గావున "అః" అనుఅక్షరమును నిలిపి, ఆదులు గగ. కాదులు ఎగ. యాదులు శతోడ గం. మొత్తము ఒం అక్షరము లందురు. కావున దద్విధం బెటులేగించెద.

క. ఈ యేబది వర్ణములకు, చాయక కులములు గ్రహములు ఫలబీజములుగా
నాయకులు తెలియగావలె,శ్రీయుత యానందరంగ నృపసారంగా! 119

అక్షరగ్రహనిర్ణయము.

సులక్షణసారమున.—

గీ. ఆదులకు రవి కాదుల కవనిజుండు, చాదులకు బుధుఁడును గవిటాదులకును
దాదులకు బృహస్పతి శని పాదులకును,యాదులకుఁజెల్ల శశియు గ్రహంబు కృష్ణ.

వ. అమొదలు అం షఱకుఁగల గఒ అక్షరములకు గ్రహము సూర్యుఁడు. కవర్గము ఒ కి గ్రహము అంగారకుఁడు; చవర్గము ఒ కి బుధుఁడు; టవర్గము ఒ కి శుక్రుఁడు; తవర్గము ఒ కి బృహస్పతి; పవర్గము ఒ కి శని; యాదులు గం కి చంద్రుఁడు; ఇది అక్షరగ్రహనిర్ణయము. 121

అక్షరములజాతులు, వానిశుభాశుభఫలములు.

సీ. అచ్చులలో ఇ ఋా అం ఋూల్ దక్కఁగఁ, దక్కినయక్షరదశకమును గ
వర్గునఁ గలయొదవర్గముల్ ఋుడణతల్, ఋధదపబభయవశషహా లెన్న
ముప్పదియక్షరంబులు శుభంబు లొసంగు గొదవయిర్వది లిపుల్ కొదువపఱుచు
నాద్యక్షరములు పదైదను గచటప,ర్గాక్షరసమితి పదైదు గూడ

తే. విప్రజాతులు తపవర్గవితతి రవలు, క్షత్త్రియకులంబు యలశషసహాలు వైశ్య
జాతి శక్షఱలొగి శూద్రజాతి యయ్యె, వరస నానందరంగ! భూవరపతంగ.123

వ. అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య
వ శ ష హ యీమూప్పదియు నుత్తమములు. కడమ కూడనివి అకారమొదలు ణకారమువఱకునుగల ౨౦ యక్షరములు బ్రాహ్మణజాతివి. త థ ద ధ న ప ఫ బ భ మ ర వ యీ గి అక్షరములు క్షత్త్రియజాతివి. య ల శ ష స హ యీ ఆ ను వైశ్యజాతివి. శ క్ష ఱ యీ 3 ను శూద్రజాతివి గనుక తెలియునది. 123

ఏబదియక్షరముల కధిదేవతలు.

సీ. అగజచక్షడఫల కధిపతి విష్ణుండు, నంసపమహాలకు హారుఁడు కాకు
బ్రహ్మ, ఈశలకు శ్రీ, భజ ఓఊలకు గౌరి, ణసలకు వాణి నేనాని ఛాకు
ధషలకు సూర్యుండు, ధాకుఁ బన్నగవైరి, తాకు శేషుఁడు నందిదాకు, భూమి
యాకు, గణేశుఁడు ఘా, కాళ్వినేయు లబ, ఞాలకు వసువులు ఞికును, నగ్ని
డరలకు, శమనుండు టాకు, నైరృతి ఠాకు, జలపతి వాకు, ఖయలకుఁ గాలి
విఈలకు మరుండు, ఔకుఁ జాముండియు, వారాహి బూకుఁ, గౌమారి బుకును.

తే. అదితి ఊకును, బంచభూతాళి ళాకు, ఋకుజినుఁ, డభ్రికరి లాగు, ఝూకు భైర
వుండు, ఏకు వసంతుండుఁ, బొసఁగ దొరలు, రమ్యగుణహారి యానందరంగవిభు! 124

అథర్వణచ్ఛందంబున —

క. వసుధామరులకుఁ గచటలు, వసుధాపతులకును దపరవలు వైశ్యులకున్
యసహాలశషలును శూద్రులు, కసమవుళక్షఱలు చెప్పనగుఁ బద్యాళిన్. 126

మతీయు ననంతచ్ఛందంబున.—

క. ఆదులు వర్గత్రయమును, భూదేవత లుతపవర్గములు రవలుతా థా
త్రీయుతులు యలశషసహా, లాదట నూరుజులు ళక్షతాఖ్యులు శూద్రుల్. 127

అక్షరాణాం వర్ణవివేకః.

అలంకారసంగ్రహే.—

"ద్విజాతయః పంచదశ పూజ్యాః కచటపర్గజాః,
నృపాన్వయా స్తపరవా ఐర్ణా ద్వాదశ సంస్మృతాః.
యలహా శ్షషసా వైశ్యకులజాః పూజితాశ్చషట్,
ళక్షరా శ్శూద్రకులజా స్త్రయోఽర్ణాః ప్రకీర్తితాః" 128

కవికంఠపాశే —

"అక్షరే పరిశుద్ధే తు నాయకో భూప ఉచ్యతే" 129

చమత్కారచంద్రికాయామ్ —

"న్యస్తాః కావ్యముఖే వర్ణా స్తత్తద్దైవతమూర్తయః,
కర్తుః కారయితు శ్రోత్రితుః కల్పయంతి శుభాశుభమ్" 180

అని యున్నది గనుక దెలియునది.

భూసురాది చతుర్జాతులవర్ణములు.

క. ధవళారుణపీతశ్యా, మనసనభూషలు పయోవిమలఘృతమధ్వా
సనము లుపహారములుగా, ననిసురాద్యక్షరముల కగు రంగన్నపా. 181

తా. బ్రాహ్మణజాత్యక్షరములకుఁ దెల్లనివి స్త్రభూషణములు, నుపహారము పాలు. క్షత్రియజాత్యక్షరములకు నెఱ్ఱనివ స్త్రభూషణములు నుపహారము నేయి. వైశ్యజాత్యక్షరములకుఁ బచ్చనివ స్త్రభూషణములును నుపహారము తేనె. శూద్రజాత్యక్షరములకు నల్లనివ స్త్రభూషణములు నుపహారము మద్యము. కాన నేజాతియక్షరము లాదిని బ్రయోగించుచున్నారో, యాజాతియక్షరములకుఁ దగినవ స్త్రభూషణ నైవేద్యములనర్పించి మాతృకాపూజచేసి ప్రబంధము మొదవడిచేయువలయును గనుకఁ గవు లైన వార లీరీతిని నడిపించునది.

ఇందుకుఁ గవిసర్వగారుడమున.—

సీ. కాదిత్రినర్గవర్ణాదికి మూక్తిక, వజ్రభూషలు తెల్పు వస్త్రచయము
తపవర్గరవవర్ణ తతి కబ్జరాగంబు, తొడవులు నలువలు తొగరుచాయ
యలశషసహాబీజముల కగుపుష్యరా, గాభరణములు పీతాంబరములు
శక్షరమ్ములకు నీలాలసోమ్ములు కారు, కొనునీలివన్నెలకోక లమరు

తే. ఐరస నినాల్గు తెఱఁగులవర్ణములకు, ననుభవం బగు ద్రవ్యంబు నానవా(బా)లు
నాజ్యమును గమ్మ దేనియ యాసవంబు, దీనిఁ దెలియ కేగతిఁ గవి యౌను జగతి. 182

క. ఇత్వము నేత్వ మధోముఖ, మైత్వం బిల నూర్ధ్వముఖము నౌత్వము నుత్వం
బోత్వము పార్శ్వముఖంబులు, నత్వంబులు సముముఖంబు లగు రంగన్నపా! 183

అనంతచ్ఛందంబున.—

గీ. ఇత్వ మేత్వములును నిల నధోముఖములు, నైత్వ మూర్ధ్వముఖము నౌత్వములును
నుత్వదీర్ఘ మోత్వ మొగిఁ బార్శ్వముఖములు, సహజవర్ణసమితి సముఖములు. 184

మఱియును. —

గీ. మోఁదిముఖము లైన మిడియించుఁబతి నేఁట, భార్యముఖము లైనఁ బాయులక్ష్మి
క్రిందిముఖము లైనఁ గీడు కల్గించును, సముఖంబు లైన సౌఖ్యమొదవు. 185

వ. అని యున్నదిగనుక బద్యాదిని శ్రీకారము చెప్పకున్నట్టిన శుభాక్షరముగా విమర్శించి యాదిని ముఖాక్షరముగా నిలుపఁదగినది. 136

అస్యుతాక్షరవిషాక్షరనిర్ణయము.

కవికంఠపాశే:—

"అకచటతపయశవర్గా దమృతం ప్రోక్తం విషాణి దీర్ఘాణి" 137

గోకర్ణచ్ఛందంబున.—

క. అస్యుతాక్షరములు హ్రస్వము, లమరఁగ దీర్ఘములు విషము లనఁబడు దీనిక్
గ్రమమున నకచటతపయశ, సముదయమునఁ దెలిసి నిలుపఁజనుఁ బద్యాదిక్. 138

తా. దీర్ఘములు లేనియక్షరము లస్యుతాక్షరములు గనుక నవి పద్యాదినుంచఁ దగినవి. దీర్ఘాక్షరములు విషాక్షరములు గనుక నవి పద్యాది నుంచరా దనుట. అయినను నాయక్షరము సంయుక్తాక్షర మైనచోఁ దనగుణమును విడిచి వేఱొకగుణమునుబొందును.

ఇందుకు లక్ష్యము, మాతృకానిధానే.—

"నికారజ: ఖోరయోగా త్తక్షణా ద్రక్తకా యథా" 139

భీమన:—

క. వినఁబడు దీర్ఘమువిషమును, ననియెడివర్ణమ్ము సంయుతాక్షరమైనన్
మునుపటిగుణములు విడివడి, తనరన్ వే ఱొక్కగుణముఁ దాల్చును బేర్మిన్. 140

వ. పచ్చనిపసుపు తెల్లనిసున్నము గూడిన వానివర్ణములు విడిచి రక్తవర్ణమైనట్లులనుట. శ్రీకారము దీర్ఘాక్షరమును సంయుక్తాక్షరము నయియుండి యొట్టు లత్యుత్తమమయ్యె ననఁ దద్విధంబు వివరించెద. 141

చ. శరలకుఁ జంద్రుఁ డీకి రవి చాలగ్రహంబు లటంచు వారలి
ద్దఱు హితు లంచు నిశలకు దేవత లక్ష్మి యటంచు రాకు శ్రీ
కరుఁ డగువహ్ని యంచు మును గావ్యులఁ శ్రీశుభవర్ణనిర్ణయం
బరసి ఘటించి రా కృతులనాదినభీష్టము లుల్లసిల్లఁగన్. 142

తా. శవర్ణమును ఈకారము రేఫయును గూడిన శ్రీకారమయ్యెను. అందు శవర్ణరేఫలకుఁ జంద్రుఁడు గ్రహము. ఈకారమునకు నూర్యుఁడు గ్రహము. గనుక వారి కిద్దటికి నన్యోన్యమైత్రి ఈకారశవర్ణముల కధిదేవత లక్ష్మీదేవి. రేఫ కధిపతి యగ్ని.

చమత్కారచంద్రికయందు.—

"లక్ష్మీప్రదో హుతాశనః" అనియు. 143

శాస్త్రకారకుఁడు.—

"శ్రియ మిచ్ఛే ద్ధుతాశనాత్" అనియుఁ జెప్పుటచేత నాయగ్నియు లక్ష్మీప్రదుఁడుగను, శ్రీకారము లక్ష్మీప్రదమని యెఱుఁగునది. 144

లక్ష్యము.

సులక్షణసారంబున:—

క. శ్రీకారము ప్రథమంబునఁ, బ్రాకటముగ నున్నఁ జాలు బహుదోషంబుల్
పోకార్చి శుభము లొసఁగును, బ్రాకటముగ నిదము సోఁకుపరుసమమాడ్కిన్. 145

మఱియు, విశ్వేశ్వరచ్ఛందంబున:—

గీ. దిక్ప్రసిద్ధంబుగా మును దీర్ఘమయ్యు, ననఘతరసంయుతాక్షర మగుటఁ జేసి
ధరను శ్రీకార మతిశుభదాయి యగుచుఁ, గాంచె నాద్యక్షరలిఖితవిఖ్యాతి రామ!

సురనరతిర్యఙ్నారకలక్షణము.

గీ. పంచవర్గాంతదుర్వర్ణపఙ్క్తి దక్క, నెల్ల సురగతు లగు నవి గురువు లైన
నృగతులగు నధోగతి యగు రేఫ యొక్క, నజఝణనమలు తిర్యక్కు లానందరంగ!

తా. కవర్గు, చవర్గు, టవర్గు, తవర్గు, పవర్గు యీ ౫ వర్గువులయందలి కడపటి యక్షరము లగు ఙఞణనమలుగాక తక్కినయిరువదియక్షరములు సురగతులు. ఆయక్షరములు గురువులైన నరగతులు. రేఫమాత్ర మధోగతి. ఆరేఫ తక్కఁ దక్కినయకారాద్యక్షరములు ఙఞణనమలు ఇవి తిర్యగ్గతు లనఁబడును. పద్యాదిని సురగతులు నరగతులు నైనయక్షరములఁ బ్రయోగింపవచ్చును. తిర్యగ్గతులు కూడవు. అధోగతియగు రేఫ పనికిరాదు.

ఇందుకు లక్ష్యము, శ్రీధరచ్ఛందంబున:—

క. సురనరతిర్యఙ్నారక, నరగతు లగుభూసురాదివర్గాక్షరముల్
గురులఘువులు నరసురగతు, లరిరాయవిఫాలసోమ యవనీపాలా. 148

కవిసర్పగారుడమున.—

సీ. ఙణమఞఝావిహీనం బగువర్గపంచకములఁ గల్గునక్షరము లెల్ల
నెరయుంగఁ గురువులై నిర్జరగతు లగు, నిరుదలై యుండిన నృగతు లగును
న బు బూ ఙ ఞా ఙఞణమలు రేఫవిహీన,యాద్యష్టకము తిర్యక్ప్రియంబు
అగుగాని రేఫ యధోగతి యగు నింకఁ, బ్రత్యేకదశము లేర్పడఁగ వరుస

తే. సురనృగత్యక్షరంబులు శుభము లొసఁగు, మధ్యఫలద తిర్యగ్గతమాత్రకాళి
నిరయగతవర్ణ మొక్కటి నెరయఁ గాను, ప్రాథ్యవులు రచింపకప్పు మొకల.

క. సురనరగతు లిచ్చు శుభమ, మతి తిర్యగ్వర్ణపంక్తి మధ్యమఫలమా
నెరపు నథమంబురేఫయు, సరసా' యానందరంగ సదయాపాంగా! 150

మతీయు, కవికంఠపాశమున:—

"దేవన్నృతిర్యగ్గౌరవభేదా గతయ శ్చతుర్విధావర్ణాః,
తత్క్రిమలఘువో దేవాః కచటతపా అథనరాదీర్ఘాః." 151

వ. అనియున్నది గాన తెలియునది.

అల్పప్రాణ మహాప్రాణాక్షరములు.

"వర్గాణాం ప్రథమత్రృతీయా అంతస్థా శ్చాల్పప్రాణాః,
యథా తృతీయా స్తథా పంచమా ఇతరేసర్వేమహాప్రాణాః." 152

శ్రీధరచ్ఛందంబున.—

క. అల్పప్రాణము లతిమృదు,జల్పోచితపచనపంక్తి ఋుచఘుధతములౌ
నల్పకఠోరాక్షరముల,వల్పాటగునవి మహాయుతప్రాణంబుల్. 153

క. సరళము లగువర్ణములే,ధర నల్పప్రాణములు పదంపడి కఠినా
క్షరతతులె మహాప్రాణము, లరయగ నానందరంగ యమితశుభాంగా! 154

తా. లలితములై యొత్తఁబడనియక్షరము లల్పప్రాణము లనఁబడును. అవి మంచివి. కఠినములై యొత్తఁబడినయక్షరములు మహాప్రాణములు అవి మంచివికావు.

విషమాక్షరవిచారము.

ఉత్తమగండచ్ఛందంబున:—

క. అకచటవా లనఁగ నైదును, బ్రకటంబుగ బుుతుల గిరులఁ బదునొక్కింటన్
వికటముగఁ జెట్టి పద్యము, సుకవులు సత్పృథులకీ రశుభదము లగుటన్. 155

మతీయు, భీమనచ్ఛందమున:—

క. అకచటతప లీయారును, బ్రకటితముగ బుుతుల గిరులఁ బదునొక్కింటన్
వికటముగఁ బూని చెప్పిన, నకటా మతి మడియకుండ నజుఁడో వారుఁడో. 156

అనంతచ్ఛందంబున.— (l. 25)

క. పురళరరసగిరిరుద్రుల,నరయ నకచటతప లిడుట యనుచిత మయ్యా
క్షరములు నరచఛజంబులు, బరిహరణీయంబు లాదిఁ బంకజనాభా. 157

వ. అని యున్నది గనుకఁ దెలిసి ప్రయోగించునది. 158

క. కృతులన్ స్త్రీపుంలింగా,ద్భుతశబ్దము లనుపకను నపుంసకము లిడన్
వెతఁ బొరయును పతికి వజ్రా,రతవిజయానందరంగ రాయబిడౌజా. 159

కవిసర్పగారుడమున:—

క. సంగతిగఁ గృతుల స్త్రీపుం,లింగనుశబ్దములు నిలుప లెస్సగు మొదలన్
వెంగలిబుద్ధి నపుంసక, లింగం బగుశబ్ద మిడిన లేవు సుఖంబుల్. 160

వ. అనియున్నది గనుకఁ దెలిసి ప్రయోగింపఁదగినది. 161

దేవతావాచకభద్రవాచకములు.

క. శుభవిజయదేవతా శ్రీ,విభవాయురభీష్టకుశలవిధుముఖ్యములౌ
శుభశబ్దంబులు మొదలన్, బ్రభువులపైఁ జెప్పవలయు రంగన్నపాలా. 162

వ. పద్యాదిని మంగళకరముగా నుండుశబ్దములు నిలుపఁదగు ననుట. 163

ఇందుకు లక్ష్యము, కవికంఠపాశంబున:—

"దేవతావాచకా శ్శబ్దా యేచ భద్రాదివాచకాః,
తే సర్వే నైవ నింద్యా స్యు ర్గణతో లిపితోఽపి వా." 164

సాహిత్యచూడామణియందు:—

"అథసిద్ధిప్రణవాదిశ్రీ చంద్రసూర్యదీర్ఘాయుః,
ఆరోగ్యకుశలవాణీసాగరమేఘాదిమంగళాశ్శబ్దాః" 165

కవిసర్పగారుడమున:—

క. తరణీందుభద్రసాగర,గిరికుశలారోగ్యమేఘగీస్తుత్యాయు
స్స్ఫురదమలకీర్తిసుమనో,త్కరాదివాచకము లిడఁగఁ దగుఁ బద్యాదిన్. 166

మఱియును.—

గీ. దేవతావాచకముల వర్తిల్లె నేని, భద్రవాచకములఁ గూడి పరగెనేని
నగణసంపర్కలబ్ధితోఁ దగియెనేనిఁ, గ్రూరసంయుక్తలిపు లైనఁ గూడు మొదల.

మఱియును, కావ్యచింతామణియందు.—

క. నిరుపమకావ్యాదిని సుర,వరభద్రాదిప్రశస్తవాచకపదముల్
బెరసినఁ దద్దుష్టగణా,క్షరదోషము లుజ్జగించి సంపద లిచ్చున్. 168

మఱియు, ననంతచ్ఛందంబున.—

క. [1]తనరఁగ శుభవాచకములు, ఘనతరముగ దేవవాచకంబులు నై పే
ర్చినగణములు వర్ణంబులు,ననింద్యములు గృతులమొదల నహిపతిశయనా! (1-28)

పృథివ్యాదిపంచతత్త్వములు.

గీ. ఎనిమిదియు నాలు గా నైదు నేడుగడెలు,పంచతత్త్వంబు లుండు రేపగలు వరుస
నందు గురుశుక్రశనులవ్యోమాది యగుచు,నడుచునవ మోహనాంగ! యానందరంగ!

1 ఒనరఁగ.

తా. పృథ్వీతత్త్వమున కెనిమిది గడియలు, జలతత్త్వమునకు నాలుగుగడియలు, అగ్నితత్త్వమునకు నాలుగడియలు, వాయుతత్త్వమున కైదుగడియలు, నాకాశతత్త్వమునకు నేడుగడియలు. మొత్తము 30 గడియలు. ఆదివారము మొదలు బుధవారమువఱకుఁ బృథివ్యాదిగాఁ జరించును. గురుశుక్రశనివాసరముల నాకాశము మొదలుగాఁ జరించును. ఈయైదును వరుసగా సంపద, శుభము, ఆర్తి, రోగము, దారిద్ర్యము నిచ్చునవి గనుక నివి తెలిసి కవిత్వము చెప్పునది.

ఇందుకు లక్ష్యము, కవిసర్వగారుడమున:—

సీ. ఉర్వికి నెనిమిది యుదకంబునకు నాల్గు, గాడ్పునెచ్చెలి కాఱు గాలి కైదు
నాకాశమున కేడు నై తత్త్వముల కిట్లు, ముప్పదిగడియలు తప్పకుండు
రవిశశికుజబుధదివసంబులను భూజలాగ్ని వాయువులకు నాది యగుచు
వరుసఁ బ్రవర్తిల్లు గురుశుక్రశనులందు, నాకాశమున నాది యగుచు నడుకుఁ
తే. గాన నిట్లుండు వారసంగతులు దెలిసి, తత్త్వ వేళల నాయైదుతత్త్వములకుఁ
బ్రమదశుభమృతిరుగ్దరిద్రత్వములగు, ఫలముల నెఱిఁగి కవిత చెప్పంగవలయు. 171

మఱియును.

క. కలిమి శుభ మార్తి రోగము, తొలకింపఁ దరిద్రతయుఁ బృథివ్యప్తేజో
నిలగగనవేళలఁ గవి, తలు చెప్పిన నొదవుఁ దిరంగధరణీనాథా ! 172

బాలాదిపంచస్వరములు.

సీ. మొనసి కకారంబు మొదలు ఱకారంబు, వఱకును గల్గినవర్ణసమితి
ముప్పదైదక్షరంబులకు బాలకుమార, రాజ్యవృద్ధమృతస్వరంబు లనఁగఁ
బరగుచు నొక్కొక్కస్వరమున కాఱేసి, గడియ లేడేసి యక్షరము లొప్ప
గ్రమ్ముగా నది యింద్రయమవరుణకుబేర, భర్గదిక్కులఁ జేకుఁ బగలు వెలుఁగు
తే. నెట స్వరములొండె దానికి నెదురుకొనుచుఁ, గుశలధనధాన్యపీడార్తులొసఁగువాని
ఫలము లెఱిఁగి కవి కవిత్వంబు పలుకు, నాయకుని జేరు లక్ష్మి యానందరంగ !

తా. కకారము మొదలు ఱకారమువఱకుఁ గలిగిన 35 అక్షరములకు, బాలస్వరము, కుమారస్వరము, రాజ్యస్వరము వృద్ధస్వరము, మృతస్వరము నన 5 విధంబుల స్వరములు చెలఁగు నందొక్కొక్కస్వరమునకు వరుసఁగ నేడేసియక్షరములవంతువఁ జెల్లును. ఒక్కొకస్వరమున కాఱేసిగడియలచొప్పున గలుగుటఁజేసి, బాలస్వరము తూర్పునను, గుమారస్వరము దక్షిణమునను రాజ్యస్వరము పడమరను, వృద్ధస్వరము త్తరమునను మృతస్వర మీశాన్యమునను రెయుంబవలు వెలుఁగుచు, సంతోషము ధనలాభము, రాజ్యలాభము, శరీరపీడ, యాధిక్లేశము ననుఫలము లిచ్చును గనుక

లక్షణకవి యగువాఁడు స్వరనిర్ణయమెటింగి యేదిక్కునస్వరమున్నదో యాదిక్కున కెదురుగాఁగూర్చుండి కవిత్వము రచియించినఁ గృతిపతి కాయురారోగ్యభాగ్యములు గలుగును.

ఇందుకు లక్ష్యము, కవిసర్వగాహుడమున:—

క. అసదృశకౌదిక్షాంతార్ణసమూహంబునకుఁ దగు స్వరంబులు వరుసఁ
పొసఁగంగను నేడింటికి, వెస బాలకుమారరాజ్యవృద్ధామృతముల్. 174.

మఱియును.

చ. ప్రమదవిధిజ్ఞు లైనకవిరాజులు బాలకుమారరాజ్యవృ
ద్ధమృతము లింద్రుదిక్కునఁ గృతాంతుఁడు కోపుర మున్నచోటఁ బ
శ్చిమమున నుత్తరంబునను శ్రీగళు దిక్కున నుండుఁగానఁ బ
ద్యము నిడ దత్ఫలం బెఱిఁగి యాముఖమై రచియింపఁగాఁదగున్. 175

తా. బాలాదిస్వరపంచకంబునకు నాభానూదయం బాదిగాఁ
గాలంబు విభజించి యాయుగడియల్ గాఁ జేసి యొండొంటికిన్
వాలాయంబుగఁ బంచివేసి ఘనకావ్యంబుల్ కవిశ్రేష్ఠు లా
వేళన్ దత్ఫలనిర్ణయంబుఁ గొలఁదుల్ వీక్షించి చెప్పందగున్. 176

క. బాలస్వర మటీలాభము, పోలింపఁ గుమారరాజ్యములు ధనరాజ్య
శ్రీ లరుజాడ్యము వృద్ధం, బాలంబునఁ గడపుసవలి దాఁగృతికర్తల్. 177

వ. అనియున్నది గనుక లెస్సగాఁ దెలిసి కవిత్వముం జెప్పునది. 178

రసమైత్రి.

క. ఎరకరుణాహాస్యము లు,ర్వరవీరభయానకములు రౌద్రాద్భుతముల్
మఱి బీభత్సము శృంగా,రరసముఁ గదియింపఁ దగము రంగన్నృపాలా. 179

తా. కరుణారసమునకు హాస్యరసమునకు వీరరసమునకు భయానకరసమునకు, రౌద్రరసమునకు, అద్భుతరసమునకు, బీభత్సరసమునకు, శృంగారరసమునకు నన్యోన్యవైరముగనుక రసమైత్రిఁ దెలిసి గణములలోఁ బ్రయోగించఁదగినది.

ఇదములకు, సులక్షణసారంబున.—

గీ. మున్ను శృంగారబీభత్సములకు నొంట,దరులు తమలోన వీరభయానకములు
సమవిరోధంబు రౌద్రాద్భుతముల కపుడు,హాస్యకరుణములకుఁబగయనుదినంబు.

జీవనిర్జీవవ్యాధిత నక్షత్రములు.

వాసిష్ఠసంహితయందు.—

"సర్జీవం సప్తభుక్తేఽహి సజీవం ద్వాదశ స్మృతమ్,
వ్యాధితం నవభుక్తేఽహి మృత్యుభుక్తం సమారభేత్." 181

సాహిత్యచూడామణియందు.—

"జీవయుక్తే ఘనం భాగ్యం వ్యాధి ర్వ్యాధియుతేషు చ,
జీవహీనే తు మరణమ్" ఇతి. 182

క. సతచుక్కలు తగు నిర్జీవత మతి పంద్రెండు జీవవంతంబులు వ్యా
ధితములు దొమ్మిది రవివిల,సితనక్షత్రంబు మొదలు శ్రీరంగనృపా. 183

తా. సూర్యుఁడేనక్షత్రమున నున్నాఁడో యదిమొద లేడునక్షత్రములు నిర్జీవము లనఁబడును. వానియందు సాహిత్యం బారంభింపరాదు. అవ్వలిపంద్రెండునక్షత్రములు సజీవము లనఁబడును అవి మంచివి. తరువాతినక్షత్రములు వ్యాధితములు గనుక నవి కారావని తెలియునది.

ఇందుకు లక్ష్యము, అథర్వణచ్ఛందము:—

క. కమలహితుఁ డున్ననక్షత్రము మొదలుగ నేడుదోషతమములు నడుమన్
బ్రమదప్రదములు పంద్రెండమరఁగ నశుభములు తొమ్మిదిడఁ బద్యాదిన్. 184

జీవపక్షమృతపక్షనక్షత్రములు.

కవికంఠపాశమున:—

"రాహుంభుక్తాని ఋక్షాణి జీవపక్షే త్రయోదశ,
చతుర్దశకభోజ్యాని మృతపక్షే ప్రకీర్తితాః" 185

గీ. రాహు వసియించినట్టితారకము మొదలు, నవలిపదునాల్గు మృతము లౌ నతనిభుక్తి
కమరపదుమూఁడు జీవయుక్తములు శ్రీకరంబు లవి యగు నానందరంగభూప!

తా. రాహువు తలక్రిందుగా నక్షత్రములఁ జరించువాఁడుగనుక నాతఁ డున్ననక్షత్రము మొదలు పదునాలుగునక్షత్రములు మృతనక్షత్రములు. కాన వానియందుఁ బ్రబంధాదిపద్య ముపక్రమించిన నశుభము. అతని భుక్తికిమైననక్షత్రములు పదుమూడు జీవనక్షత్రములు గనుక నవి మిక్కిలి శుభకరములని తెలియునది.

ఇందుకు లక్ష్యము, శ్రీధరచ్ఛందంబున:—

క. విదితముగ రాహుభుక్తికి, నొదవినపదమూఁడు జీవయుక్తము లవియు
న్నది మొదలు నెదుటితారలు పదునాలుగు మృతము లనఁగఁబడు నెల్లెడలన్. 187

కవిగజాంకుశమున:—

క. పతి మృతుఁ డగుఁ బద్యాదిని, మృతనక్షత్రంబులిడిన ; మేదురసౌఖ్యా
న్వితుఁ డగునమృతము లన నప్రతిమము లగుతారకములఁ బద్యాది నిడన్. 188

వ. అనియున్నదిగనుకఁ దెలియునది. 189

ద్వితీయాశ్వాసము.

దగ్ధజ్వలితధూమితనక్షత్రములు.

సంహితాసారే:—

"క్రూరోగ్రక్షం దగ్ధంక్రూరయుతం జ్వలితధూమితం పురతః,
శన్యర్కరాహుమాహేయ ఏతే పాపాః ప్రకీర్తితాః." 190

క. ఇనశనికుజరాహువు లొ,య్యన విడిచినయవియు నిలిచినవి యెదిరినవిఁ
ఘనదగ్ధము లన జ్వలితము, లన ధూమితము లనుతార లగు రంగన్నృపా! 191

తా. సూర్యుఁడు, శని, అంగారకుఁడు, రాహువు యీనలుగురు క్రూరగ్రహములు గనుక నాగ్రహము లనుభవించివిడిచిన నక్షత్రములు దగ్ధము లనియు, వాసముచేయు నక్షత్రములుజ్వలితములనియు, బ్రవేశింపఁబోవు నక్షత్రములు ధూమితము లనియుఁ జెప్పఁబడును. కొవునఁ బద్యాదిగణనాయొక్కనక్షత్రము, ప్రబంధమారంభించిననాఁటి నక్షత్రము, ప్రభువునక్షత్రము సీమాఁడును సైనుదాహరింపఁబడిన మూఁడు తెగలలో చొఁఅక యుండవలెను.

ఇంనకు లక్ష్యము - గోకర్ణచ్ఛందంబున:—

క. క్రూరగ్రహభుక్తము లగు,తారలు దగ్ధములు; ధూమితంబులు వానిఁ
జేరంగ నెదుర నున్నవి;క్రూరయుతంబు లవి యెటిఁగిఁ నుజ్వలితంబుల్. 192

అథర్వణచ్ఛందంబున:—

గీ. ధనముఁ గోలుపుచ్చు దగ్ధనక్షత్రంబు, చాలఁగీడుఁ దెచ్చు జ్వలితతార
ధూమితంబు మాఁదితునిఁ జేయుఁ మున్నటు, గాన మొదట నిలుపఁగాదు వీని.193

మఱియును, కవికంఠపాశంబునంచు.—

"ఏవం గజానాం నక్షత్రం కర్తుర్జన్మర్క మం తథా,
కర్తుర్నామాదివర్ణం శ్లోక స్యాద్యక్షరర్క్షకమ్. 194
ఆనుకూల్యం సముద్వీక్ష్య శ్లోకాదా రచయే ద్బుధః,
అన్యథా దోషబాహుళ్య ముభయో స్స్యా న్న సంశయః" 195

కవిసన్నగాగుడమున.—

గీ. గణచితారయుఁ బతితారకమును రిందు, క్షేమసిద్ధికి వ్యాధినిర్జీవగతుల
జ్వలితధూమితదగ్ధ ప్రసంగములను, గూర్చి యుక్తులు గాకుండఁ గూర్పవలయు.198

మఱియును, గోకర్ణచ్ఛందంబున.—

క. పతితారకుఁ బద్యాముఖి,నిక్షతారకమునకుఁ జెలిమి తెలియక జడుఁడై
కృతి మొదలిడుఁ బద్యమొండెను విదితంబుగఁ జెప్పనతఁడు వీరిఁడి కాఁడే. 197

అక్షరములకు నామనక్షత్రములఁ దెచ్చువివరము.

చూచేచోలా ఆశ్విని ఇత్యాదులు.

వ. ఈనాలు గక్షరములు నక్షత్రములకు నాలుగుపాదములుగాఁ దెలియుఁగలది. 198

షష్ఠాష్టకములు.

గీ. మేష యుమీనతులలు మిథునవృశ్చికము, వృషభధనులు మకరమృగవరములు
ఘటఝళీరములును గన్యకామేషములో, చేరఁదగదు రంగధామణీంద్ర! 199

తా. మీనతులలకు, మిథునవృశ్చికములకు, వృషభధనుస్సులకు, మకరసింహములకు, కుంభకటకములకు, కన్యామేషములకును, షష్ఠాష్టకములు. కావునఁ బద్యాద్యక్షరరాశికిని, ప్రభువు నక్షత్రరాశికిని ఇవి పరిహరించి చెప్పవలెను.

ఇందుకు లక్ష్యము, విశ్వేశ్వరచ్ఛందంబున.—

గీ. మీను తూని కోల మిథునంబుఁ దేలును, ఎద్దు విల్లు మొసలి పెద్దమొకము
కుండ యెండ్రకాయ గొఱియ పుగునతోఁ గూడేనేని మిగులఁ గూడ దండ్రు.

సత్త్వరజస్తమోవేళానిర్ణయము.

గీ. చంద్రగురుదినముల సత్త్వంబు పుజశుక్రదివసములను రజము రవి బుధార్కి—
వాసరములఁ దమము పరలు నాలుగు గళ్లు, లగ్నమందు శనికి రంగభూప! 201

తా. సోమగురువారముల నుదయాది సత్త్వవేళ. అంగారక శుక్రవారముల నుదయాది రాజసవేళ. రవి బుధశనివారముల నుదయాది తామసవేళ. శనివారము తప్పతక్కినవారములయందు లగ్న మొకటికి మూఁడున్నుష్ణాతిక గడియ. శనివార మునాఁడు లగ్న మొకటికి నాలుగు గడియలు.

ఇందుకు లక్ష్యము, సంహితాసారమున.—

"సత్త్వవేళాచంద్రగురూ రాజసా కుజభార్గవౌ,
అర్కార్కిసోమపుత్రాశ్చ తమోవేళా చతుర్ఘటీ" 202

విశ్వేశ్వరచ్ఛందంబున.—

గీ. శశిగురుదినోదయంబులసత్త్వ మొదవుఁ, గుజకవిదినోదయంబుల రజము పరగుఁ
దరణిబుధశనిదినములఁ దమము వెలయుఁ, నాల్గుగడియలు దనకు లగ్నంబు శనికి.

వ. ఇఁక నీమూఁడువేళలలో సాహిత్యము చెప్పుటకు నిర్ణయము. 204

గీ. ఋషధను స్త్రీకటకములు సత్త్వవేళ, అజతులావృశ్చికవృషముల్ రజమువేళ
మకరిహరిఘటరూపగము తమంబువేళ, రచనకు నయోగ్యమాద్రి శ్రీరంగధీర!

తా. మీనము, ధనుస్సు, కన్య, కటకము యీనాల్గురాసులు కలవారిపేర సత్త్వవేళఁ బ్రబంధ మారంభింపరాదు. మేషము, తుల, వృశ్చికము, వృషభము, యీనాలుగురాసులు కలవారిపేర రాజసవేళయం దారంభింపరాదు. మకరము, సింహము, కుంభము, మిథునము యీనాల్గురాసులు గలవారిపేరఁ దామసవేళఁ బ్రబంధ మారంభింపరాదు.

/ఇందుకు లక్ష్యము, కవిసర్వగారుడమున.—

సీ. అంగనాచాపమత్స్యకుళీరరాసుల వెలయువారికి సత్త్వవేళలందు
వృషభతౌలీమేషవృశ్చికరాసుల వెలయువారికి రజోవేళలందు
మకరపంచాస్యయుగ్మకకుంభరాసుల వెలయువారికిఁ దమోవేళలందుఁ
గూర్చుండి కబ్బంబుఁ గూర్చియిచ్చిన భర్త మట్ట మేఁడాదికి మట్టుపడును

తే. గవియు నన్నిదినాలకే కర్తతోడ, గంటగొట్టినచందాన గంతువేయు
శిథిలమై కావ్యసరణి విచ్ఛిత్తిఁ జెందుఁ, గర్తృకారసంస్కారసంగతులఁ గూడి. 207

వ. అనియున్నది కానఁ దెలిసి రచియించునది.

నక్షత్రములకు రాసు లేర్పఱచుక్రమము.—

అశ్వని భరణీ కృత్తికాపాదః మేషమ్—ఇత్యాదులు.

రాశ్యధిపతులు.

గీ. రవిహారికి రాజుకర్కికి ననునిజుఁ డజ, వృశ్చికములకు బుధుఁడు స్త్రీమిథునములకు
గురుఁడుధనువులకు శుక్రుండువృషభ,తులలకారి—మకరకుంభములకుఁబతులు.

తా. సూర్యుఁడు సింహమునకుఁ, జంద్రుఁడు కర్కాటకమునకు, నంగారకుఁడు మేషవృశ్చికములకు, బుధుఁడు కన్యామిథునములకు, బృహస్పతి ధనుర్మీనములకు, శుక్రుఁడు వృషభతులలకు, శని మకరకుంభములకు నధిపతు లని తెలియునది.

ఇందుకు లక్ష్యము కవిసర్వగారుడమున.—

చ. దినపతికర్త కేసరి, కధీశుఁడు కర్కికిఁ జంద్రుఁ, డుర్వినం
దనుఁ డజవృశ్చికంబులకు నాథుఁడు, సౌమ్యుఁడు రాజు యుగ్మకాం
గనలకుఁ, జాపమత్స్యములగర్త బృహస్పతి, భార్గవుండు భ
ర్త నలిఁ దులావృషంబులకు, గ్రాహఘటాప్రభుఁ డర్కజుం డగున్. 209

గ్రహమైత్రి.

సీ. తరణికి శశికుజగురులు మిత్రులు శుక్రశనులు విద్వేషులు సముఁడు బుధుఁడు
చంద్రునకును సూర్యసౌమ్యులు మిత్రులు కనకుక్రకుజులు సమములనాక

కుజునకుఁ జంద్రార్కగురులు హితులు శుక్రార్కజా ల్లుల్యా లరాతి బుధుఁడు
బుధునకు నూర్యకావ్యులు హితు ల్శనికుజగురులును సములు చంద్రుఁడు వైరి
గురునకు రవిహిమకరకుజాల్ హితులు శత్రులు కవిబుధులు మందుండు సముఁడు
కవికి మిత్రులు బుధార్కజులు తుల్యులు కుజగురువులు చంద్ర భాస్కరులురిపులు

తే. మందునకు బుధశుక్రులు మైత్రివారు,సముఁడు ధిషణుఁడు కుజనూర్యచంద్రులరులు
గాఁగ సమమైత్రి వైరముల్ గ్రహ ముల కగు, రసికమణి విజయానందరంగశౌరి.

తా. సూర్యునకుఁ జంద్రాంగారకులు మిత్రులు, శుక్రశనైశ్చరులు శత్రులు, బుధుఁడు సముఁడు; చంద్రునకు నూర్యబుధులు మిత్రులు, శుక్రశనిబృహస్పతి కుజులు సములు; శత్రువులు లేరు. అంగారకునకుఁ జంద్రనూర్యబృహస్పతులు మిత్రులు, శనిశుక్రులు సములు, బుధుఁడు శత్రువు; బుధునకు నూర్యశుక్రులు మిత్రులు, శన్యంగారకబృహస్పతులు సములు, చంద్రుఁడు శత్రువు; బృహస్పతికి నూర్యచంద్రాంగారకులు మిత్రులు, శని సముఁడు, బుధశుక్రులు శత్రువులు; శుక్రునికి శనిబుధులు మిత్రులు, అంగారకబృహస్పతులు సములు, సూర్యచంద్రులు శత్రువులు; శనికి బుధశుక్రులు మిత్రులు, బృహస్పతి సముఁడు, సూర్యచంద్రాంగారకులు శత్రువులు గనుక దెలియుచున్నది.

ఇందుకు లక్ష్యము, సులక్షణసారంబున.—

సీ. ఇనశశుల్ రవికుజు లినగురు ల్గురుభూజు లుశనార్కజుల్ శుక్రశశితనూజు
లన్యోన్యమైత్రివా రమరంగ బుధరవుల్ గురుసుధాధాములు కుజశశులును
మందసౌమ్యులు సమమైత్రివారలు గురుశనులును గవికుజుల్ సమమువారు
మార్తాండశుక్రులు మందప్రభాకరు లన్యోన్యశత్రువు లైనవారు

తే. రాజసౌమ్యులు శత్రుమిత్రములవారు, గురుకవులు కుజసౌమ్యులు గురుబుధులును
శనికుజులు భార్గవేందులు సారిశశులు, వరుస సమశత్రవంబుల వారు రామ.211

మఱియును, కవిసర్వగారుడమున.—

గీ. మైత్రి యత్యుత్తమము సమమైత్రి గలయ,మధ్యమం బగు సము మధమంబుఁ దలఁప
శత్రవము మారణముశత్రుమిత్రయుతము,జగడమువిరోధ మగుసమశత్రవమున. 213

వ. అనియున్నదిగనుక నిదితెలిసి సాహిత్యము ఘటియించునది.

గ్రహవర్ణనిర్ణయములు.

క. కవిచంద్రులు తెల్లనివా, రవనిజభాస్కరులు నెరుపు వాంగిరసబుధుల్
భువిఁ బసుపు రాహుమువ,చ్చవి నల్లన యంద్రు రంగజగతీనాథా! 214

క. సితచంద్రుఁ డిచ్చు గుశల మ,సితసోముఁడు తునుము రణము సేయును రక్త
ద్యుతివిధుఁడు పీతశశి ధీ,రత వర్ష మొసంగుఁ జూల రంగన్నపాలా! 215

క. నలినారి యేగ్రహాముతో, నలివడేఁ దద్వర్ణమై శుభాశుభఫలముల్
గలిగించు భగణ మట్లనె, చెలఁగుఁ బతి చంద్రుఁ డగుట శ్రీరంగన్నపా! 216

తా. చంద్రశుక్రులు తెలుపు, సూర్యాంగారకు లెరుపు, బుధబృహస్పతులు పసుపు, శనిరాహులు నలుపు, చంద్రుఁ డేగ్రహముతోఁగూడిన వానివర్ణమై యాఫలములనే యిచ్చును. తాను ప్రత్యేకముగ నుండినఁ దనఫలము నిచ్చును. శుక్రబుధ బృహస్పతులతోఁ జంద్రుఁడు కూడిననాఁడు, ప్రబంధ మారంభించిన శుభకరము. సూర్యాంగారక శనిరాహువులతోఁ జంద్రుఁడు కూడియున్న నక్షత్రమునఁ గృతి యారంభించిన నశుభకరము. అట్లే భగణమును జంద్రాధిదైవత్య మైనగణముగనుక స్వకీయమైనఫలము నిఁజాలదు. ఏగణమునుఁ గూడియుండిన నారీతిగ శుభాశుభఫలముల నిచ్చును.

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమందు.—

"శ్లో. రక్తే చంద్రే భవే ద్యుద్ధం కృష్ణే మృత్యు ర్నసంశయః,
తజ్జయంతు విజానీయా త్పీతే శుభకరం భవేత్." 217

కవిసర్వగారుడంబున.—

గీ. చంద్రుఁ డేగ్రహాఁబు సరస నిల్చిన దాని,వర్ణమై శుభాశుభంబు లిచ్చు
భగణ మేగణంబుఁ దగిలినఁ దత్ఫలం, బిచ్చుఁ దనకుఁ జంద్రుఁ డీశుఁ డగుట.218

మఱియును.—

గీ. శశియు శుక్రుండు తెల్లనిచాయవారు,సవిత్రుఁడునుమంగళుఁడుఁగెంపుచాయవారు
సోమ్యుఁడునుజీవుఁడును బైఁడిచాయవారు, శనియు రాహువు నల్లనిచాయవారు.

గీ. ధవళ చంద్రువలనఁ దనరారుఁ గుశలంబు, సమరమగును శోణచంద్రువలన
సిలచంద్రువలన నిధనంబు సిద్ధించుఁ, బీతచంద్రుఁడైనఁ బ్రీతిఁజేయుఁ. 220

వ. అనియున్నదిగనుక నిదితెలిసి పద్యాదిగణంబులకు వర్ణంబులకు గ్రహమైత్రి కలుగఁ జెప్పవలెను. 221

కాళిదాసు, రఘువంశమున.—

"వాగర్థావివ సంపృక్తౌ" 222

వ. అన్నాఁడుగాన నందు మొదటివగణగగణములకు బుధశనులు గ్రహములుగనుక న, వకారగకారములకుఁ జంద్రాంగారకులు గ్రహములుగనుకను సమమైత్రి.223

కిరాతార్జునీయమున.—

"క్రియః కురూణా మధిపః" 224

వ. అని యున్నది గనుక నందు మొదటి జగణతగణంబులకు సూర్యబృహస్పతు లు గ్రహములు. వారి కన్యోన్యమైత్రి. శవర్ణయకారంబులకుఁ జంద్రుఁడే కర్త గనుక లెస్స. 225

ఆదిపర్వము మొదట, శబ్దశాసనుఁడు.—

"శ్రీవాణీగిరిజా" 226

వ. అనియెను గనుక నందలితొలిగణము లగుమగణసగణములకు బుధశనులు గ్రహములుగనుక వారికి సమమైత్రి. శవర్ణవకారములకుఁ జంద్రుఁడు గ్రహముగనుక లెస్స యని యీజాడఁ దెలిసికొనునది. 227

ఉచ్చనీచస్థాననిర్ణయము.—

గీ. మేషవృషభమకరయోషాకటకమీన, తులలు నుచ్చగతులు తులయు వృశ్చి
కకటకర్షుపమకరకన్యాజములు గ్రహ, రాజినీచగతులు రంగశౌరి! 228

తా. సూర్యునకు మేషము ఉచ్చ, నిచము తుల; చంద్రునికి వృషభము ఉచ్చ, నిచము వృశ్చికము; అంగారకునికి ఉచ్చ మకరము, కర్కాటకము నిచము; బుధునకు కన్య యుచ్చము, మీనము నిచము; బృహస్పతి కుచ్చము కర్కాటకము, నిచము మకరము; శుక్రున కుచ్చము మీనము, నిచము కన్య; శని కుచ్చము తుల, నిచము మేషము.

ఇందుకు లక్ష్యము, బృహజ్జాతకమున.—

"అజవృషభమృగాంగనాకులీరా ర్షుపవణిజౌ చ దివాకరాదితుంగాః." 229

అధర్వణఛందమున.—

క. స్థానచ్యుతి యగు నిచ, స్థానగ్రహయుక్త మగుచుఁ దారొక్కన్నయుదా
సీనగణంబులు పతికిని, భూనందముఁ జేయు నుచ్చకలితగణంబుల్. 230

గీ. బ్రాహ్మణక్షత్త్రివిట్శూద్రవర్ణములకు, ఘనత గ్రహమైత్రి గణమైత్రి కన్యకాది
దూరమును యోనిపాత్తువల్ చేరవలయు, వరుసనానందరంగ భూవరపతంగ. 231

తా. బ్రాహ్మణులకు గ్రహమైత్రియును, క్షత్త్రియులకు గణమైత్రియును, వైశ్యులకుఁ గన్యాదూరమును, శూద్రులకు యోనిపొంతనమును ముఖ్యముగానుండవలెను.

ఇందుకు లక్ష్యము, సంహితాసారమున.—

"గ్రహమైత్రి ర్ద్విజాతీనాం క్షత్త్రియాణాం గణోత్తమమ్,

కన్యాదూరంతు వైశ్యానాం శూద్రాణాం యోని రేవచ". 232

అథర్వణచ్ఛందంబున.—

క. సారగ్రహమైత్రియు నో, పారఁగ గణమైత్రి మటియు నమరఁగఁ గన్యా
దూరము పొత్తువు యోనివి, చారముఁ డగు భూసురాదిజాతుల కెలమిన్. 233

గీ. గణము మైత్రికంటె గ్రహము ముఖ్యముగాన, మొదటిపద్యమునకుఁ గదిసినట్టి
గణయుగగ్రహంబు కర్తృగ్రహంబు జే, రంగవలయుఁ గోరి రంగశౌరి! 234

తా. గ్రహమైత్రి ముఖ్యముగనుకఁ బ్రబంధాదిపద్యపు మొదటిరెండుగణ
ములయొక్క గ్రహములు, ప్రభువుగ్రహమును విరోధము లేకుండఁ జేరియుండ
వలెను.

ఇందుకు లక్ష్యము, కవిసర్వగారుడమున.—

గీ. గణము సామికన్న గ్రహము సత్వముగాన, నాదిగణయుగ్రహంబు లెనసి
కలియవలయుఁ మటియుఁగ కర్తృగ్రహంబును, మొదలిగణము గ్రహముబొసఁగవలయు.

క. కృతిమొదటిపద్యమునఁ గల, పతిపేరున కిరుదెసలను బరగులిపులకున్
జత గ్రహమైత్రియె సర్వో, న్నత మగు నానందరంగనరనాథమణీ! 236

తా. ప్రబంధాదిపద్యమునందలి ప్రభువుపేరునకు రెండుపార్శ్వముల నుండు
నక్షరములకు గ్రహమైత్రి యుండిన సకలదోషములను హరించుననుట.

ఇందుకు లక్ష్యము, కవిసర్వగారుడమున.—

క. విరచించుకృతులపొందున, సరసప్రబద్ధంబు మొదల సత్కవివర్యుల్
పరికించి విభునిపేరిటి, కిరుదెసల శుభగ్రహంబు విడఁగా వలయున్. 237

గీ. ప్రభువుపేరిటఁ గృతియైన బద్యమైన, బూన్చిరేనియు మాతృకాపూజ లేక
లక్షణకవీంద్రు లొసఁగరు దక్షు లగుట, రసికమణివిజయానందరంగధీర! 238

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమున.—

"ప్రభు ముద్దిశ్య పద్యంవా ప్రబంధం వా కదాచన,
నవక్తవ్యం నవక్తవ్యం మాతృకాపూజనం వినా." 239

దేవదైత్యమానుషగణనిర్ణయము.

సీ. శ్రవణపునర్వసుల్ స్వాతిపుష్యాశ్వినుల్ రేవతిహస్తమైత్రిమృగశీర్ష
లమరగణంబు లై యమరు జ్యేష్ఠవిశాఖ కృత్తికళితతారచిత్తమూల
మఘాధనిష్ఠాసర్పమఖలు దైత్యగణంబు లార్ద్రియుఁ బూర్వత్రయంబు భరణి
రహి రోహిణియు నుత్తరాత్రయంబు మనుష్యగణము లై ధరలోన గణుతికెక్కు

తే. దేవదైత్యగణమ్ములు దెవు లొసంగు,మనుజరాక్షసగణములు మడియఁజేయు
సమగణమ్ములు మనుజనిర్జరగణములు, ప్రమద మొనరించు నానందరంగశౌరి! 240

తా. శ్రవణము, పునర్వసు, స్వాతి, పుష్యమి, అశ్విని, రేవతి, హస్త, అనూరాధ, మృగశీర్ష యీ ౯ నక్షత్రములు దేవగణములు. జ్యేష్ఠ, విశాఖ, కృత్తిక, శతభిషం, చిత్త, మూల, ధనిష్ఠ, ఆశ్లేష, మఖ, యీ ౯ నక్షత్రములు రాక్షసగణములు. ఆర్ద్ర, పుబ్బ, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, రోహిణి, ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర యీ ౯నక్షత్రములు మనుష్యగణము. కొన నిందు దేవరాక్షసగణములు రాక్షసమానవగణములు కూడినయెడలఁ గారాదు. దేవమనుష్యగణములు కూడినను, సమగణములు కూడినను మంచిదని తెలియునది.

యోనిపొంతనము.

విశ్వేశ్వరచ్ఛందమున.—

సీ. అశ్వినిశతతార లవిరెండు నశ్వముల్ స్వాతిహస్తంబు లచ్చపుఁదెనుములు
తనరుపూర్వాభాద్రయును ధనిష్ఠయు మారుల్ భరణిరేవతు లవి భద్రకరులు
అభిజిత్తు మటియుత్తరాషాఢ ముంగులు రోహిణి మృగశిరల్ రూఢిఫణులు
గర్వితాశ్లేషపునర్వసు ల్పిల్లులు మఖపుబ్బ లవిరెండు మటియెలుకలు
వినుతపూర్వాషాఢ విష్ణునామము కపుల్ పుష్యకృత్తిక లవి భువి నజములు
బడి నుత్తరోత్తరాభాద్రలు గోవులు వైశాఖచిత్తలు వఱులుపులులు
మూలయు నార్ద్రయు మేలైనశునకముల్ జ్యేష్ఠానురాధలు చెలఁగులేళ్లు
మున్ను జెప్పినవెల్ల నెన్నఁగాఁ బోతులు పిదపఁ జెప్పినవెల్లఁ బెట్లు దలఁపఁ
బోతుఁబోతునైనఁ బోరంగఁజొచ్చును నాతినాతియైనఁ బ్రీతిసేయుఁ

తే. బోతు నాతికైన నాతి పోతుకునైనఁ, గలహ మగుచునుండుఁ గాన నెఱిఁగి
స్వామిభృత్యపురుషసతులకు నాదిగా, నెంచి యోనిపొత్తు లెఱుఁగవలయు. 241

తా. ఈచెప్పిననక్షత్రములలో మొదటచెప్పినవన్నియుఁ బురుషులును, వెనుకఁజెప్పినవన్నియు స్త్రీలునుగా నెంచవలెను. అశ్వమహిషములకు, నేనుఁగుసింగములకు, ముంగిపాములకుఁ, బిల్లియెలుకలకు, వానరములకు గొఱ్ఱెలకు,గోవులకుఁ బులులకు, శునకములకు లేళ్లకు, ననోన్యవైరము గనుకఁ దెలిసి యుంచఁగలది.

ఇందుకు లక్ష్యము, విశ్వేశ్వరచ్ఛందమున.—

గీ. హరియు గరియును బులి ధేను వహియు ముంగి
సారమేయంబు మృగము నశ్వంబు మహిష

మరయఁ బిల్లియు నెలుక వానరము నజముఁ
జెలిమి యొండొంటి కెనయక పొలిసివోవు. 242

అథర్వణఛందమున.—

గీ. ప్రభువుతారనుండి పద్యాదినిలిచిన, తారదాఁక నెంచి దానిమోఁదఁ
బదియుమూఁడుగడచి పొరిన స్త్రీదూర, పొత్తు వండ్రు వైశ్యపుంగవులకు. 243

ఇఁక భూసురాదిచతుర్జాతులకుఁ బొంతనము.

లక్ష్యము.—

"గ్రహమైత్రి ర్ద్విజాతీనాం" అనుటకు సమ్మతి. 244

శృంగారనైషధమున.—

కా. శ్రీరామాకుచమండలీమృగమదశ్రీగంధసంవాసిత
స్ఫారోదారభుజాంతరుండు ధరణీసంశ్లేషసంభావనా
పారీణుండు కృతార్థుఁ జేయుఁ గరుణాపాథోధి పద్మాక్షుఁ డిం
పార నామిడిపెద్దమంత్రిసుతు సింగామాత్యచూడామణిన్. 245

వ. పద్యాదినున్న మగణసగణములకు గ్రహములు బుధశనులుగనుక సమమైత్రి. ఆద్యక్షరము శినళపర్ణరేఫలకు గ్రహము చంద్రుఁడేగనుక లెస్స. ప్రభువుపేరున కిరుపార్శ్వముల నున్నతకార అకారములకు గ్రహములు గురుసూర్యులుగనుక నన్యోన్యమైత్రి. ఇది యుత్తమము. శ్రీకారమే యాదినున్నదిగనుక సర్వదోషహరము. ఇదిగాక మగణసగణములకు రాక్షసగణముకాన శ్రీనాథుఁడు గణగ్రహమైత్రి అక్షరగ్రహమైత్రి పార్శ్వాక్షరగ్రహమైత్రి, పద్యాదిని శుభగణ ప్రయోగమునాగణమైత్రి వీనిని బరికించి నిర్దోషముగాఁ జెప్పినాఁడు కనుక నిట్లే మహాకవులనేకులు సలక్షణముగాఁ బ్రబంధరచనచేసి ప్రభువులపేర నంకితముచేసినారు. కనుక నాజాడ తెలియవలయును. 246

"క్షత్త్రియాణాం గణోత్తమమ్". 247

అనుటకు లక్ష్యము తిక్కన, ఉత్తరరామాయణమున.—

శ్రీరాస్తాం మనుమక్షితీశ్వరభుజాస్తంభే జగన్మండల
ప్రాసాదస్థిరభారభాజి దధతీ సా సాలభంజీక్రియమ్
శుండాలోత్తమగండభిత్తిషు మదవ్యాసంగవత్యాస్తనాం
యా ముత్తేజయతేతరాం మహిలహా మానందసాంద్రాస్థితిః. 248

వ. అని యెఱుగనుక మఘమరాజునక్షత్రము పుబ్బగనుక నది రాక్షసగణము గాని. మగణము రాక్షసగణము గనుక శుభకరము. అతనిరాశి సింహము. ఆదిగణమైనమగణముయొక్క రాశి వృశ్చికముగనుక రాశివిరోధములేదు. ప్రభువుపేరున నుభయపార్శ్వములనుండు నక్షరములు రెండును సంయుక్తాక్షరము లయిన స్తకారక్షకారములలో తొలి వర్ణమందలి సకారతకారములకు జంద్రగురువులు గ్రహములుగనుక సమమైత్రి. మలివర్ణమందలి కకారషకారములకు నంగారకచంద్రులు గ్రహములు గనుక సమమైత్రి. సకారక్షకారములకు జంద్రుఁడేగ్రహముగనుక విచారించి నిర్దోషముగా నాదిని శ్రీకార ముంచిచెప్పినాఁడు. 249

"కన్యాదూరంతువైశ్యానాం." 250

భీమునఛందమున (కవిజనాశ్రయం సంజ్ఞ 1).—

క. శ్రీకాంతాతిప్రియ వా, గ్భీకాంతజగత్త్రయైకసేవితసుతవి
ద్యాకాంతదివ్యకావ్యస, దేకాంతనితాంతకాంతి యీవుత మాకున్. 251

వ. అని రేచనమీఁద నంకితముగాఁ జెప్పినాఁడు కాన నాతనినక్షత్రము స్వాతి. ప్రబంధాద్యక్షర మగుశవర్ణమునకు ఉత్తరాభాద్ర. స్వాతిమొదలు ఉత్తరాభాద్ర వఱకు నెంచఁగా నభిజిత్తుతోఁగూడఁ బదుమూఁడునక్షత్రము లయ్యెను కాన స్త్రీదూరముదొరకెను. కృతిపతిరాశి తుల. మగణరాశివృశ్చికము గనుక రెంటికి వైరములేదు. ఇట్లే కడవఱకుఁ దెలియునది. 252

"శూద్రాణాంయోనిరేవచ." 253

శ్రీనాథుఁడు, కాశీఖండమున.—

శా. శ్రీకాశీనగరాధిరాజ్యపదవీసింహాసనస్థుండు లో
కైకగ్రామణి విశ్వనాథుఁడు విశాలాక్షీమనోభర్త సు
శ్లోకున్ దొడ్డయమల్లభూవరతనూజున్ వీరభద్రేశ్వర
క్ష్మాకాంతున్ జగనొబ్బగండని మహైశ్వర్యాన్వితుం జేయుతన్. 254

వ. అని చెప్పియున్నాఁడు. ఇందుఁ బ్రభువునక్షత్రము రోహిణి. అహియోని. మొదటి మగణము మృగయోనిగనుక రెంటికి వైరములేదు. పద్యాదివర్ణము శవర్ణముగనుక దాని నక్షత్ర ముత్తరాభాద్ర. అది ధేనుయోని. అందును విరోధములేదు. కృతిపతిరాశి వృషభము, గణరాశి వృశ్చికము గనుక రాశివిరోధములేదు. కృతిపతిపేరున నుభయపార్శ్వముల నుండు వకారయుకారములకు గ్రహములు గురుసూర్యులు గనుక నన్యోన్యమైత్రి. కావున లక్షణకవులైనవారు తమకుఁ గృతినాయకునికి

నారోగ్యభాగ్యములు గలుగునట్లుగా నిర్దోషముగాఁ బ్రబాధరచన చేయుదురు.
కాన నిజాడఁ దెలియునది. 255

కవిసర్పగారుడమున. —

గీ. వర్ణనక్షత్రయోనియు వరునితార
యోనియును గూడకుండిన నొప్ప దెందు
గణయోనియుఁ గర్తనక్షత్రయోని
యును మిగులఁ బొత్తువునఁ గూడియుండవలయు. 256

సులక్షణసారమున. —

క. ధరపై గుటగుటకవితల, నరసిన శుభలక్షణంబు లబ్బవు సుమ్మీ
పరిపరిగతుల మహాకవి, వరులకవిత్వములనున్న వైఖరి రామా! 257

కవిగజాంకుశమున. —

గీ. గ్రహము శూలికి గణము గరి యక్షరము పింజ
పద్య మెసగుకోల చోద్యమైన
జిహ్వా విల్లు నలుక శింజిని లక్ష్యంబు
ధూర్తజనుఁడు సుకవివార్త జోడు. 258

మఱియును సులక్షణసారంబున. —

క. లక్షణ మెఱుఁగనికవి యవ, లక్షణుఁడు తదీయకవిత లాఘవ మదిప్ర
త్యక్షమునఁ గీడు చూప్రుఁ బ, రోక్షంబున స్వర్గసౌఖ్య మమరదు రామా. 259

మఱి యిట్లును. —

గీ. గుడ్డియొడ్డ జొన్నఁ బడ్డట్లు సన్మార్గ, మెఱుఁగలేక కవిత లెట్లుచెప్ప
నగును జెప్పెనేని హాస్యాస్పదముగాన, లాక్షణికుఁడె కావలయును రామ! 260

కవిగజాంకుశమున —

సీ. అవనిగణాలిగణాంవలి కధిదేవతలును వన్నెలు గ్రహంబులును వాని
కులములు ఫలములు కూర్మలు పగలును చుక్కపొత్తువులు నచ్చుగ నెఱింగి
పిదప మహాభూతబీజచింతనమును వర్ణపర్గగ్రహనిర్ణయంబు
నక్షత్రవేధయు నరిమిత్రశోధనక్రమముఁ దత్ఫలవిచారమును దెలిసి
తే. తమకు నెదురులేక తప్పించి ధారుణీ
విభులసభల బుధులు వివిధగతులఁ

డెలఁగి పొగడఁ గవితచెప్పెడువారు స
త్కవులు గాక యితరకవులు కవులే? 261

వ. అని యున్నది. 262

మఱియును సులక్షణసారంబున.—

సీ. వినుత పద్యాది నిల్పినవర్ణమునకు నాథునివర్ణమున కరి తొడరకుండ
మొదటి రెండక్షరంబులు గణద్వంద్వంబు గ్రహదైవములతోడఁ గలయకుండ
గృతినాథుపేరిటికిని భార్యావర్ణముల్ కూరిగ్రహప్రాప్తిఁ గూడకుండ
దగ్ధజ్వలితధూమితవ్యాధినిర్జీవతారకలాగులఁ జేరకుండ

తే. [1]గణగణజయామములు తత్త్వగతులు రసము
లొప్పఁగాఁ బొత్తువులు తప్పకుండఁ బలుకు
కబ్బ మొకటియే చాలు గంపెఁడేల
లక్షణవిహీనముల్ జగద్రక్షరామ! 268

మిత్రారిపోడశచక్రము.

క. విధుపురహరనిధిదృగ్వన,నిధిరవిదిక్ఛస్త్రదంతినృపమనుశరభూ
మిధరదివసత్రయోదశ,పృథుగృహముల వ్రాయవలయు శ్రీరంగనృపా! 264

తా. చొకముగాఁ బదునాటెండ్లు వ్రాసికొని అందు నకారాది యేబదియక్షరములు—విధు=౧, పుర=౩, హర=౧౧, నిధి=౯, దృక్=౨, భువననిధి=౪, రవి=౧౨, దిక్=౧౦, శాస్త్ర=౬, దంతి=౮, నృప=౧౬, మను=౧౪, శర=౫, భూమిధర=౭, దివస=౧౫, త్రయోదశ=౧౩, యీలెక్కమేరకు వరుసగా నకారము మొదలేఁబదియక్షరములు వ్రాసినట్టియిన నదిసిద్ధము, సాధ్యము, సుసిద్ధము, అరి. అని నాలుగుచక్రములై చక్రమొక్కటికి నాల్గేసియిండ్లేర్పడును. అందుమొదటిచక్రము నాల్గిండ్లకు సిద్ధసిద్ధము, సిద్ధసాధ్యము, సిద్ధసుసిద్ధము, సిద్ధారి అనిపేరులు. రెండవచక్రము నాల్గిండ్లకు సాధ్యసిద్ధము, సాధ్యసాధ్యము, సాధ్యసుసిద్ధము, సాధ్యారి అనిపేరులు. మూఁడవచక్రము నాల్గిండ్లకు సుసిద్ధసిద్ధము, సుసిద్ధసాధ్యము, సుసిద్ధసుసిద్ధము, సుసిద్ధారి అనిపేరులు. నాల్గవచక్రము నాల్గిండ్లకు అరిసిద్ధము, అరిసాధ్యము, అరిసుసిద్ధము, అర్యరి అనుపేర్లు. కానఁ గృతినాయకునిపేరియొక్క మొదటియక్షరము ప్రబంధపు మొదటి యక్షరము అరి యనుచక్రపుటిండ్లలో నుండక యుండవలెను. ఉండినఁ గారాదు.

---

1 గణజనన.

1. అకథహ	2. ఉజప	3. ఆఖడళ	4. ఊచఫ
5. ఓడవ	6. ఌఝమ	7. ఔఢశ	8 ౡఞయ
9. ఈఘన	10. ౠజభ	11. ఇగధ	12. ఋఛబ
13. అఃతస	14. ఐఠల	15. అంణష	16. ఏటర

ఇందుకు లక్ష్యము, సాహిత్యరత్నాకరమున,—

"అద్యగ్నిరుద్ర గ్రహనేత్ర వేదరవిర్దిశర్తు ర్వసుషోడశాశ్చ,
మన్వంతరా బాణతురంగవాసరాస్త్రయోదశస్యుః పదవర్ణమాహుః." 265

లక్షణదీపిక.—

మ. మొదటన్ మూఁడిట రుద్రులన్ నిధికరాంభోరాసులన్ బంకజా
ప్తదిశారిద్విపరాణ్మనుప్రభృతులన్ బాణాద్రిఘస్రంబులన్
బదుమూఁటన్ గవి యేఁబదక్షరము లొప్పన్ వ్రాసి తా వ్రాసిన
ట్లది భావింపఁగ సిద్ధసాధ్యకసుసిద్ధారుల్ తగన్ శ్రీహరీ! 266

సీ. చదురమై పదియాఱుచౌకపుటిండుల యదియె షోడశచక్ర మందులోన
మొదలింట మూఁటను బదునొకంటను దొమ్మిదింట రెంటను నాలుగింటఁ బదియు
రెంటఁ బదింట నాఱింట నెనిమిదింట నలిఁ బదాఱిటఁ బదునాలుగింట
నేనవతావున నేడింటను బదియేనింటను బదుమూఁట నెనసి వెలయు

తే. నక్షరంబులు గ్రహముల నైదుపదులు, నిలిపి పతికోష్ఠమున నుండి వలయమాగను
సిద్ధసాధ్యసుసిద్ధారిచింతనంబు, వెలయఁ గావించి రిపులిపు ల్విడువవలయు. 267

వ. అని కవిగజాంకుశమున నున్నదిగనుక నిషోడశచక్ర మీక్రమంబున విమర్శించు
[illegible]నునది. 268

మాతృకాపూజావిధానము.

విప్రమాతృకకు, సిద్ధ(నిధి)ప్రదీపికయందు.—

గద్యము. అథ కుముద కుందకందుకపురందర కరికిశర గిరికందర శరదంబుదకంబు శశిబింబశుభ్రామ్ విభ్రాజమాన ముఖరాజీవ పరిమళ విలోలబాల మధుకర గరు దంచల పవనచలిత కుటిలకుంతలామ్, లతాంతబాణ ప్రాణబాణసహోదరీ నిజకృ పాపాంగ తరంగిత సుధాపూరపూరిత దిఙ్మండలామ్, నిజకపోలతలదర్పణ ప్రతి బింబితరత్నకుండలామ్, అభినవ వికచకల్హార కరవీరకేసరమాలతీమాలాలాలిత నీల వేణీమ్, వీణాపుస్తకపాణిపల్లవామ్, అచ్ఛేదనచందనరసేనధవళీకృతేతనుల తామ్, శుక సనకసనందనాది ముసిబృందవందితామ్, అరవిందాసన కేశవాసవ ప్రముఖ సురనికర సన్నుతామ్, సుకవిశుకఫలితపారిజాతలతామ్, మధూకతైల నిరాజన దేవధూప కదళీఫలచషక పరిపూరిత క్షీరోపహారప్రియామ్ విప్రమా తృకాంధ్యాయేత్. అనేనవాగీశ్వరీధ్యానముక్తమ్-మంత్రరహస్యే. 269

అధర్వణచ్ఛందమున.—

చ. కలువల గొప్పఁ దీర్చి సిరిగంద మలంది మెఱుంగు ముత్తియం
బులతొడవుల్ బెడంగడరఁ బూని దుకూలముఁ గట్టి చేతులం
బొలు పగురత్నవీణియయుఁ బుస్తకముఁ బ్రవిలసిల్లఁ గుందకు
ట్మలరుచి నొప్పు విప్ర లకుమాతృక సత్కవితాప్రదాయి యౌ. 270

క్షత్రియమాతృకకు, సిద్ధప్రదీపికయందు.—

చూర్ణిక.విదళితకురువిందపురందరగోపసిందూరసంధ్యాభ్రబంధూకబంధుర ప్రభాబం
ధుశోణామ్ శోణార్కమాణిక్యతాటంకకంకణకేయూరహారనూపుర భద్రముద్రి
కాది విభూషణభూషితాం కదంబకుసుమకందుక విడంబితకుచకుంభభారావన మ్ర
మధ్యాం విద్యాధరీనికరచికురకుసుమపరా గపరిమళపరంపరార్పితమృదులపల్లవామ్,
ఉత్ఫుల్లమల్లికాశోకపున్నాగ చంపకకేతకీజాతిప్రసూన మాలాబద్ధసుస్నిగ్ధవేణీం
లతాంతబాణ మధురకోదండమండితకర సరోజయుగళామ్, మృగమదాగురుఘన
సారచందనానులేపినీమ్, నవవికచదాడిమీకుసుమరుచిరగైరికాంబరామ్, రాజమనో
హారధూపకాలాగరు (స్నేహ) దీపకనకచషకపరిపూరిత ఘృతోపహారప్రియామ్,
రాజమాతృకాం ధ్యాయేత్. 271

ఇతి ధ్యానముక్తమ్.

అనేన వశ్యముఖీధ్యానముక్తమ్-తత్కథమ్.

"సంధాయ సుమనోబాణాన్ కర్షంతీం భైక్షవంధనుః,
జగజ్జైత్రాం జపారక్తాం దేవీం వశ్యముఖీం భజే." 272

అధర్వణచ్ఛందంబున.—

చ. అలవడ సంవేగల్ తురిమి యచ్చపుగస్తురి మేనఁ బూసి కెం
పులతొడవు ల్వహించి మఱి పుష్పశరంబును దీయవిల్లుఁ జే
తుల విలసిల్లఁ గావిజిగి దూకొనుపుట్టముఁ గట్టి దీపకు
ట్టులరుచిఁ బొల్చురాజకులమాత్రిక భూజనవశ్యకారి యై. 273

వ. అనియున్నది గనుకఁ గవి పూర్వోక్తప్రకారమున నుపక్రమింపఁదగినది. 274

వైశ్యకులమాత్రికకు, సిద్ధప్రదీపికయందుఁ.—

చూర్ణిక. అథ దినకరతరుణకరనికర వికసితకనకకమలపరితావినిలజలధరాంతరనట త్తటిల్లతాఫుల్లకర్ణికారకోరకనిభప్రభాభాసమానామ్, అసమాన ఘుస్మణకుంకుమ సంకుమదపంకభూషితవిపులకుచకలశశోభినిమ్, కనత్కనకమయమంజుమంజీరహార కేయూరమనోహరామ్, నవికచనవమాలికాకుందశతపత్రిమల్లికాస్తబక విలసిత కబరీమ్, ఆమందసౌందర్యసరసవదనారవిందకందళితమందస్మితచంద్రికాపానగ ర్వితపరివారగీర్వాణపురంధ్రీలోచనచకోరీమ్, ఉన్నిద్రపలాశకుసుమపరాగపరి షళిత హరిద్రాఁజితాఁబరామ్, శంబరారిహారకుటుంబినిమ్,అంబురుహాముకుళహా స్తామ్ బస్తాజ్యదీప, మాహేశ్వరధూప,కలధౌతచషక పరిపూరితమధురసోపహార ప్రియాం వైశ్యమాత్రికాంధ్యాయేత్. ఇతి. 275

అనేన సిద్ధలక్ష్మీధ్యానముక్తమ్. తథా.

మంత్రమహార్ణవే.—

"పీతాంబరా మంబుజయుగ్మహస్తాం భ్రాతోదరీం నూతనహేమగౌరీమ్,
శీతాంశుబింబోపమచారువక్త్రాం సేవే సదా చేతసి సిద్ధలక్ష్మీమ్." 276

శ్రీధరచ్ఛందంబున.—

చ. వెలయఁగ బొండుమల్లియలు వేనలి నంగమునఁ విభూషణా
వళులు ధరించి లేఁబసుపువన్నియపుట్టముఁ గట్టి కుంకుమం
బలఁది పసిండితామరలు హస్తములఁ వెలుఁగొంద భర్తని
ర్మలరుచిఁ బొల్చు వైశ్యకులమాత్రిక భూరిధనప్రదాయి యౌ. 277

వ. ఇవ్విధంబున మాత్రికాధ్యానపూజలు గావించి కవి పూర్వోక్తప్రకారంబున నుప
క్రమింపవలెను. 278

శూద్రమాత్రికకు, సిద్ధప్రదీపికయందు.—

చూర్ణిక. అథతరుణాతరవితృణగరుడమణిశకలమరకతమణిపురంధరనీలశ్యామలామ్, కోమలకనకికదళీదళాఁకురశ్యామల కిర్మీరకేశపాశామ్, అఖినవతారుణ్యవిభవ

వితానలీలాలాలితవిలాసమండితామ్, ఇందిరానందనసుందరహారినిలకందుకప్రస్యం
దకఠినకుచతటవిలుఠన్మంజుగుంజాహారలతామ్, నితాంతసుభగయూధికానువిద్ధసు
స్నిగ్ధకుండలాం,దంతావళదంతకర్ప్పూరగోరోచనానులేపితసర్వాంగీమ్,అనంగమో
హనశరభూషితమేదురగ(ర)ళసోదరసుకుమారకజ్జలరేఖాభనోహర విచక్షణేక్ష
ణాంచలచలితకర్ణావతంసితకీరకాబామ్, ఆకలంకశీతాంకధవళదంతతాటంకవిలసి
తామ్, అసదృశహరిచందనతరుణకిసలయరచితాంశుకామ్,మల్లికావిచిత్రబర్హ్మా గరు
దంచితకాంచనపుంఖనిశితశరవైణవబాణాసన లలితపాణిపల్లవామ్, సుకుమార
కరధూపపూతైరండతలదీపకాంస్యచషకపరిపూరితహాలారసోపహారప్రియామ్,శూ
ద్రమాతృకాంధ్యాయేత్. 279

అనేన త్వరితాధ్యానముక్తమ్. తథా.

మంత్రదర్పణే.—

"పర్ణాంశుకాం పరుషకుంచితకేశపాశాం కర్ణావతంసపరికల్పితకీరకాబామ్,
వేదండదానమృగనాభివిలిప్తగాత్రీం కోదండకాండవిదుషీంప్రణమేన్నిశాదీమ్."

వ. అనియున్నది గనుకఁ గవి పూర్వోక్తప్రకారంబున నుపక్రమింపవలెను. 281

గీ. అద్దమునఁ గరి కొన్పించినట్టిపగిది, నంచితంబుగఁ గవితాప్రపంచలక్ష
ణంబు లన్నియు నిండె యున్నది గణించి, తెలియఘటనాఘటనశక్తి గలుగురామ.

మఱియును.

గీ. ఇన్నిలక్షణములు పల్క నీశ్వరునకుఁ, దరము గాదని కవు లూర్ధ్వఁ దలఁచిరేని
ప్రకటశుభలక్షణములుండియొకటిరెండు, చాలకుండినఁగడమయేసదయహృదయ.

వ. కావున క్వచిద్దోషయుక్తమైనను, శుభబాహుళ్యమైనయెడల నది దోషరహితమని
యొఱింగి రచనసేయునది. ఇది లక్షణప్రకరణము. దీని నామూలాగ్రంబుగఁ
దేటపఱిచితి నింక యతిప్రాసప్రకరణంబు వివరించెద. 284

అశ్వాసాంతము.

చారుమతి.—

రంగదతి సత్వర కురంగసమరాజితతురంగమమదప్రయుతసా
రంగచయముఖ్యచతురంగబలరమ్య రణరంగరిపుగర్వహృత పా
రంగతమహాగుణతరంగ కమలానటనరంగ సదపాంగకలితా
రంగనగరీనిలయ రంగవిభుభక్తమణి రంగనరనాథసోమా! 285

పంచచామరము —

గరిష్ఠబాహుగర్వమత్తకర్కశద్విషద్వసుం
ధరాఏరా సదృగ్యశఃప్రతాపచంద్రమోదివా

కరగ్రసక్రియోగ్రసింహికాతనూభవాయమా
నరాద్రిశాతమండలాగ్ర నందవంశభూషణా! 286

భుజంగప్రయాతము.—

నిశాధీశమందారనీహారతారా, కుశాబ్జార్జునాభ్రభ్రగోగోమణీగీ
ర్దిశాదంతిదంతద్యుతిస్వచ్ఛలీలా, యశోవైభవోత్తుంగ యానందరంగా! 287

గద్యము. ఇది శ్రీమదుమారమణ కరుణాకటాక్ష లబ్ధసాహితీవిభవ ధర్మవెచ్చకులజల ధికుముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్ర విద్వజ్జనమిత్ర కుక విజనతాలవిత్రి యార్వేల కస్మ నియోగికులీన లక్షణకవి కస్తురిరంగనామధేయ ప్రణీతం బైన యానందరంగచ్ఛందం బను లక్షణచూడామణియందు ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.

శ్రీవిష్ణుచరణసారస
సేవాయితహృదయ రూపజితవాసవితా
రావల్లభనలకూబర
భావజ యానందరంగ పార్థివముఖ్యా ! 1

గీ. అవధరింపుము నీ పేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱిచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి.

సీ. ఆదిమకవిభీమనార్యముఖ్యులు పల్కు ఛందస్సులను గల్గు చందములును
లక్షణగ్రంథమ్ములను గల్గుభేదముల్ పూని విమర్శించి వానిలోన
యతిభేదములు ప్రాసగతిభేదములు జూచి యొనరఁ బూర్వకవిప్రయోగములను
వెదకి యన్నింటికి వేర్వేఱ లక్షణలక్ష్యముల్ సత్కవిరాజు లెన్న
తే. సకలజనముల కుపకారసరణిగాఁగఁ, దెలిఁగి వివరించెదను వేడ్కఁ జిత్తగింపు
రసికమూర్తి వజారతరాయవిజయ,విక్రమానందరంగేంద్ర! వినయసాంద్ర! 3

క. క్షితిఁ గవిత యనుచుఁ జెప్పిన, యతులును బ్రాసములు వలయు నన్నిటి కవి నే
జతగూర్చి వ్రాసెద వజా,రతవిజయానందరంగరాయబిడౌజా ! 4

వ. తద్విధం బెట్లనిన నాదిమకవిభీమనచ్ఛందంబును, గవిరాక్షసచ్ఛందంబును, నథర్వణభాస్కరచ్ఛందంబులును, నుత్తమగండచ్ఛందంబును, ననంతచ్ఛందంబును, హనుమచ్ఛందంబును, జయదేవచ్ఛందంబును, శ్రీధరచ్ఛందంబును, గోకర్ణచ్ఛందంబును, నీలకంఠచ్ఛందంబును, విశ్వేశ్వరచ్ఛందంబును, నన్నయభట్టు లక్షణసారంబును, చిన్నకోటపెద్దిరాజు[1]నలంకారశాస్త్రంబును, రఘునాథయలక్షణదీపికయును, గవిసర్పగారుడంబును, గవిగజాంకుశంబును, మల్లన[2]పాదాంగదచూడామణియును మొదలుగాఁగలఛందశ్శాస్త్రంబులు లక్షణకావ్యంబులుఁ విమర్శించి యందు మహాకవివరులు వివరించు నాలంగంతయు నెఱింగి యెల్లరునుఁ దెలియునట్లుగాఁ దేటపఱిచెద నవధరింపుము. 5

1 కావ్యాలంకారచూడామణి. 2 పాదాంగచూడ

సీ. అయహాలకును గియ్యాలగును కచటతపవర్గుల నాల్గేనివర్ణములుగ
నొకటొకటికి యతి యొప్పును చాదులుశషసలు తమలోన ఱొకఁ జెల్లు
లళలఁను గిల్క క్రారయు రేఫకుఁ జెలంగుఁ పభబభల్ వాకును బరగు నణలు
పొల్లక్షరములకుఁ బొసఁగు పవర్గ బిందూక్త మైనను మాకు నొనరుచుండు
తే. పుపుబుభులకు ముకారంబుఁ బూన్పవచ్చు
మతి బుకారంబు రేఫకు విరతియగును
వాడుకగ నుండుయతు లివి వరుసతోడ
శ్రీమదానందరంగ పాలివపతంగ. 6

తా. ఆకారయకారహాకారములును, గియ్యమాడికలయక్షరములు నొండొంటికి యతిచెల్లును. కఖగఘ, చఛజఝ, టఠడఢ, తథదధ, పఫబభ యీనాయిదువర్గములలో నాయావర్గములోని నాల్గక్షరము లొండొంటికి యతిఁజెల్లును. చఛజఝశషసక్ష యీ యయిదియక్షరములు నొండొంటికి యతిచెల్లును. ఱకారము కవర్గముతోఁ జెల్లును. లకారమును, ళకారమును, వెలుపలగిలకగలయక్షరములును, క్రారవడిగలయక్షరములు నొండొంటికి యతిచెప్పవచ్చును. పఫబభవ యీనాయిదక్షరములు నొకటికొకటి యతి చెల్లును. నకారణకారములును, నకారపొల్లు గలిగినయక్షరములును నొకటికొకటి యతి చెల్లును. పఫబభ యీనాల్గక్షరములకు దాఁపలసున్నలుండినచో మకారమునకు యతి చెల్లును. పుపుబుభు యీనాల్గక్షరములును ముకారమును బరస్పరము యతిచెల్లును. స్వరములలోని బుకారమునకును రేఫకును యతిచెల్లును. ఇదియంతయుఁ జాల వాడుకగా బహుజనులు చెప్పెదరు కావున నివియు, మహాకవిరాజులు ప్రబంధములయందుఁ బ్రయోగించుయతులును, ప్రాసభేదములును వివరించెద.

ప్రాసములకు నాదిసుకని భీమనచ్ఛందమున (సంజ్ఞ-76):—

క. భాసురము లగుచు సుకర, ప్రాసాసు ప్రాసదుష్కర ప్రాసాంత్య
ప్రాసద్వి ప్రాసత్రి, ప్రాసము లన షడ్విధములఁ ప్రాసము అమరుఁ. 7

మఱియు, ననంతచ్ఛందమున (1-35):—

క. సమనామప్రాసము ప్రా, సమైత్రి బుత్రియును ప్రాదిసమలఘువు వికల్పము బిందు వర్ధబిందా, ఖ్య ముభయసంయుక్తసంధిగతసంజ్ఞికముఁ. 8

తా. అని యివ్విధంబున సుకరప్రాసము, దుష్కరప్రాసము, అంత్యప్రాసము, అనుప్రాసము, ద్విప్రాసము, త్రిప్రాసము, చతుష్ప్రాసము, సమనామప్రాసము, ప్రాసమైత్రి, బుప్రాసము, త్రివిధప్రాసము, ప్రాదిప్రాసము, వికల్పప్రాసము, బిందుప్రాసము, అర్ధబిందుప్రాసము, ఉభయప్రాసము, సంయుక్తప్రాసము, సంధిగతప్రాసము, సమలఘుప్రాసము అనగా ఇవి విధముల ప్రాసములు వివరించినారు.

ఇఁకను యతులకు ఆదిమకవి భీమనచ్ఛందమున (సంజ్ఞ-62):—

క. స్వరవర్గాఖండప్రా,గ్వ్యరుబిందుప్లుతములును బ్రయుక్తోత్తరముల్
పరువడి నెక్కటి పోలిక, [1]సరస లనఁ బదివిధములఁ జను వల్లు మహిఁ. 9

అని పది యతులున్నవి,

పెదిరాజు అలంకారంబున:—

గీ. యతులు స్వరవర్గసరసగుణితవిభాగ
బిందుకాకుస్వరాఖండ భిన్నవృద్ధి
దేశ్యములు ప్రాదియెక్కటాదేశములును
పోలిఁగూఢస్వర మన నొప్పును బదాఱు. 10

అని పదాఱుయతులున్ను జెప్పి ఉన్నది. మఱిన్ని,

అధర్వణచ్ఛందంబున:—

సీ. స్వరయతుల్ ప్లుతయతుల్ సంయుక్తయతులును వర్గయతులు బిందువడి యఖండ
విరతి పోలిఁవడి యభేదయతి సరసయతి చక్కెక్కటియతులు మఱియుఁ
బ్రభునామయతియును ప్రాదులు వృద్ధులు మయతియు నిత్యసమాసయతియు
నాదేశయతులు రియతి బుయతి వికల్పయతులు విభాగపుయతులు దేశ్య

తే. యతులు భిన్నయతులును గుణితయతులును
ప్రాదినిత్యసమాసవిరహితయతులు
ఘుడ్యతులు శకంధుయతులు నఘ్న్యతు లవ
ల నసమాసయతు లిరువదెనిమిదొకటి. 11

అని యతులు ౨౯ విధములుగాఁ జెప్పి ఉన్నది. మఱిన్ని,

కవిరాక్షసచ్ఛందంబున:—

కా. శ్రీదైతాయతు లిర్వదొక్కటియగుఁ బుప్రాదినిత్యజ్ఞకా
క్వాదేశంబులు వృద్ధిఘుష్సరసనామాఖండవర్గప్లుత
ప్రాదుల్ బిందువిభాగముల్ స్వరజముల్ మాసుస్వరంబుల్ వికల్
ల్పాదుల్ చక్కటిపోలిక్కయొక్కటియుఁ గావ్యాళిఁ బ్రసిద్ధంబగుఁ. 12

అని ౨౧ విధములుగా చెప్పివున్నది. మఱియు,

నన్నయభట్టు లక్షణసారంబున:—

మ. స్వరవర్గప్లుతముల్ శకంధుగణబుత్వ్రాద్యభేదోర్వను
స్వరభిన్నప్రభుకాకునిత్యములు దేశ్యజ్ఞోభయాఖండముల్

---

1 సరసలు నాఁ బదియు వల్లు చను నిద్ధాత్రిఁ.

సరసాదేళవిభాగవృద్ధులునుమాసంయుక్తవైకల్పముల్
గరిమంబోలికచక్కటెక్కటియనంగా నిర్వదేడాయతుల్. 13

వ. అని యివిధములుగా జెప్పివున్న వి. ఇదిగాక జయదేవచ్ఛందంబునతొమ్మిదియతులున్ను, కవిలోకసంజీవనియందు పండ్రెండుయతులున్ను, ఆనంతచ్ఛందంబునఇరువదినాలుగు యతులున్ను, నీలకంఠచ్ఛందంబున ఇరువదియైదు యతులున్ను, శ్రీధరచ్ఛందంబు నముప్పదియతులున్ను ఉత్తమగండచ్ఛందంబున పదునెనిమిదియతులును గావారువారు వేఱువేఱువిధంబుల నేర్పరిచి యుండుదురు. కాని నన్నిటిని బరికించి యిందు స్వరయతియు, గూఢస్వరయతియు, కాకుస్వరయతియు, నాహ్వానప్లుతయతియు, రోదనప్లుతయతియు, సంశయప్లుతయతియు, గానప్లుతయతియు, వృద్ధియతియు, నష్టసమాసయతియు, భిన్నయతియు, నిత్యసమాసయతియు, దేశ్యయతియు, మకారయతియు, వికల్పయతియు, బిందుయతియు, బ్రాదియతియు, నర్ధబిందుయతియు, నాదేశయతియు, బ్రభునామాఖండయతియు, ఘుష్టయతియు, శకంధుయతియు, సంయుక్తయతియు, విభాగయతియు, చక్కటియతియు, సరసయతియు, నభేదయతియు, నెక్కటియతియు, ఋయతియు, బ్రాకృతాదేశయతియు, బోలికయతియు, నఖండయతియు, సమలఘుప్రాసయతియు, రియతియు, గుణితఘుయతియు, బ్రాసయతియు నివియొదలుగాగలయతిభేదంబులును బ్రాసవిన్యాసంబులును విమర్శించి యన్నియు నొకటిగా సంఘటించి దానిదానికి బూర్వకవిప్రయోగమ్ములు లక్షణలక్ష్యంబులు నిలిపి యేయేజాతిలక్షణంబులు వివరించినసందుకు భవదీయనామాంకితంబులుగా బద్యంబులు రచియించి యనంతరంబలక్ష్యంబులు లిఖియించి భవదీయదయావిశేషసంపాదితమదీయమనిపాచమత్కారంబు దేటపఱచెద. పామరులు పండితు లగురీతి బండితులు సంతసిల్లుభాతిగా నాయేర్పరిచిన యీయానందరంగచ్ఛందంబున ముందుగా బ్రాసంబులు వివరించెద నందు. 14

సుకరప్రాసలక్షణము.

పెద్దిరాజు నలంకారంబున (7-74):—

క. సుకుమారము శ్రుతిసుఖదమ, నకలంకము సైనవర్ణ మాద్యక్షరస్థ
ష్టికి రెండవవ్రాయిసుమీ, సుకరప్రాసం బనంగ సులభమ కృతులకా. 15

తా. లలితమై చెవికింపుగానుండే అక్షరము ప్రాసస్థానమునందుంచితే అది సుకరప్రాసము.

క. వరకవ్రలపాలిపెన్నిధి, సరసుం డానందరంగజనపతి గాకా
మతి యొవ్వ రనుచు బలికిన, ధర సుకరప్రాస మనగ దగు గృతులందకా. 16

మఱియున్ను, భీమనచ్ఛందంబున (సంజ్ఞ-78):—

క. పరోపకార ధరణీ,సురవరసురభూజ సుగుణసుందర తరుణీ
స్మరనిభ సుకరప్రాస్ం, బరుదుగఁ గృతులందు నొప్పు నభినుతచరితా. 17

దుష్కరప్రాసము.

పెద్దిరాజు నలంకారచూడామణీయందు (7-78):—

క. పరువడిఁ బాదాదుల ను,చ్చరణాసహ్యాక్షరముల సమకూర్చిన దు
ష్కర మనియెడు ప్రాసం బగు, సరసాలంకారమగుచుఁ జనుసత్కృతులన్. 18

తా. చెవికింపుగాక, నోటమెదుగక, దుస్తరముగా నుండేఅక్షరములు ప్రాస చెప్పితే నది దుష్కరప్రాస మనఁబడును.

లక్ష్యము.—

క. నిష్కపటజనులకెల్లను, నిష్కపటంబులను రంగస్థపమణి యెంతో
నిష్కర్ష నొసఁగు ననఁగా, దుష్కర మనుప్రాస మై కృతులఁ బేరొందుఁ. 19

అనంతచ్ఛందంబున (1-70):—

క. దోఃకీలితమణికటక యు,ర్ఃకలితరమావినోద రంజితసుజనాం
తఃకరణ ఖండితారిశి,ర్ఃకందుక యనిన దుష్కరప్రాస మగున్. 20

అంత్యప్రాసము.

పెద్దిరాజు నలంకారచూడామణీయందు (7-80):—

క. మొదలిచరణంబుకడ శుభ,పద మయ్యెడిప్రాయి యన్ని పాదంబులకుఁ
దుదలందు నుండఁ జెప్పిన, నది యంత్యప్రాస మనఁగ నమరుం గృతులఁ. 21

తా. మొదటిచరణముకడపట నున్నయక్షర మేదో అఅక్షరముచొప్పుగానే నాల్గుచరణాలయందు నంతమున నుండఁ జెప్పిన నది యంత్యప్రాస మగును. అనియమమునఁ బద్యమునకుఁ బ్రాసాక్షర మెద్దియో యదియు యంత్యమందుఁండునట్లు చెప్పిన మతీయు లెస్సఁగా నుండు ననియందురు.

లక్ష్యము:—

క. శ్రీజయకీర్తిసమాజా, రాజిలునానందరంగరాయబిడౌజా
ధీజనకల్పకభూజా, నాఁ జనుఁ ప్రాసాంత్యమై యిన న్ఘటతేజా! 22

మఱియు, భీమనచ్ఛందంబున (సంజ్ఞ-81):—

క. జననుతభీమతనూజా!, సునయార్జిత విభవతేజ సుభగమనోజా
వినుతవిశిష్టసమాజా!, యన నంత్యప్రాస మిది యవార్యతితేజా! 23

ద్వ్యంద్వ్యత్రిప్రాసములు.

పెద్దిరాజు నలంకారచూమణీయందు (7-82):—

క. క్రమమునఁ బాదాదుల యం, దమలము లై రెండుమూఁడు నక్కరములు చె
న్నమరిన ద్వ్యంద్వ్యత్రిప్రా,సము లనఁగాఁ బరగు వానిఁ జనుఁ దెలియంగఁ. 24

తా. చరణాదిని మొదటి అక్షరముగాక ఆవలిరెండక్షరములు చెప్పిన అక్ష
రములే నాలుగు చరణాలకు ప్రాసములవ్వఁ దే ఆది ద్వ్యంద్వ్యప్రాస మగును ఆరీతిగా
మూఁడేసి అక్షరములు వ స్తే అది త్రిప్రాస మగును.

ద్వ్యంద్వ్యప్రాసమునకు లక్ష్యము:—

క. శ్రీరంగరమణసేవా,పారంగతుఁ డైనరంగపార్థివమణి యా
సారంగ మెక్కి తగుఁ జను,దేరం గని పొగడి రనఁగ ద్విప్రాస మగుఁ. 25

భీమనచ్ఛందంబున (సంజ్ఞ-82):—

క. దోసంబు లేక ఘస్తుని,వాసంబై పరగఁ జెప్పవలయును ద్వ్యంద్వ్య
ప్రాసం బుచితాక్షరవి, న్యాసంబుగఁ గృతుల రేచ [1]యభినవచరితా. 26

త్రిప్రాసమునకు లక్ష్యము:—

క. కొమ్మసెరా బాళిని నిను, రమ్మసెరా తనదుమేను రంగాధప! నీ'
సొమ్మసెరా విడిదికిఁ దో, తెమ్మసెరా యనుచుఁ బల్కఁ ద్రిప్రాసమగుఁ. 27

భీమనచ్ఛందంబున (సంజ్ఞ-84):—

క. దానమున సత్యమున నభి,మానమునం బోల్ప నీసమానము ధరణిఁ
గాన మనం ద్రిప్రాసము, దాన మనోహర మగును బుధస్తుతచరితా. 28

చతుష్ప్రాసము.

ఉత్తమగండచ్ఛందంబున:—

గీ. మొదటివ్రాయి గాక కొదువ నాల్గక్షర,ములును నాల్గుచరణములను గలుగఁ
జెప్పఁ బడియె కృతుల నొప్ప ఁ జతుష్ప్రాస, మనఁగ సుకవు లెన్న వాదిదేవ! 29

తా. చరణమున మొదటియక్షరము గాక తక్కిననాల్గక్షరములు చరణచరణా
నకు జెప్పితే ఆది చతుష్ప్రాసము.

లక్ష్యము.—

క. నిరతనముచిహ్న(ఘ్న)విభవత, నెరతనమును గాంచి రంగనృపమణి యెవరీ
ధరతనముం గలయని బలు,దొగతనమును బూనె ననఁ జతుష్ప్రాస మగుఁ. 30

---

1 నయతత్వనిధీ ; నయవినయనిధీ.

అనంతచ్ఛందంబున (1-73):—

క. వారణవరద నికాటవి, దారణ వీరావతార ధరణీవలయో
ద్ధారణ వరమునినుత యని, ధోరణిగాఁ జెప్ప నది చతుష్ప్రాసము గుఁ. 31

తా. ఈయాఱువిధము లగుప్రాసములు నిండావాడుక అయినంచుచేత ఆఱ్ఱ్యాలు ప్రబంధాదులనుండేవి యొత్తిప్రాయలేదు. తక్కినప్రాసములకు ప్రాయపలేను గనుక ప్రాస్తున్నాను.

ఋకారప్రాసము.

క. ఆరయ రేఫలు మూఁడు ఋ, కార మొకటి ప్రాసముగను గదియించినచో
మీఱు ఋకారప్రాసము, పేరున నానందరంగ పృథ్వీరమణా ! 32

తా. స్వరములలో నుండే ఋకారము ౧, రేఫలు 3 గాని, ఋకారములు 3, రేఫ ౧ గాని కూర్చి నాలుగుచరణములకు ప్రాసములుగా వుంచుకొని పద్యము చెప్పవచ్చును.

లక్ష్యము, అధర్వణచ్ఛందంబున:—

క. ఆరయ స్వరగణ మయ్యు ఋ, కారము ఋప్రాస మగుచుఁ గదియును రేఫఁ
జేరి తనయురముఁ దన్నిన, యా ఋషిపాదములు పినికె నచ్యుతుఁడనఁగఁ. 33

భారతము, ఆరణ్యపర్వమున.—

క. ఆఋషిఁ మరుఁడు గట్టిన, చీరలు మృదులములు నవ్యచిత్రములు మనో
హారులు నాతనిపృథుకటి, భారమ్మున నొక్కఁకనకపట్టము మెరసెఁ. 34

ప్రాదిప్రాసము.

గీ. ప్రాది యైనన కారశబ్దములు మూఁటి, కొకన కారంబు రేఫసంయుక్త మగున
కార మొకఁటి మూఁడుణకారములకుఁ, బ్రాసములఁ జెల్లు నానందరంగధీర ! 35

తా. ప్ర అనే ఉపసర్గయాదిగా గలనకారశబ్దము "ప్రాణ" అనుశబ్దము య్యేను గనుక అశబ్దములు మూఁటికి ఒకనకారప్రాసము చెల్లును. నకారములు మూఁటికి రేఫతో చేరిన ణకార మొకటి చెల్లును.

అనంతచ్ఛందంబున (1-48).—

గీ. ప్రాది యైనన కారంబు ప్రాణమగుట, పరగ నణలకు నొండొంటఁ బ్రాసమైత్రి
క్షోణిధరుఁ డెత్తె నేనుఁగుప్రాణమనఁగ, దానవారాతి ప్రేతలప్రాణ మనఁగ. 36

---

1 హారము లాతని; హారితము లతని. 2 యనశబ్దంబు. 3 వేర్వేఱఁ బ్రాసమయ్యె.

బృందాసంభవము, [1] పరాంతము అప్పన్న:—

క. పో నుద్యోగముచేసిన, పాణింబా యిదియె నీకుఁ బాథేయం బా
మానిని మందస్మితమఖు, రానవచంద్రికలఁ గ్రోలి యరుగుము పిదపఁ. 37

వరాహపురాణమున:—

క. శ్రీనారాయణ నిన్నుఁ, బ్రాణముగాఁ జూచుకొని...
అని వున్నది గనుక తెలియవ్రాసినాను.

బిందుప్రాసము.

గీ. రహిని ప్రాసాక్షరాదివర్ణంబు గిలుక, నమరియుండిన నది బిందు వగుచు బిందు
వర్ణములఁ జేరి ప్రాసమై వన్నెకెక్కు, సుందరీమోహనాంగ యానందరంగ ! 39

తా. మూఁడుచరణముల పాదాక్షరములకు మొదటియక్షరములకు సున్న లుండి ఒకయక్షరానకు వలపలిగిలక వుంటే అదిన్ని సున్నగలయక్షరమై పాదిసము చెల్లును.

లక్ష్యము, అనంతచ్ఛందమున (1- 51).—

గీ. పేర్చి పొల్లునకారంబు [2]బిందు వగుచు
[3]మోఁది సున్న ధకారంబు నూఁదఁ బ్రాస
బంధ మగుఁ గృష్ణుఁ డుదయించినఁ ధరిత్రి
యంతయును నిరుపద్రవం బయ్యె ననఁగ. 40

మఱిన్ని, సారంగధరచరిత్రమున:—

క. కఁదోయి చల్లఁ గా నిటు, కందోయి నృపాలు లెస్సఁ గా నింకొకమా
అందఱిముందఱి నీవని, చిందఱవందఱి యుఁ గుట్టు చిట్టాడంగఁ. 41

హరికథాసారము, చతుర్థాశ్వాసము, అల్లసాని పెద్దన.—

క. అంబరము వగుల నార్చి ప్రలంబాసురుఁ డాగ్రహమా వెలయఁ గదిరిన వే
ళం బలరాముఁడు చేముసలంబున వానితలఁ ద్రుంచె లావు మెఱయఁగఁ. 42

భారతము, ఆరణ్యపర్వమున.—

మత్త. అమ్మోం గ్రునివాసశక్తిఁ దదంగరాజ్యములందు మే
ఘమ్ము లెల్ల కెలఁకులం గడుఁ గ్రమ్మి సర్వజనప్రమో

---

1 బృందావనసారంబున (ఈపద్యము అప్పకవీయములో మధుసేవనమానందు అని ఇచ్చి ఉన్నది). 2 బిందువగుట. 3 మోఁద సున్నధకారంబు నూఁదఁ బ్రాస.

దమ్ముగాఁ బ్రచలదబ్ధిమాజ్జలధార లొప్పఁగ వృష్టిఁ జే
సె మ్మహానదులుఁ మహాసరసీచయమ్ములు నిండఁగాఁ. 43

భారతము, ఆదిపర్వమున.—

లయగ్రాహి. కమ్మనిలతాంతములకు మ్రొనసి వచ్చు మధుపమ్ము... 44

అని వున్నది గనుక జాడ తెలుసుకోగలది.

అర్ధబిందుప్రాసము.

అనంతచ్ఛందంబున (l. 52).—

గీ. సార్ధ బిందువులై తేలినట్టిపల, కరయఁ బ్రాసంబు నిర్బిందువైనఁ జెల్లు
వీఁపు మూఁపును మఱి తలమోపు నయ్యె, మాట లేటికి మేటి తాఁబేటికనిన. 45

నన్నయభట్టు లక్షణసారంబున:—

గీ. ఒకటి కరసున్న గలిగి మూఁటి కవి లేక
పాళిసములు లఘుపదము లై వైనిజెల్లుఁ
గృతుల నొక్కొక్కచో నది యెట్టులనిన
నీకను నెఱిఁగింతుఁ జెప్పుడీ సుకవు లనఁగ. 46

తా. కచటతప వర్గాక్షరములలో అరసున్నగలయక్షరములు మూఁడు, సున్న లేనియక్షర మొకటిగాని, సున్న లేనియక్షరములుమూఁడు, అరసున్న గలయక్షర మొకటిగాని వున్నట్టయితే పాళిసము చెల్లును.

లక్ష్యము.—

గీ. వీఁక నానందరంగమహీకళత్రఁ, డాటల విధంబు రిపులను వేఁటలాడి
దాపురం బైనవైరంబు వాపుకొనియెఁ, జూచినవజీరు లొగిఁ దలలూఁచగాను. 47

మఱియు, భారతము, విరాటపర్వమున (2-271):—

క. నాకొఱఁత దీర్చి వచ్చితి,నీకొఱఁతయె యింక నూతునిం దెగఁజూడన్
లోకము వంచింపఁ దగుఁ, జీఁకటి రేయొదవ నేమిచేయుదొ చెపుమా. 48

మఱిన్ని, భారతము, ఆదిపర్వమున (2-42):—

క. ఆపన్నగముఖ్యులఁ దన,వీఁపునఁ బెట్టుకొని పఱచి విపినములు మహా
ద్వీపంబులు గిరు లలఘుది,శాపాలపురములు చూపేఁ జని వారలకున్. 49

భారతము, ఉద్యోగపర్వమున. (1-407):—

క. మేటు లగురథికులను నొక,నాఁటికి వేవుర వధింతు నరుశరములునో
నాటి పడవైచుదంతకు,వేఁటాడెదఁ బ్రతిబలంబుఁబీరుల నెల్లన్. 50

వరాహపురాణమున.—

క. ఆచింతామణి మని తన,పీచమణఁచుదాఁక నీక పృథులోభమునే
దాఁచుకొనుఁగాక నాచే, నిచే నిఁక మోసపోవునే నరనాథా! 51

వ. అనివున్నది గనుక నూచనగా బ్రాసినాను.

అభేదప్రాసము.

కవిరాజసచ్ఛందమున.—

క. లళిలకు లడలకు నొకటొక, టలవుగఁ బ్రాసంబు యతియు నౌ వపలకు న
వ్వలఁ దడలకు రళిలకు యతి, వెలయుఁ బ్రాసంబు తగ దభేద మిది యగుఁ.

ఉత్తమగండచ్ఛందంబున.—

క. లడలు లళలు నొండొంటికి, వడి ప్రాసము చెల్లు రలలు వపలును దడలుఁ
వడిఁ జెల్లుఁ బ్రాస మమరదు, కడు నరయ నభేదసంజ్ఞఁ గను నివియొల్లఁ. 53

తా. లకారడకారములకు, లకారళకారములకుఁ బ్రాసములు యతులు చెప్పవచ్చును. వకారమునకు పవర్గమునకున్ను, దకారడకారములకున్ను, రకారలకారముల కున్ను. యతిమాత్రము చెప్పవచ్చును. ప్రాసము లుండవు.

ఇందుకు లక్ష్యము.—

క. వీఁడావతు లలసగతిఁ, వేడుక నానందరంగవిభుసముఖమునఁ
బోడుగ నటియింతురు పటు,తాళవిభేదముల నద్భుతాభినయములఁ. 54

నందిసింగన వరాహపురాణమున.—

క. దాడింబబీజముల మగ, రాలఁ గుసుమించములను రహి వరుసగ నా
బాలామణి దంతద్యుతి, రాలించును మూల నుంచుఁ ద్రాసున నుంచుఁ. 55

నృసింహపురాణమున.—

సీ. ఈళాపు నీలంపు గోడను దను వింత, దనుపట్టు తీవంచు కంబములను... 56

అథర్వణాచార్యులు భారతమున.—

క. తాలాంకతుములసమర,క్రీడకుఁ దాళగలవాఁడు క్షితిలోపల నె
వ్వాఁడును లేఁడని యుండకు, నీడగ్గర నున్నవాఁడ నే నెల విమ్మా. 57

శతనుఖరామాయణమున.—

సీ. చూడు మంచును సప్తతాళముల్ దెగఁ బ్రేయ, వీక్షించి రవిపట్టి విస్తువోయి...58

1 ప్రబంధరాజమున.—

క. వీడావతు లయ్యెడ నీ, లీలఁ బుష్పాపచయకలితఘనకేళిఁ
లాలితజనితశ్రమ లై, యాలో జలకేళికాంక్ష నటచన నెదుటఁ. 59

వ. అని యిట్లు బహుప్రబంధములయం దున్నదిగనుక దేలియుగలది. 60

వర్ణప్రాసము.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. కనఁదవర్గద్వితీయథకారమునకుఁ, బ్రాస మొకచోఁ జతుర్థవర్ణ మైన
గాకను దకారమునకు ధకార మైన, నమరినది యు వర్ణప్రాస మండ్రు గృతుల. 61

కవిరాట్కుసచ్ఛందంబున.—

క. తిలకింపఁ దవర్గములో, పలినలువర్ణము ద్వితీయవర్ణ మదియుఁ గా
కలఁతిగ వర్ణము నాలవ, దలరినవర్గంపుఁ బ్రాసమం డ్రు కవీం ద్రుల్. 62

తా. తవర్గథకారమునకును ధకారమునకును దకారమునకును ధకారమునకును
ప్రాసము చెల్లును.

లక్ష్యము.—

గీ. ప్రోది నానందరంగభూనాథుకీర్తి, యీధరిత్రి స్థిరంబుగాఁ బాదుకొనియె.
సాధురక్షణుఁ డతనిదే మేధగాని, మేధయే యన్యులది వట్టిగాథ గాని. 63

మఱియున్ను, పుత్తేటి రామభద్రయ రామాభ్యుదయమున.—

క. గాథేయో క్తపురాతన, గాథానిరవద్యపద్యగద్యగ్రహణా
సాధారణానివారణ, మేధానిధు లైనయట్టిమిత్రకులేం ద్రుల్. 64

ఎట్లాప్రగ్గడ, సంక్షేపరామాయణమున:—

క. అవళరథనూనుండు ప, యోధిజలం బింకఁజేసి యొకశరమునఁ గ్ర
వ్యాదవిభుఁ దునిమి సీతను, మోదంబునఁ జేకొ నె సురపుంగవు లెన్నఁ. 65

అల్లసాని పెద్దన, మనుచరిత్రసారమున.—

క. ఆదేవో త్తమువాఁడు సుధాం, బోధి వహ్నైకాగ్రిమదళమున భూలుం డై
వేదోయిచేత దక్షిణ, పాదముఁ గొని నోటఁ జేపెఁ బకసకనగుచున్. 66

భాగవతము, ఆదిపర్వము (2-204): —

ఉ. కాదన కిట్టిపాటియపకారము తక్షకుఁ డేకవిప్రసం
బోధనఁజేసి చేసె బుధపుంగవ నీవు ననేకభూసురా

---

1 ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము.

పాదితసర్వయాగమున భస్మముసేయుము తక్షకాదికా
కోదరసంహతిక్ హుతవహోగ్రసమగ్ర శిఖాచయమ్ములక్. 67
అనియున్నదిగాన జాడ తెలియునది.

త్రివర్ణప్రాసము.

శ్రీధరచ్ఛందంబున.—

గీ. కృతులఁ ద్రత్వత్రయమ్మును దత్వ మొకటి, యటులుగాక తవర్ణత్రయముఁ ద్రకార
మొకటి ప్రాసంబులుగ నిల్పి సుకవిచంద్రు, లవనిలోఁ ద్రివర్ణప్రాస మంద్రు శౌరి.

ఇంకను అనంతచ్ఛందంబున (l. 46):—

గీ. [1]సంధిఁబల్కు త్రకారంబు చనుఁ దకార, సదృశమై త్రకారపార్శ్వసంజ్ఞఁగలిగి
ఆత్రివిక్రముఁ డభయప్రదాత యనఁగ, వాక్త్రిపథగోజ్జ్వలులు విష్ణుభక్తు లనఁగ.

తా. త్రకారములుగావుండే అక్షరములు మూఁటికిన్ని ఒక్కతకారమైనా, తకారములు మూఁటికిన్ని ఒక్కత్రకారమైనా పార్శ్వములుగా వుంచి చెప్పవచ్చును.

క. దాతలదాత యనంగా, రీతిగ నానందరంగనృపమణి గనె వి
ఖ్యాతి నెరయోధ యతఁడే, యీత్రిభువనమునను గలుగునృపతులలోనన్. 70

మఱిన్ని, నంది సింగన బలరామవిజయమున.—

క. ఈత్రియధర్మంబున మాం, ధాతృఁడు రాజ్యంబు నీతిఁ దగఁ బాలించెన్
శాత్రవరహితంబుగ నిజ, గోత్రము వెలయంగఁ బ్రజలు గొనియాడంగన్. 71

నాచనసోముని హరివంశమున.—

[2]గీ. వాతో మార్కొనలేరు నిర్జరమరున్నాగేం ద్రబృందారకా
రాతు ల్మున్నుగ దేవసంఘము లెపోరఁ లేవు సాంగ్రామికుం
డీత్రిలోక్యమునందుఁ గానము రణం బెచ్చోట లేకుండఁగాఁ
జేతు ల్వేయు వృథాభర మ్మగుచుఁ దోఁచెం దేవ యిమ్మేనికిన్. 72

అల్లసాని పెద్దన హరికథాసారమున:—

సీ. త్రినేత్రుఁడు వనజాతదళాక్షుని, గూరిచి తపముఁ గైకొనినచోటు... 73
వ. అని యీరీతి ఆయాప్రబంధములం దున్నది గనుక దెలియుఁ గలదు. 74

సంధిగతిప్రాసము.

అనంతచ్ఛందంబున (i 59):—

క. ధ్రువముగ సంధిఁనితరూ, పవిశేషపార్శ్వ మగుచుఁ బరగుఁ బకారం

---

1 సంఖ్యఁ. 2 ఈపద్యము హరివంశమునఁ గానరాదు గాని అప్పకవీయములో కూడా ఉదాహృతము. (చూ. 3–320).

బవిరళవకార మగు న,య్య [1]వదాఅవపేరెఱుంగు ననఁగ ముకుందా. 75

అధర్వణచ్ఛందంబున:—

గీ. అరయఁ గన్గవ చన్గవ యనెడిరెండు, నుడులపొల్లులు బిందుతను గని పాఱిస
సంగతిని సంధిగత మగుఁ గంగవ యన, చంగవ యన బిందుయతి యొసంగనెందు.

కవిలోకసంజీవనీయందు.—

క. [2]ప్రథమాంతవిభక్తులపై, కథితము లగుకచటతపలు గసడదవ లగుక్
పృథివినవి గజడదబ లగు, ప్రథమపున్న లగు నాంతపదములమీఁదక్. 77

తా. ప్రథమాంతవిభక్తిగావుండే తెనుఁగుశబ్దమునీద కచటతప ఈ ఐ అక్షరములు ఐదినుండే శబ్దములు నిలిచినట్టయితే. కకారము గకారమగును. చకారము సకారమగును. టకారము డకారమగును. తకారము దకారమగును. పకారము వకారమగును. మఱియొకప్పు డాచకారము జకారమగును. పకారము బకారమగును. ఈ గజడదబలు ఐలపలిగిలక కలిగినయక్షరములతోఁ జేరివుండే ఆవలపలిగిలకలు నున్న లగును.

ఇందుకు లక్ష్యము.—

గీ. అవని భవదీయకీర్తిలక్ష్మి వరమేశు,నిం గడిసి మించి యతనితురంగ మతని
మంజునిలయంబుఁ గేరి వెసం జెలంగె, నార యానంద రంగరాయాగ్రగణ్య! 78

మఱిన్ని, భారతము, ఉద్యోగపర్వమున.—

క. శావలియై సురరాజ్య, శ్రీ వాలింపం దగుక..... 79

వసుచరిత్రమున:—

మ. వివిధోర్వీపతులక్ జగన్నుతుల ముక్ వీక్షింపమో వారిపెం
పు వరీక్షింపమొ నింపమో చెలిమి యేభూపాలునంచైన నీ
భువనత్రాణపరాయణు... 80

భారతము, విరాటపర్వమున.—

శా. సింగం బాఁకటితో గుహాంతరమునక్ జేట్పాటుపై నుండి మా
తంగమ్ఘ్రాణితయూథదర్శనసముద్యత్క్రోధ పై వచ్చినో
జం గాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్. 81

---

1 వదాఅవపాలె. 2 ఈపద్యము అనంతచ్ఛందములో గ్రంథకర్తపద్యమువలె ఉన్నది. (చూ. 1-61.)

భారతము, భీష్మపర్వమున.—

శా.గంగానందనుఁ గూల్చి ద్రోణుపని చక్కఁ జేసి [1]ఘోరారి శా
ర్ఙ్గంగారంబుల నొక్కఁ బెట్టఁ గొని బాహాటోప మేపారని
త్తుం గౌంతేయుల కిమ్మహీవలయమున్... 82

భారతము, కర్ణపర్వమున.—

క. సంజయ మురభంజనుని ధ,నంజయునిం జీరికింగొనఁడు కర్ణుం డిం
ద్రుం డెనకి యైన గెలుతు న,నుం జచ్చెనె యట్టివాఁడునుం గయ్యమునన్. 83

వ. అని మహాకవులప్రయోగము లున్నవి గనుక జూడ తెలుసుకొనేది. 84

ప్రాసమైత్రి.

[2]అనంతచ్ఛందమున:—

గీ. లళలు రెండునునొండొంటిఁగలసివచ్చు, నమరుననోన్యముగబుయుతాయుతములు
బిందుపూర్వమై తమలోనఁ బొందుబమలు, ప్రాసమైత్రికినిది స్వరూపంబుగృతుల.

మఱిన్ని, గోకర్ణచ్ఛందమున.—

గీ. తగబుకారాన్వితంబు ద్విత్వంబుగాఁగఁ
బరఁగు నచ్చపుజడ్డతోఁ బ్రాసమైత్రి
యక్కృపానిధి మీఱిఁ గని మ్రొక్కి ననఁగ
సంభృతాశ్రితుఁ డతియయోజ్జృంభి యనఁగ. 86

తా. లకారరకారములు ప్రాసములున్నా వట్టివసుడి లేనియక్షరము ప్రాసమున్నా సున్నలుగలిగినబకారము మకారము ప్రాసములున్నా అది ప్రాసమైత్రి.

అనంతునిచ్ఛందమున (1-41):—

గీ. లాలితానందరంగరాజ్ఞి చాల, నెమ్మితో రాయసింహాసనంబు నెక్కి
సకలరాజన్యపూజితసుకృతి యగుచు, శాశ్వతఖ్యాతిఁ జెందు నివిశ్వమునను. 87

గీ. నీలవర్ణగర్భగోళంబునందు లో,కంబులెల్ల నుండు నెమ్మితోడ
శ్రీకి నొడయఁడు జ్జ్వలాకృతి యితఁడన్న, [3]ప్రాసమైత్రి యొసఁగు వాసుదేవ! 88

భారతము, ఆనుశాసనీకపర్వమున.—

క. భ్రాతృస్నేహము గలిగి య,రాతులు భయమందఁగా ధరారాజ్యము సం
ప్రీతి ననుభవించిరి జను, లాతతవర్షమునఁ బొంది రందఱు నెమ్మిన్. 89

---

1 శారవ్యవీ, రాంగమ్ముల్ నుఱుమాడి తత్ప్రిబల సైన్యంబెల్ల మాయించి యి,త్తుం. 2 వ్రాతప్రతులలో ఇది ఉత్తమగండచ్ఛందములోని దని ఉన్నది. 3 ప్రాసమైత్రి యిట్లు పరఁగుఁ గృష్ణ.

రాఘవపాండవీయమున.—

క. లోకత్రాణరతిక్ర దదాదిమమహీలోకప్రవేశోత్కభా
షాక్షిప్తప్రథమద్వితీయపదగుంజన్మంజుమంజీరగ
ర్జాకల్పామల రామభారతకథాసర్గంబుల న్నించువా
ల్మీకివ్యాసులఁ గొల్చెదక్ర దదుభయశ్లేషార్థసంసిద్ధికిక్ర. 90

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

క. నా కింకను దిక్కెవ్వరు, శోకాంబుధిఁ గడచుటెట్లు శూరతమై భూ
లోకాధిపసుతు ననిలో, నేక్రియ నిర్జించువాఁడ నెట్టిది వెరవో. 91

క. అకృతాస్త్రుఁడ బాలుఁడఁ గార్ముకవిద్యాప్రౌఢిమై నిరూఢు లయినయా
శకుని జయద్రథ దుర్ముఖ, వికర్ణకర్ణాదియోధవీరుల కెదురే. 92

అనివున్నది. దీనినే కొందఱు సమలఘుపాక్షిసమందురు.

ఇందుకు అనంతచ్ఛందంబున (1-46).—

. ఓలి రేఫతోఁ గూడియు నూఁదఁబడక, తేలి తెనుఁగునఁ దమయట్టివ్రాలతోన
సమలఘుపాక్షిస మగు రెక్కలమరఁబట్టి,విఱిచెఁగృష్ణుఁ డసురదిక్కులద్రువ ననఁగ. 94

వ. అనియున్నది గనుక జాడ తెలిసికొనునది.

లాటానుప్రాసము.

పెద్దిరాజు నలంకారమున (6-17).—

క. పాటిగఁ జెప్పినశబ్దమె, చాటుగతిక్ర సారిదిఁ బల్కుచక్కటి నర్థా
ఘాటోత్కర్షము చేసిన, లాటానుపాక్షిస మనఁగ లలితం బయ్యెక్ర. 95

తా. అనుకరణముగా చెప్పినశబ్దమే యర్థము వేఱువేఱుగావుంటే అది లాటానుపాక్షిసము.

ఇందుకు లక్ష్యము.—

క. రంగలరంగల దానికు, రంగటఁ జేరంగఁ దగునె రంగ నృపతి సా
రంగ యొనరంగ మగుణత,రంగ జితారిచతురంగ రంగపతి సమా! 96

ప్రబంధరాజమున.—.

క. నినుఁ గనుకన్నులు కన్నులు, నినుఁ బేర్కొనుపలుకు పలుకు నిపుణ్యకథల్
వినియెడువీనులు వీనులు, నినుఁ దలఁచుతలంపు తలఁపు నిరజనాభా! 97

మఱియును పెద్దిరాజు నలంకారమున (6.14).—

క. కందర్పదర్పదము లగు,సుందరదరహాసరుచుల సుందరిచందం
1బందం బెందును లేదని, వందారూదారు విశ్వవరు నర్చించెక్ర. 98

---

1 బందముఁ గూరఁగ శంకర.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 86).—

క. విత్రస్తాఘపవిత్ర చ,రిత్ర జిత త్రిదశవర ధరిత్రీసుతస
స్మిత్రాంబుజమిత్రగుణా, మత్ర యనుపాస్తి మిదియొ మల్లియరేచా! 99

వ. అనియున్నది గనుక కొందఱు ఇదే ఛేకానుపాసమనిన్ని లాటానుపాసమనిన్ని గొంద ఱనుపాస మనిన్ని వాడుకొందురు గనుక జాడ తెలుసుకొనేది. 100

శకార ప్రాసలక్షణము.

అపర్వణచ్ఛందంబున:—

క. తొలుత శకారమ్ములు తిగ; గలిగి సకార మొకటైన గాక సకార
మ్ములు తిగ శకార మొక్కటి, గలిగిన శప్రాస మంచు కంజదళాక్షా! 101

తా. శకారములుమూఁడు ఒకసకారమయినా సకారములు మూఁడు ఒకషవర్ణ మయినా ప్రాసము లుంచి పద్యములు చెప్పవచ్చు ననుట.

లక్ష్యము.—

క. వసునగసమధీయం డై, పొసఁగినయానందరంగ భూపతి సభ నిం
పెసఁగినతారలనడుమ, శశి భాసిలురీతి వెలయు జనులు నుతింపఁ. 102

మఱిన్ని, నన్నయభట్టు ఇంద్రవిజయమున.—

క. ఆసరసిజాక్షీకౌనుకు, గా సరి యొక్కింతపోలుకతమునఁ గద యా
కాశ మనంతావ్యయమునఁ, గేసరి హరినామమునఁ దగిఁ విను మింద్రా! 103

అప్పన్న ఆంధ్రీపదప్రయోగమున.—

క. పసలేని పనికిఁ బోయిన, రసభంగము గాక మేలు రానేర్చునె యెం
తసహాయశూరుఁ డైనను, దశ దప్పిన నేమినీయు దశరథరామా! 104

పరమభాగవతచరిత్రమున.—

క. ఆశీర్వదించి శుకుఁ డుచి,తాసీనుం డగుచు రాజు నంద నునిచి యా
వేశకృపామతి భాప,శ్లేశవిషాదాత్తుఁ డగుటఁ గృతనిశ్చయుఁ డై. 105

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

ఉ. వ్రేసియుఁ జీరియుఁ బొడిచి వ్రేచియుఁ గ్రుచ్చియుఁ జించి త్రుంచి చి
ట్లేసియుఁ గూల్చియుఁ బగుల నెమ్ములు రాల్చియుఁ గ్రుచ్చి నుగ్గుగాఁ
జేసియుఁ గంతమూల్ దునిమి చిందఱవందఱగుఁ గాఁగ మోదినన్
గీశులు భీతిఁ జెంది దమకించుచు రాఘవుమర్మ్వ చొచ్చినన్. 106

జానకీనాయకశతకమున:—

మ. కసుమాలం బగుదేహిపుట్టువు(ను)ల నికష్టంబులం బాపి ది
వ్యశరీరం బొనరింతు వెప్పుడు నిను న్వాక్రుచ్చినఁ యోగిమా
నసగేహంబుల నుండి లోహము సువర్ణ చ్ఛాయలం జేయఁగా
రసవాదంబుల నేర్చికొంటె రఘువీరాజానకీనాయకా. 107

వ. ఈరీతిని అనేకకవులు చెప్పినారుగనుక తెలియగలదు. 108

వికల్పప్రాసము.—

శ్రీధరచ్ఛందమున.—

గీ. [1]సానునాసికతనువర్గవల్లులవి తృ,తీయలుగ వికల్పప్రాసమై యెలర్చు
ప్రాబ్ముగంబునరవిదోఁచెనగ్నిఁబోలి,ప్రాజ్ముఖుండయినుతియించెవాగ్మియనఁగ.

తా. అనునాసికసంయోగమైనయక్షరములు సమాససంధిచేత వికల్పమవును.

ప్రాక్ + ముఖము=ప్రాజ్ముఖము. ఈప్రాజ్ముఖశబ్దము 'గ్మ' ప్రాసమునకు చెప్పవచ్చును. దిక్ + ముఖము=దిఙ్ముఖము. ఈదిఙ్ముఖశబ్దము, 'గ్మ' ప్రాసమునకు చెప్పవచ్చును. ఉద్యత్ + మోదము=ఉద్యన్మోదము ఈ ఉద్యన్మోదశబ్దము 'ద్మ' ప్రాసమునకు చెప్పవచ్చును.

లక్ష్యము, అనంతచ్ఛందమున:—

[2]క. పద్మాసమాన యగుమన,పద్మావతిఁ జూచి ధరణిపాలకసుతుఁడు
ద్యన్మోదంబున దనముఖ,పద్మము నలరించె ననుచుఁ బరిజను లలరఁగ. 110

కావ్యచింతామణియందు.—

గీ. తిగ్మదీధితి వెలిఁగించు దిఙ్ముఖముల, దిజ్మహీతలనాథుండు వాగ్మి యనఁగ... 111

వ. అని యివ్విధంబున మహాకవిప్రయోగము లుదాహరణము లున్నవి గనుక నూచన గా వ్రాయడమయినది. 112

ఇఁక యతిప్రకరణము.

స్వరయతి: భీమనచ్ఛందమున (సంజ్ఞ. 64).—

క. స్వరగణము కకారాద్యక్షరములతో సంధిచేసి కదియించినఁ ద
త్స్వరము కొని చెప్పునవి వ, ల్లరవిందజసదృశ కవిజనాశ్రయకృతుల. 113

మతియును.—

క. అలి లై ఱౌలకు మతి, ఇఈలు ఋకారసహిత మెవీలకు నౌ
ఊఓ ౠమలో నొడఁబడి, ఒఓలకు వర్ణగు న్నయోన్నతచరితా! 114

---

1 ఈపద్యము అనంతచ్ఛందమున గ్రంథకర్తపద్యముగా ఇచ్చివున్నది. (1–50).

2 ఇది అనంతచ్ఛందమున కనబడదు.

వ. ఈరెండు నొకటొకటికి యతిచెల్లును. ఇది స్వరము లైనఅచ్చులకున్ను వ్యంజన
ము లైనహల్లులకున్ను కూడా నిర్ణయముగనుక తెలియగలది. 115

గీ. అమితధీరత్వమునఁ గనకాద్రిఁగేరి, యుజ్జ్వలాకృతి మాధవు నోహటించి
యెన్నఁ దగువిక్రమమున మృగేంద్రుఁ దెగడి, ప్రబలి తౌరౌర యానందరంగధీర!
మఱిన్ని, పెద్దిరాజు నలంకారంబున (7-33).—

గీ. అవనిధక్కజుఁబోఁటి నిత్యార్యచర్య, నాదిరాజులఁ దొరయు నిత్యేంద్రభూతి
నరుల నిర్జించు [1]భుజశక్తి నతిశయిల్లి, విభుకులాగ్రణి చాళుక్యవిశ్వవిభుఁడు. 117

వ. అనివున్నది గనుక ఈజాతిని అన్నిటికీ తెలుసుకొనేది. 118

గూఢస్వరయతి.

అధర్వణచ్ఛందంబున:—

గీ. అరయ ననోన్యశబ్దపరోక్షములకు, నోష్ఠరువర్ణంబు లగు నుర్వి నుతచరిత్ర
వినుము గూఢస్వరములగు పీనియంచు, నచ్చులకు హల్లులకు యతు లమరు నండ్రు.

తా. అనోన్య పరోక్ష దాసోఽహ శబ్దములయంచు గూఢస్వరములుండుట
చేత నవి యచ్చులకు హల్లులకు యతులుచెల్లును.

లక్ష్యము:—

గీ. ఒనరవైభవవిజితబిడౌజ నీకు, నహితనికరంబు మ్రొక్కు దాసోఽహ మనుచు
నమరఁ గవిరాజవినుత యనోఽబ్ధివగుట, నవ్యకవితాపరిసంగ యానందరంగ.120

మఱియును, నన్నయ లక్షణసారంబున:—

గీ. స్వరమునుదన నుండు లుప్తవిసర్గకోత్వ, మైనగూఢస్వరయతి దాసోఽహ మనఁగ
నచ్యతాశ్రితు లుర్వి ననోన్యమి త్రు, లనఁగ నవ్యూఢవుండు యనోఽబ్ధియనఁగ.
వ. అని వున్నదిగనుక తక్కిన అన్నింటికిని తెలియగలది. 122

కాకుస్వరయతి.

[2]అధర్వణచ్ఛందంబున:—

క. కాకుస్వరయతిదగు నిత, డే కదలక జలధిఁ బవ్వళించె ననఁగ [3]బు
ణ్యాకలిత దీర్ఘముగ నిత, డే కవ్వడి రథము గడపె నిమ్ముల ననఁగన్. 123

---

1 బాహుదండాగ్ర్యమునను.

2 ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడే చెప్పినట్లున్నది (చూ.1-95) అప్పకవీయములో అనంతచ్ఛందమునందు అని ఉన్నది. (చూ. 3-94.)

3 పరిశ్నాకలిత (అనంతచ్ఛందములోను, అప్పకవీయములోను ఉన్నది).

తా. చరణము మొదటియక్షరమయినా విశ్రమస్థానాక్షరమైనా స్వరముండఁ జెప్పి యందుకు విశ్రమాక్షరము హల్లువుంచితే అది కాకుస్వరయతిగాఁ జెప్పుట.

లక్ష్యము:—

క. వసుమతి రసికాగ్రణి యై, యొసఁగిన నానందరంగఁడే పోషించు సుధీ
విసరముల నామహాత్ముని, యసమతరఖ్యాతి వింటిరా కవులారా! 124

భారతము, విరాటపర్వమున.—

ఉ. చూచుచుఁ జేరి వ్రేల్మిడుచుచుం దలయూఁచుచు నిర్విదగ్ధయై
యా చపలాక్షి ముక్కుపయి నంగుళముం గదియించి దీనికై
కీచక యింతచేసితి సుఖిత్వముఁ బొందుదుగాక యింక న
ట్లేచిన నిట్లు కాకుడుగునే యనుచున్ వెఱఁ గొందు చుండఁగన్. 125

భారతము, ఉద్యోగపర్వమున.—

క. నీచెప్పెడిపెద్దలు ద్రోణాచార్యులు మొదలుగాఁగ ననికొల్లనివా
రై [1]చన్న వారలంగొని, యేచక్కం బెట్టువాఁడ నేఁ బాండవులన్. 126

మనుచరిత్రమున:—

ఉ. అక్కట! గంధవాహ! తగవా హరిణాంకునిఁ గూడి పాంథులన్, బొక్కఁగఁ జేయ...

భాస్కరరామాయణము, ఆరణ్యకాండమున.—

క. ఓనారీమణి! యీ మెక, మే నిప్పుడు తెచ్చియుంతునే నీమ్రోలన్
గానుకగా నని రాముఁడు, చే నమ్ములు విల్లుఁ దాలిచి యొకండె తమిన్. 128

వ. అనియున్నది గనుక ఈజాడను అన్నీ తెలుసుకోనేది.

ప్లుతయతి.

క. దూరాహ్వానమునందు మ, హారోదనగానసంశయార్థములతుదన్
[2]వారక జనియించిన ప్లుత, [3]మారయ వడిఁ జెల్లు నచ్చులతోడన్. 129

వ. అని భీమనచ్ఛందంబున నున్నది (చూ. సంజ్ఞ. 70) గనుక ప్లుతయతులు నాలుగు విధాలు. అందు ప్రత్యక్షముగా మాట్లాడినట్లు చెప్పుట ఆహ్వానప్లుతము. శోకరసయుక్తముగాఁ జెప్పుట రోదనప్లుతము. సంశయార్థముగా చెప్పుట సంశయప్లుతము. స్వరసంగతిని గానము చేసినట్లుచెప్పుట గానప్లుతము గానప్లుతము మాత్రము ప్రబంధాదులయందు అపూర్వము గనుక దక్కినమూఁడుప్లుతములకు లక్ష్యములు.

---

1 చేరనివారింగొని. 2 జేరువఁదగనాద్యచ్చుల; జేరువతో-జేరుపఁ దగునాద్యచ్చుల. 3 నారూఢిగఁ బ్లుతమువడి మహత్త్వము మీఱున్; తోరూఢిన్ బ్లుతమువడి యెదుర్కొనినిలుచున్.

ఆహ్వానస్ఫుతము.

మల్లికార్జున పండితారాధ్యుల శివతత్త్వసారంబున.—

*క. ఆయతిఁ ద్రిపురాంతకదే,వా యనిపిల్చుటయు నధిక మంతయు వినంగా...130

శరణాగతవజ్రపంజరశతకమున.—

*చ. గ్రీవాగతు లేమి నేయు...

యివాపరసాధనా రఘుపతీ! శరణాగతవజ్రిపంజరా. 131

క. అనందరంగపతిమో, వాసంజాచెదవు దొరకునా నీకు వధూ

టీనవమదనుం డొసఁగుట, యేనాతికొ కాని దానిదే భాగ్యమిలఁ. 132

పారిజాతాపహరణమున.—

చ. ...ఇదె చనుదెంచి వత్తుననుమీ శతమన్యునితోడ సంయమీ! 133

శృంగారనైషధమున:—

కా. ...ఏలా! వాపయి దక్షిణానిలము పక్షి సేయు దాక్షిణ్యముఁ. 134

ఆముక్తమాల్యదయందు, నాల్గవచరణము.—

క.....గా కాకోదరనగోదయస్థపతంగా!

అని యున్నది. 135

రోదనస్ఫుత్రము.

భాస్కరరామాయణము, అరణ్యకాండమున.—

ఉ. ఏ జనకాత్మజఁ దశరథేశ్వరకోడల రాముభార్యఁ జుం

డోజనులార! యడ్డపడరో సురలార! మురారి కంచునం,భోజదళాక్షి... 136

కళాపూర్ణోదయమున.—

మ. అకటా! యేమని దూరుదాన మిము నాథా! వేగుజామయ్యె... 137

బ్రహ్మాండపురాణమున.—

సీ. రోషంబునను గావరో మునీశ్వరులార యనిపల్కి వనవీథి నరుగువేళ... 138

అని యున్నది.

సంశయస్ఫుతము.

విజయసేనమున.—

ఉ. ...ఉల్లమ నీకు నిట్లు తగునో తగదో పరికించి చూడుమా! 139

భారతము, ఉద్యోగపర్వమున.—

ఉ. ...ఎక్కినపార్థుపైఁ గవిసెనే పని నాతఁడు గ్రమ్మరింపఁగాఁ. 140

---

* కొన్నిప్రతులలో లేవు.

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

గీ. అన్న నీవు బుద్ధు లన్నకుఁ జెప్పుచు, నున్నమాట లెల్ల విన్నగోలెఁ
బొగులుచున్నదాన మొగమొప్పకున్నది, యెత్తెఱంగొ చెప్పవే కుమార! 141

మనుచరిత్రమున.—

కా.ఈపాండిత్యము నీకుఁ దక్క మఱి యెందేఁ గంటిమే కామకా
స్త్రీపాధ్యాయివి నా వచించెదవు... 142

శృంగారనైషధమున.—

ఉ. హింసయ నీకు వేడ్క యగుసేని కృపాశ్రయ మైనయీసరో
హంసముఁ జంపనేల కఱవా తరువాత వసుంధరాధిపో, త్తంస... 148

మఱియు, శృంగారనైషధమున.—

చ. ...హరిహయుఁ డేమియయ్యెనొ కదా మదనానలతాపవేదనన్. 144

భారతము, ఉద్యోగపర్వమున:—

క. సభ నీకయి యేఁ బలికితి, నిభపురమున మాటపుట్టదే నీవు ననున్... 145

భాస్కరరామాయణమున.—

ఉ. ఆరఘువీరుతోడఁ బగ యందుట యల్పమె తద్వధూటి మా
యారుచిఁ దెచ్చి నిల్పఁ దరమా యతఁ డస్త్రము వారిఁ గూర్చినన్
వారిధు లుండునో విపినవర్గము లుండునొ... 146

వృద్ధియతి.

*కావ్యాలంకారచూడామణియందు (7-72).—

క. ఏకైకపదమ్మునకున్, నాకాకళ్బద్ధమునకు నచ్చులువడిగాఁ
గాకోకారంబులు నీఁక, గైకొనఁజను వృద్ధివల్ల కవు లొడఁబడుటన్. 147

మఱిన్ని, నన్నయభట్లు లక్షణసారంబున.—

గీ. కృతులలో శబ్దశాస్త్రజ్ఞమతముచేత, వృద్ధియెందును రూఢిగా నెసఁగియుండె
నట్టియెడఁ బ్రకృతివికృతుల ననుసరించి, యుభయమును జెల్ల వల్లకు శుభచరిత్ర.

తా. ఏకైక, నాకాక, రసైక, అక్షౌహిణి మొదలయినశబ్దములయందలి అచ్చులకు వల్లులకు రెంటికి యతిచెల్లుననుట.

---

*ఈపద్యము వేదము వేంకటరాయశాస్త్రిగారు సంప్రతించిన కావ్యాలంకారచూడామణిప్రతిలో కొంచెము భిన్నముగా ఉన్నది.

లక్ష్యములు:—

గీ. అనఘు! యానందరంగ లోకైకమిత్ర, యీలమి నీనూక్తి యమృతరసైక మయ్యె
నింద్రుని వానించునట్టి భోగైకపటిమ, నొనరు నినుఁ బొగడుదురు దివౌకులెల్ల.

అధర్వణచ్ఛందమున:—

గీ. హరియొ పరమాత్ముఁడును ద్రిలోకైకనాథుఁ, డిందిరాదేవి సకలలోకైకజనని
యుష్ణకరనూనుఁ డయ్యెనక్షోహణీశుఁ, డట్లశల్యుఁడు నాథుఁ డక్షోహిణులకు.150

విష్ణుపురాణమున:—

క. ఊర్వీశతిలక నాపే, రూర్వశి నొకపనికిఁగా దివౌకులమహిమల్
సర్వంబు విడిచి వచ్చితి, నుర్వర నొకకొంతకాల ముండెదుకొఱకున్. 151

భారతము, విరాటపర్వమున.—

ఉ. ఆకమలాక్షిరూపమహిమాతిశయంబు మనోహరంబు భో
గైకపరాయణుల్ పురుష లంగజుఁ డప్రతికారచేష్టిత
స్వీకృతలోకుఁ డట్లగుటఁ జేటు పురమ్మునవారి కెమ్మెయిన్
రా కెటులుండు నిట్టియపరాధపుఁబొత్తు మనంగ వచ్చునే? 152

భాస్కరరామాయణము, యుద్ధకాండమున.—

కా.సికంఠార్పితకాలపాశము శిరోనిర్ఘాతపాతంబు లం
కాకస్సంచయకాళరాత్రి గళబద్ధోదగ్రకోలాహి క
న్యాకారాగతమృత్యు వౌజనకకన్యక వేగ యొప్పించి లో
కైకత్రాణుని రాముని గనుము నికీ బుద్ధిగాకుండినన్. 153

*విజయవిలాసమున.—

క. .....ర, సైకము నెమ్మొగము దీనిమృదుమధురోక్తుల్. 154

వ. ఇట్లు అనేకప్రబంధాలలో ఉన్నది గనుక తెలియ దగినది. 155

నఞ్ సమాసయతి.

ఉత్పలమగండచ్ఛందంబున.—

క. నసమాసనఞ్ సమాసము, లసమమ్ముగ నచ్చుహల్లులకు యతితగుఁ దా
పసమానసశ్రితమానస, రసజలవిహరణవిలోల రాజమరాళా! 156

---

*వ్రాతప్రతులలో సుభద్రాపరిణయ మని ఉన్నది. విజయవిలాసమునకు అది రెండవపేరు.

తా. అనుపమ, అనంత, అశేక, అనన్వయ, అనవద్య మొదలైన నసమాస నఞ్ సమాసశబ్దములయందలియచ్చులకును యతి చెల్లుననుట.

గీ. ఇలఁ గుటుంబప్రతిష్ఠ లశేకములు న,నంతగుణనిధి యైనయానందరంగఁ
డమరఁ గావించి కాంచె ననంతకీర్తి,నూత్నమా యైన్న నతనియనుపమమహిమ.

భారతము, ఆదిపర్వమున:—

ఉ. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునఁ బిషివిమ
ద్వ్యాశ్రమతత్త్వవిత్తమున... 158

భారతము, కర్ణపర్వమున:—

ఉ. మొగ్గెడు వాహనంబులును మోములు ద్రిప్పక పాఱుదంతులుఁ
నెగ్గిలొలంగు సైనికు లశేకులు... 159

వ. అని మఱిన్ని బహుప్రబంధములయందు చెప్పియున్నది గనుక జూడఁ దెలుసుకోఁగలది.

భిన్నయతి.

అనంతచ్ఛందమున (1. 123).—

గీ. అటఁ జకారాంతపదముమీఁదటిదికార, మది యనంగ నవ్వలిభిన్నయతికిఁ జెల్లు
దివిజవిభవంబు శౌరిచేతిది యనంగ, నసురనాశంబు హరిచేతి యది యనంగ. 161

*మఱిన్ని, పెద్దిరాజు అలంకారంబున.—

క. అంచితతిలకము శౌరి ధ,రించె ననఁగ జగణమధ్యరేఫవిరతి యా
నంచితతిలకము హరి ధరి,యించె ననఁగ భిన్నవిరతి నిత్యము వచ్చున్. 162

తా. ధరించె–ధరియించె, వరించె–వరియించె, భరించె–భరియించె, అను నిమొ
దలైనశబ్దములున్ను; చేతిది–చేతియది, వానిది–వానియది, ఊరిది–ఊరియది, అను నిమొద
లయినశబ్దములున్ను మధ్యాక్షరవిరళములగును గనుక అచ్చుకు హల్లుకు యతిచెల్లు
ననుట.

క. ఆనందరంగనృపతి య,హీనధరాభార[1]ముఁ భరించుటచే ని
మ్మానవపతినిఁ సాకెక,హీనప్రముఖు లొనర న్నుతింతురు ప్రేమఁ. 163

అథర్వణచ్ఛందమున.—

క. ...ముంచుకొనుఁ బాలజడికి భ,రించెద గోవర్ధనాద్రి యెలచేఁ గృష్ణా. 164

రాజశేఖరచరిత్రమున.—

ఉ. చొచ్చినఁ బోకు పోకు మనుచు న్నృపకేసరి తేరు డిగ్గి నీ
వెచ్చటి కేఁగినఁ విడుతునే పటుబాణపరంపరాహతిఁ

---

*ఇది అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినపద్యముగాఁ ఉన్నది. (చూ 1–122).

1 ముద్ధరించు.

బచ్చడి నేయువాఁడ నని ఫాలనటద్భృకుటీకరాళుఁ డై
యిచ్చ నొకింతయేనియుఁ జలింపక తద్బిలవీథిఁ దూఱఁగన్. 165

హరికథాసారమున.—

క. తెంపరియై మది యింత చలింపక ననిలోనఁ దెగియె నెవ్వఁడతఁడు నై
లింపసభనుండు ననుఁడుఁ బ్రదంపడి యార్యులు వచింపఁ దా ని ట్లనియెన్. 166

భారతము, ఆరణ్యకాండమున.—

క. వంచనయు మాయయుమదిఁ గ్రుటించి పరాక్రాంతి నయ్యమేశాస్త్రమునన్
గొంచక నంతకుపురి కేగించితి పౌలోమకాలకేయాసురులన్. 167

వ. అని యిట్లు బహుప్రబంధములయందు నున్నది గనుక జాడ తెలియఁగలదు. 168

నిత్యసమాసయతి.

అనంతునిచ్ఛందమున (l. 103).—

గీ. ఏని యనుపదమ్ముతో నాదిపదమూది, సంధి నిత్యయతులు జరుగు రెంట
నెట్టికూరకర్త్తఁ డేని సద్గతిఁ జెందు, నిన్ను నాత్తఁ దలఁచెనేని కృష్ణ. 169

మఱిన్ని, ఉత్తమగండచ్ఛందమున.—

క. "చను నాపోశన వాతా,యనము లలరసాయనము పరాయణనారా
యణ శుద్ధాంతైకాంతము, లనునిత్యసమాసములకు యతు లిరుతెఱఁగుల్. 170

తా. "ఏని" యను తెనుఁగుపదము నిత్యసమాసపద మైనపుడు 'కనెనేని, వినెనేని, ఎవ్వఁడేని' యని బహువిధములుగా విస్తరిల్లినది కావున వానియందచ్చుకు హల్లుకు రెంటికి యతిచెల్లును. మఱియు సంస్కృతమున ఆపోశన వాతాయన రసాయన పరాయణ నారాయణ శుద్ధాంతైకాంతాది నిత్యసమాసశబ్దముల నచ్చునకు హల్లునకుఁ గూడ చెలు ననుట.

క. ఆనందరంగరాయపు,హినాయకచం ద్రుఁ డెన్నఁడేని చురాళల్
దా నొడువఁడు సుకవుల కనె, నేనియు నాక్షణమె యొసఁగు నెమ్మది తనియన్.

మఱిన్ని, నంది సింగన వామనపురాణమున.—

గీ. సరసచిత్రాన్నములును రసాయనములు,భక్ష్యములు నూరుఁబిండ్లును బాలుజున్ను...

బ్రహ్మాండపురాణమున.—

సీ. ఆంబుధిశయన నారాయణ విగ్రహ యంబుజనాభ వేదాంతవేద్య... 178

మనుచరిత్రమున —

ఉ. ఇంతలు ... ... యే

కాంతమనంచు నున్న జవరాండ్ర నెపంబిడి పల్కరించు... 174

నంది సింగన వామనపురాణమున. —

క. కాంతాలలామ ని కే, కాంతంబునఁ బల్కరింతుఁ గల్గినకార్యం

బంతయు ముదమలరఁగ విను, మంతట నీమదికిఁ దెలివిడై యుండు సుమీ! 175

వరాహ(వామన)పురాణమున. —

గీ. ...తత్తరమున నాపోశన మొత్తఁబోయి, భూసురుం డెత్తె నుత్తరాపోశనంబు.

భారతము, ఆదిపర్వమున. —

గీ. కామభోగములకును నేకాంతగృహము, పొలుపుమీఱిన ధర్మార్థికులకు నిదియె

యాస్పదంబును వర్ణత్రయానిరుద్ధ, లయినజనుల నెంతయు నొప్పు నప్సరంబు.

వ. అని మఱియున్న అనేకప్రబంధముల నున్నదిగనుక జాడతెలియునది. 178

దేశ్యయతి.

కావ్యాలంకారచూడామణి (7. 69). —

చ. కలికరి [1]కల్లడంబు కడుఁ గట్టిఁడి తెమ్మెర యోలమాస గ్ర

చ్చఱి యొసలారజాబెళకులారడి వీటిఁడి రజ్జులాఁడు క్రి

క్కిటియుట నాఁ దెనుంగునకు నీయుభయంబు యతిప్రకాశమై

మెఱయుఁ గవిప్రయోగముల మేర లెఱిఁగి రచింప నేర్చినన్. 179

మఱియు నభరస్రణచ్ఛందంబున. —

గీ. దేశ్యతెలుఁగులందుఁ దెలియు నొక్కొక్కచోట, హల్లులోన నచ్చు లణఁగియుండు

నట్టిచోట రెండు నమయ వల్లకుఁ జెప్ప, నాదిసుకవివరులయనుమతమున. 180

తా. తెమ్మెర, ఓలమాస, గ్రచ్చఱి, అఱిడి, వీటిఁడి, క్రిక్కిటిసె అనునీమొద

లుగాఁగల దేశ్యతెలుఁగుశబ్దములయందు హల్లులలో నచ్చుచేరిన స్వరము లిమిడియుం

డుటచేత అన్నుకు హల్లుకు ఆయక్షరమునే యతిగా జెప్పనగు ననుట.

క. దొరలదొర యనఁగ విని గ్ర, చ్చఱి విజయానందరంగ వాంవీరునియ

బ్బురపునగరివాకిటఁ గ్రి, క్కిటిసి కవుల్ కాచినా రహీనప్రౌఢిన్. 181

భారతము, ఆనుశాసనీకపర్వమున. —

క. అతిథి నిను వచ్చి వేఁడిన, మతిఁ గింకిరి వడక యోలమాసగొనక స, మ్మతితోఁ...182

---

1 ప్రల్లదంబు. 2 తలుల్లుఱాకులాడెడి.

ముక్కుతిమ్మన వాణీవిలాసమున.—

క. తెఱవా తరువాతను గ్ర,చ్చఱి వీవాయకుఁడు వచ్చుఁ డగు నెట్లంచే
మఱువక విను కలఁగాంచిన, తెఱఁగెల్ల నటంచుఁ దేటతెల్లమిగాఁగన్. 183

భారతము, విరాటపర్వమున.—

క. మూటిమూటి చీఁకటియప్పుడు, నటిమూటి సుభటులు గడంగి యనిసేయంగా
మెఱసి తమ మెల్లచోఁ గ్రి,క్కఱిసిన మటి పాఱి నిలిచి రింతను నంతన్. 184

వ. అని మటిన్ని అనేక ప్రబంధములయం దున్నది గనుక తెలుసుకోగలది. 185

సుకారయుతి.

*గోకర్ణచ్ఛందంబున.—

గీ. యరలవశషసహార్ణము లాదిబిందు,యుతము లై మవర్ణవిరామయుక్తి నలరు
మారుతాత్మజుఁ డరిదిసంయమి యనంగ, మదనజనకుఁడు దితిజసంహారుఁ డనంగ.

మటిన్ని, గావ్యచింతామణియందు.—

క. సున్న యనంగ మకారము, పన్నుగ శేషసహలమోఁదఁ బ్ర భవించిన యా
సున్న మకారంబునకున్, గొన్నిట మవడియని చెప్పుకొందురు సుకవుల్. 187

తా. యరలవశషసహాలకు దాపలసున్నలు కలిగి మకారమునకు యతిగాఁ జెప్పవచ్చును. ఎట్టివలెనంటే సంయమి, సంధానము, సంవాసము, సంశయము, సంసారము, సంహారణము ఇవి మొదలయినశబ్దములయందలి దాఁపలసున్నగలయక్షరములు మకారముతో యతిచెప్పవచ్చును.

గీ. మహితభక్తవత్సలత సంయమీలఁ బ్రోచు, మాధవునివలె విగతసంశయత శ్రీతుల
మనుపుచు నరాతిదంతినింహామయి మించె, మహిమరంగేం ద్రుఁడర్థసంస క్తిఁగొనక.

ఆదిమకవి భీమన చాటుధార.—

చ. గరళపుముద్దలోహ మవగాఢమహాశనికోట్లు సమ్మెటల్
వారునిటలాగ్నికొల్మి గురగాధిపుకోరలు పట్టుఁగాఁగ్లి ది
క్కరటికరంబు దాయి లయకారుఁడు కస్తురి వైరివీరసం
హారణరణాభిరామ మడగుమ్మెలముభీమనఖడ్గసృష్టికిన్. 189

*ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినట్లున్నది. (చూ.1-117) అప్పకవీయములో అనంతునిచ్ఛందమునం మని ఉన్నది (చూ. 3-77). సులక్షణసారములో పెద్దిరాట్ఛందమున అని ఉన్నది.

బ్రహ్మాండపురాణమున.—

క. ఓ సంయమిశేఖర ! సం,వాసమ్మునకు భవదాశ్రమము లెస్స యనం
గా సెలవి నగవు దెచ్చుక, యాసురవల్లభుని జూచి యతఁ డిట్లనియెన్. 190

నాచనసోముని హరివిలాసమున.—

క. జయమగుటకు నీమది సం,శయ మేటికి వినుమనుచు సమంచితకరుణా
లయుఁడగుమునీంద్రుఁ డెంతయుఁ,బ్రియమగుమంత్రంబుచెప్పె నృపతికి నెలమిన్.

వ. అని తరచుగాఁ బ్రబంధములలో వ్రాసి ఉన్నది గనుక జాడ తెలుసుకోగలది.192

వికల్పయతి

అనంతచ్ఛందమున.—

గీ. నలినఁగకారహ ల్లితరానునాసికాఖ్యఁ, గదిసి తత్పంచమముగా వికల్పవిరతి
గలుగుఁజక్రివల్లవీసుదృఙ్నాథుఁడనఁగఁ,గమలనేత్రుండుసకలదిఙ్మహితుఁడనఁగ.

కవిరాక్షసచ్ఛందమున.—

గీ. హయుతవర్గ హల్లువికల్పయతికిఁ జెల్లు, దేవకీనందనుఁడు జగద్ధితుఁ డనంగ
హరికుమారాగ్రజుండు వాగ్ఘరుఁ డనంగ, నవనిఁ దాల్చినయవి కకుబ్భస్త్ర లనఁగ.

తా. వాక్ఛబ్దము, కకుప్ఛబ్దము, దిక్ఛబ్దము, దృక్ఛబ్దము, జగచ్ఛబ్దము యీ మొదలైనశబ్దములు సమాససంధిచేత వికల్పము లగును. గనుక వాటికి యతి చెప్పితే వికల్పయతి అని పేరు.

గీ. అవని భవదీయవిక్రమోద్ధతికి వెఱచి, చెసలకును బాఱె విద్విషన్నికర మెల్లఁ
గడఁక నీవిక్రమం బవాఙ్మనస గోచ,రంబుగా నున్న,దానందరంగనృపతి. 195

నాచన సోముని ఉత్తరహరివంశమున.—

మ. ఒకనాఁ డిందుధరుండుఁ బార్వతియు లీలోద్యానకేళీసరి
న్నికటానేకవిహారదేశములఁ దైతేయేంద్రకన్యాప్సరో
నికురుంబంబులు,.. .. 196

బేతాళపంచవింశతియందు.—

శా. చోరాగ్రాహ్యగజాంకుశంబు నలినీశుంభన్మదేభంబు ది
జ్ఞారీమౌక్తికదర్పణంబు రజనీకాంతామనోహారి వి
స్తారాంభోధితరంగకారి గిరిజాప్రాణేశభాస్వజ్జటా
శ్రీరమ్యాభరణంబు చంద్రుఁ డుదయించెన్ సుప్రభాభాసియై. 197

మనుచరిత్ర, వంశావళియందు.—

సీ. అతివీరభటసమూహోద్ధతి నధిగమింప మగమూనఁ గదెసె తద్దో) హుఁ మునిమ .. 198

బ్రహ్మాండపురాణమున.—

మ. అవనీనాథ! తదాహవాంతరమునం దస్తత్కరాకృష్టకా
ర్ముకవినిర్ముక్తనికాతసాయకశతాగ్రచ్ఛిన్నకాయుం... 199

వ. అని యిట్లు పెక్కుప్రబంధముల నున్నదిగనుక నెలియయునది. 200

బిందుయతి.

కావ్యాలంకారచూడామణియందు.—

గీ. టతపవర్గాక్షరములకు దాపలించి, యొనరనూఁదిన బిందువు లుండెనేని
వరుస నణమలు యతులగు వానికెల్ల, నవనిఁ గొందఱు సుకవులయనుమతమున. 201

తా. టతడఢ తథదధ పఫబభ యీపండ్రెండక్షరములకు దాపల సున్నలుంటే ణకారనకారమకారములకు వరుసగా యతులు చెల్లును. ఇదిగాక యేయక్షరము వలప లగిలుకతో గూడియున్నదో ఆయక్షరములన్నీ నకారణకారములకు యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. మహిఁ గుబేరునివంటిసంపదలఁ బొదలి, నిఖిలదిక్కులఁ గీర్తిచంద్రిక లవార
ణస్థితి వెలుంగ సుకవితండములఁ బ్రోచి, తౌర యానందరంగధరాధినాథ. 202

మనుచరిత్రమున.—

శా. శీలంబుక గులముక... ... ...
సాలగ్రామమమున్నగాఁ గొనఁడు మాన్యక్షేత్రముల్ పెక్కుచం
దాలం బండు నొకప్పుడుం దఱుఁగ దింటం బాడియుం బంటయుక. 203

విజయవిలాసమున.—

శా. చెండ్లాగుబ్బలు ... ... యీజవ్వనిక
బెండ్లాడంగలవాఁడు చేసినది సుమ్మీ భాగ్య మూహింపఁగాక. 204

మనుచరిత్రమున.—

మ. అకలంకౌషధ... ... ...మంచుకొం
డకు రాఁజెల్లనె బుద్ధిజాడ్యజనితోన్మాదు ల్గదా శ్రోత్రియుల్. 205

రుక్మాంగదచరిత్రమున.—

మ. ధరఁ బాలించెఁ బురూరవుక సగరునిక ధ్వైశంకునిక హైహయుక
బురుకుత్సుక నరు నంబరీషు శశిబిందుక రంతి నంగుక మరు
త్తు రఘూత్తంసు భగీరథుక బృథు సుహోత్రుక నాహుషుక భార్గవుక
భరతక్షౌధ్రునిక డిలీపు గయు మాంధాతక శిబిం బోలుచుక. 206

కళాపూర్ణోదయమున.—

ఉ. కావునఁ జంద్రుఁ గిందు జిలుకఁ గిలుకఁ బికముఁ గికంబునుం
. గావు మటంచు వేఁడకుఁడు నాబ్రదు కీరపుజాతికిఁ బ్రియం
బే వివరింప మీకుఁ బలెఁ బెంచినజాతికి ముద్దుగాఁ బెఁ
బావురుబిల్లికిఁ గలుగునా మొకమోట మొకింత చిల్కపైఁ. 207

మల్లన కూర్మపురాణము; మలయమారుతమున.—

క. తలిరాకుఁబోఁడినిడుక, స్లైలఁకులఁ గర్ణాగ్ర పాళి నిలాంబురుహాం
బలరె నది యెట్టులన ద్వ,క్కల కిది తులగామిఁ జేరి కొలుచువిధమునఁ. 208

భారతము, అశ్వమేధపర్వమున(1).—

చ. అనుమతి యింక వేఱె పడయఁ గత మెయ్యది కారవేంద్ర నఁ
బనుపుము వాజిమేధకరణంబున కెయ్యది నేయువాఁడ నీ,యనుజులు... 209

వ. అని యున్నది గనుక నిజాడఁ దెలిసి యతులు చెప్పవచ్చును. 210

ప్రాదియతి.

*కవిరాట్కుసచ్ఛందమున.—

గీ. పాళిదినిత్యసమాసశబ్దములఁ గాక, పెఱుపదంబులపై యచ్చు బెరసినప్పు
డన్నియునుస్వరయతులగు సాంబశివుఁడు, శ్రీశుఁడమరాన్వయాబ్ధిపూర్ణేందుఁడనఁగ.

తా. సాష్టాంగము, సావాంకారము, సాంబశివుఁడు, సాంగోపాంగము, సా
టోపము యివిమొదలైనవానియందు ఆద్యక్షరవాల్లుతో అచ్చుకూడి ఉన్నందున
వాల్లునకైనను, అచ్చునకైనను యతియుండ జెప్పితే పాళిదియతియగును గనుక రెంటికి
లక్ష్యము.

గీ. అమలభక్తితోడ సాష్టాంగముగఁ బూని, సాంబమూర్తి దివ్యచరణములకు
దాసులెల్ల మ్రొక్కుదారి మ్రొక్కుఁ డీకుఁ, బ్రబలులైనరిపులు రంగనృపతి! 212

మతియు, కేతన-కాదంబరియందు.—

గీ. జనవరేణ్యుఁ గాంచి సాష్టాంగ మెఱఁగిన, నావిభుండు వాని లేవనెత్తి
కౌఁగిలించి వానిఁ గనుఁగొని కేయూర, కాభిధాన మొసఁగెఁ గాతుకమున. 213

నాచనసోమని హరివిలాసమున.—

క. శంబరవైరివిభంజన, సాంబశివా యంధకప్రకాసక గజచ
ర్మాంబరధర యని నిదుప,దంబులు పూజించువాఁడు ధన్యుఁడుసుమ్మీ! 214

---

*ప్రతులలో ఇచ్చేఉన్నది గాని ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పినట్లున్నది (చూ. 1=92). 1 కడుముదమున.

కాశీఖండమున.—

క. అంగీకరించు మనుజుఁడు, సాంగోపాంగాధ్వరక్రియాఫలము వియ
ద్గంగాపులినంబున శివలింగార్చన మాచరింప లెస్సగ శౌరీ! 215

మనుచరిత్రమున.—

శా. సాహంకారత శంకరుం డటగి నేత్రాగ్నిం బయిం బంచినన్
స్వాహాకాముకుఁ డౌట... 216

అభర్సణాచార్యులు.—

గీ. అనవరతమును బూజించి సాంబశివునిఁ
దలఁపఁ దలఁపులు ఫలియించుఁ గలుష మణఁగు... 217

వ. అని యనేకప్రబంధములయందుఁ జూలా చెప్పియున్నది గనుక నూచనవ్రాసినాను.

ఆదేశయతి.—

కవిరాట్సచ్ఛందంబున.—

గీ. ద్వీప నా కాంతరీప ప్రతీపశబ్దములకు నచ్చుహల్లులకు యతులు చెలంగు
నితఁడు పటుశక్తి జాంబవద్వీప మేలి, నాకవాసులచే నుతు లందె ననఁగ. 219

తా. ద్వీప నాక అంతరీప! ప్రతీప ఈశబ్దముల హల్లులలో అచ్చు లిమిడి యుండుటచేత రెంటికిని యతులు చెల్లును.

లక్ష్యము.—

గీ. ఎలమి సతీకర్తి జాంబవద్వీపమునకు, భర్త యగుపాదుషాచేతఁ బ్రణుతులంది
నాకపతివైభవముఁ బూని యమరి తౌర, రసికమందార! యానందరంగధీర! 220

మఱియిన్ని, పెద్దిరాజు అలంకారమున (7-65).—

ఉ. ద్వీపులఁ ద్రుంచు విశ్వజగతీపతి యుత్తమశక్తి జాంబవ
ద్వీపమునందు గోవులకు నిమ్ముగఁ జేయుటచేఁ బ్రసన్నయై
గోపతిధేను వవ్విభునకుఁ దనవైభవ మిచ్చెఁగాక యే
భూపతు లీవదాన్యగుణబుద్ధిఁ బ్రసిద్ధివహించి రుర్వరఁ. 221

మఱియిన్ని, అందే.—

క. సికరవాలముపాలై, నాకంబున కేగి రాజి నారాయణ యా
భూకాంతు లెట్టి చనవో, నాకవిటోత్తములఁ దూల నడుతురులీలఁ. 222

భాస్కరరామాయణమున.—

క. నాకులజుఁడైనరాముఁడు, శ్రీకంఠునివిల్లు విఱిచి సీతను ప్రేమన్
నాకొను రే పని చెప్పఁగ, నాకమునకు నరుగువిధమునఁ రవి గ్రుంకెన్. 223

రంగనాథరామాయణమున.—

ద్వి. నాకీళ మొదలమున్నాఁడఁ బల్కితివి. 224

వ. అని చాలాదిక్కుల నుదాహరణములున్నవి గనుక సూచన తెలుపుకోగలది. 225

ప్రభునామాఖండయతి.

అనంతచ్ఛందంబున (1-120).—

గీ. ఒరుల వన్నమ్మ యనుచోట నూఁదఁబడక, ద్వివిధమగుఁ బ్రభునామాంతవిరమణంబు
మహిం నయోధ్యకు రాజు రామన యనంగ, నతనిపట్టపుదేవి సీతమ యనంగ. 226

మఱిన్ని, నీలకంఠచ్ఛందంబున.—

క. తెనుఁగున నామాంతరములఁ, గనుపట్టెడి స్వరముఁ జెప్పఁగాఁ దగువాల్లుక్
జనువల్లకు రంగన సిం,గన యనఁగన్ వరుసతో నుదాహరణంబుల్. 227

తా. రామన, రామయ, సీతక, సీతమ అని యొకరిపేరితోకూడి తేలికగా బలుకఁబడినశబ్దముల యచ్చులకు హల్లులకు యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. అవనిలో నలమేలుమంగమకు సాటి, యాదిలక్ష్మి యానందరంగనకు సాటి
విష్ణు వటుగాన నోములు వేయు నోచి, మహిమ నాతనిఁ గన్నలక్ష్మమదె కీర్తి. 228

కాశీఖండమున.—

మ. అనవేమాధిపురాజ్యభారభరణవ్యాపారదక్షుండుఁ బె
ద్దనమంత్రీశుఁడు మామిడన్నసుతుఁడేతన్తాతుఁడే చూడఁగన్. 229

ఎఱ్ఱాప్రగ్గడ హరివంశమున.—

చ. నగినగియేనియున్ వినుఁ జనార్దన యెన్నఁడు బొంకు వల్క మ
త్యగణితవిక్రమోరుబలధైర్యసమగ్రుల మట్లుగాక కో
లగతిఁ దొలంగఁదోవఁగఁ దలం బగునే యగుగాక నీకు మె
చ్చుగ నిడె ప్రాణమిచ్చెదమొ సుక్కమొ చాపున కొత్తనేమియున్. 230

వ. అని యనేకప్రబంధములయం దున్నది. 231

ఘుష్ యతి.

నన్నయభట్ట-లక్షణసారమున.—

గీ. అచ్చు వల్లను లాపశబ్దాదివర్ణ,ములకుఁ జెప్పిన ఘుష్ యతు లనఁగఁ దనరు
నంబురుహగేహిని మధురాలాప యనఁగ, లక్ష్మి వాగ్జితకోకిలాలాప యనఁగ. 232

తా. అలాపళబ్ధమధ్యవర్ణ మగులకారముచందు స్వరముకూడా గలసియుండుట చేత అలకారము యతివచ్చుతావున అచ్చుకు వాల్లుకు యతి చెల్లును.

లక్ష్యము.—

క. శ్రీపరిధవిల్ల సత్యా,లాపవిలాసి యగుకృష్ణు నటువలె రంగ
ద్రౌపతి శ్రీకరసత్యా,లాపవిలాసమునఁ బ్రజల లాలన సేయుఁ. 233

పింగళి సూరన గిరిజాకల్యాణమున.—

క. కోపాటోపంబున ధర,ణీపాలకచంద్రముఁడు మునిశిఖామణులఁ
ద్రోపించిన వారు దురా,లాపము లాడుచును బోయి రాసమయమునఁ. 234

ఆముక్తమాల్యదయందు.—

ఉ. గోపురకందరాళికడకుఁ శశిపుష్కరిణీకణార్ద్రసం
తాపహరానిలంబులు పతాకరణన్మణికింకిణీకలా
లాపములఁ సుఖంబడుగనాటిట జొచ్చి యకొండగావానా
చాపలకృన్నరుద్గణముఁ జండుఁడు దోలెడులోనివాకిటఁ. 235

1ప్రబంధరాజమున.—

సీ. రవ్యతరాదినారాయణవిగ్రహారివై ణికకలాలాపహృదయ.... 236

నాచన సోముని హరివంశమున.—

గీ. అగ్రజన్మ నాతోమృషాలాప మిప్పు, డాడినందుకు ఫలము జిహ్వాంచలంబుఁ
గత్తరించెద నిసూరకత్తిచేత, ననుచు డగ్గర జేరిన యసురఁ బూచి. 237

వ. అని యచ్చు లైనస్వరముల కుండఁజెప్పినది కాన వాల్లుకు నిస్సంశయ మని తెలి
యఁగలది. 238

శకంధుయతి.

కవిలోకసంజీవనిలోనుందు.—

గీ. స్వాంత వేదండ మార్తాండ శబ్దములకు
యతుల నుభయంబు నగు బుధస్వాంతమునకు
నతిసుఖావహుఁ డెప్పుడు వేదండవరదుఁ
డనఁగ వారి దైత్యతిమిరమార్తాండుఁ డనఁగ. 239

తా. "శ్రుబ్ధస్వాంతధ్వాంత" అనేసూత్రాన నిపాతయైనప్పటికిన్ని లింగాభట్టీ యమున భిన్నముగా వ్యాఖ్యానము చేసినందువల్లనున్ను, పూర్వమహాకవి ప్రయోగ సరణిచేతనున్ను శకంధు, కర్కంధు, కులటా, సీమంత, మణిషా, వాలీషా, లాంగలీ షా, పతంజలి, సారంగ శబ్దములకు నచ్చు వాల్లు ఈరెండుయతులు చెల్లును.

---

1 ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము.

లక్ష్యము.—

గీ. అనఘ! యానందరంగ! మార్తాండతేజ, యమర నిశ్శౌర్యమునకు వేదండవైరి
స్వాంతమున భీతిఁ జెంది మహాగుహాంత,రమున దాఁగెను మిగులఁ జిత్రంబుగాను.

భారతము, ఆదిపర్వమున.—

మత్త. దండితాహితవీర సూరినిదాన దానవినోద ధో
దండపార్థ పరాక్రమప్రియ ధామదిక్పరిపూరితా
ఖండపాండుయశోనిధీ పరగండభైరవ వైరివే
దండతుండవిదారిఘోరతరాసిభాసినిజాంగుళా! 241

భారతము, భీష్మపర్వమున.—

ఉ. పాండున్యపాలనందనుల పావని మున్నుగ నేచి యప్డు భీ
ష్ముండు కడంకమై నడుచుచోటికిఁ జక్కటిగాఁగఁ ద్రోచి యొం
డొండఁ గడంగి సేన తమయుబ్బున కుబ్బగ నన్యసైన్యవే
దండముఖాంగముల్ వ్యణవితానముగాఁ గొని నిర్వికారులై. 242

భారతము, విరాటపర్వమున.—

ఉ. స్వాంతము బాహుగర్వఘనసంతమసాంధముగాఁగ శంక యా,వంతయు లేక...

శృంగారనైషధమున —

గీ. అధికరోషకషాయితస్వాంతుఁ డైన, నరపతికి విన్నవించకు నాయవస్థ... 244

భారతము, ద్రోణపర్వమున.—

మ. ధరణీచక్రము దిర్దిరం దిరిగె మార్తాండుండు కుంతీభవ
త్కిరణుండయ్యె దిశావితానమువడంకెన్... 245

సారంగధరచరిత్రమున —

ఉ....స్సారంగధరా యనఁ గువలయప్రమదం బగు... 246

బహులాశ్వచరిత్రమున.—

ఉ. ఇందతి మించి పల్కెదు మనీషివె... 247

వ. అని యీరీతి వారువారు మహాకవులు చెప్పిరి గనుక లెస్సగాఁ దెలియఁగలది. 248

సంయుక్తయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 7) —

క. వెలయఁగ సంయుక్తాక్షర,ములలో నెద్దాని నైన మునుకొని వడిగా
నిలుపఁగ నగుఁ బాదస్థుల, నలఘుపరాక్రమఁడ రేచనా! వినయనిధీ! 249

తా. అక్షరాసికి సావత్తు, పావత్తు, మానత్తు, వలపలగిలుక, క్రారవడి యివి మొదలైనవర్ణము లేని కూడినగుండినా ఆజాతీయక్షరములకు కూడా యతులు చెప్ప వచ్చును.

లక్ష్యము.—

గీ. ప్రకటమతి విజయానంతరంగనృపతి, క్షణములోఁ దృణమును మేరుసమముఁజేయు
క్షణములో మేరువుఁ దృణమ్ముఁగాఁగ జేయుఁ, దనచూపులనిదివిచిత్రంబుగాదె.

ఆక్షుక్తమాల్యదయందు.—

గీ. ఆతఁ డఘమర్షణస్నాన మమ్మరుద్ధ్రి, దాంబువుల నాడి మాధ్యాహ్నికంబు దీర్చి
స్నాతయుఁ నలంకృతయుఁ నౌతనయను దోడి, కొనుచు వైష్ణవపరిషత్తు కొలువ నరిగి.

భీమన నృసింహపురాణమున.—

క. మానవనాథుఁడు గంగా, స్నానానంతరము సకలదానములు సుహృ
దీను లగువిప్రకోటికి, సేనాదయతోడ నిచ్చి శివు సేవించెన్. 252

వ. దీనినే కొందఱు తకారయతి యందురు. కడమ సంయుక్తయతులు నిట్లే యని యెఱుంగునది. 253

విభాగయతి.

*కవిరాట్సచ్ఛందమున.—

గీ. సంఖ్యకును బరిణామసంజ్ఞకుఁ దనర్చు
శబ్దములపై విభాగోక్తిసంఘటించు
నప్పుడు యతులు రెండేసియగు నుపేంద్ర
డిచ్చుచుం డర్థమును మోపెఁడేసి యనఁగ. 254

తా. రెండవది, మూఁడవది, నాలవది యనిపలుకఁబడు సంఖ్యాపరమైనశబ్దము లకున్ను గంపెఁడేసి, మోపెఁడేసి, చేరెఁడేసి, పట్టెఁడేసి యనిపలుకఁబడు ప్రమాణ పర మైనశబ్దములకును అచ్చుహల్లులకు రెంటికిని యతి చెల్లును.

లక్ష్యము.—

గీ. అతులవైభవపటిమ రెండవసు రేంద్రు, డీతఁడే యనఁ దగి పెట్టెఁడేసిసామ్ము
లింపుతోఁ నర్థులకు మోపెఁడేసివలువ, లిచ్చునానందరం గేంద్రు నెన్నవశమె?

భారతమున.—

సీ. ఆయంబునందు నాలవభాగ మొండె మూఁడవభాగ మొండెఁ దదర్థ మొండె...

---

*ఈపద్యము అనంతచ్ఛందములో అనంతుఁడు చెప్పిన ట్లున్నది. (1–121).

మనుచరిత్రమున.—

మ. గవిలో...రెం,డవకొండంబున నార్తియుక్తి గినుక డాయక వచ్చి కాఱేయక
ప్రవిభిన్నం బయి యోలిఁ గూలెఁ బవిధారాకీర్ణశై లాకృతిక. 257

కాశీఖండమున.—

మ. ...రెం,డవకైలాసముఁబోలె నున్నయది బ్రహ్మాండంబులో రాయుచుక. 258

*అనంతచ్ఛందమున.—

గీ. కృష్ణుఁడిచ్చె నాలుగేసికోకలు కూర్మి, యింతులకును నాలుగేసిమణులు
ధీవితోడ దోసెఁడేసిరూకల కడు, నింపెసంగ గంపెఁడేసిసొమ్ము. 259

వ. అని వున్నది గనుక సూచన తెలియవ్రాసినాను. 260

చక్కటియతి.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. పుపుబుభులకు ముకారంబు పూర్వమానను
గాని పైగాని చెప్పఁ జక్కటియతియగు
ముప్పిఁ గొని కృష్ణుఁ డురమునఁ బొడిచె ననఁగ
బుధుల వినుతులఁ దగె వ్యాసముని యనంగ. 261

తా. పు, ఫు, బు, భు యీనాలుగక్షరములు ముందుగావున్నా వెనుకను
న్నా యతిచెల్లును.

లక్ష్యము.—

గీ. మొనసి యానందరంగభూభుజునికీర్తి, భువనముల నాక్రమించిన మురహరుండుఁ
బురహరుండును దమగీము లరయలేక, నధివసించిరి యతనిచిత్తాబ్జమునను. 262

భాస్కరరామాయణమున.—

మ. అనుచుఁ జేరఁగ వచ్చి లక్ష్మణ వృథాయాసంబు నీకేల వే
చను మెచ్చోటికి నైన నీతరమె దోస్సారంబునఁ బోరఁగా
ననుఁ మున్నిపు నెఱుంగు దారయఁగ నానాగాస్త్రపాశంబు లే
పున బంధించినవన్నియుఁ మఱచితే మోహంబునం గల్గునే. 263

శ్రీరంగమాహాత్మ్యమున.—

క. అనుటయు నాగంధర్వుఁడు, మునివర. శ్రీకృష్ణుఁ డఖిలభూతావళియం
దును బాయకుండు నేనియుఁ, గనరామి యదేమి యనినఁ గాశ్యపుఁ డనియెన్.

---

*ఈపద్యము అనంతచ్ఛందమున లేదు. అప్పకవీయములో కావ్యచింతామ
యందు అని ఉన్నది (చూ. 3-220).

హరిశ్చంద్ర ద్విపద:—

భూతేశుఁ డప్పుడు ముష్టిని బొడిచె. 265

వ. అని యిట్లున్నది గనుక తెలియఁదగినది. 266

సరసయతి.

*గోదన్నచ్ఛందంబున.—

క. వెలయఁగ వర్ణపు శషసలు, గలసిన సరసవడి యం(డు కవివరు లెల్లన్
కలికావర్ణపు శ్రీతోఁ, గలుపందగు వల్ల కట్ట కందర్పనిభా! 267

భీమనచ్ఛందంబున.—

క. అయవాలుచచజర్ఘుశషసలు, నయసన్నతనణలురేచనాసరసగుణా
శ్రేయ! యివి యొండొంటికి ని,శ్చయముగవల్లయ్యె సర్వకాస్త్రవిధిజ్ఞా! 268

తా. అకారయకారవకారములకున్న నకారణకారములకున్న చచజర్ఘుశష స యీ7 అక్షరములకున్న ఒకటొకటికి యతులుచెప్పితే అది సరసయతి యనఁబడును.

లక్ష్యము.—

గీ. సరసకవిచకోరములకు శశివి నీవె, జగతిలో నెన్న నీశ్వరాంశజుఁడ వీవె
యఖిలజగములఁ బోషించు నాయకుఁడ వీవె, నవ్యకవితాప్రసంగ! ఆనందరంగ!

రాఘవపాండవీయమున.—

సీ. గంభీరవేదిలక్షణలక్షితంబు లై... 270

వ. అని యీరీతి సకలకవులు విస్తారముగా చెప్పుటచేతను ఇందుకు పూర్వకవిప్రయోగము వ్రాయవలసినది అక్కరలేదు గనుక తెలియఁగలది. 271

అభేదయతి.

జయదేవచ్ఛందంబున.—

గీ. రహిగ లళలకు లడలకుఁ బ్రాసయతు లొ,నరుప నవి యభేదప్రాసవిరతు లగును
గళిల విలసిల్లు నినిండునెల యనంగ, జూడ నేసె రాముఁడు సప్తతాళము లన. 172

తా. లకారళకారములకున్న లకారడకారములకున్న ప్రాసములు యతులు చెల్లును. ఱకారళేషలకు లకారమునకున్న దకారడకారములకున్న యతులు మాత్రము చెల్లును.

లక్ష్యము.—

గీ. రంగనరపాల విష్ణుకళావిలాస, దీనజనపారిజాత పాటించి నిన్ను
డాయువారికి లేము లేదారిఁ గలుగు, సకలసామ్రాజ్యగరిమ పొసంగుఁ గాక. 278

* ఈపద్యము కొన్నిప్రతులయందుఁ గాన్పింపదు.

మఱియు, శ్రీనాథుని సునందనచరిత్రమున.—

సీ. శాశ్వతవిశ్వవిశ్వంభరాచక్ర మీ, రాజకుమారుఁ డేలంగఁ గలఁడు. 274

ధూర్జటివారి కాళహస్తీశ్వరశతకమున.—

కా.నికుం గాక కవిత్వ మెవ్వరికి నే నినంచు మోఁడె త్తితిఁ
జేకొంటిఁ బిరుదంబుఁ గంకణము ముంజేఁ గట్టితిఁ బట్టితిఁ
లోకు ల్మెచ్చ ప్రతంబు నాతలఁపు తీరఁ భీరునింగాదు ఛీ
ఛీ కాలంబున రీతితప్పుడు సుమీ శ్రీ కాళహస్తీశ్వరా ! 275

అల్లసాని పెద్దన.—

ఉ. ఏపునఁ గృష్ణరాయజగతీశ్వరుఖడ్గమ మింటిమార్గముఁ
జూపిన భానుమండలముఁ జొచ్చి హుటాహుటి శత్రు లేగుచో
రేపటిబాపనయ్య పగలింటిమహోగ్ర పుజంగమయ్య యో
మాపటిదాసరయ్య మము మన్నన సేయు మటందు రెంతయుఁ. 276

భారతము, ద్రోణపర్వమున.—

క. అభిముఖసంప్రాప్తము లగు, నిభతురగస్యందనంబు లిలఁ గూలఁగ సం
క్షుభితుం డగు వృషసేనుఁడు, రభసంబున నతని శరములను గడు నొంచెఁ. 277

నన్నయభట్టు ఇంద్రవిజయమున.—

చ. ఒకపలువాతఁ గొన్నకిటియుం దలలో నిమకూర్మభర్త నా
లిక లిరు గన్న సీదిరపు మోఁడు పయోధరధారఁ బొట్టఁబెం
చుకులనగాళి యీడు ప్రతి జోడెన యొంచనఁ గూడ దేరి కె
న్నికగ యయాతియొండె ధరణిఁ భరియించి చెలంగు వానికిఁ. 278

భాస్కరరామాయణమున.—

క. దానవసుందరు లత్తఱి, జానకి నందలము మోఁద సమ్మద మొదవం
గా నునిచి శారదాభ్రవి, లీనత నేపారుచంద్ర రేఖయుఁ బోలెఁ. 279

రాఘవపాండవీయమున.—

రగడ. లలిత మగులవలీకుడుంగముల లుంగముల... 280

భాస్కరరామాయణమున.—

ఉ. గొబ్బున నానతిమ్ము రఘుకుంజర! నీకరుణాసముద్ధతిఁ
డెబ్బదిరెండువెల్లువల దేవరలక్ష్మణు లంక జేర్తునో
గబ్బిగ రావణాసురుని గర్వమడంచి... 281

కేతన కాదంబరియందు.—

శా. డాచే యంకతలంబునఁ జేర్చి వలచేతన్ మాలికన్ దాల్చి... 282

జైమినిభారతమున.—

శా. డిండీరోత్తరవీచులం దరసి యుద్రేకించి కూలంకషల్
మందాకీపరిణీయమానవిలసన్మాహాత్మ్యమున్... 283

ఆముక్తమాల్యదయందు.—

చ. ఇలఁగలవస్తుసంతతుల నెల్లను గెల్చెడుమత్స్యజాతపా
టలరుచి యింక వేఱె యొకదారికి వచ్చునె?... 284

మఱిన్ని, ఈయభేదయతికి నన్నయభట్టు లక్షణసారంబున.—

క. వపయోరభేద మనియెడు, నెపమునఁ బఫబభలు వాకు నిలిచినయెడలం
దుపమింప వచ్చుఁ గృతులం, దుపనిషదుచితార్థసూక్తి యొనరుట వలనన్. 285

తా. పఫబభ యనునాలుగక్షరములను వకారమునకు యతిచెల్లును.

భారతము, ద్రోణపర్వమున.—

క. తురగము తురగము కరి కరి, నరుఁడు నరుఁడు తేరు తేరు నలిఁ దాఁకినయ
ప్పరుసందన మేమి చెప్పను, బోరి మిణుఁగురు లెగసెఁ గైదువులపొడి రాలన్.

భారతము, ఆదిపర్వమున.—

క. పీఠం బగునరుఁ డేనుఁగు, పారశరావళుల నడుమ వారింపంగా
నేరక రయ ముడిగి మహా,శూరుఁడు రాధేయుఁ డింద్రజునకిట్లనియెన్. 287

భారతము, ఆదిపర్వమున.—

చ. నుతజలపూరితంబు లగునూతులు నూఱిటికన్న సూనృత
వ్రత యొకబావి మేలు మఱి బావులు నూఱిటికన్న నొక్కస
త్క్రతు వదిమేలు సత్క్రతుశతంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొకసూనృతవాక్యము మేలు చూడఁగన్. 288

ఎక్కటియతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ 72).—

క. ధరజఞ లనునీరెండక్షరములు విన్నయది లేను శబ్దము మొదలన్
వరుజల లనెడియొద్దక్కరములు తమతమకె చెల్లుఁ గమలాధీశా! 289

అనంతచ్ఛందమున (1.118).—

క. ధర నెక్కటివళ్లై చను, లరుణఙఞలు వనిల్పఁ దొలఁగక యౌకున్
సరిలే యని విశ్రమవేళ రమాధిప! రెండునుం గలసి వర్తిల్లున్. 290

తా. మకారమునకు ముకారమున్ను, రేఫకు రేఫయున్ను, వకారమునకు వకార
మున్ను, లకారమునకు లకారళకారమున్ను ఐకు ఐకారాన్ను యతిగా నుండునట్లు
చెప్పిన నెక్కటియతి యగును.

వ. వీనికిఁ బ్రయోగములు సముద్రతరంగములవలెఁ బ్రబంధాదులయందుగలవు గనుక 291
ఇటవ్రాయ లేదు.

ముయతి.

అనంతచ్ఛందంబున (1-87) —

గీ. క్షితి ముకారరూపస్వరయతులు పరఁగు, ముగ్యజుస్సామవినుతుండు కృష్ణుఁడనఁగ
వృష్ణికులజుండు కరుణాసమృద్ధుఁ డనఁగ, [1]హేమచేలుండు దేవతాముపభుఁ డనఁగ.

తా. స్వరములలోని ముకారమునకు హల్లులతోఁ గూడినముకార మగువట్రువ
ముడికిని, ఇకార రూప మైనక్రారవడికిని, రేఫ చెప్పితే అది ముయతి యగును.

లక్ష్యము.—

క. క్షితి ధనదుమించుకలిమియు, ముతురాజును మించురూపరేఖావిభవో
న్నతి రంగపతికిఁ జెల్లును, గృతిళతముల కతఁడె కర్త శ్రీకరుఁ డగుటఁ. 298

అథర్వణభారతమున.—

శా. తృష్ణాతంతునిబద్ధబుద్ధు లగురాధేయాదులుఁ గూడి శ్రీ
కృష్ణుం గేవలమర్త్యగాఁ దలఁచి మర్ధింపంగ నుత్సాహన
ర్షిష్ణుం డయ్యె సుయోధనుం డకట! ధాత్రీనాథ! యూహింపుమా
యుష్ణీసంబునఁ గట్టవచ్చునె మదవ్యాధోగ్రశుండాలముఁ. 293

వరాహపురాణమున.—

క. కావున మీరు రచించిన, శ్రీవారాహంబు మంచికృతి నాపేరఁ
గావింపుఁ డనుచు సుముఖుం, డై వీడెముఁ గప్పురంబు నర్పించుటయుఁ. 295

మనుచరిత్రమున.—

సీ. ప్రతిఘటించుచిగుళ్ళపై నెత్తివారిన, రీతి నున్నవి వీనిమృదుపదములు... 296
వ. అని యిట్లు బహుప్రబంధములయందుఁ జెప్పఁబడి యున్నదిగానఁ దెలియనది. 257

ప్రాకృతాదేశయతి.

నన్నయభట్టు లక్షణసారంబున.—

గీ. తొలుతఁ బ్రాకృతసూత్రంబువలన జ్ఞాకు, నార్ణ మూదేశముగ వచ్చి యేయమరుకతనఁ
బ్రాకృతాదేశసరసవిరామ మైత, నర్చుఁ గృగుల శకుండు సుజ్ఞాని యనఁగ. 298

---

1 హేమపీతాంబరుఁడు దేవవృషభుఁ డనఁగ.

అనంతచ్ఛందమున(1-[illegible]) —

గీ. యజ్ఞమునను జన్న మాజ్ఞప్తి [illegible] సంజ్ఞ కరయ సన్న
విన్నపంబు వెండి విజ్ఞాపనమనను, జ్ఞానదద్భవంబు నా ధరిత్రి. 299

తా. జ్ఞాను దద్భవపదముగా నకారము వచ్చునుగనుక వారెంటికి యతి చెప్పితే అది యాదేశయతి యనఁబడును.

లక్ష్యము, వరాహపురాణమున.—

మ. ...నాహూర్తినంరదనమే లాత్మఁ దలంచి దేవరకు విజ్ఞాపింప నేనచ్చితిన్. 300

పాపులూరు మల్లన గణితమున.—

ఉ. ...సత్యభారతి,జ్ఞానులు పద్మగర్భవదనంబులు నాలుగు... 301

ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసమున.—

సీ. తావకనగజలస్నాతపాపహరాయ నతిమాత్రసాధన జ్ఞాయదాయ... 302

వ. అని వున్నదిగనుక తెలియునది. 303

పోలికయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 73).—

క. పోలుగ్ పుఫుబుభులకు మూ, పోలికవడి శీలముల్లమున కెన యనఁగా
శీలం బుల్లం బనఁగా, భూలోకం బమరలోకమున కెన యనఁగన్. 304

తా. శీలము, శీలంబు; లోకము, లోకంబు; చిత్తము, చిత్తంబు; కరము, కరంబు; అని రెండువిధములుగా పలుకఁబడిన ముకారము తుదనుండేశబ్దములకు పుఫుబుభులు యతి చెప్పనచ్చును.

లక్ష్యము.—

క. ఆనందరంగనరపతి, భూనుతగుణశాలి లోకమున నతనికి సా
టైనదొర లేఁడు కావునఁ, బూనిక నీక రాయపట్టమున కర్హుఁ డగున్. 305

భారతము, శాంతపర్వమున.—

క. దారుణకల్పాంతమరు, త్ప్రేరితహవ్యవహశిఖలపె ల్లిది యన బృం
దారకమునిబృందస్తుతి, తోరనఁగా నగ్నిమూర్తములతో నెగసెన్. 306

వ. అని బహుప్రబంధాదుల విస్తరించి చెప్పియుండుటచేత నుదాహరణములు మెండుగ నిట వ్రాయలేదు. 307

అభేదయతి.

భీమనచ్ఛందమున (సంజ్ఞ 66).—

ఉ. మానుగ విశ్రమాక్షరసమన్వితమై స్వర మాదినన్ దదీ
య్యానుగణాక్షరంబె కొన్నియైనను జెప్పఁగవచ్చు నిక్రియన్

భానుసహస్ర భాసి వృషభాధిపుఁ డన్నటు లరయుక్తమై
భూనినకో నఖండయతి పొల్పగు నాదికవి ప్రణీత మై. 308

తా. వాల్లుగా నిల్చియున్న ద్రవ్యమాక్షరమందు స్వరము కూడియున్నను నాయక్షరమునే యతిగాఁ జెప్పినట్లే తే అది యఖండయతి యనఁబడును.

లక్ష్యము.—

క. ఆనందరంగనృపతి జ్ఞానానందతసేయునొక్క-నాఁటిసెలవు పా
చ్చానగరున నెలకట్టఁడ, మానుగ లెక్కింపఁ దుల్య మంచుయు పేర్కొఁ. 309

భారతము, అశ్వమేధపర్వమున.—

క. నీవును దల్లులు బంధుజ, నావళి పురజనులు హస్తినాపురమునకున్
రాఁబలయు ధర్మజుని సం, భావనయున్ బడయు డెసఁగుఁ బరమసుఖంబున్. 310

భారతము, ద్రోణపర్వమున.—

ఉ. తేరులయొప్పు మోటువడఁ దేకువ దప్పి పదాతికోటి ను
గ్గై రుధిరవ్రతులో మునుఁగఁ గ్రమ్మినయేనుఁగుపిండు వక్షముల్
ఘోరముగాఁగ...
311

భారతము, ఆదిపర్వమున.—

క. నావచనమున నపత్యము, గావించుఁ గుంతి నీకుఁ గడు నెయ్యముతో
నీ వడిగినయీయర్థము, సూవె మనంబునను దలఁచుచుండుదు నేనున్. 312

భారతము, ఉద్యోగపర్వమున.—

క. తనుతండ్రి భంగి నీకును, సముచితముగ భక్తిఁ జేసి సజ్జనుతమా
ర్గమునఁ జరింపంగా విను,లసుతీ నీకొడుకు నట్లు లరయంగ నగున్. 313

అష్టమహిషీకల్యాణమున —

ద్వి. ఉన్నాఁడు తడవుగా నున్నాఁడతండు, మన్నాఁడు మమ్ముఁ జెమ్మన్నాఁడటన్న.
ఏ. ఋషిపర్యాయమున ఆచ్చు కద్దని పూర్వకవిప్రయోగముగలదు. 315

రంగనాథరామాయణమున.—

ద్వి. ఎక్కడ గురుఁడని యెఱుఁగనినీకు, నక్కటా! గురుఁడు విశ్వామిత్రుఁడయ్యె.

అల్లసాని పెద్దన హరికథాసారమున.—

క. శతకోపయతికి ఖిలతరు,కుఠారరూపమతికి శతగురుమతవ్యాత్మ-
ర్తనిరతికిఁ జతురాగమ,పఠనాయత్తనియతకి యజపాధికభృతికిన్. 317

భాస్కరరామాయణమున.—

క. రమణీయరత్నములరుచి, నమరెడునది పంక్తికంఠునగరు నృపాలో
త్తమ! ఇది దశయోజనవృ, త్తము వింశతియోజనాయతమునై యొప్పున్. 318

వ. దీనిని గొంద తాదేశయతికి ఉదాహరణమంచుము. అది కాను. 319

భాస్కరరామాయణమున.—

ఉ. అన్నవు తండ్రియట్లు వసు మంతియగా దటుమోద రాజ జే
మన్నను లెస్సయాను మణిమండనముఖ్యము లైనకానుకల్
మున్నుగ సీత నిచ్చి జనలోకపతిత్ గని సంధిసేయుమీ
సన్నపుఁ గార్యము ల్వాలము సంధియొ మే లటుగాక తక్కినత్. 320

పారిజాతాపహరణమున.—

చ. వనిత యొకర్తు మూకొనిని గవాక్షతలంబున నిల్చి యుండుటత్
గనుఁగొనఁ బోయి... 321

రాఘవపాండవీయమున.—

గీ. గళితచారికుంజరశతాంగముల ధరిత్రిఁ, గప్పుచు యశ్వామనోరథగతిఁ జరించె
నవనిజారూఢమదవారణక్రియలకు, నిలువలేక పార్థబలయోధులు తొలంగె. 322

వ. అని యిట్లనేక ప్రబంధములయందు విస్తారముగా నుదాహరణ యోగ్యముగా లక్షణ
కవులైన మహాత్ములు చెప్పియున్నారు గనుక ఇది జాడయని తెలిసి యతుల నిలు
పునది. 323

ప్రాదియతులు.

భీమనచ్ఛందమున (సంజ్ఞ. 67).—

క. ప్రపరాపసమనుసుప్ర,త్యపినిర్దురధిన్యపాభ్యుదాజ్ఞ్యత్యవప
ర్యుపసర్గవింశతికివ,ళ్లు పరస్పరవర్ణయుక్తి నుభయముఁ జెల్లుత్. 324

తా. ప్ర, పర, అప, సం, అను, సు, ప్రతి, ఆపి, నిః, దుః, అధి, ని, ఉప, అభి, ఉత్, జ్, ని, అతి, అవ, పరి, ఆని ఇరువదివిధముల యుపసర్గములు కలవు, వీనికి స్వరము లున్నచో నచ్చులకును, వాల్లులకును యతిచెల్లుననుట. ఇందొక్కొక్కదానికిఁ బ్రత్యేకముగాఁ బూర్వకవిప్రయోగములు వ్రాయుచున్నాఁడను.

1. 'ప్ర' అను నుపసర్గయందలి యచ్చుకు ఉత్తరహరివంశమున.—

శా. ప్రారంభం బగుశక్తి కుట్మలితహస్తాంభోజ యై యిట్లనున్. 325

హల్లుకు పాండురంగమాహాత్మ్యమున.—

శా. ప్రారంభించిన వేదపాఠములకున్ బ్రత్యూహమా నంచు నో... 326

2. 'పర' అను నుపసర్గయందలి యచ్చుకు శ్రీరంగమాహాత్మ్యమున.—

క. పరమ మిది యొకరహస్యం, బరవింపజ' విను మత్పరాయుఁ డై యిందున్
దురితములు పెకొనర్చియు, నరుగరు పటుఘోరనారకాఘోగతులన్. 327

హాల్లుకు భారతము, ద్రోణపర్వమున.—

చ. అమరనదీతనూజు సమరావనిఁ గోల్పడి నాదుయోధవ
ర్గము మటి యెవ్వరిఁ గొని పరాక్రమశర్దమపాండుపుత్త్రి సై
న్యములను మార్కొనం గడఁగె నక్కట! కారవు లేమి సేసిరో... 328

3. 'అప' అను నుపసర్గయందలి యచ్చుకు భారతము, ఆనుశాసనీకపర్వ
మున.—

క. నాయంగమ్ముల నెల్లఁ, బాయస మతిభక్తిఁ బూసి పాదతలమునఁ
బూయవు కావునఁ గలుగు న, పాయం బరకాల నీకు నవిలంఘ్యం బై. 329

హాల్లుకు భారతము, ఆదిపర్వమున.—

క. భారతవంశాచార్యుఁడు, భారద్వాజుండు నా కపాయము సేసెఁ
ఘోరాజి నతనినోర్చు న, పారపరాక్రమునిఁ బుత్త్రిఁ బడయుఁగవలయుఁ. 330

4. 'సం' అనునుపసర్గయందలియచ్చుకు భారతము, ఆనుశాసనీకపర్వమున.—

చ. అమరఁగ రాజధర్మము సమాశ్రయ మై నడపుఁ ద్రివర్గముఁ... 331

హాల్లుకు భాగతము, ఆదిపర్వమున.—

క. చల్లని దక్షిణమారుత, మల్లన వీతెంచి తగిలె నాలలనాధ
మ్మిల్లకుసుమాంగరాగస, మల్లసితసుగంధి యగుచు మునివరుమోదఁ. 332

5. 'అను' అను నుపసర్గయందలి యచ్చుకు భారతము, ఆదిపర్వమున.—

క. నయమును ధర్మము గలయ, న్వయమున జనియించినాఁడ నక్కట ధర్మ
క్రియ యెఱుఁగంగావలయును, భయలోక విరుద్ధ మైన పదమేమిటికిఁ. 333

హాల్లుకు బ్రహ్మాండపురాణమున.—

సీ. నృపవరాగ్రణి విను మిఁక మోదఁ బాణికాన్వయమున సారసనాభుఁ డుదయ
మంది దుష్టాత్ముల నణఁచు... 334

6. 'సు' అను నుపసర్గయందలి యచ్చుకు భారతము, ఆరణ్యపరమున.—

చ. వదనభుజోరుపాదయుగవర్ణచతుష్టయముఁ యుగాదియుం
దొదవ సృజించు బుగ్యజుస్సూక్తులు సామ మథర్వణంబునఁ. 335

హాల్లుకు భారతము, ఆరణ్యపర్వమున.—

ఉ. కప్పినయాదురాగ్రహము గర్వము మించుకొనంగ నాకు ముఁ
జొప్పడియెఁ సుధాసదృశసూక్తులఁ దేర్చితి వీవ యచ్యుతా
యిప్పుడు... 336

7. 'ప్రతి'అను నుపసర్గయందలి యచ్చుకు భీమన నృసింహపురాణమున.—

సీ. గీ. ఉల్లసిల్లుచు మేలిమి యొప్పునప్పు, డబ్జగర్భునిమోలిఁ బ్రత్యక్షమయ్యె. 337

హల్లుకు భారతము, ఆరణ్యపర్వమున.—

క. దక్షమఖక్షయకరు నిట,లాక్షజహుతవహనభక్షితౌనంగ విరూ
పాక్షు మహోత్క్షధ్వజుఁ బ్రత్యక్షముగాఁ జేసికొనియెఁ దపములపేర్మి క. 338

8. 'అపి' అనునుపసర్గయందలి యచ్చుకు పెద్దిరాజు హరికథాసుధా రసమున.—

క. శయధృతఫణివలయ భవాన్వయ విహితవిశుద్ధసంవిదాత్మక మాయా
మయ నానావిధలీలో,దయ సదయకటాక్ష శైలతనయాధ్యక్షా. 339

హల్లుకు నాచనసోమని హ(రి)రపిలాసమున.—

క. జయవిజయవినుత జన్యాన్వయ దూరానందరూప భాసుర దత్తా
భయ హరిహయముఖనిర్జర, నయనన్నక్షత్రయూథ నళినీనాథా! 340

9. 'నిః' అను నుపసర్గయందలి యచ్చుకు రాజశేఖరచరిత్రమున.—

ఉ. సాహసికాగ్రగామి నృపసత్తమఁ డట్లు తదీయఘోరమా
యాహిమికల్ హరింపుచు నిరంకుశవిక్రమకేళిఁ జూప ను
ల్లాహమునఁ దక్కి యాత్మపురిచక్కటి నొప్పెడు నొక్కకాళికా
గేహమునఁ జొచ్చి తద్దనుజకీటము పాటిలుభీతిపెంపునన్. 341

హల్లుకు శ్రీనాథుని నందనచరిత్రమున.—

సీ. రామానుజుండు నిరంతరము పదాబ్జవేల నూ టెనమండ్రు వెలఁదు లతని... 342

10. 'దుః' అను నుపసర్గయందలి యచ్చుకు శ్రీరంగమాహాత్మ్యమున.—

ఉ. అంత నిరంతరంబును దురంతసమున్నతిమంత మయ్యె హే
మంత ముదారవిస్ఫురితమంజులమౌక్తికజాలఝుల్లరీ
కాంతలసత్తుషారకరకాపరిగుంఫితభిల్లభీరుసీ
మంతము దుర్దమశ్రమవిమర్దితపద్మనవాంత మెంతయున్. 343

హల్లుకు భీమన హరవిలాసమున.—

క. ఎంతయును దుస్తరంబు దు,రంతరసంసారవారిరాశి యది వెస
గంతుగొను మానవుం డొక,యింత శివస్మరణచేసి యేచిన భక్తిన్. 344

11. 'అధి' అను నుపసర్గయందలి యచ్చుకు.—

సీ. అగ్రజుచేత నధ్యాత్మరామాయణం బొకపరి విన జనులకును గలుగు... 345

హాల్లుకు భీమన హారవిలాసమున.—

క. భువిలో మిత్రుం డగువాఁ, డవిరతమును వేఱులేక యాత్మీయమహో
త్సవముఖకృత్యంబుల నధ్యవసాయం బెఱుకపఱుపఁ దగు సంప్రీతిక. 846

12. 'ని' అను నుపసర్గయందలి యచ్చుకు సునందనోపాఖ్యానమున.—

క. భూతలపతి మదిలోపల, నితమూఁ బాలించి యస్మొయిక విప్రగురు
వ్రాతముల ధనములంతయు, నాతతదుర్మతి హరించి యలమట నిడియెక. 847

హాల్లుకు సునందనోపాఖ్యానమున.—

గీ. నిఖిలజనములు గనుఁగొన నిబలంబు. 848

13. 'ఉప' అను నుపసర్గయందలి యచ్చుకు జైమినిభారతమున.—

ఉ. అట్టిన వింటినారి బిగియం దగిలించి వికోధిమోమూఁ గ
ట్టివహించుకన్నుల నిరీక్షణ మొప్పుగఁ జెచ్చి వేఁటకాఁ
డిట్టియఁబోలె నవ్వుచు నుపేంద్రుని ముందటఁబెట్టి వీఁడుగో
గుట్టిపుదొంగ వచ్చె సమకొన్నప్రతిజ్ఞవహించె నావుడుక. 849

హాల్లుకు దశకుమారచరిత్రమున.—

ఉ. ఆమగధేశమాళవధరాధిపు లెక్కటిఁబోరి రాజిలోఁ
గామఁడు శంబరుండు శశిఖండధరుండు గజానుకేంద్రుఁడుక
రామఁడు రావణుండు సురరాజతనూజుఁడు సింధునాథుఁడుక
భీముఁడు దుస్ససేనుఁడు నుపేంద్రుఁడు కంసుఁడు బోరునాకృతిక. 850

మఱియు, అల్లసానిపెద్దన.—

గీ. అఖిలపారిజాంఛీకాశ్రయపర్ణశా,లోపకంఠమునకు లోకకర్త
చేర నేఁగి యచట వారువంబును డిగ్గి, యధివసించి యుండునట్టియెడను. 851

14. 'అభి' అను నుపసర్గయందలి యచ్చుకు భాస్కరుఁడు నందనోపా
ఖ్యానమున.—

గీ. ఇప్పు డేనుదలఁచినయభీష్ట మెల్లఁ, జేకుర నొనర్చి నివు రక్షింపవయ్య. 852

హాల్లుకు విజయసేనమున.—

ఉ. అల్లనఁ దొండ మెత్తి శివు నాదలయేటిజలంబుఁ బుచ్చి సం
ఫుల్లతఁ బాదపీఠమున పొంతనయన్నసవాస్రనేత్రుపైఁ

జల్లి శివార్చనాకమలసంహతిఁ బ్రోక్షణ సేయునట్లు శో
భిల్లు గజాననుండు మదభీప్సితసిద్ధికరుండు గావుతక్. 353

15. 'ఉత్' అను నుపసర్గయందలి యచ్చుకు మనుచరిత్రమున.—

క. కాంచి తదీయవిచిత్రో,దంచితసౌభాగ్యమహిమ కచ్చెరువడి యు
క్కాంచనగర్భాన్వయపుణి, యించుక దరియంగ నచటి కేఁగెదువేళక్. 354

హాల్లుకు భారతము, ఆరణ్యపర్వమున.—

చ. పటువిశిఖంబులం ద్రిదశపాలతనూజుఁడు పంది నేసెఁ దా
నటు పరమేశ్వరుండును రయంబున దానికి మున్నె యేసె నొ
క్కటపడియొక్క హరార్జునుల ఘోరశరంబులఁ పందిపైఁ గుభృ
త్తటముపయిక్క వడిం బడునుదగ్రమహోరగులట్ల మోయుచుక్క. 355

16. 'ఆజ్' అను నుపసర్గయందలి యచ్చుకు అల్లసాని పెద్దన హరికథా
సారమున,—

క. బాలరసాలకిసాలమఁ, గ్రోలుచుఁ బలికెడిపికం బకో యనఁ జాలా
బాలిపడియాన యతిమధు,రాలాపము లనియె నాదరణమున వినఁగక్. 356

హాల్లుకు నాచనసోమన హరి(రి)విలాసమున.—

క. మానితిలక! సజ్జనసం,తానమహీరుహ! భవత్సుధాలాపము నా
వీనులకు విందొనర్చెక్క, మేనుగఁ గలతాపమణఁచె మృషగాదు సుమీ. 357

17. 'వి' అను నుపసర్గయందలి యచ్చుకు మనుచరిత్రమున.—

మ. అతఁ డావాతపరంపరాపరిమళవ్యాపారలీలక్. 358

హాల్లుకు భారతము, సభాపర్వమున.—

క. ఉపగతశుద్ధులు పాప,వ్యపగతబుద్ధులు వినీతవఁతు లసమలక్క
సుపరీక్ష నియోగించి తె, నిపుణుల నర్జునాదినృపకార్యములక్. 359

18. 'అతి' అను నుపసర్గయందలి యచ్చుకు భారతమున.—

చ. ఇనసమతేజు లై ధరణి నెన్న నధర్మపథంబుచక్కఁ ద్రొ
క్కనిభరతాదిరాజుల జగన్నుతవంశమునందుఁ బుట్టి యు
త్యనఘచరిత్ర! యిట్లు తగునయ్య! యధర్మము సేయ నీ వెఱుం
గనినృపధర్మముల్గలవె కౌరవపుంగవ. గౌరవస్థితిక్. 360

హాల్లుకు బ్రహ్మాండపురాణమున.—

మ. సమదేభాళి తలంకి పైకురికినఁ శంకించి భూపాలుఁ డా
లముఁ గన్నఁ గని దాని శూద్రకుఁడు లీలఁ ద్రుంచె నే నప్పు డ
త్యమితోద్యత్పరిసర్పి పై కుసుమగంధఘ్రాణలుబ్ధభ్రమ
ద్భ్రమరభ్రాజితపాటలీవిటపమధ్యస్థుండపై చూచితిఁ. 361

19. 'అవ'అను నుపసర్గయందలి యచ్చుకు భీమన నృసింహపురాణమున.—

సీ. నరనాథ! యతని దానమ్ములచేత నవాప్తకామము లగానియగ్రజన్మ(లు). 362

హాల్లుకు రంగనాథుఁడు మిశ్రవిందాపరిణయమున.—

సీ. వనమాలి గొల్చినజనములం దెన్న నవాప్తకాములు గానివారు లేరు. 363

20. 'పరి' అను నుపసర్గయందలి యచ్చుకు రుక్మాంగదచరిత్రమున.—

ఉ. ఆయెడ దేవదీప్త లఖిలావనిభాగము లావరింప నా
రాయణపాదపంకజపరాయణుఁ డంబుజగర్భనూనుఁ డా
మ్నాయవిహారదుండు మునినాయకమౌళివిభూషణంబు ప
ర్యాయపితామహుండు హృదయంబున నంతకుఁ జూడు వేడుకన్. 364

హాల్లుక ధ్రువచరిత్రమున.—

సీ. రాజులకును విపర్యాసబుద్ధి జనింప నాసీమప్రజకెల్ల హానిగాదె? 365

తా. ఇట్లు ప్రాదియతుల కనేకప్రబంధముల నుదాహరణములు గలవు. గ్రంథ విస్తరభీతిచే నిటు సూచనగా వ్రాయఁబడినవి. ఇట యతి ప్రాసలక్షణలక్ష్యప్రకరణం బంతయు విశదంబు కావించినాఁడ. ఇఁక సంధివిభక్తిసమాసగతులవింతలను వృత్త రత్నాకరప్రకరణంబును విస్తరించెద.

ఆశ్వాసాంతము.


చ. ధృతమహిభార! భారవిసదృక్ష్మవిరాజసమాజసన్ను తా
ద్భుతగుణవార! వారణరిపుప్రతిమానపరాక్రమారిప
ర్వతసుళతార! తారకనరాశనశాసనసన్నిభోజ్జ్వలా
మితభుజసార! సారతరమేరుధరాధరధీర ధీరతా!. 366

పంచ. త్వరాసదృగ్విధీయమానదానతోయశోషితాం
బురాశివర్ధనాతికృత్పరిభూతకీర్తిమండల
స్ఫురత్సుధామయూఖవైరిభూమిభృచ్ఛిరోల్లస
త్కిరీటరత్నరాజికాంతిదీపితాంఘ్రిపంకజా! 367

మాలిని. విమలజలధికన్యా విస్ఫుటాగారధన్యా
శమితసుజనదైన్యా సర్వరాజన్యమాన్యా
సమధికతరపుణ్యా సత్యభాషానుగుణ్యా
నమదహితశరణ్యా వందనంబాగ్రగణ్యా! 368

గద్యము. ఇది శ్రీమదుమామహేశ్వర కరుణాకటాక్షలబ్ధసాహితీవిభవ ధర్మవేచ్ఛ కులజలధికుముదమిత్ర శ్రీవత్సగోత్రపవిత్ర వేంకటకృష్ణార్యపుత్ర విద్వజ్జన మిత్ర కుకవిజనతాలవిత్రి యార్వేలకమ్మనియోగికులీనలక్షణకవి కస్తూరిరంగనామ ధేయప్రణీతం బైన యానందరంగచ్ఛందం బను లక్షణచూడామణియందుఁ ధృతీ యాశ్వాసము.

చతుర్థాశ్వాసము.



లలనావాణీరమ
ణీలసితకటాక్షవదనవిరేజ సుహృ
జ్జాలసురసాల కీర్తివి
శాలా! యినందరంగ! సదయాపాంగా! 1

గీ. అవధరింపుము విపేర నంకితముగ, సకలలక్షణగ్రంథవిస్తారసార
పటిమ లన్నియు నొకటిగా ఘటనపఱచి, లక్షణగ్రంథ మొనరింతు రంగనృపతి.

క. వరసాహితి చెప్పినవే,మఱి సంధివిభక్తులును సమాసపువింతల్
పరికింపవలయుఁ గావున, ధర నేనవి కొన్ని తెలివెదఁ రంగనృపా! 3

వ. సాహిత్యంబు రచియించునెడఁ బ్రాబంధికు లగుమహాకవీంద్రులు తమతమలాక్షణిక సామర్థ్యంబు విశదం బగుటకుఁ బై యపూర్వంబు లైనసంధిభేదంబులు, నచ్చెరువై నవిభక్తిరీతులు, నరుదైనసమాససంగతులు వివరించియున్న వార కావున నే నదిపరిశోధించి తత్కవి సార్వభౌమవిరచితాంధ్రప్రబంధంబులం గలపద్యంబులు లక్ష్యంబులుగాను భవదీయనామధేయాంకితంబు లైనపద్యంబులు లక్షణంబులుగా జతగూర్చి యద్దంబులోన నేనుంగును గనుంగొనిపించినతెఱంగున సుకవులు ప్రయాసంబెటింగి పాంగఁ గుకవు లసూయచే నంతరంగంబునం గ్రుంగ భవదీయసన్నిధ యావిశేషంబునఁ బురాతనకవినాయకపూర్ణానుగ్రహాబలంబున, నుమామహేశ్వరసాంద్రప్రసాదవైభవంబున వివరించెద నాకర్ణింపుము. 4

*అనంతచ్ఛందంబునఁ:—

గీ. నుఱులురులు బొల్లు లగును దెనుంగుసంధి
హేమ మది పదార్థమ్మె; నల్లోములతఁడు
బ్రహ్మ; హరిఁ గొల్చియున్నవా ర్వరమమునులు
కోటిలో నొప్పు సతికిఁ గన్గొనలనంగ. 5

---

*ఈపద్యము అనంతచ్ఛందస్సులో లేదు; కొన్నిప్రతులలో ఇది ఎందరిదో చెప్పలేదు.

తా. పదాలు+వన్నె=పదార్వన్నె; నలు+మోములు=నల్మోములు; వారు+పరమమునులు=వార్పరమమునులు; కను+గొనలు=కన్గొనలు; పలు+మాఱు=పల్మాఱు. అని యిట్లు నకార రకార లుకారము లంతమందుఁగ తెనుఁగుశబ్దములు సమాససంధిచేత ద్విత్వములుగూడ నగును.

క. తెల్లంబుగను నకారపుఁ, బొల్లులకు న్నచ్చుసంధి పొసఁగుఁ గవులకున్
గొల్లలుగ రంగధరణీ,వల్లభుఁ డిచ్చు న్నపారవస్తువు లనినన్. 6

తా. నకారపొల్లువెనుక నచ్చులయినయకారాదు లుండిన సంధి పొసఁగును.

లక్ష్యము భారతము, ఆదిపర్వమున:—

మ. అనిలం బాపురిపౌరచిత్తముల కత్యానంద మొందంగనం
దిని యన్నేటితరంగలం బెనఁగుచున్ దివ్యద్రుమాకీర్ణనం
దనసందోహము దూఱుచున్ వికచ కేతక్యాదినానాలతాం
తనవామోదము నొందుచు న్నెగయు నిత్యంబున్ గరం బిష్టమై. 7

మఱియు భారతము, ఆరణ్యపర్వమున.—

చ. వరదుఁడు పార్థశౌర్యవిభవంబున కాతనిధైర్యశక్తికి
న్నరుదుగ మెచ్చి సన్నిహితుఁ డయ్యె జటామకుటేందురేఖయున్
గరమున శూలమున్ గరళకాలగళంబు బృహద్గజాజినాం
బరముఁ దృతీయలోచనముఁ బన్నగహారము లొప్పుచుండఁగన్. 8

భారతము, ఆదిపర్వమున.—

మత్త. మానితం బగునాతపోమహిమం ద్రిలోకపరాభవం
బేను జేయఁగఁ బూని చేసితి నిట్టి దొక్కప్రతిజ్ఞ మున్
దీని నెట్టులు గ్రమ్మఱింతు మదీయభాషణ మెన్నఁడు
న్నేని మోఘము గాదు దిగ్ధరణీంద్రభాను లెఱుంగఁగాన్. 9

పారిజాతాపహరణమున:—

క. వచ్చినమునిపతి కెదురుగ, వచ్చి నమస్కృతు లొనర్చి వనితయుఁ దాను
న్నొచ్చెంబు లేనిభక్తి వి,యచ్చరరిపుభేది సల్పె నాతిథ్యంబున్. 10

వ. అని యున్నది గనుకఁ దెలియఁదగినది. 11

గీ. పొల్లుతోఁగూడ సంధిగా నచ్చుపొసఁగు, నెలమి నానందరంగరాయేంద్రుతోడ
నహితు లేలొక్కొ యీరీతి నలుకొనర్చి, వనముల వసించుచున్న వారనుచుఁ బలుక.

తా. ఏల+ఒక్కొ=ఏలొక్కొ; అలుక+ఒనర్చి=అలుకొనర్చి. అని పొల్లులైన కకారాద్యక్షరములతో నచ్చు లైనస్వరము లిముడ సంధి గూర్పవచ్చును.

లక్ష్యము భారతము, ద్రోణపర్వమున.—

మ. వెర వేసంపదఁ గోరి గాండివగుణావిర్భూతబాణాళికి
క్లేరయై వచ్చుట యిమ్మహీపతి కితం డేలొక్కొ యత్యంతని
ష్ఠురశౌర్యోన్నతి నిన్నుఁ దాఁకఁదలఁపఁ జోద్యంబు వీఁడగ్గనై
దొరకో లక్ష్మన! నీచుతోంటిసుకృతస్తోమంబుకల్మి 13

భారతము, విరాటపర్వమున.—

క. జన్నములు సేయుఁనెడఁ బ, క్వాన్నంబులు గుడుచుచుండు మధిపతి నిన్నుఁ
జన్నయవిడిచె రణముతఱి, 1మిన్నక కినుకుడిగి పొమ్ము మిగ్గహమనకుఁ. 14

వ. అని యున్నదిగనుకఁ దెలియునది. 15

గీ. క్రియలతుదిరేఫ పొల్లగుఁ గృతులయంగు, మదిఁ దలంతు ర్విపక్షభూమండలేంద్ర
లహరహము భవదీయశౌర్యాతిశయము, శ్రీవజారత రంగధాత్రీతలేంద్ర! 16

. తా. ఏతురు, ఒప్పుగురు, తునుముచురు, చూతురు, ఖండింతురు అనుని మొద
లగు బుకారాంతశబ్దములరేఫ పొల్లుగాఁగూడ నుండవచ్చును.

లక్ష్యము భారతము, శాంతిపర్వమున.—

మ. పరిహాసంబునఁ దేలి భృత్యులయెడఁ బ్రహ్లాదముం జెందు భూ
వరునాజ్ఞాంజన రేఁగిమెచ్చురు పనిఁ వంచింతు రెగ్గాడఁ జో
త్తురు కాతూహలవేష భూషణములఁ దుల్యత్వముం జెఁది యే
తురు వా రెల్లపదంబు వేఁడుచురు సింతుర్ భూమి మాఱొడ్డుచుఁ. 17

భారతమున:—

క. అప్పరసునఁ జెనఁగినరిపు, లిప్పుడు భారతరణోర్వి కెర యై పలువుర్
కుప్పలు గొనఁబడి రనికిఁ, దప్పినవాఁ డొకఁడొకండు ధర నింతంతఁ. 18

వ. అని యున్నదిగనుక జూడ దెలియునది. 19

గీ. క్రియ విభక్త్యవ్యయములు సంస్కృతములు గను
జెనుఁగునందుండు శ్రీరంగ ధీవరాయ
భూపచంద్రాయ 'తుభ్యన్న మో' యటంచు
నహితు లేప్రొద్దు మ్రొక్కుచు రనుచుఁ బలుకు. 20

తా. క్రియలుగనుండునవియు, విభక్తిరూపములుగ నుండునవియు, నవ్యయములుగ నుండునవియు నగుసంస్కృతశబ్దములు తెనుఁగున నొకొక్కదిక్కున నను కరణమునందుఁ బ్రయోగింపవచ్చును.

---

1 మిన్నకుడిగి మగుడిపొమ్మో.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

ఉ. శ్రీయన గౌరినాఁ బరగు చెల్వాలయుల్లమ పల్లవింప భ
ద్రాయితమూ ర్తియై హరిహరం బగు రూపముఁదాల్చి 'విష్ణు రూ
పాయ నమశ్శివాయ' యనిపల్కెడుభక్తజనంబు వైదిక
ధ్యాయిత కిచ్చ మెచ్చుపరతత్త్వము గొల్చెద నిష్టసిద్ధికిన్. 21

శృంగారనైషధమున.—

మ. కమలేందీవరషండమండితలసత్కాసారసేవారతిన్
గమికర్మీకృతసైకనివృతుఁడనై కంటిన్ విదర్భంబునన్
రమణిన్ బల్లవపాణిఁ బద్మనయనన్ రాకేందుబింబాననన్
సమపీనస్తని నస్తినాస్తివిచికిత్సాహేతు ధాతోదరిన్. 22

ఆముక్తమాల్యదయందు.—

శా. అగ్ధావాగ్విబుధం బహోపచనకవ్యాహార'మాహావచ
స్సిద్ధమ్మాఃకృతతాంగతఃకలిరితి శ్రీసూక్తివిద్యాధరం
బిద్ధాదత్య మగాల్లయం హి కుధియా మిత్థం వదత్కన్నర
మద్ధీరాగ్రణిగెల్పటుత్సవమునం దయ్యెన్న భంబంతయున్. 23

రుక్మాంగదచరిత్రమున.—

సీ. అంబుజభవసురేంద్రార్చితచరణాయ మరణదూరాయ నమశ్శివాయ
పద్మాప్తకోటిప్రభాదివ్యదేహాయ వఃఘహరణాయ నమశ్శివాయ
డమరుత్రికూలఖట్వకపాలహస్తాయ మధితరోషాయ నమశ్శివాయ
గగనకల్లోలినీకలితోత్తమాంగాయ మౌళిచంద్రాయ నమశ్శివాయ
తే. మధువిరోధిశరాయ నమశ్శివాయ, మౌనిసంసేవితాయ నమశ్శివాయ
మదనదర్పహరాయ నమశ్శివాయ, మంత్రరూపాయ తుభ్యన్నమశ్శివాయ. 24

మఱియును రుక్మాంగదచరిత్రమున,—

సీ. దంభోళిధరసతీ తాంబూలపేటీషు దవానబింబాధరీస్తనభరేషు... 25

వ. అని తెలియఁదగినది. 26

గీ. ఇల నుకారాంతశబ్దము లైనఁగులైన, నుత్వము విసర్గలోపమొనరు పురుషు
మేరు శ్రీరంగపతి రఘుదారి నాఫు, రూరువలె బాహుబలిమిచే మీఱు ననఁగ. 27

తా. మేరు, ఊరు, రాహు, రఘు, లఘు, ధేను, మను, తను, గురు ఈమొద
లగు నుకారాంతశబ్దములు తెనుఁగు లైనచో మేరువు, ఊరువు, రాహువు, బాహువు,
రఘువు, లఘువు, తనువు, ధేనువు, మనువు, వసువు, గురువు అనియు, 'వు'కారము
అంతమునలేకనే సంస్కృతశబ్దమువలెను చెప్పవచ్చును.

లక్ష్యము రఘుశబ్దమునకు భారతము, ఆదిపర్వమున.—

మ. రజినీనాథకు లైకభూషణుఁడ వై రాజర్షివై ధారుణీ
ప్రజలెల్లన్ బ్రజవోలె ధర్మనియతిన్ బాలింపుచుం దొంటిధ
ర్మజు నాభాగు భగీరథుం దశరథున్ మాంధాతృ రాముఁ రఘుఁ
విజయుం బోలితి సద్గుణంబుల జగద్విఖ్యాతపారిక్షితా! 28

భావుశబ్దమునకు భారతము, విరాటపర్వమున.—

గీ. నేలనాలుగుచెఱఁగుల నృపులకొలఁది,లందు నేను వర్తించితి నవనినాథ
యగ్గలించి నాయెదురఁ బావుప్పళింపఁ,గడఁగఁజాలినమల్లులఁ గానరెందు. 29

రాహుశబ్దమునకు భారతము, శల్యపర్వమున.—

క. ఊర్వీచక్రము వడఁకెను,బర్వములేకుండ రాహు భానునిఁ బట్టిక
పర్వతము లురలె ఖరులు, సర్వదిశల నరచె నభము శర్కర గురిసెన్. 30

ఊరుశబ్దమునకు భారతము, కర్ణపర్వమున.—

కా.లీలన్ గేల నమర్చి మత్తగజకేళీసుందరోల్లాస మా
భీలత్వం బలరింపఁ ద్రిప్పుఁ జదలన్ బృథ్వీస్థలిన్ వైచుమున్
గాలన్ ద్రోచు మొగంబుప్రేయు దిశ లుగ్రస్ఫూర్తి వీక్షించు మో
కాలూరుం బయిఁగ్రమ్మ నెక్కు మెడ నిక్కుం ద్రొక్కు లేచున్ నగున్. 31

మేరుశబ్దమునకు పాండురంగమాహాత్మ్యమున.—

కా.మోదన్ దారధరాధరంబుగల యామేరున్నగంజాలిత
త్తాద్యక్తుండరుచిన్ దలిర్చుఖగయూథస్వామి హేమప్రభా
ప్రాదుర్భావశుభప్రదుండు మనుచున్ రామానుజామాత్య శ్రీ
వేదాద్రీశు విదూరిమందిరు జగద్విఖ్యాతచారిత్రునిన్. 32

వ. అని యీరీతి నున్నదిగనుకఁ దెలియునది. 33

గీ. పరగునభిలాషశబ్దము భ్రమపదంబు, నొనరు స్త్రీలింగరీతి నొక్కొక్కచోట
భ్రమను సుందరు లానందరంగపటికి, వలచి రభిలాష యెట్టిదో వారికనఁగ. 34

తా. భ్రమశబ్దము, అభిలాషశబ్దము ఆకారాంతములఁగనుక నవి తెనుఁగులైన పుడు భ్రమము, అభిలాషము అని యుండవలెను. అట్లుగాక భ్రమ, యభిలాష అని స్త్రీలింగశబ్దములవలెఁ జెప్పవచ్చును.

భారతము, అనుశాసనీకపర్వమున.—

క. భ్రమచే నడ్డెవ్వనిఁ జి,త్తమునం డిడి శరణుశరణు దయఁగావుము న
న్నమితైశ్వర్య...

వ. ఆని యున్నదిగానఁ దెలియునది.

గీ. హంస లన హంసము లనంగ నమరుఁ గృతుల, నిరుదెఱఁగుల రంగనఁ దుక్కి 36
హంసమును గాంచి ధరఁ గల్గుహంస లెల్ల, మించ వెలవెలఁ బాఱెనటంచు బలుక.

తా. హంసయనియు, హంసమనియుఁ దెప్పవచ్చును.

లక్ష్యము భారతము, కర్ణపర్వమున.—

సీ. అనుటయుఁ గాక మిట్టను హంసములతోడ గతులు నూటొక్కఁటి గలవుగాన. 38

భారతము, ఆరణ్యపర్వమున.—

క. దమయంతికి నలునకు సంగమకారణదూత మైనకలహంస మనో
జ్ఞమనుష్యవాక్యముల నా, దమయంతికి హర్ష మొదవఁ దా నిట్లనియెన్. 39

భారతము, కర్ణపర్వమున.—

క. బలశాలి యైనహంసము, బిలిచితిపురుడించి పాఱి బేలతనమునన్
గలవే! యింతకుమును హం, సలతోఁ బురుడించువాయసంబులు జగతిన్. 40

వ. ఆని యున్నదిగనుకఁ దెలియునది.

గీ. కృతుల స్త్రీలింగమువలెఁ జరిప చరిత్ర, బరగు నానందరంగభూపాలుచరిత
వినవినఁగఁ జెవులకు జాలవేడ్కఁ బుట్టె, మాధవచరిత్ర యాలించు మాడ్కి ననఁగ.

తా. చరిత, చరితము, చరిత్ర, చరిత్రము అని రెండువిధములుగను చెప్పవచ్చును.

భారతము, ఆదిపర్వమున.—

గీ. ధరణిప్రజఁ గరంబు దయతోడ సర్వధర్మాభిరక్షఁ బెంచి యమలచరిత
నేలి రాజ్యవిభవ మిదియేల నని తప, శ్చరణ మునికి వనికిఁ జనియె ననఘ! 42

భారతము, ఉద్యోగపర్వమున.—

గీ. హితముఁ గర్తవ్య మెటిఁగించి తీవు నాకు, ధర్మపుత్ర్రచరిత విదితంబు సేయు
నట్లుగావున వివరింపు మఖిలకార్య, జాతమును జిత్తతాపోపశమము గాఁగ! 43

చరిత్రకు భారతము, ఆదిపర్వమున.—

చ. హిమకరుఁ దొట్టి భూరుభరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పుచు నస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై యమలసద్గుణశోభితు లైనపాండవో
త్తములచరిత్ర నాకు సతతంబు వినంగ నభీష్ట మెంతయున్. 44

వ. ఆని యున్నదిగనుకఁ జరిత చరిత్ర అనురెంటికిని లక్ష్యములు వ్రాసినాఁడను. చరితము, చరిత్రము వాడుకలోనివి గనుక వ్రాయలేదు. 45

గీ. భువిఁ దకారాంతశబ్దముల్ పురుషపరము, లైన నూఁదుచుఁ దేలుచు నలరుఁగృతుల
నమరుఁ గైటభజితువలె యశముఁ గాంచు, శ్రీవజారతరంగధాత్రీశుఁ డనఁగ. 46

తా. కైటభజిత్తు, యుధాజిత్తు, పరీక్షిత్తు, ఇంద్రజిత్తు, సత్రాజిత్తు యివిమొద
లగుపురుషవాచ్యశబ్దములు తెనుఁగున నొకొక్కదిక్కునఁ దేలికగాఁ గైటభజితు,
ఇంద్రజితు, సత్రాజితు, యుధాజితు అనియుఁ జెప్పవచ్చును.

భారతము, ఆదిపర్వమున.—

చ. అనవరతాన్నదానయజనాభిరతుఁ భరతాన్వవాయవ
ర్ధను సకలప్రజాహితవిధాను ధనంజయసన్నిభుం భవ
జ్జనకుఁ బరీక్షితుం బటుభుజంగుఁ డసహ్యవిషాగ్రధూమకే
తనహతిఁ జేసి చేసె నతిదాంతుఁ గృతాంతనికేతనాతిథిఁ. 47

వ. అని యున్నదిగనుక' జాడ తెలియునది. 48

గీ. కలిగి యనుచోట నై యని పలుకవచ్చు,నం ద్రు శ్రీమద్వజారతానందరంగ
రాయమణి గంధసింధురరాజముఖ్య,చిరతరవిభూతి యై ప్రకాశించు ననఁగ. 49

తా. 'కలిగి' యనుశబ్దము నిలుపఁదగినచోట 'ఐ' యనుశబ్దము నుంచినయెడల
నాయర్థమునే యిచ్చును.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

క. అరుణాళ్వంబులఁ బూన్చిన, యరదంబున వీఁడె నిడుద లగుచేతులు బం
ధురకంధరంబు వెడలుపు,టురమును నై ద్రోణుఁ డొప్పె నుత్తర కంటే. 50

భారతము, ద్రోణపర్వమున.—

సీ. తెల్లనిగొడుగు నై తేజరిల్లుచు నున్న యుల్లవాఁడే పాండవాగ్రజుండు... 51

భారతము, శాంతిపర్వమున.—

సీ. అర్థి విశ్వావసుఁ డాదిగాఁగలుగుగంధర్వులు హృద్యవాదన మొనర్ప
నప్సరోనికుంబ మాటలుపాటలు నై వినోదింపంగ నమరగణము... 52

అని యున్నది.

గీ. పంచమివిభక్తిని నికారవర్ణ మొకటి, లోపముగఁ జెప్పవచ్చు మూల్లోకములను
గీర్తులను నించి మించి శ్రీకృష్ణుకంటె, నసము గనిరంగభూపాలుఁ డెసఁగె ననఁగ.

తా. కృష్ణుకంటె, కృష్ణునికంటె; రాముకంటె, రామునికంటె; అని పంచ
మీవిభక్తి రెండువిధములఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, విరాటపర్వమున.—

సీ. రాత్రిమైఁ దకి క్రూరతఁ బోరి మగఁటిమి వాసీనయంగారపర్ణకంటె
ఘోషయాత్రావిధిఁ గురురాజు చెఱఁబట్టి మాన మేఁదినచిత్రసేనుకంటె

ఖాండవోద్యానంబుఁ గానఁ నేరక సిగ్గుపడి చన్ననిర్జరప్రభునికంటెఁ
గ్రీడాకిరాతుఁడై క్రోడంబునకుఁ గాను, బెనఁగి చిక్కినత్రిలోచనునికంటె. 54

వ. అనియున్నదిగనుకఁ దెలియునది. 55

గీ. ప్రథమలు విశేషణములుగాఁ బలుకవచ్చు
షష్ఠికి రమాధవుఁడు రంగశౌరియొకఁడె
పాటి యగు శ్రీయుతుఁడు రంగశౌరి కనఁగ
ఘనుఁడు తిరువేంగళేంద్రనందనుఁ కనఁగ. 56

తా. షష్ఠీవిభక్తికి విశేషణములైనశబ్దములు ప్రథమావిభక్తులుగఁ గూడఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, శల్యపర్వమున.—

క. అసదాహ్లాసమయమున నిట్టుపమాతిఘోరయుద్ధం బయ్యెన్
విపులభుజబలుఁడు భీమున, కపరిమితబలుండు కౌరవాధీశునకున్. 57

వ. అనియున్నదిగన జాడ తెలియునది. 58

గీ. వెలయ మూర్ధభూర్తన్నద్ధసచపదాళి, కొనరు డుత్వమైన నుత్వమైన
క్షోణి రంగన్నృపతి సుగుణవృద్ధి యొప్పు, సకలరాజవర్యసభల ననఁగ. 59

తా. భూర్తు, భూర్తుఁడు; మూర్ధు, మూర్ధుఁడు; నీచు, నీచుఁడు; వృద్ధు, వృద్ధుఁడు; అని యీనాలుగుశబ్దములు రెండువిధములుగఁ బ్రయోగింపవచ్చును.

లక్ష్యము భారతము, ఉద్యోగపర్వమున.—

ఉ. చొచ్చినచోన చొచ్చి తెగఁజూచెద నంచుఁ గడంగుఁ గాని నక్
మెచ్చుఁడు బాహుగర్వమున నీచు సుయోధనుఁ డట్టివానితో
నొచ్చెము లేక కూడి మన నూల్కొనియుండఁగరాదు నాకు వి
వ్వచ్చుఁడు రాచవారుఁ గురుచర్మము చూవున కోర్వకుండుటన్. 60

భారతము, ఆరణ్యపర్వమున.—

క. అలయికయుఁ దలనడఁకు వె, క్కిలుజనియించుటయు నురలు గలుగుటయును వృ
ద్ధులలక్షణమే జానము, కలదేనియు బాలుఁ డైనఁగడవ్యవృద్ధరయన్. 61

వ. అని యున్నదిగనుక జాడ తెలియునది. 62

గీ. పనఁగ దిర్యక్కులశ్రేష్ఠపదము లైనఁ, బురుషవాచకములుగాను బూన్పవచ్చు
చక్కనితురంగరాజుపై నెక్కి వెడలె, స్వారి యూనందరంగభూజాని యనఁగ. 63

తా. తిర్యక్పదము లైనశబ్దములు శ్రేష్ఠవాచకము లైనపుడు పన్నగేంద్రము, పన్నగేంద్రుఁడు; మృగరాజము, మృగరాజు; పతగశ్రేష్ఠము, పతగశ్రేష్ఠుఁడు;

అశ్వోత్తమము, అశ్వోత్తముఁడు; గజేంద్రము, గజేంద్రుఁడు; అనియు నిదియుఁగాక ఉరగము, ఉరగుఁడు; సముద్రము, సముద్రుఁడు; ఘనము, ఘనుఁడు; అనియుఁ జెప్పవచ్చును.

లక్ష్యము భారతము, సౌప్తికపర్వమున.—

ఉ. అగ్గురునందనుండు మణిశ్యామలిఁ గాంచి కృష్ణపత్రంబు వే
డిగ్గమృగేంద్రచాపమున గడింగినగంటిమి యుల్లసిల్లఁగా... 64

భారతము, ఆదిపర్వమున.—

మ. వివిధోత్తుంగతరంగఘట్టనచలద్వేలావనైలాళిలో
లవలీలుంగలవంగసంగతలతాలాస్యంబు వీక్షించుచున్
ధవళాక్షుల్ చని కాంచి రంత నెనుటన్ దత్తీరదేశంబునం
దవదాతాంబుజఫేనపుంజనిభు నయ్యశ్వోత్తముం దవ్వులన్. 65

భారతము, ఆరణ్యపర్వమున.—

క. గిరిశృంగతుంగవిగ్రహుఁ, డురుతరసత్త్వుఁడు విహంగమోత్తముఁ డపుడో
క్కరుఁ డొయ్యన నయ్యెడకున్... 66

భారతము, ఆదిపర్వమున.—

చ. అరిదితపోవిభూతి నసురాదులఁ బాధలు వొందకుండఁ దా
నురగులనెల్లఁ గాచినమహోరగనాయకుఁ డానమత్సురా
సురమకుటాగ్రరత్నరుచిశోభితపాదున కద్రినందనే
శ్వరునకు భూషితంబయినవాసుకి మాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. 67

భారతము, ఆరణ్యపర్వమున.—

క. మృగయార్థ మరిగి హిమవన్నగభూములయందుఁ బవననందనుఁ డొకప
న్నగుచేతఁ జిక్కువడి యిమ్ముగ ధర్మజుచేతఁ దాను మోచితుఁ డయ్యెన్. 68

వ. అని యీతీరున విస్తారముగా నున్నదిగనుకఁ దెలిసికొనఁదగినది. 69

గీ. పడెఁ బఱచెఁ బట్టెఁ బాటు సుఖవు మెకట, సంస్కృతంబునఁజెల్లును శత్రువులను
భంగపడఁజేసి యానందరంగనృపతి, ధీజనులకష్టపాటెల్లఁ దీర్చు ననఁగ. 70

తా. పడె, పఱచె, పట్టె, పాటు ఈనాల్గుశబ్దములు సంస్కృతపదములు కొన్నిటియందుఁ జేరియుండవచ్చును. సుఖపడె, సుఖపఱచె, సుఖపెట్టె; దుఃఖపడె, దుఃఖపాటు, దుఃఖపెట్టె, దుఃఖపఱచె; సంకటపడె, సంకటపఱచె, సంకటపెట్టె; భంగపడె, భంగపెట్టె, భంగపఱచె; అని యిటువంటిశబ్దములమీఁద నొకసమాసమువలె నుండవచ్చును.

లక్ష్యము.—

ఉ. దానవుచేతఁ గష్టపడి దైన్యమునొందుట కోర్వలేక నీ
దైనపదాంబుజంబుల భయం బనివేఁడితి... 71

భారతము, ఉద్యోగపర్వమున.—

గీ. తండ్రిలేనిప్రజలు తల్లిని బాసి పెద్దయునుగాల మవ్విధమునఁబడఁతి
భంగపాటు దుఃఖపాటును సంకట్టపాటుఁ గలిగె విరటు పాలఁ బిదప. 72

పాండురంగమాహాత్మ్యమున.—

సీ. దరిద్రోక్తియున్న యాతలిదండ్రులనుజాలఁబడుచవై సంతోషపఱుచవైతి....

భారతము, ఆదిపర్వమున.—

చ. తిరుగుచుఁ బుట్టలం బొదలఁ ద్రిమ్మరుపామల రోసిరోసి నీ
మ్మురభుజదీర్ఘదండమునఁ డొల్లఁగవేయుచు వచ్చి వచ్చి యు
య్యెర నొకడుండుభం బనునహిం గని వ్రేయఁగ దండమెత్తుఁడుఁ
హరివారి యంచు డుండుభమహిం భయంపడి చేరి భార్గవుఁ. 74

వ. ఈరీతి నున్నదికనుక జూడ తెలుసుకొనఁ దగినది. 75

గీ. ఆంధ్రభాషను నాలుగైదక్షరముల, పైని సంస్కృతపదముఁ బూన్పఁగను జెల్లు
మగువ లానందరంగేంద్రుతొగరుమోవి, యమృతమును గ్రోలనాసింతురనుచుఁబలుక.

తా. తెనుఁగున నైదాఱక్షరములకు విశేషణమును నవతల సంస్కృతశబ్దము విశేష్యముగను చెప్పవచ్చును.

భారతము, కర్ణపర్వమున.—

సీ. గీ. అవలీలకారవాధీశులఁ గవసికడిమిఁ
బొదవుటయు నన్నిశరముల భూరిరయము
మెఱయ నందఱఁ దెగటార్చి తలుమ నతనిఁ
దాఁకె వేయు మున్నూఱుదంతావళములు. 77

గీ. ఇంద్రునకు రుద్రుఁ డత్తటి నిట్టులనియె, ననఘ యిరువదివేయుదివ్యాబ్దములు మ
హాతపం బొనరించెను నసుర వాని, కొసఁగె పద్మజుఁ డధికమహోగ్రబలము. 78

ఆముక్తమాల్యదయందు.—

మ. పునుగుండావినవోదనంబు మిరియంపుంబొళ్లతోఁ జట్టిచు
య్యనునాదారనికూరగుంపు మకుమం బైయేర్చునావం బిగు
రొక్కనుపచ్చిల్లును బాయసాన్నములు నూరుంగాయలుం జేచుర
క్కనునేయుం జిలుబాలవెల్లువుగ నాహారంబికన్ సీతునక్. 79

మనుచరిత్ర.—

సీ. కటికిచీఁకటితిండికరముల గిలిగింత సెవ్వాఁడు తొగక న్నె నవ్వఁ జెనకు... 80

81

వ. అనియున్నదిగనుక జాడ తెలియునది.

గీ. అగును స్త్రీలింగశబ్దంబు హ్రస్వముగ స,మాసమధ్యంబునను రంగమనుజవిభుని
కీర్తి హారజటాజూటసంకీర్ణదిన్య,గంగజలముల మితి మీఱు గరిమ ననఁగ. 82

తా. గంగాజలమా, గంగజలమా; తమసాతీరము,తమసతీరమా; రాకాచంద్రుఁడు, రాకచంద్రుఁడు, నదీసుతుఁడు, నదిసుతుఁడు అని యీరీతి స్త్రీలింగశబ్దములు అకారాంత, ఇకారాంతశబ్దములవలె నుండవచ్చును.

లక్ష్యము, భారతమున, ఆదిపర్వమున.—

చ. జలరుహనాభ రమ్యగిరిసానువనంబుల వేఁట లాడుచుఁ
సలుపుద మీనిదాఘదివసంబుల నీవును నేను [1]నెమ్మదిఁ
నలినరజస్సుగంధియును నా హ్రదతుంగతరంగసంగతా
నిలశిరస్థలాంతరవి నిర్మిత నిర్మలహర్మ్యరేఖలఁ. 83

రాఘవపాండవీయమున.—

క. నెలకొనియె వేఁటతమి న,బ్బలియుఁడు శిరనగరుచిరపరిసరమహిమం
గలతమసతీరసికతా,విలసనములు డెందమునకు విందొనరింపఁ. 84

శృంగారనైషధమున.—

ఉ. రాకసుధాంశుమండలము రాకకు మాఱు మొగంబు వెట్టుచో
దీకొనివచ్చు దండధరదిక్పవమాన మదక్షిణంబగుఁ... 85

వ. అనియున్నదిగనుక జాడ తెలిసికొనునది. 86

వృత్తరత్నాకరప్రకరణము.

క. క్షితివృత్తనియమములసం,గతి విద్వజ్జనము లెన్న గణబద్ధములై
ధృతివెలయఁ జెప్పెద వజ్రా,రతవిజయానందరంగరాయనిడౌజా! 87

గీ. ధరను బ్రస్తార మనఁగ నధ్వం బనంగ, నష్టమన సంఖ్యయనఁగ నుద్దిష్ట మనఁగ
విను లగక్రియ యన నాఱువిధములుగను, పర్త్యయములొప్పునానందరంగశౌరి.

తా. ప్రస్తారప్రత్యయము, అధ్వప్రత్యయము, నష్టప్రత్యయము, సంఖ్యాప్రత్యయము, ఉద్దిష్టప్రత్యయము, లగక్రియాపర్త్యయము, అని యాఱువిధములపర్త్యయము లొప్పును. అందుఁ

---

1 నున్నిష, న్నలిన.

బ్రస్తార ప్రత్యయము.

గీ. వరుస సర్వగురువు లుంచి గురువుక్రింద,లఘువు నవతలఁ బైబండిలాగు వ్రాసి
దాపటను గురు లుంచఁ బ్రిస్తార మయ్యె,ననఘ! యానందరంగరాయాగ్రిగణ్య.

తా. ఎన్నవచందము పరిస్తరింపవలె నన్న నన్ని గురువులువరుసఁగవ్రాసియందు లొలిగురువుక్రింద లఘువును నావలఁ బైబంతి యెట్లున్న దో యామేరకు వ్రాసిదాపట గురువు వ్రాసినఁ బ్రిస్తారమగును. ఇట్లు సర్వలఘువు లగువఱకు వ్రాయునది.

అధ్వప్రత్యయము.

గీ. అమర నుక్తాది యిన్ని చందములవఱకు
నెన్నివృత్తంబు లెతిఁగింపు మన్న దాని
లెక్క_ రెట్టించి యందులో రెండు త్రోయఁ
దక్కినది యధ్వమగురంగధారణీంద్ర! 90

తా. మొదటిచందస్సు మొదలుకొని యిన్ని చందస్సులవఱకు నెన్నివృత్తము లని యడిగినచో నడిగినచందస్సుకుమాత్ర మెన్నివృత్తము లున్నవో యవి రెట్టించి యందులో రెండు త్రోసి మిగిలిన వెన్ని యో యన్ని చెప్పునది.

నష్టప్రత్యయము.

గీ. పలుకఁబడు లెక్క_ భాగ మేర్పడినలఘువు,వ్రాసి బేసైన నొక్క_టి వ్రాసిఁ గూర్చి
యది సగము చేసి గురువుంచి తుదకుఁ గనిన,నష్టలబ్ధాఖ్య మయ్యె నానందరంగ! 91

తా. ఎన్నవవృత్త మేరీతి నుండు నని యడిగిన వాలెక్క_ భాగించి సరిగా నున్న లఘువువ్రాసికొని బేసిగానుండిన నొకటికూర్చి భాగించి యందుకు గురువు వ్రాసికొను నది. ఇట్లు కడదనుక భాగించుకొని గురువులఘువువ్రాయుచు వచ్చినట్లయిన నది నష్ట ప్రత్యయ మగును.

సంఖ్యాప్రత్యయము.

గీ. వెలయ నిచందమున కెన్నివృత్తము లన్నియడుగ నేకోత్తరంబుగా నదివఱకును
గూర్చి యా లెక్క_ రెట్టించుకొనిన వృత్తసంఖ్య యగు నది రంగరసాతలేంద్ర!

తా. ఈచందమున నెన్నివృత్తములు పుట్టు నని యడిగిన నెన్నవచందము చెప్పు చున్నాఁడో యదివఱకు నేకోత్తరవృద్ధిగా రెట్టించి కడనువచ్చినలెక్క_ను రెట్టించి యిన్నియని చెప్పునది.

ఉద్దిష్టప్రత్యయము.

గీ. వృత్తమున గురులఘువులు వేర్చి దాని,క్రింద నేకోత్తరర్ధ లెక్క_ంచి యా ల
ఘువులసంఖ్యతో నొక్క_టి గూర్చుకొనిన, నామ ముద్దిష్ట మయ్యె నానందరంగ.

తా. ఈఛందములో నిది యెన్నవవృత్త మనియడిగిన నావృత్తమున్న మేరకు గురులఘువులు వరుసఁగా వ్రాసికొని దానిక్రింద నేకోత్తరవృద్ధిగా లెక్కలెన్ని యందు లఘువులక్రింద నుండులెక్కమాత్రము కూడి యందు మఱియొకటిగూడఁ గూర్చుకొని యిన్నవవృత్త మని చెప్పవలది.

లగక్రియాప్రత్యయము.

సులక్షణసారంబున:—

సీ. చక్రి లగక్రియాచక్రంబునకు మేరు వర్ధమేరు వనంగ నమరు నందు
నాదినొక్కటిఁ బెట్టి యాక్రిందటిండ్లలో నారెంటి నిడుచు నయ్యడ్డబంతి
రెండవ దాదిగా రెట్టించి దానిలో నొక్కటొక్కటి తీసి లెక్క విడుచు
నడిచాలిలో నొప్పుకడలెక్క కెక్కుడౌ నంతన నిలుపుచు నవలికడకు
తే. మీఁదియొలికుటుచ లాదట నినుమడుల్, గూర్చి వ్రాసికొందువకును మునుపటి
వలెనె నొకటిత్రోసి వ్రాయంగ నగు నిట్టు, లన్నిఛందములకు నవధరింపు. 94

సీ. వరుస నీచక్రాదిఁ బరగడ్డబంతిని సర్వగుర్వులవృత్తసమితి కలరు
నాక్రిందిచాలున నమరు వృత్తములెల్ల నొక్కొక్కమాత్రల నొప్పుచుండు
నావెన్కచాలిపద్యము లెల్ల రెండేసిలఘువులు గలవి య్యై లలిఁ దనర్చు
నానాలుగవచాలినలరువృత్తములు మాత్రలు మూఁటమూఁట నై తనరుచుండు
తే. నిటుల బంతుల కన్నింటి కిట్టిసంజ్ఞ, జరుగుఁ గడబంతివృత్తముల్ సర్వలఘువు
లిది లగక్రియ యనఁదగు నిలను బ్రత్యయంబు నాఁజవ దైయొప్పు నంబుజాక్షి. 95

తా. మేరువు, అర్ధమేరువు అని రెండుకలవు. అందు మేరుచక్ర మిరువది యాఱుఛందములకు నిరువదియాఱిండ్లునిడివిని, బహుగా నిండ్లు నడ్డబంతులుఁండ వ్రాసి నిడివిబంతి మొదటియింట నొకటి పెట్టి యాక్రిందియిండ్ల ౨,౪,౮,౧౬,౩౨ యీక్రమమున రెట్టింపులెక్కలు నిరువది యాఱిండ్లను వ్రాసి, ఒక అడ్డబంతి రెండవ యింటి రెండును ఒకటి మూఁడు లెక్కవెట్టి అది రెట్టించి ఒకటితీసి ౫ ఆవలియింట వ్రాసి యీతీరున నిరువదియాఱుఛందములకును వ్రాసి మొదటినిడిబంతి రెట్టిలెక్కచేత నడ్డ బంతుల నెల్ల నాయాపైబంతిఁ గూర్చి వ్రాయుచు నధిక మైనలెక్క మట్టున నిల్పి మఱి యాక్రిందటిరెంటిలెక్కను దాని కుఱుచ లెల్ల నన్నిఛందస్సుల కొకటొకటి విడిచి యీవిధమున సావధానముగా వ్రాయవలెను.

ఇది షట్ప్రత్యయముల లక్షణము.

లక్షణవృత్తంబులు.

వ. ఇక నిర్వదియాఱుఛందములకు వివరము. ఉక్త, అత్యుక్త, మధ్య, ప్రతిష్ఠ, సుప్రతిష్ఠ, గాయత్రి, ఉష్ణిక్, అనుష్టుప్, బృహతి, పంక్తి, త్రిష్టుప్, జగతి, అతి జగతి, శక్వరి, అతిశక్వరి, అష్టి, అత్యష్టి, ధృతి, అతిధృతి, కృతి, ప్రకృతి, ఆకృతి, వికృతి, సంకృతి, అభికృతి, ఉత్కృతి అనునామధేయంబులఛందంబు లిర్వది యాఱై విస్తరిల్లె. అందు మొదటిఛందంబున వృత్తములు౧, రెండవఛందంబున ర, మూఁడవచ్ఛందంబున ౮, నాలవచ్ఛందంబున ౧౬, ఐదవ చ్ఛందంబున ౩౨, ఆఱవచ్ఛందమున ౬౪, ఈతీరున నేకోత్తరవృద్ధిగా నిరువదియాఱు ఛం దంబుల వృత్తంబులు పదుమూఁడుకోట్లు నలువదిరెండులక్షలు పదునేడువేలు నేడునూట యిరువదియా ఱుద్భవిల్లి నాల్గేసిపాదంబులుగల్గి యొకయక్షరము మొదలుగఁ గ్రమక్రమంబున నెక్కుడుగణాక్షరంబులు వెలయుచు వేఱువేఱఁ బ్రశస్తంబులై ఛందంబు లనియొడుగనుల వృత్తంబు లనియొడురత్నంబులు పుట్టి విస్తరిల్లె నందుఁ బ్రశస్తంబులై నవిద్యున్మాలయుఁ, జిత్రపదంబును, బ్రమాణియుఁ, గీరకిశోరంబు నుత్సుకంబును, వాగ్మియుఁ, గోమలంబును, శుద్ధవరాటియు, నుపజాతియు, నుపేంద్రవజ్రంబును, శృంగారిణియుఁ, గలరవంబును, నింద్రవజ్రం బును, దోదకంబును, స్వాగతంబును, శ్యేనియు, వాతోర్మియుఁ, భుజంగప్రయా తంబును, దోటకంబును, నింద్రవంశంబును, వంశస్థంబును, ద్రుతవిలంబితంబును, ప్రగ్వీణియు, జలధరమాలికయు, మత్తమయూరంబును, మంజుభాషిణియు, బంభరగానంబును, లతావృత్తంబును, వసంతతిలకంబును, వనమయూరంబును, బుష్పదామంబును, ప్రహర్షణకలితంబును, సురుచిరంబును, మణిగణికరంబును, గజరాజంబును, మాలినియుఁ, సుగంధియు, కాంతియుఁ, లలితగతియు, ప్రియ కాంతయుఁ, బాలాశదళంబును, బంచచామరంబును, జంద్ర భానువును, బృథ్వి యుఁ, శిఖరిణియుఁ, మందాక్రాంతంబును, ద్వరితపదగతియుఁ, మత్తకోకిలయు, దేవరాజంబును, కార్దూలవిక్రీడితంబును, గుసుమితలతావేల్లితంబును, దరళయు, భూతిలకంబును, మత్తేభంబును, గలితయుఁ, భుజంగంబును, నుత్పలమాలికయు, నంబురుహాంబును, ఖచరప్లుతంబును, సురభూజరాజంబును, స్రగ్ధరయుఁ, గనక లతికయుఁ, మానినియుఁ, జంపకమాలికయు, లాటీవిటంబును, మణిమాలికయు, వనమంజరియుఁ, మాలినియుఁ, గుసుమంబును, మహాస్రగ్ధరయుఁ, దురగంబును, మృగవాళియు, విచికిల్లసబకంబును, బంచశిరంబును, శృంగారంబును, నశ్వలలి తంబును, గపిరాజపిరాజితంబును, సరసిజముకుళంబును, గ్రౌంచపదంబును, వనరు హాంబును, వసురుచియు, విజయంబును, బంధురంబును, బుధవరనుతంబును, భాస్క-

రవిలసితంబును, జారుమతియును, భుజంగవిజృంభితయు, మంగళమహాశ్రీయు ననుసిమొదలుగాఁగల వృత్తంబు లపారంబు లై విస్తరిల్లుటంజేసి తదీయలక్షణంబులు వివరించెద. నానందరంగేంద్ర! విన వధరింపుము. మొదలియుక్తాచ్ఛందంబున నొకయక్షరంబు పాదంబుగా రెండువృత్తంబులు పుట్టె. నందు 96

శ్రీయనువృత్తము (భీమనచ్ఛందమున).—

"శ్రీ
శ్రీఁ
జే
యుఁ."

97

వ. రెండవయత్యుక్తాచ్ఛందమున రెండక్షరములు పాదములఁ గలనాలుగుసమవృత్తంబులు పుట్టె. ఆందు

శ్రీపెంపు అనువృత్తము (భీమనచ్ఛందమున).—

"శ్రీపెం
పొప్పుఁ
ప్రాపుం
దాపుఁ"

98

వ. మూఁడవమధ్యాచ్ఛందంబున మూఁడక్షరములు పాదములఁ గలసమవృత్తము లైనిమిదిపుట్టె. నందు నాలవదగు

వినయమనువృత్తము (భీమనచ్ఛందమున):—

"వినయం
బునయం
బునయ
జ్ఞానకుఁ."

99

వ. నాల్గవప్రతిష్టాచ్ఛందంబున నాల్గక్షరములు పాదములఁ గలసమవృత్తములు పదునాఱుపుట్టె. నందేడవ దగు

బింబయనువృత్తము (భీమవచ్ఛందమున).—

"పంబి భళా
రంబు గళా
రం బనఁగా
బింబ మగుఁ."

భ. గు. 100

వ. అంద ఱవ దగు

సుకాంతియనువృత్తము (భీమనచ్ఛందమున).—

"జకారముఁ
గకారముఁ
సుకాంతి గా
ప్పకుండు నే." జ. గు. 101

వ. ఐదవసు ప్రతిష్ఠాచ్ఛందంబున నైదక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు 3-అ
ఫుట్టె. నందు ఱవ దగు

వలమురి యనువృత్తము.—

"నలగపదం
బలవడఁగా
వలమురియా
జలదనిభా" న. అగ. 102

వ. అంద 8వ దగు

సుందరీవృత్తము (భీమనచ్ఛందమున).—

"చెంది భకారం
బొంది గగంబుల్
సుందరి యఁ జే
రందురు మూరల్." భ. గగ. 103

వ. అఱవగాయత్రీచ్ఛందంబునం దాఱక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు
ఱర ఫుట్టె. నందు ఱవ దగు

విజయశుభ మనువృత్తము (సులక్షణసారమున).—

"నయగుణవృత్తిఁ
నయచరణాప్తిఁ
జయశుభవృత్తం
బె యగుమురారీ!" న. య. 104

వ. అంద ఎన్మిదవ దగు

కిసలయ మనువృత్తము.—

"సస లింపొసఁగఁ
వసుధఁ బదమై
కిసలం బెసఁగుఁ
వసుదేవసుతా!" స. స. 105

వ. ఏడవయుష్ణిక్ఛందంబున నేడక్షరములు పాదములఁ గలసమవృత్తంబులు గా
పుట్టె. నందు 3 అవదగు

ప్రసవవర మనువృత్తము (సులక్షణసారమున).—

"ఎసఁగఁ బదమందుఁ
నసగములు చెందఁ
బ్రసవళర మయ్యెఁ
బిసరువాదళాక్షా!" న. సగ. 106

వ. ఎనిమిదవయనుష్టుప్ఛందంబున నెనిమిదక్షరంబులు పదంబులం గలసమవృత్తంబులు
అఱ పుట్టె. నందు మొదటిదగు

విద్యున్మాలావృత్తము.—

"దేవా మాగా ప్తిఁ విద్యున్మా
లావృత్తం బౌ రంగాధీశా!" మ. మ. గగ. 107

వ. అంద ఱవ దగు

చిత్రపదం బనువృత్తము.—

"రాగిలుఁ జిత్రపదంబై
భాగయుగాప్తత రంగా!" భ. భ. గగ. 108

వ. అంద ఱఁ వ దగు

ప్రమాణి యనువృత్తము.—

"ప్రమాణికిం జర ల్తుదఁ
వ మొప్పు రంగపార్థివా!" జ. ర. వగణము. 109

వ. తొమ్మిదవ బృహతీఛ్ఛందంబునఁదొమ్మిదక్షరంబులు పాదంబులఁ గల సమవృత్తం
బులు ఱగి పుట్టె. నందు గా వ దగు

సుత్సుక మనువృత్తము.—

"అంగుగ నుత్సుక మై చనుఁ
రంగన్యపా భభరంబులఁ" భ. భ. ర. 110

వ. అంద గా ర వ దగు.

కిశోర మనువృత్తము.—

"సునభరా ప్తి కిశోర మిం
పెనయుఁ రంగమహీపతీ!" న. భ. ర. 111

వ. పదపంక్తిచ్ఛందంబున పదపంక్తక్షరంబులు పాదంబులఁ గల గాతిర సమవృత్తం
బులు పుట్టె. నందు నేఁబదివదగు

కోమల మనువృత్తము.—

"భామగురు ప్రతిభక బెంపొందుక
గోమలవృత్త మనక రంగేంద్రా." భ. భ. మ. గ. 112

వ. అంద గ్గ్గవ దగు

వాగ్మి యనువృత్తము.—

"వారక యొప్పుక వాగ్మికి భంబుక
ధారుణి రంగేంద్రా మసగంబుల్" భ. మ. సగ. 113

వ. అంద 3రగవ దగు

శుద్ధవరాటి యనువృత్తము.—

"రంగచ్ఛుద్ధవరాటికక మసల్
రంగోర్వీప వరా జగంబగుక." మ. స. జ. గ. 114

వ. పదునొకండవత్రిష్టుప్ఛందంబునఁ బదునొకొండక్షరంబులు పాదంబులం గలిగిన సమవృత్తంబులు నంతర పుట్టె. నందు 3గ8 వ దగు

నింద్రవజ్రావృత్తము.—

"ఆనందరంగేంద్ర మహానుభావా
తానింద్రవజ్రం బగుఁ దాజగాప్తిక." త. త. జ. గగ. 115

వ. అంద 3గుగవ దగు

నుపజాతి (నుపేంద్రవజ్రా)వృత్తము.—

"జత ల్జగల్గం బుపజాతి కొప్పుక
రతీశతుల్యాకృతి! రంగభూపా!" జ. త. జ. గగ. 116

వ. అంద ర3క వ దగు

తోట(దోధ)క మనువృత్తము.—

"జ్ఞావన భర్త్రయగాప్తిని రంగో
ర్వీవర తోటకవృత్తము మీఱుక." భ. భ. భ. గగ. 117

వ. అంద 3రా వ దగు

నుపేంద్రవజ్ర యనువృత్తము.—

"ఉపేంద్రవజ్రం బొనరుక సిరంగా
ధిపా! జతల్జద్వ్యగురు ల్చెలంగుక" జ. త. జ. గగ. 118

వ. అంద రర3 వ దగు

స్వాగత మనువృత్తము.—

"స్వాగతంబు రనభ ల్గగ యుక్తిక
రాగిలుక విజయరంగమహీపా!" ర. న. భ. గగ. 119

వ. అంద రగిణ వ దగు

వాతోర్మి యనువృత్తము.—

"దాసత్రాతా మభతంబుల్ లగమై
భాసిల్లుక రంగప వాతోర్మి కిలక." మ. భ. త. లగ. 120

వ. పండ్రెండవజగతీచ్ఛందంబునఁ బండ్రెండక్షరంబులు పాదంబులం గలసమవృత్తం
బులు రగణ పుట్టె నందు రూం వ దగు

కలరవ మనువృత్తము.—

"కలరవవృత్తము గాంచు నజాయల్
బలయుత రంగన్నృపాలకచంద్రా!" న. జ. జ. య. 121

వ. అంద గణమొక్క వ దగు

తోటక మనువృత్తము.—

"ససలుక ససలుక వరుసం గదియక
రసఁ దోటకమై తగు రంగన్నృపా!" స. స. స. స. 122

వ. అంద గగణ వ దగు

ప్రగ్విణీ యను వృత్తము.—

"సారె భూభృద్యతిక ప్రగ్విణీవృత్త మా
కారరల్ గూడినక రంగరాయాగ్రణీ!" ర. ర. ర. ర. 123

వ. అంద నగమొక్క వ దగు

భుజంగప్రయాత మనువృత్తము.—

"యయాయల్ భుజంగప్రయాతాన కిమ్మా
నయా నాగవిశ్రాంతి నానందరంగా!" య. య. య. య. 124

వ. అంద గతొగ వ దగు

నింద్రవంశ మనువృత్తము.—

"తా నింద్రవంశం బగుఁ దాజరాప్తిచే
నానందరంగా! వడి! యామవైఖరిక." త. త. జ. ర. 125

వ. అంద గతొఱ వ దగు

వంశస్థ మనువృత్తము.—

"సనితి వంశస్థ మగుక జతల్జరల్
పెవంగ రంగోర్వీప! షడ్వీరామతక" జ. త. జ. ర. 126

వ. అంద గరళ వ దగు

ద్రుతవిలంబిత వృత్తము:—

"ద్రుతవిలంబిత రూఢిని రంగభూ
పతి! మరుద్యతిఁ జర్వ్య నభారలఁ." న. భ. భ. ర. 127

వ. అంద నాం వ దగు

తోధకవృత్తము.—

"ద్విపయతిఁ దోధకవృత్తము రంగా
ధిపతి నజాయలఁ దేజముఁ జెందుఁ." న. జ. జ. య. 128

వ. అంద ఖరగ వ దగు

జలధరమాలావృత్తము. —

"మారమ్యాస్యా జలధరమాలావృత్తం
బౌ రంగేంద్రా! మభసమ లందంబైనఁ." మ. భ. స. మ. 129

వ. పదుమూఁడవదగు నతిజగతీచ్ఛందంబునందుఁ బదుమూఁడక్షరంబులు పాదంబులం
గలసమవృత్తంబులు రాగాఁ బుట్టుఁ. నందు నిరం వ దగు

బంభరగాన మనువృత్తము.—

"ప్రజితవిమత బంభరగాన మగుఁ
గజయతి ననభాగల రంగన్నృపా!" న. న. భ. భ. గ. 130

వ. అంద రంరవ దగు

లతావృత్తము.—

"సతవడి రంగేశ్వర నయననగో
న్నతిని లతావృత్తము చెలువమరుఁ." న. య. నన. గ. 131

వ. అంద ఖిఁఁవ దగు

మంజుభాషిణి యనువృత్తము.—

"చను మంజుభాషిణి సజల్నజప్ర గా
ప్తిని రంగధీర! నవవిశ్రమోన్నతిఁ." స. జ. స. జ. గ. 132

వ. పదునాల్గవశక్వరీచ్ఛందంబునందు పదునాలుగక్షరంబులు పాదంబులం గలసమ
వృత్తంబులు గఁజెరఁ బుట్టుఁ. నందు రంఁవ దగు

సురుచిర మనువృత్తము.—

"యతి నిధి చుగనన లమరిన రంగ
క్షితిపతిమణి సురుచిర మగు గాప్తిఁ." న. న. న. న. గగ. 133

వ. అందు ర్ఘ33 వ దగు

వసంతతిలకావృత్తము.—

"ధీతత్పరా వసుయతిక భభజాగగప్ర
ఖ్యాతిక వసంతతిలకం బగు రంగధీరా!" త. భ. జ. జ. గగము. 134

వ. అంద 3ర్ఘ33 వ దగు

వనమయూర మనువృత్తము.—

"ఆవనమయూరమున కా భజసనల్గా
ప్రావిరళరత్నయతి రంగమహిపాలా!" భ. జ. స. న. గగ. 135

వ. అంద ర్ఘ33ర్ఘ వ దగు

ప్రహరణకలిత మనువృత్తము.—

"బలుననభనవల్ ప్రహరణవిలస
త్కలితకుఁ దగు రంగనృప వసుయతిక." న. న. భ. వ. వ. 136

వ. పదునైదవ యతిళక్వరీచ్ఛందంబునఁ బదునైదక్షరంబులు పాదంబులం గల సమ
వృత్తంబులు 3ర్ఘ33ర్ఘ పుట్టు నందు గణితార్థవ దగు

గజరాజ మనువృత్తము.—

"సజభా! సలట్ట విక్రమ రీతిఁ దనరినక
గజరాజ మౌను రంగనృపాల వసుమతిక." స. జ. భ. భ. స. 137

వ. అందు ర33ర్ఘ వ దగు

మాలినీవృత్తము.—

"నవవిరమణ యుక్తిక నామయాసంగతంబై
యవనిఁ దగును మాలిన్యాఖ్యచే రంగధీరా!" న. న. మ. య. య. 138

వ. అంద గణత్రయార్థ వ దగు

మణిగణనికర మనువృత్తము.—

"ననలను వనసల నవయతిఁ దగి రం
గనృపతిమణి మణిగణనికరము నౌ." న. న. న. న. స. 139

వ. అంద గంర్ఘ33 వ దగు

సుగంధి యనువృత్తము.—

"ఖండవిక్రమంబునక సుగంధి యొప్పి మిన్నగా
నుండు నారజల్ రజల్ రయుక్తి రంగధీమణీ!" ర. జ. ర. జ. ర. 140

వ. అంద గణదం వ దగు

లలితగతి యనువృత్తము.—

"నలిని బదునొకటి యతి నానజసల్గ
లలితగతి కలరు నీ రంగనృపతీ!" న. న. న. జ. స. 141

వ. పదునాఱవయక్షిచ్ఛందంబునఁ బదునాఱక్షరంబులు పాదంబులంగల సమవృత్తంబులు పుట్టె నందు నగణరగ వ దగు

చంద్రభాను వనువృత్తము.—

"నరజరల్ జగల్ గదించినం దిశావిరామ మై
యరయఁ జంద్రభానువృత్త మూను రంగభూవరా!" న. ర. జ. ర. జ. గ.

వ. అందు నగణరగ వ దగు

పంచచామర మనువృత్తము.—

"క్రమంబునం జరల్జరల్జగంబు గల్గి పంక్తివి
శ్రమాప్తిఁ బొల్పుఁ బంచచామరంబు రంగధీమణీ!" జ. ర. జ. ర. జగ.

వ. అంద గణదగణర వ దగు

ప్రియకాంత యనువృత్తము.—

"నయనయసల్గం బలవడినంత ప్రియకాంతా
వ్యాయ మగు నేకాదశయతి యై రంగమహీశా!" న. య. న. య. స. గ.

వ. పదునేడవ యక్షిచ్ఛందంబునందుఁ బదునేడక్షరంబులు పాదంబులఁ గల సమవృత్తంబులు గణగణదగ పుట్టి నందు నగణరగంవ దగు

పృథ్వీవృత్తము.—

"జసల్జసయవంబులో ను జలజాప్తవిశ్రామత
బొసంగు నిలఁ బృథ్వీవృత్తము సుభోగరంగాధిపా!" జ. స. జ. స. య. వ.

వ. అంద నగణభగ వ దగు

శిఖరిణి యనువృత్తము.—

"యణోభూషాయొప్పుక యమనసభవప్రాప్తినిద్రయో
దశోద్యద్విశ్రాంతిక శిఖరిణిలసద్రంగనృపతీ!" య. మ. న. స. భ. వ.

వ. అంద గుర్వంత్య వ దగు

మందాక్రాంత యనువృత్తము.—

"సంతుష్టాత్మ మభనతతగాసమ్మతిం ధాత్రి మందా
క్రాంతం బయ్యెక బదునొకయతిక రంగభూపాలవర్యా!"

మ. భ. న. త. త. గ. గ. 147

వ. అందు ౩౨౭౬౮ వ దగు

త్వరితపదగతి యనువృత్తము.—

"అయిదునగణములు గగ మమితగుణ రంగేం
ద్ర యతిపదునొకటఁ ద్వరితపదగతి కొప్పున్."

న న. న. న. న. గగ. 148

వ. పదునెనిమిదవ దగుధృతి యనుఛందంబునఁ బదునెనిమిదియక్షరంబులు పాదం
బులం గలసమవృత్తంబులు ౨౬౨౧౪౪ పుట్టె నందు ౧౨౫౯౧౨ వ దగు

దేవరాజ మనువృత్తము.—

"క్షితివరల్ నజల్ భసలును జెన్నుగా నభవయతి
స్థితియు దేవరాజమునకుఁ జెల్లు రంగనరపతీ." న. ర. న. జ. భ. స. 149

వ. అందు ౯౩౦౧౯ వ దగు

మత్తకోకిల యనువృత్తము.—

"సత్తయారసజాభరల్ భవసంఖ్య విశ్రమ మొప్పినన్
మత్తకోకిలవృత్త మా నసమానరంగనృపాలకా!" ర. స. జ. జ. భ. ర.

వ. అందు ౩౭౮౫౭ వ దగు

కుసుమితలతావేల్లిత యనువృత్తము.—

"శ్రీరంగోర్వీశా మతనయయయుల్ చెంది విశ్రాంతియున్ వే
ర్వేఱన్ మిత్రాప్తిన్ గుసుమితలతావేల్లితావృత్తమయ్యెన్."

మ. త. న. య. య. య. 151

వ. పందొమ్మిదవ యతిధృతిచ్ఛందంబునందుఁ బందొమ్మిదక్షరంబులు పాదంబులం గల
సమవృత్తంబులు ౫౨౪౨౮౮ పుట్టె నందు ౧౪౯౩౩౭వ దగు

శార్దూలవిక్రీడిత యనువృత్తము.—

"సారంబౌ మసజస్సతాగురువులున్ శార్దూలవిక్రీడితం
బారూఢిం బదుమూటఁ గల్గుయతిచే నానందరంగాధిపా!"

మ. స. జ. స. త. త. గ. 152

అందు ౧౮౬౦౩౯ వ దగు

భూతిలక మనువృత్తము.—

"సారెకు భారసజాగముల్ మది సారసాప్తవిరామమున్
జేరిన భూతిలకం బగున్ నుతశీల రంగనృపాలకా."

భ. భ. ర. స. జ. జ. గ. 153

వ. అంద ౧౮౬౦౪౦వ దగు

తరళ యనువృత్తము.—

"తరళ కా నభరల్సజాగయుతంబుగా నినవిక్రమ
స్ఫురణా రంగనృపాలశేఖర భూరిదానగుణాకరా" న. భ. ర. స. జ. జ. గ.

వ. ఇరువదవ దగుకృతిచ్ఛందంబునం దిరువదక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౧౦౪౮౫౭౬ పుట్టె నందు ౫౨౨౧౭౬వ దగు

కలిత యనువృత్తము.—

"ననభసననవంబుల నలినాప్తవిరమణము రస
ప్రణుత కలితవృత్త మమరు రంగమనుజపతిమణీ"! న. న. భ. స. న. న. వ.

వ. అంద ౨౯౮౬౭౬వ దగు

మత్తేభవిక్రీడితావృత్తము.—

"నలువొందన్ సభరల్ నమ ల్యవలతో నంగూడి మత్తేభ మిం
పలరారున్ బదునాలుగౌవిరతిచే నానందరంగాధిపా!"

స. భ. ర. న. మ. య. వ. 156

వ. అంద ౩౫౫౭౯౯వ దగు

నుత్పలమాలికావృత్తము —

"పన్నిపదాయతిన్ భరనభారవసంజ్ఞగణాళిఁ గూడి య
త్యున్నతవృత్తితో వెలయు నుత్పలమాలిక రంగధీమణీ!"

భ. ర. న. భ. భ. ర. వ. 157

వ. అంద ౩౭౨౨౧౬వ దగు

భుజగ మనువృత్తము.—

"మను నభల్ నభరసవముల్ పదుమూఁట విక్రమ మొప్పినన్
ఘనవజారతవిజయరంగశిఖామణీ భుజగం బగున్.న." భ. న. భ. ర. స. వ.

వ. అంద ౩౭౨౧౫౧వ దగు

నంబురుహ మనువృత్తము:—

"నాలుగుభంబులపై రసవంబులు నల్వొగాఁ బదుమూఁట నిం
పొలి విరామము లంబురుహంబున కొప్పురంగమహీపతీ!"

భ. భ. భ. భ. ర. స. వ. 159

వ. ఇరువదియొకటవ దగుప్రకృతిచ్ఛందంబునం దిరువదియొకండక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౨౦౯౭౧౫౨ పుట్టె నందు ౭౮౬౧౦౪వదగు

సురభూజరాజ మనువృత్తము.—

"రవియతిఁ సురభూజరాజము ప్రబలు నభరననారలఁ
దవిలి రంగమహీతలాధిప! దళితవిమతనృపాలకా.న" భ. ర. న. న. న.ర.

వ. అంద ౩౧౧౬౦౦వ దగు

చంపకమాలిక యనువృత్తము.—

"సలలితరీతితో నజభజాజరసంజ్ఞగణాళిఁజంపకం
బలవడ రుద్రవిశ్రమసమంచిత మై తగురంగభూవరా!"

న. జ. భ. జ. జ. జ. ర. 161

వ. అంద ౩౦౭౯౩వ దగు

స్రగ్ధర యనువృత్తము.—

"సారెఁ నాగాధిరాట్పంచదశవిరమతిఁ స్రగ్ధరావృత్త మౌఁ గాం
తారాజీవాస్త్ర యుద్యన్మరభనయయయోద్బాసిత్మై రంగభూపా"

మ. ర. భ. న. య. య. య. 162

వ. అంద ౨౪౪౩౦౪వ దగు

వనమంజరి యనువృత్తము.—

"నగణమూపై జజజాభరలుఁ పమనాల్గిటఁ విరమంబునుఁ
దగి చెలఁగుఁ వనమంజరివృత్తము ధాత్రి రంగనృపాలకా"

న. జ. జ. జ. జ. భ. ర. 163

వ. ఇరువదిరెండవ దగు నాకృతిచ్ఛందంబునం దిరువదిరెండక్షరంబులు పాదంబులం
గలవృత్తంబులు ౪౧౯౪౩౦౪ పుట్టె నందు ౧౭౪౭౨౭౯వ దగు

మానిని యనువృత్తము.—

"ఏడిటవల్లు మహిఁ బదుమూఁడిట యొక్కమూతక్కవయిర్వదిటఁ
కూడిన మానిని కొప్పును శైలభగుర్వులు రంగప! గూఢమూగాఁ."

భ. భ. భ. భ. భ. భ. భ. గురు. 164

వ. అంద ౭౦౯౨౧౨౭వ దగు

కనకలతిక యనువృత్తము:—

"దనర నినుల కవలిఁడి సతనగణములు గురువు రం
గనృపతిమణి వితరణగుణిక్ కనకలతికకును దగుఁ."

న. న. న. న న. న. న. గ. 165

వ. అంద ౬౦౫౯౮౮వ దగు

మహాస్రగ్ధర యనువృత్తము:—

"రహిం ఖండగ్లౌకళావిశ్రమములను మహాస్రగ్ధరావృత్త మౌ శ్రీ
సహితౌదార్యా సతానల్ సరరగురువు లుంచంగ శ్రీరంగభూపా!"

స. త. త. న. స. ర. ర. గ. 120

వ. అంద ౧౪౯౦౯౪౪వ దగు

తురగ మనువృత్తము:—

"ఇలను దురగము నెనిమిదిటఁ బదునేనిటన్ యతు లొప్పఁగా
నలరు నలునగణములు సజజగలంది రంగమహీపతీ!"

న. న. న. న. స. జ. జ. గ. 121

వ. ఇరువదిమూఁడవవికృతిచ్ఛందంబునం దిరువదిమూఁడక్షరంబులు పాదంబులఁ గల
వృత్తంబులు ౮౩౮౮౬౦౮ పుట్టె నందు ౪౧౯౩౭౮౪ వ దగు

కుసుమ మనువృత్తము:—

"నభనభ త్రిగనగణము ల్వగణయుతమయి చెలు వలరినన్
విభుఁడు రంగనృపతి! త్రయోదశవిరతి వసుమతిఁ గుసుమమౌ."

న. భ. న. భ. న. న. న. వ. 122

వ. అంద ౩౫౯౫౧౨౦వ దగు

కవిరాజవిరాజిత మనువృత్తము:—

"నగణము షడ్జగణంబులపై వగణంబుఁ ద్రయోదశవిశ్రమమున్
దగఁ గవిరాజవిరాజితవృత్త మనంజను రంగనృపాలమణీ!"

న. జ. జ. జ. జ. జ. జ. వ. 123

వ. ఇరువదినాల్గవ దగుసంకృతిచ్ఛందంబునం దిరువదినాలుగక్షరంబులు పాదంబులం
గలసమవృత్తంబులు ౧౬౭౭౭౨౧౬ పుట్టె నందు ౪౧౯౩౪౭౯వ దగు

పంచశర మనువృత్తము:—

"మించినరుద్రప్రాధిని బందొమ్మిదిటను యతి తగి మెఱసినయంతన్
బంచశరం బౌ రంగనృపాలప్రభుతిలక! భమసభననయా ప్తిన్."

భ. మ. స. భ. న. న. న. య. 124

వ. అంద రగణత్రయాంవ దగు

శృంగార మనువృత్తము:—

"మృడవిక్రమం బవలక బందొమ్మిదిటను యతి తగి మెఱసినయంతక
గడు శృంగారాఖ్యఁ జెలంగుఁ రంగనృపతి! సతయభనననయయుక్తిన్."

స. త. య. భ. న. న. న. య. 125

వ. ఇరువదిరొండవ దగు నతికృతిచ్ఛందంబునం దిరువదిరొండక్షరంబులు పాదం బులుం గల సమవృత్తంబులు 33౫౫రరర3ఁ బుట్టు నందు గణత్రయాంవ దగు

వనరుహా మనువృత్తము:—

"రుద్రప్రౌఢిని బందొమ్మిదిటఁ రుజ లగుయతు లొనరుట వనరుహా హృ
ద్భద్రశ్రీయుత! రంగాధిపతీ! పరగులిపుల మసభభనననగల్."

మ. స. భ. భ. న. న. న. న. గ. 126

వ. అంద రగణత్రయాంరవ దగు

సురుచి యనువృత్తము:—

"వసుమనువుల నిర్వదియొక్కట కైశ్వ్య విరమణములు వలలం బాగొ
నసమనురుచి శ్రీహరిసమ రంగేంద్రా! ననభసతననయగప్రాప్తిక."

న. న. భ. స. త. న. వ. య. గ. 127

వ. అంద గణత్రయరరఱగవ దగు

విజయ మనువృత్తము:—

"భానులఁ బదియుం దొమ్మిదిటక జొప్పడి విరతులు నేర్పడ విజయ మగుక
సైనికయుతరంగాధిపసల్లాణనుభసభతనల్ సననగములలోక."

భ. స. భ. త. న. స. వ. న. గ. 128

వ. అంద రాజరాగణవ దగు

భాస్కరవిలసిత మనువృత్తము:—

"మానితసుగుణ త్రయోదశవిశ్రామంబును భనజయభననసగాప్తిక
భానుసదృశరుచిరంగనృపాలా భాస్కరవిలసిత మగునిలలోనక."

భ. న. జ. య. భ. న. వ. స. గ. 129

వ. అందు ౧౫౬౫౮౭౩౫వది యగు

చారుమతి యనువృత్తము:—

"చారుమతి యొప్పును భజల్ సనభజల్ సనగ
సంగతి కవీంద్రవినుతా !
సారెకుఁ ద్రయోదశకసప్తదశసద్యతి ల
సద్గతిని రంగనృపతీ!"

భ. జ. స. న. భ. జ. స. న. గ. 130

వ. ఇరువదియాఱవ దగు నుత్కృతిచ్ఛందంబునం దిరువదియాఱక్షరంబులు పాదంబులం గలసమవృత్తంబులు ౬౭౧౦౮౮౬౪ పుట్టె నందు ౧౫౬౫౮౭౩౫వ దగు

మంగళమహాశ్రీ యనువృత్తము:—

"సత్తుగనురత్నముల సప్తదశమంబునను
సద్యతులు మంగళమహాశ్రీ
వృత్తమున కా భజసనృత్తినభజల్సనల
పై గురులు రంగనృపధీరా !"

భ. జ. స. న. భ. జ. స. న. గ. గ. 131

ఇవ్విధంబున నుక్తాదియిరువదియాఱుచ్ఛందంబుల నుద్భవిల్లినవృత్తంబు లందు నూతనపురాతనవృత్తంబులు కొన్ని పూర్వకవిప్రయోగసరణి వివరించినాఁడ, నింక నం దుద్ధరమాలావృత్తంబులు స్వస్థానపరస్థానవృత్తంబులు మొదలుగాఁ గలవృత్త భేదంబులు వివరించెద.

క. ధర రంగధీమణీ! యీయిరువదియాఱక్షరముల కెక్కుడు లై యు
ద్ధరమాలావృత్తము లని, పరగు లయగ్రాహి లయవిభాతియుఁ గృతులన్. 132

లయగ్రాహివృత్తము:—

"ఎమ్మె వెలయన్ భజసనమ్ములు మఱిన్ భజస
నమ్ములపయిన్ భయగణమ్ములు లయగ్రా
హి మ్మెఱయు రంగనృప! యిమ్మహిని బ్రాసయతు
ల మ్మెఱసి నాల్గుచరణమ్ములను వేడ్కన్."

భ. జ. స. న. భ. జ. స. న. భ. య. 133

లయవిభాతి:—

"నగణము సనమ్ములును నగణము సనమ్ములును
నగణము సనమ్ములును నగణము సగంబుల్
జగతిఁ గృతులంతు వెలయఁగ లయవిభాతి యనఁ
దగు విజయరంగనృప! యగణితగుణాఢ్య!"

న. స. న. న. స. న. న. స. న. న. స. గ. 134

వ. మతీయు లయవిహారి, తరువోజ, త్రిభంగి మొదలగునవియు, బహువిధోపరివృత్తంబులుంగలవు. వెండియు దండకవృత్తంబులు దశవిధంబులుగల వవి చండవృష్టి, అశ్వ, అర్ణవ, వ్యాళ, జీమూత, లీలాకర, ఉద్దామ, శంఖ, తగణ, యగణ దండకంబులు ప్రశస్తంబులై విస్తరిల్లు నందు మొదటి చండవృష్టిదండకంబునకు 82 అక్షరంబు లొప్పు నది యొట్టులనిన.

"నగణయుగమున్మోద రేఫావళుల్ మానిసం
ఖ్యక్ దగక్ జండవృష్ట్యాఖ్య మహిక్ భూధవా!"

న. న. ర. ర. ర. ర. ర. ర. ర.135

క్రమంబున [1]నశ్వాదిదండకములకు నొక్కొక్కరగణ మెక్కువగా నొప్పు చుండును.

భీమనచ్ఛందంబున:—

"అమరఁగ ననవాంబు లందాదిగా నొండె కాదేని నాదిం దకారంబుగా నొం డెలోనం దకారంబు లిమ్మెఱఁగకారావసానంబుగాఁ జెప్పినక్ దండకం బం దు దీనిం గవీంద్రుల్ జగద్ధీతకీర్తీ! పురారాతిమూర్తీ! సదాచారవర్తీ! వణిగ్వంశచూ డామణీ! బంధుచింతామణీ! రేచనా! కావ్యసంసూచనా! దానవైరోచనా!"

అనియున్నదిగనుకఁ బురాతనకవులు తగణప్రధానముగానే దండకములు రచి యించినారు గనుక నాలాగునను జెప్పవచ్చును.

రగడలు:—

రగడలుతొమ్మిదివిధములు. హయప్రచారము, తురగవల్గనము, విజయమంగళము, ద్విరదగతి, విజయభద్ర, మధురగతి, హరిగతి, హరిణగతి, వృషభగతి అని. అందు హరిగతి యనురగడకు ఆటతాళము; హయప్రచారము, తురగవల్గనము, విజయమంగళము వీనికి రూపకతాళము; మధురగతి యనురగడకు నేకతాళము; ద్విరదగతి,

---

1 నార్తాది.

తప్పొప్పులపట్టిక.

పే.	పద్యము.	బంతి.	తప్పు.	ఒప్పు.
4	18	3	నందటితో	నందటిలో
6	31	4	సాన్నిధ్యమై	సాన్నిహ్యమై
	36	3	కళాధరుఁ	కళాధరుఁ
8	46	1	చర్య	చతుర
	,,	,,	దాత	ధాత
	,,	2	నెమరు	నెఱి
	51	1	చంద్రుఁడై	చంద్రుఁడై
10	58	6	జంత్రాలు	జన్నలు
	,,	11	సాఁటి	సాటి
	62	4	చలివెందర	చలిపందిరు
11	64	2	గతిగృష్ణ	గతిఁగృష్ణ
	66	3	చక్కదనమూ	ఁజక్కఁదనము
	67	3	గల్ప	ఁగల్ప
	68	3	గాంచగా	గాంచఁగా
13	77	2	ఁదారి	వారి
18	79	1	చెల్వొందు	ఁజెల్వొందు
14	89	7	కటక	ఁగటక
	90	1	సరిగ	సరిగ
15	94	5	దిండిచేరి	దిండుఁజేరి
	96	2	సింహాసనమును	సింహాసనముఁ
18	109	3	ర్ద్రాంతు బులుకొ	ర్ద్రాంత బుఁలఁగొ.
19	116	2	వడసి	వడని
20	122	4	పుత్త్రికలకు	పుత్త్రులకు
38	49	1	జ్జేయాఃజ్ఞేయ	జ్ఞేయ...స్థిని

2 తప్పొప్పులపట్టిక.

పేజీ.	పద్యము.	బంతి.	తప్పు.	ఒప్పు.
39	55	3	వార	కార
	57	2	కారయితా	కారయితు
40	72	2	బురవై	బురవో
41	79	1	బోనాడుదురో	బోనాడుదురా
	82	1	కురుణా	కురూణా
43	102	2	వేదినఃి	వేధినఃి
	104	1	వ్యాప్తంబై	వాప్తంబై
45	119	1	ఁర్ణములకు	పర్ణములకుఁ
46	124	2	నేనాని	నేవాని
		7	లాగు	లాకు
	126	2	కసమువు	కసమపు
	127	3	యుతులు	దయితులు
47	131	2	సనము	సవము
		,,	సనని	నవలి
49	144	2	గను	గనుక
51	165	తర్వాత 1	కవిసరిర్వ	కవిసర్వ
	166	1	గీస్తుత్వా	గీస్తున్వా
52	173	3	లూప్పు	లూప్పుఁ
		,, తా 4	చూప్పున	చూప్పునఁ
53	175	4	నిడ	నిడుఁ
	177	2	దాఁగృతి	దాకృతి
	180	2	కపుడు	కశ్మము
54	186	2	కమర	కమరు
		,, తా 4	మూడు	మూఁడు
55	194	1	గజానాం	గణానాం
56	200	2	గొల్లెయ...గూడే	గొల్లియు...గుండె
57	209	4	ఘటా	ఘట
61	233	2	డగు	దగు
	237	2	విడఁగా	లిడఁగా
62	241	8	బెటు	బెంట్లు

4 తప్పొప్పులపట్టిక.

పేజీ.	పద్యము.	బంతి.	తప్పు.	ఒప్పు.
111	302	1	జ్ఞాయు	జ్ఞాన
	308	2	యాన్ను	యాను
113	324 తా	2	బ్	ఆబ్
117	357	2	మేనుగఁ	మేనునఁ
125	41	1	జరిప	జరిత
		,,	బరగు	పరగు
		2	జెవులకు	జెవ్వలకుఁ
127	54	3	గాన	గావ
	56	3	పాటి	సాటి
	59	1	పచ	పిచ
127	61	1	నురలు	నరలు
128	70	1	మెకట	లోకట
181	89	1	బఁడి	బంతి
	91	1	వ్రాసిఁ	వాసిఁ
		2	లబ్ధా	లబ్ధా
182	94	3	విడుచు	లిడుచు
	95	2	మాత్రలనో	మాత్రనయొ
	,,	4	నాలుగన	నాలుగవ
	95 తా	3	38	3౨
		4	యింటి	యింట
186	106 ముందు	1	ప్రసవపర	ప్రసవళర
148	135	2	జండవృష్ట్యా	జాడవృష్టా
149		8	ఖేదంబులు	భేదంబులఁ
		12	పష్ఠికి	పష్ఠికిఁ

144 వ పేజీలో 164వ పద్యమునకుఁ దర్వాత పద్యసంఖ్య మాటినవి.

తప్పొప్పులపట్టిక.

పేజీ.	పద్యము.	బంతి.	తప్పు.	ఒప్పు.
63	248	2	క్రియమ్	క్రీయమ్
65	258	2	మెసగు	మెసఁగు
68	269	7	కేళ	కేశవ
	270	4	విప్రలకు	విప్రకుల
	272	2	శైక్షవం	శైశవం
69	275	1	వారితావి	వారితాలి
70	280	1	కాబామ్	శాబామ్
73	6	3	పభబభల్	పఫబభల్
		4	పవర్గు	బవర్గు
73	8	2	మూఁ	ముల్
74	11	7	ఘుఙ్	ఘుఞ్
77	25	2	తగుఁ	తగఁ
	27	1	కొమ్మి	కొమ్మ
81	56	1	దనుపట్టు	గనుపట్టు
82	62	2	కలఁతిగ	కలతిగ
84	77	2	లగు, ప్రథమ	లసఁ, బ్రథమ
85	89 ముందు	1	అనుశాసనిక	అనుశాసనిక
			(అంతట నిట్టే సవరించుకొనునది)	
87	105	2	క్లేశ	క్లేశ
	106	1	చి, ట్టేసీయు	బి, ట్టేసీయు
		8	చిందఱవందఱగుఁగాఁగ	చిందఱవందఱగాఁగ
89	117	1	రాజులఁ	రాజుల
91	120	1	వినంగా	వినఁగా
94	158	1	నిషివిమ	మనిషివి
96	180	1	దేశ్యీ	దేశీ
	181	2	బ్బరపు	బ్బురపు
98	193	1	వలినఁ	వలిఁ
	194	2	వాగ్ఘురుఁ	వాగ్ఘురుఁ
103	239 తా	1	క్షుబ్ధ	క్షుబ్ధి
106	261	8	మూప్పిఁ	మూష్టిఁ
110	294	2	మర్ధింపంగ	మర్దింపంగ

158

Check List

Book Number	SYMBOIA168	Date	07-8-22
Front Cover	yes	Back Cover	yes
Blank Pages	CI, 157		
Missing Pages	149 to 152		
Prepared By	sandhya	Cutting By	sandhya
Scanned By	Sandhya	Pages	159